UNIVERSAL LIBRARY
OU_204239
UNIVERSAL LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No T 83/N17C, Vol II Accession No T 1606

Author [illegible]

Title [illegible] 1929

This book should be returned on or before the date last marked below

ఆంధ్రప్రచారిణీగ్రంథమాల. ౫౭.

ఛత్రసాలుఁడు

(రెండవభాగము.)

మూలలేఖకులు,
శ్రీయుత బాలచంద్ నానాచంద్‌షావా వకీల్ గారు.
అనువాదకులు,
ప్రతివాదిభయంకరం రంగాచార్యులుగారు.
కొంపెల్ల జనార్దనరావుగారు.



మొదటికూర్పు

ప్రకాశకులు
శ్రీ వేంకట పార్వతీశ్వర కవులు.
ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయము,
పిఠాపురము.

1929.

స్వస్వామ్యసంకలితము]

[వెల ౧-౮-౦
0 8-0

పి ఠా పు ర ము.

విద్వజ్జనమనోరంజనీ ముద్రాక్షరశాల.

౧౯౨౯.

ప్రధానపోషకులు.



మ. రా. శ్రీ పోతాప్రగడ బ్రహ్మానందరావుపంతులుగారు, ప్రొప్రయిటరు, సుజనరంజని ముద్రాక్షరశాల, కాకినాడ.



రాజపోషకులు.



,, శ్రీరాజా ఇనుగంటి వేంకటసూర్యప్రకాశ రావుగారు,
ఉందూరు.

,, శ్రీ కలిదిండి వేంకటరామరాజుగారు, భీమవరము.

,, శ్రీ కొప్పర్తి సూర్యనారాయణ రెడ్డిగారు,
జమీందారు, కాకినాడ.

,, శ్రీ కర్రి చినవేంకటరెడ్డిగారు, మర్చంటు, కాకినాడ.

,, శ్రీ ముత్యాల సుబ్రహ్మణ్యముగారు, రంగూన్.

,, శ్రీ వనచర్ల సత్తెయ్యగారు, రంగూన్.

,, శ్రీ బత్తుల బసవయ్యగారు, రాజమండ్రి

,, శ్రీ ఆకారపు వెంకన్నగారు, వర్తకులు, వరంగల్లు.

,, శ్రీ వెలగల గోవిందరాజుగారి కుమారులు వేంకటరెడ్డిగారు, శ్రీకృష్ణగ్రంథమాలాసంపాదకులు, అరకిల్లి.

రాజపోషకులు.

మ. రా. శ్రీశ్రీరాజా వత్సవాయి వేంకట సుభద్రయ్యమ్మ జగపతి
బహద్దరు జమీందారిణీవారు, తుని.

పోషకులు.

మ. రా. శ్రీ దివాన్‌బహద్దరు కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి
నాయఁడుగారు, కాకినాడ,

,, శ్రీ వాడ్రేవు వేంకటరత్నము పంతులుగారు, పిఠాపురము.

,, శ్రీ ద్వారంపూడి రామారెడ్డిగారు, అనపర్తి.

,, శ్రీ దొరిణంరాజు వేంకటరమణారావు పంతులుగారు, మొఖా
సాదారు, తణుకు.

,, శ్రీ బండాసూర్యనారాయణపంతుగారు బి. ఎ యల్ టి.
తణుకు.

,, శ్రీ పండ్రాజు వీర్రాజుగారు, కాకినాడ.

,, శ్రీ కొవ్వూరి వేంకట రెడ్డిగారు, పిట్టలవేమవరము.

,, శ్రీ కర్రి పల్లారెడ్డిగారు, మారుటేరు.

,, శ్రీ తేతల గంగిరెడ్డి సోదరులు, పెనుగొండ.

పోషకులు.

మ. రా. శ్రీ దివాన్ బహద్దరు పి. పరాంకుశము నాయుడుగారు,
రిటైర్డుస్పెషల్ పోలీసుకమీషనరువారు, చెన్నపురి.

,, శ్రీ అర్జి పెంటయ్యగారు, నరసాపురము.

,, శ్రీ టి. యల్. నరసింహారావుగారు, మూరుటేరు.

,, శ్రీ చిన్న అమ్మిరెడ్డిగారు, రంగూన్.

,, శ్రీ పులగం వెంకన్నగారు, మూరుటేరు.

సహాయులు.

మ. రా. శ్రీ ఉదయరాజు వేంకటరంగారావుపంతులుగారు, దేశముఖ్
సర్ దేశపాండ్యా, మరేవాడ, ఒరంగల్లు. (దక్కన్)

,, శ్రీ నేరెళ్ళ నరసింహారాములుగారు, కలపవర్తకులు,
ఒరంగల్లు (దక్కన్.)

,, శ్రీ గుండా పుల్లయ్యగారు, వర్తకులు, ఒరంగల్లు (దక్కన్.)

,, శ్రీ పింజల సుబ్రహ్మణ్యంచెట్టిగారు, వర్తకులు నె 16
[illegible]పిళ్ళవీధి, జి. టి., మదరాసు.

శ్రీగణేశాయనమః

పండితాభిప్రాయము

బ్రహ్మశ్రీ కొంపెల్ల జనార్దనరావు, ప్రతిభాసంపన్నులగు ధరం గారు గుణులగార్లచే విరచింపఁబడిన "ఘరిసాలుఁడు" అనునవలను చదివినాను. అంశలిశైలి మృదుమధురమై విరాజిల్లుచున్నది. కథాసరణము రసవంతముగా నున్నది. గ్రంథము చదువుటకు మొదలిడిన తుదివఱకును నెడఁబాటు లేకుండఁ జదువవలెనను నిచ్ఛ పొడముచున్నది. ఇది వీరరసప్రధానమగు చక్కనినవల కావున, దేశాభిమానులును, భాషాభిమానులునుగూడ దీనికి దగు నాదరము నీయఁదగిన దై యున్నది. దీనిని విద్యార్థులకుఁ బఠనీయగ్రంథముగా నియమింప నర్హమై యున్నది.

11-5-27
కాకినాడ

కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రి.

కృష్ణకాంతుని మరణశాసనము

ఇది రసవంతములగు నవలలు మొదలగునవి రచించిన జగత్ప్రసిద్ధుఁడగు శ్రీబంకిమచంద్రునియభిమానగ్రంథము. ఇది మిక్కిలి మనోహరమగుకథ యగుటచే కాకినాడ బెజవాడ రాజమహేంద్రవరము మొదలగు గొప్పపట్టణములలో సినీమాలలో ప్రదర్శింపఁబడుచున్నది. ఈగ్రంథము పునర్ముద్రితమై సిద్ధముగ నున్నది.

దీనివెల చందాదారులకు పోస్టేజితో రు 0—12—0

ఇతరులకు పోస్టేజికాక రు 1—0—0.

శ్రీరస్తు.

ఛత్రసాలుఁడు

ద్వితీయభాగము.

పదునైదవప్రకరణము.

"హృదయేతుహాలాహలమ్"

ప్రచండజ్వాలాముఖీప్రోద్భంగమున నేరీతి నభ్యర్ణస్థాన మంత యు విశేషమువంతునో, ఘోరకంపాఘాతమున నెవ్విధమున నతివిస్తృత మగు మైదానమున రమ్యతటాక ముద్భిన్నమగునో, యక్షిణీదండప్ర భావమున క్షణమాత్రకాలమున నేలీల నపూర్వదృశ్య మగ్రస్థిత మగు గునో యామాడ్కినే హీరాదేవినైఖరి మారిపోవుట నోర్ఛాప్రజలె ల్లరుఁ గాంచిరి. పంచాననము తననైసర్గిక క్రూరభావమునఁ ద్యజిం చి కృపాళుత్వము వహించుటఁ గాంచ నెట్టియాశ్చర్య ముద్భవించునో, క్షున్ని వారణముఁ గావించుకొను గోసంఘముఁ గని సుప్రసన్నమగు వ్యా ఘ్రమునుజూడ నెట్టిసంతోషము సంభవించునో, యాశీవిషము తన స్వాభావికదౌష్ట్యమును విసర్జించి సౌజన్యవ్యాపారము లొనరించుట వీక్షింప నెట్టిసమాధాన ముదయించునో ఓర్ఛాజనకోటికి, నేఁడాయా శ్చర్యము, ఆనంతోషము, ఆసమాధానముఁ గలుగుచుండెను. సభా మండపమునఁ గూరుచుండి మహీబారాజవంశముపై గరళముఁ గ్ర క్కుచుపాము నేఁ డింతశాంతముగను నిర్ఘాతుకముగను నుంటఁ జూడఁ బర్వతసింహులకుఁ గూడ నద్భుతప్పు డాశ్చర్యము గలుగుచుం

డెను. అంబరవీధి సుందరసురభిళకుసుమము వికసించెననువార్త తెలియఁ బరిభవించెనునాశ్చర్యముకన్న నెక్కుడగునాశ్చర్యము ప్రజలకు హీరాదేవివ్యాపారమునఁ గలిగెను ఓర్చాయందు చంపతరాయలనావ్యగతార్థమై గొప్పవైభవముతో సన్నాహము జరుగుచుండెను. నగర పశ్చిమభాగమందలి పృథులప్రవేశద్వారము వివిధపుష్పమాలికలచే నలంకృత మగుచుండెను ఏమార్గమునఁ జంపతరాయలవాహనము రాజప్రాసాదాభిముఖమై రానున్నదో, యామార్గమున కిరుకెలంకులఁ దోరణములును, వివిధములగుపతాకలును, నలంకృతము లైనవి. విశేషించి చతుర్భుజాలయము కడుంగడు సుత్కృష్టముగ నలంకరింపఁ బడెను. ఆయాలయాలంకారములు గాక తక్కినశృంగార మంతయుఁ గాంచ వీఁసింహదేవునికాలమున సార్వభౌమసుతుఁ డగు సలీమునాగ మనసమయమునఁ గావింపఁబడిన శృంగారమే యిది యని చెప్ప వచ్చును.

నగరపశ్చిమద్వారమున యువరాజు విమలదేవుఁడు అనేకులగు సరదారులతో నశ్వారూఢుఁడై సంచరించుచుండెను. ఆసరదారులముఖము లానందముఁ బ్రకటించుచుండెను. అట్లేయాశ్చర్యముఁగూడఁ బ్రకటమగుచుండెను. వారికానందము నగరశృంగారము వీక్షింపఁ బరిభవించెను. ఆశ్చర్యము తత్కారణమును గమనింప నుద్భవిల్లెను. అమేయముగుసంతోషచ్ఛాయ యూరిననుగ విమలదేవునిముఖమునఁ గన్పట్టుచుండెను జయసాగరసరోవరతీరమున యువరాజు ఛత్రసాలుఁడు తనకు నియోగించినకార్య మంతత్వరతో నంతసంతృప్తికరముగ నిర్వహింపఁబడునని—యోర్ఛామహీబాదాదకుటుంబములకు మైత్రిచేకూరునని—యూతఁడు స్వప్నమునైనఁ దలఁపలేదు కాని యాసంఘటనమే జాగ్రదవస్థయందు—ప్రత్యక్షముగఁ గాంచి విమల

దేవుఁ డానందమున మైమఱచిపోవుచుండెను. చంపతరాయచ్ఛత్రిసా
లురయెడ నింతవఱకుఁ దావహించిన పాత్రికతనుగూర్చి యూహించెఁ డింకను
[illegible] రెండునాళ్లక్రిందట సభామందిరమున హీరాదేవి పలికిన
దిక్కు మాలినాఁడు శుభకరముగఁ జెవిలోఁ జప్పుడిడు నాఁడూహిం
పనైన లేదు. తనతల్లి హీరాదేవి తాల్చినసాధుగోరూపముక్రూర
వ్యాఘ్రాంతఃకరణము దాఁగియుండెనని యతని కనుమానమైనఁ దద్వి
యుండిన చో భయదుఃఖము లాతని కెట్టివశఁ గల్గించియుండెడివో
తెలియరాదు.

స్వాగతసమయము సమీపించుకొలఁది విమలదేవునియుత్కంఠ
యినుమడించుచుండెను. అతఁడు గడియగడియకు సూర్యునివంక
కుఁ జూచుచు నెప్పుడెపుడఁ దస్తమించు, నెప్పుడు నాకుఁ జంపతరాయ
చ్ఛత్రిసాలులకు స్వాగతమొసంగు సమయము ప్రాప్తించు నని తలఁపఁ
జొచ్చెను. సూర్యుఁ డాకసమునుండి పశ్చిమభూమిజంబుపై కవత
రించెను. ఇఁక నొక్కక్షణములో నస్తంగతుఁ డౌనని విమలదేవుఁ
డాశించెను. సూర్యుఁ డస్తమించెను. ఐన నింక నాతనికి రాజయువరా
జులవాహనములు ఢిల్లినుండి యటకుఁ గలమార్గమున నేతెంచు
చుంట యగపడలేదు. కొంచెముసేపటి కాతనికిఁ బశ్చిమదిశయం
దెద్దియో, మేఘమువలెఁ గన్పట్టఁ దొడఁగెను. మరల నతఁడు పశ్చి
మమునకు వీక్షింప, నింకను భాస్కరుఁడు తొల్లింటివలెనే ప్రకాశించు
చున్నట్లు తోఁచెను. "ఇంకను సూర్యుఁ డస్తమింపలేదు, మేఘము
లచాటునఁ దాఁగియుండె" నని యతఁడు తలఁచెను. ఆతనియౌత్సుక్య
మింకను వృద్ధిఁబొందెను. పశ్చిమదిశను బ్రకాశించుసూర్యుఁడు మెల్ల
మెల్లఁగఁ దనవంకకే సాగివచ్చుచున్న ట్లతనికిఁ దోఁచుచుండెను.

అతఁడు గనునాశ్చర్యభరిత మగుదృష్టితోఁ దనదిక్కునకు నరుదెంచు బుందేలఖండసూర్యునిపై పునకుఁ జూడసాగెను.

ఛత్రసాలునిగాంభీర్యపూర్ణ మగువానందము, విమలదేవునిస్నేహచిహ్నితమగుచూడ్కి వీనియందే స్వాగతకృత్యము లన్నియు నెఱవేఱెను. ప్రతాపవంతుఁ డగురుద్రప్రతాపునిచరణపరాగమునఁ బునీతమయిన పుణ్యప్రదేశమున ననతికాలమునఁ బ్రవేశింపనున్నాఁడనను తలఁపునఁ జంపతరాయుల యన్యభావము లన్నియు నంతరితము లణఁ బోయెను. మార్గమునఁ దనపై వర్షించుపుష్పములు రుద్రప్రతాపుని వర్ణనీయాచరణములమాడ్కి నాతనికిఁ గన్పట్టఁదొడఁగెను. తననామమున వెల్వడినజయధ్వనులు రుద్రప్రతాపునియశోదుందుభిధ్వానములవలె నాతనికి వినఁబడసాగెను. పుష్పాగురుచందనాదిసౌగంధ్యమెల్ల దశదిశల నించినరుద్రప్రతాపునికీర్తిసౌరభమువలె నాతని కనుభూతమగుచుండెను. ఇవ్విధమున నోర్ఛాయం దాదరసత్కారముల నందుచుఁ జంపతరాయులు చతుర్భుజాలయముదిక్కునకు సాగుచుండెను.

పర్వతసింహునియత్యంతనిరోధమున చంపతరాయలాతనినిమంత్రిణ మంగీకరించుటకై మొదట చతుర్భుజస్వామిదర్శనముఁ గావించుకొని పిదప రాజభవనముఁ బ్రవేశింపఁ దనకిచ్ఛకలదని తెలియఁజేసి యుండెను. కావుననే చతుర్భుజాలయముఁగూడ చాలనుదాత్తముగ సింగారింపఁబడెను. నగరద్వారమున నతనికి స్వాగత మొసంగ యువరాజువిమలదేవుఁ డంపఁబడెను. చతుర్భుజాలయమున పర్వతసింహుఁ డనేకులగుతనసరదారులతోఁ గూడి కూరుచుండి యుండెను. చంపతరాయచ్ఛత్రసాలులమెడఁ గాని వారియనుచరునిమెడఁగాని తిరస్కారదృష్టితోఁ జూడరాదనియు, వారిదర్శనమున నత్యానందముఁ గనుపఱుపవలయు ననియు వారితోఁ బ్రేమవినయయుక్తముగ మాటాడవ

లయుండనియుఁ దమమాటలవలనను జెయ్వులవలనను దమ కపాయము కాని ద్వేషము కాని నుంతయు లేవట్లు వారికి సంపూర్ణవిశ్వాసముఁ గలిగింపవలయుననియుఁ మదరు వారినిఁ దమకుఁ బరమోపకారులుగఁ బాటించి వారియెడ స్నేహాదరవిశ్వాససూచకంబగువర్తనఁ జూపవ లయు ననియు పర్వతసింహునకు హీరాదేవి కటువుగ నాజ్ఞ యొసంగి యుండెను. పర్వతసింహుఁడును దనరాణియాజ్ఞను జాలచక్కగను నేరుపుతోడను బాలించెను. చంపతరాయలు సపరివారుఁడై యాల యమునఁ బ్రవేశించుచుండఁ గాంచి పర్వతసింహుఁడు కపటముగ తనకృతజ్ఞతయనుయవనికయందుఁ దనమచ్చరముఁ గప్పిపుచ్చుటకై సాదరముగ లేచి నిలువఁబడెను. సదాచరణము, సాదరసత్కారము, కృతజ్ఞత యనుశృంఖలల నిబద్ధమయిన యాతనిజిహ్వ మర్యాదాక్షేత్రమునఁ జక్కగఁ బనిచేయసాగెను. ఆతనినేత్రములు ద్వేషభావమును బాగుగ నడఁచియుంచి యుద్గాఢానందమును బ్రదర్శింప నారంభించెను. తనభార్యవలన నేర్చినపాఠములను దనయాచాంభికపేరిమయుఁ గపటవర్తనము నంతయు యథార్థమని చంపతరాయలకుఁ దోఁచునంతయు త్తమముగఁ జంపతరాయలయెద ట నప్పగించెను. అత నికిఁ దనపూర్వకృత్యములయెడఁ జాల పశ్చాత్తాపము గలిగెనని యెంచి చంపతరాయ లతనికిఁ దనహృదయమున స్థాన మొసంగి యతినియుప చారముల మన్నించెను.

ఓర్ఛామహీబారాజవంశముల కింక నెట్టివిరోధము లేదనియు సంపూర్ణమగుసఖ్యము లభించెననియు భావించి యుపరాజులగుఛత్రిసాలదలపతిరాయలుఁగూడఁ జాలఁగ నానందించిరి. ప్రశంసనీయ మగు నీకృత్యమునకై వారు విమలదేవునిఁ గడుమెచ్చుకొనిరి. చతుర్భుజదేవాలయమునుండి బయలుదేఱినదిమొదలు రాజమందిరద్వార

ముఁ జేరువఅకును దలపతిరాయ విమలదేవులకు ఛత్రసాలుఁడు విమల దేవుని యాక్సఖ్యములపరిణతివలన బుందేలఖండస్వతంత్రత యెట్లు ప్రాప్తించునో బోధించుచునే యుండెను

అలంకృత మగు రాజప్రాసాదద్వారమున హీరాదేవి చాల మంది చెలికత్తెలను వెంట నిడికొని చంపతరాయలకును యువరాజచ్ఛత్రసాలునకును మంగళనీరాజనము లొసంగ సంసిద్ధయై నిలువఁబడి యుండెను. ఆమె యిట్టిస్వాగత మొసంగుటఁ జూడఁ జంపతరాయలకుఁ జాల సంతోష మొదవెను. “ఈస్వాగతము నాకుఁగాదు. నా యందు సంచరించు స్వాతంత్ర్యభావమునకు” అని కూడ నాతఁ డొకటరెండుసారులు జనులతోఁ బలికియుండెను. కొంచెముసేపటికిఁ జంపతరాయల కారతి యిచ్చుటకునై యొకప్రౌఢ నవ్వుచు గజగమనమున ముందునకు వచ్చెను. బంధుప్రేమ, పితృస్నేహము, గురుభక్తి, యన్నియు నొక్కమూర్తిఁ దాల్చి తనయెదుట నిలిచెనో యని చంపతరాయలకుఁ దోచెను. ఆతఁడు లోలోపలనే మిక్కిలి సంతసించెను. తన కింతటియాదరసత్కారములఁ గావించినట్టియు, నీరాజన మొసంగుచున్నట్టియుఁ బ్రౌఢకాంతవైపున కతఁడు రెండుమారులు చూచునప్పటి కామె యెవ్వరో కాదు పర్వతసింహునిరాణి హీరాదేవియే యని యతనికి స్పష్టమయ్యెను. పర్వతసింహుని నేఁటివర్తనముఁ జూచి చంపతరాయలు ఆశ్చర్యచకితుఁడై యుండెను. హీరాదేవివర్తనముఁ గాంచి యాతఁడు స్తంభితుఁడై పోయెను. హీరాదేవి భీకరరాక్షసి యనియు సర్పవ్యాఘ్రముల మించినదనియుఁ జంపతరాయలు బాగుగ నెఱిఁగి యుండెను. కావుననే యతఁడు నేఁడు హీరాదేవి తన్ను నిందించుటకు మాఱుగఁ దనకారతినొసంగుటయందే తన్నుఁ బ్రాధన్యగ నెంచుకొనుటఁ గాంచి పరిమితిలేని యాశ్చర్యము నందెను.

చంపతరాయ యిట్లు పలికెను. "హీరాదేవీ! నేఁడు పర్వత
సింహుఁడు నీవుఁ గలిసి మా యాచరణముఁ జూచి భేదమునలఁబరమే
శ్వరునకుఁగూడ మిక్కిలి యాశ్చర్యము గలుగును. బుందేలుఖండస్వా
తంత్ర్యమార్గమును విశ్రుతకంటకాకీర్ణ మొనరించుటకును, బుందేలు
అస్వాతంత్ర్యపేరిమమును నశింపఁజేయుటకునే యీశ్వరుఁడు మిమ్ముల
సృష్టించెను. కాని స్వాతంత్ర్యమునకై దివారాత్రములుపోరాడునా
వంటిమానవునకు మీ పూజ సల్పుచుంటఁ గాంచ నీశ్వరుఁడుఁగూడ
మిమ్ముల రచించుటయందు గొప్పతప్పుఁ జేసితినని చింతించును. కాని
మనవింధ్యవాసిని—మనస్వతంత్రతాదేవి—యోర్ఛారుద్రప్రతాపుని
వంశీయుఁడు తనయెడ భక్తుఁడగుటఁ జూచి మిక్కిలిసంతుష్టయగును.
హీరాదేవీ! నేను రణదులహాఖానును బట్టి బంధించితి ననునవా
చార మింకను ఢిల్లీపాదుషాకడకుఁ జేరలేదు. కాని పదిదినములలో
నైన నీవార్త తప్పక యతనిచెవులఁ బడును. అప్పుడా మూర్ఖుఁడు
ధర్మాంధుఁడు నగు పాదుషా తనబలమునంతనుగూర్చి బుందేలఖండ
మును జూర్ణ మొనరించు యత్నము సల్పును. బుందేలఖండమున కట్టి
వికటసంకటము రానున్నది. కాని, మొదటినుండియు మేల్కొలిపి
యుంచ నుద్దేశించి నేను సమస్తవీధులు నేతెంచి బుందేలఖండస్వాతం
త్ర్యావై జయంతీతలమునఁ గూడవలయు నని యు బుందేలఖం
డబల మంతయుఁ బ్రోవులిడవలయుననియుఁ బ్రార్థనాపత్రిక బుందేల
ఖండమునం దంతటను బంచితిని. నేఁడు మీర లాప్రార్థనాపత్రమును
సత్కరించుచున్నారు. ఉదారస్వాతంత్ర్యధ్యేయము నాదరించుచు
న్నారు. ఓర్ఛారాజకులము రుద్రప్రతాపునిరక్తమున నేర్పడినది.
పర్వతసింహుని ప్రతిరోమకూపమునను రుద్రప్రతాపునితేజము తాండ
వించుచున్నది కావుననే యనేకదినములు సృగాలావాసముగహ్వార

ముక నివసించియుసింహకిశోర ముచితసమయమున స్వప్రతాపముఁ బ్రదర్శించక మానునట్లు, పరితాపసింహకిశోరుఁడగు పరతంత్రసింహముఁ నుచితసమయమున సృగాలనాహాచర్యము వీడి స్వాతంత్ర్యప్రాప్తికై నిజప్రతాపముఁ బ్రకటించుచున్నాఁడు. ఈశ్వరానుగ్రహమున మీ యుద్దేశము నెఱవేఱుఁగాక. మీమనోరథము సాఫల్యముఁ గాంచుఁ గాక.”

హీరాదేవి కిప్పుడు తనయుద్దేశము నిస్సందేహముగ నెఱవేఱు నని బాగుగనమ్మిక కలిగెను. ఆయుద్దేశము—నామనోరథము నామె హాస్యమునఁ బైశాచికముగఁ బ్రతిబింబించెను. ఆసమయమునఁ జంపత రాయ డామెను శ్రద్ధాయుక్తముగఁ దిలకించి యుండినచో నతఁడు రాజభవనమున నొక్కనాఁటికిఁ బ్రవేశించియుండఁడు. అతఁడు తనయొ మాట హృదయంగమమగుభావిస్వతంత్రతాచిత్రమును జిత్రించుకొ నుచు రాజభవనసోపానముల నెక్కుచుండెను.

పగలురాత్రి గడచిపోయెను. నిశాకాంతుఁ డప్పుడప్పుడే నీల [illegible] విసివి సుధాపాత మొసరింప స్వర్గోన్ముఖుఁడై యగుచుండెను. తారారమణీమణులు యథేచ్ఛముగ నంతరిక్షమున నాట్యము సల్పుచుండిరి. బేతవానదీవిమలతోయంబు లోహ్యారాజ భవనమును స్పృశించుచుఁ బ్రశాంతముగఁ బ్రవహించుచుండెను. శాంతిదేవి కుల్లైకల నిష్కంటకముగ రాజ్యమేలుచుండెను. చంపత రాయలహృదయంగమస్వతంత్రతాచిత్రముమాత్రి మింకను బూర్వ ముకటే యతనినయనసాన్నిధ్యమునఁ జిత్రిత మగుచుండెను. స్వతం త్రతాచిత్రము రచించుసమయమున నందాతఁడు బేతవానదీనిర్మ లజలముఁగూడ నుపయోగపఱచెను. ఏల నది కాఁదగినంతమంజుల ముగఁ గాలేదు. స్వతంత్రతాదేవిమానసమున వెలిగెడిప్రజాహాంగ

ర్యజ్యోతినిఁ జంపతరాయలు తనచిత్రమున నంతచక్కఁగ రచింపఁజాల
కపోయెను. ప్రజామాంగళ్యమున నెన్నని పరస్పరవిరుద్ధము లగుసుఖ
సాధనములు, నధికారములు, మనోభావములు, సంకల్పములు, సమా
విష్టము లగుటవలన స్వతంత్రతాదేవీముఖతేజ మెంతశాంతముగఁ
గాని యుగ్రముగఁ గాని యుండవలయునో, యెంతశోభనముగఁగాని
భయావహముగఁగాని యుండవలయునో, యెంతకృపామయముగఁ
గాని, కఠోరముగఁగాని యుండవలయునో, చంపతరాయలు నిర్ణయిం
పఁజాలకుండెను. అతఁ డొక్కసారి యాదేవీముఖమునఁ [illegible]
త్నము నిడెను. ఆసమయమున నందు స్వతంత్రతావిషయ మగు[illegible]
లకల్యాణముఁగూడఁ బ్రతిబింబిత మగుచున్నట్లును, బరకల్యాణముఁ
గ్రమక్రమముగఁ దనసోదరులకల్యాణ మావరించి యగుచున్నట్లును
నతనికిఁ దోఁపసాగెను. యవనులకల్యాణము నతికట్ట నాశముఖమునఁ
బలువర్ణముల నిడఁగోరఁ దనసోదరులకుఁగూడ నందు హానిపాటిల్లు
నని యతనిమనోనేత్రమునకు గోచరింపసాగెను యవనులప్రపము
బుందేలురయభ్యుదయము స్వతంత్రతాదేవీముఖమునఁ జిత్రింప నతఁ
డు మిశ్రితమనోభావచ్ఛాయను స్ఫుటీకరింపఁ గోరి య[illegible] సుచ్ఛ
భావములు యవనులవంకకుఁ బోయి నీచమనోవికారములు బుందేలు
రపాలున నుండ వారు సేవావృత్తియందే తమ్ముఁ దాము ధన్యులుగ
నెంచుకొందు రని యాతనికి సందియము వొడమ నొడఁగెను. కావు
న నే యింకను జంపతరాయలు, సరియగుస్వతంత్రాచిత్రమును రచింప
సమర్థుఁడు కాకుండెను. అంతప్రయత్నించినను దాను చిత్రింపఁజాల
కుండిన యాస్వతంత్రతాసుందరిఁ బొంది తన్మూలమునఁ గార్య మెల్ల
నెఱవేర్పుటయని యోజించి చంపతరాయలు కొంచెము చింతించెను.
అతఁ డిట్లు తలఁపసాగెను. " మనము స్వతంత్రతాదేవిఁ బొందఁజాల

కున్నను దదాలయమార్గమున ముందునకు సాగుచున్నారము. ఆల [illegible] గవ్వడకుండినను [illegible] నము చున్నది. [illegible], సంచాలకాభా [illegible] స్వతంత్రతాదేవిదర్శనము లభింపకున్నను దదాలయపర్యంతము నవశ్యము పోఁగలము. పిమ్మట నాదేవిదర్శనము ప్రాప్తియు మనవెనుక యువరాజు ఛత్రసాలుఁ డవశ్యము సాధించును. ఈవిషయము నాలోచించి చంపతిరాయలు నిదురించుటకై తన శయ్యనంకకుఁ బోవుచుండెను. ఇంతలోఁ దానూహింపనైనఁజాలని యాస్వతంత్రతాదేవియే నిద్రితుఁడైన ఛత్రసాలకుమారునిచెంత నిలువఁబడి యాతనిపై పునకుఁ బ్రిసన్నతాపూర్వకముగఁ జూచుచున్నదని యతనికిఁ దోచెను ఆమె ఛత్రసాలునికరంబుమున నాలిక నిడఁగోరుచున్నదని యతఁ డూహించెను ఆ [illegible] నిట్లు పలికెను.

"స్వతంత్రతాదేవీ! నీవు నాకుమారుని ధన్యు నొనర్పఁగోరుచున్నావు. నీమూలమున బుందేలఖండమంతయుఁ బవిత్రము కానున్నది. బుందేలఖండ మాంగళ్యపథమును నీవుజ్జ్వల మొనరింపఁగోరుచున్నావు"

సుందరి లెనసుఖస్వప్నమునుండి యొక్కుమ్మడి మేల్కాంచి చంపతరాయలపై పునకుఁ జూచి యిట్లనెను

"మహారాజా! నేను విజయను."

చంప—నీవు విజయవా! అట్లయినచో విజయానిశ్వతుఁడు కాక స్వతంత్రతాదేవీమందిరద్వారమును ఛత్రసాలుఁ డెట్లు తెఱవఁగలఁడు!

విజయ మరల మనోహరస్వరమున నిట్లనెను.—"ప్రభూ! నేను డాంఘేరరాజ కుమారిని విజయను."

చంప—నీవు కంచుకిరాయలపుత్రిక వగువిజయవా! నీచేతనే కదా వింధ్యవాసిని ఛత్రసాలునిగళమున మాల వేయించినది. నీవింతరాత్రివేళ నిట నేమిచేయవచ్చితివి?

విజ—రాణీహీరాదేవి యాదరసత్కారముల వాస్తవికస్వభావమును దమకు వెల్లడిసేయుటకే నేనిటకువచ్చితిని. తమరు నాకిచ్చటఁ గనుపింపకుండుటచే యువరాజు ఛత్రసాలుని మేల్కొలుప యోజించుచుంటిని. ఇంతలోఁ దమరే వచ్చితిరి. మహారాజా! పర్వతసింహుఁడును రాణీహీరాదేవియుఁ దమకుఁ గావించిన యుదాత్తగౌరవసమ్మానములవలనఁ దమరు చాల సంతుష్టులైనట్లు కన్పట్టుచున్నారు!

చంపతరాయ లాశ్చర్యమున విజయవైపుఁ జూచుచు నిట్లుపలికెను.—సరి! ఇంతటి ప్రేమభరితమగు సమ్మానమున నెవ్వరు సంతుష్టులుగారు! హీరాదేవీపర్వతసింహులిరువురు నిప్పుడే యనుతాపగ్నిఁ బరితప్తులై పరిశుద్ధులై వెలువడిరి. వారిపూర్వదుర్విచారములన్నియు నశించిపోయినవి. ఉజ్జ్వలస్వాతంత్ర్యప్రకాశము వారిమనసుల వ్యాపింప నారంభించినది. తమకు మహీబారాజవంశ మెంత యుపకార మొనర్చెనో వారు గ్రహించిరి. ఆరాజకులమును వారు తమకన్న గురుతరస్థానమున గౌరవింపఁగోరుచున్నట్లు వారు తమమాటలయందు సూచించిరి. వారు యోగ్యమగుస్వాతంత్ర్యమార్గమునుండి తొలఁగిపోయినతోడనే యిఁక వారు నాలోకమును వీడిపోయి రని నేనెంచితిని. ఇపుడు వారు మరల నన్నుఁ గలిసికొనిరి. నేఁటహీరాదేవి యథార్థముగ దేవియనుటకు నర్హురాలు. ఇట్టిప్రేమాస్పదుఁడగు

సోదరుఁడు, గుణవతియగు దేవియుఁ గావించినసత్కారమువలన నేనెట్లు సంతుష్టుఁడఁ గాకుందును!

విజయ చాల వినయపూర్వకముగ నిట్లనెను.—“మహారాజా! తమకుఁ గావించిన యీసత్కారమంతయు వట్టికృత్రిమము. దాంభికము. కేవలమృగతృష్ణ. మృగతృష్ణయందు సంపూర్ణముగు జలాభాసముండియు నొక్కజలబిందువైన నుండనట్లు నేఁటిసత్కారము వట్టికపటము. అందు వాస్తవమగుస్నేహము సుంతయు లేదు.”

చంప—నీవట్లు పలుకుట సత్యము నవమానించుట. నేఁటివఱకుఁ బరులమాటల విశ్వసించుటవలననే యోరాష్ట్రమహీబారాజవంశములకు వైర మింతవఱకుఁ బెరిఁగినది. ఇఁకనుముందునుండి యైకమత్యము నంది స్వాతంత్ర్యసంపాదనకై ప్రయత్నించుట మాని నీవంటి యల్పబుద్ధియగు బాలికవాక్యముల నమ్ముట నేను శ్రేయమని తలంపను. ఎవ్వరిప్రోద్బలముననో, నీవు నన్నుఁ దప్పుదారిఁ బట్టింప వచ్చితివో, నేను నీపలుకుఁ బాటింపను.

విజ—మహారాజా! నేను తమ్ముఁ దప్పుఁద్రోవఁబట్టించుటకును దమలో వైరముఁ బెంచుటకును వచ్చితినని తమరేల తలపవలయును! హీరాదేవి సత్యమూర్తిగను విజయ యసత్యమూర్తిగను మీకుఁ గన్పట్టుటకు హేతువేమి! నేఁటివఱకు హీరాదేవి తమయెడ నెట్టిచర్యల నొనరించియుండెనో. మొదట నొక్కసారి యవి పరికింపుఁడు. అట్టిమాన్యగర్వముల, ఎన్నికష్టములో వ్యాపారమున నట్టిమాయికప్రేమపాశముల సాత్త్వికప్రేమ యెట్టు లుప్పతిల్లఁగలదో యోజింపుఁడు. ఢిల్లీలోఁ దమకు ద్వాదశసహస్రాధికారిత్వము లభించెననియుఁ, దమ రమీరులుగ నొనరింపఁబడిరనియు నెప్పుడు హీరాదేవి వినెనో యప్పటినుండియు, నామె యీకపటరూపము ధరించినది. తమప్రార్థనా

పత్రికపైఁ దమకు విరుద్ధముగ గుప్తమంత్రణముఁ గావించినట్టియు, రెండుదినములక్రిందటనే సభామందిరమునఁ దమకు విరుద్ధముగజనుల తెచ్చగొట్టుటకై యఱచినట్టియు, హీరాదేవి యొక్క-[illegible] వనితయు, సరళయు, సత్యసంధయు నెట్లాయెను. ఏనోములపరివృత్తుఁడు హీరాదేవిని శాశ్వతముగ వదలివైచెనో, యేయాదరసత్కారచింత హీరాదేవిని సంవత్సరములనుండి స్పృశించుట లేదో, యేమైత్రికల్పన హీరాదేవి యెన్నఁడును దనచెంతనడుగైన నిడనీయలేదో, యేస్వతంత్రతాప్రేమను హీరాదేవి మాత్సర్యాగ్నియం దాహుతి యొనర్చెనదో, యానోమలమనఃపరివృత్తులు, నాయాదరసత్కారచింత, యామైత్రికల్పన, యాస్వాతంత్ర్యప్రేమము, నెట్టియనుభవాంతరము లేకయే, మఱి యేప్రబలకారణాంతరము లేకయే స్వయముగ నుజ్జీవితములుగాఁగలవా! అంతరంగికములు బహిరంగములునగు హేతువు లెవ్వియు లేకయే, యొక్కరెండుదినములలో ద్వేషమునుండి స్నేహము, మచ్చరమునుండి యాదరము శత్రునుండిమిత్రము, ఘాతుకినుండి దేవి, యెట్లు సంభవమగును! నేటిహీరాదేవివర్తనము కేవల కపటమయమనియు, మాయాభరిత మనియు నమ్మఁగల్గించుటకీకారణములు చాలవా!"

విజయమాటలు విని చంపతరాయలు చకితుఁడయ్యెను. అతఁడు హీరాదేవిపూర్వవృత్తములను నేఁటిచర్యలను, నొండొంటితోఁ బోల్చుచుండెను. విజయ మఱింత యావేశమున నిట్లనియె:—ఇన్నికారణములుఁజాలకున్నచో, హీరాదేవినైచ్యమునకు మఱియొక నిదర్శనము నీగలను. మహీబారాజకుటుంబమును సమూలముగ వినష్ట మొనరింప నామె, ఢిల్లీకేగి పాదుషాతోఁ దమరు రణదులహాఖానుని బంధించినవృత్తాంత మంతయుఁ జెప్పుటకై మాతండ్రిగారిని బంపియుండెను.

తండ్రిగారిమాటలపై రోషనారాబేగమునకు నమ్మిక కలుగకుండుటచే
వారచ్చటనే బంధింపఁబడిరి. అది యప్రస్తుతము. రోషనారబేగము
తండ్రిగారిమాటలు విశ్వసించి యుండినచో నేఁడీమహారాజవంశ
మున కింతటియాపద వచ్చియుండునో' కదా! మహారాజా! ఢిల్లీపా
దుషావలనఁ దమకు సమూలవిధ్వంసముఁ గల్గింపఁగోరు నాహీరాదేవి
యేఁ దా తమతో నింతటిసఖ్యవర్తన మొనరించునది?

చంప — హీరాదేవి తొల్లింటివర్తనములు నాజ్ఞప్తియం దున్న
వి, కాని నేఁటియాచరిత్ర బొత్తుగ మాంత్రికమని యెట్లు చెప్పన
గును!

విజ — ఆర్యా! హీరాదేవి మొదట ఘాతుకి. ఇప్పుడు రాక్షసి
యైపోయినది. తొలుత నీచములగు హీరాదేవిచర్యలు నేఁడు ఘోరము
లగుచున్నవి. మున్ను హీరాదేవియుద్దేశ మమానుషమై యుండెను.
అది నేఁడాసురమయి పోవుచున్నది. హీరాదేవి మాయావిని యగు
బుందేలఖండశూర్పణఖ. ఆమె పూర్వప్రస్తావ్యాపారములయందు
భేదము వొడమియే యుండుఁగాక. ఆమెయందలి గుణములుమాత్ర
మెన్నఁడునుగలుగఁజాలవు. వ్యసనియగువాఁ డొకవ్యసనమును విడి
చినను, వెంటనే ఘోరతరమగుమఱియొకవ్యసనమునఁ జిక్కును. ఇట్లే
హీరాదేవి మునుపటితననైచ్యమును వీడినది. కాని వెంటనే యామె
నవీనమగు నాసురస్వభావమును స్వీకరించెను.

చంప — హీరాదేవియందు సద్గుణములు రావని యంగీకరింప
వచ్చును. కాని యామెస్వభావ మాసురమైపోయినదని యెట్లంగీక
రింపనగును! ఆమెస్వాగతము పూర్తిగమాయాన్వితమని యెట్లు చెప్పఁ
గలవు!

విజయ ముఖముపై వెలయునత్యభావమునఁ జంపతరాయల దృష్టి నాటుకొనిపోయెను.

విజ— నేను పరిత్యక్తమునుగఁ జూచినదియు వినినదియు నాధారముగఁ గొని నేనీమాటఁ జెప్పుచుంటిని.

చంప—నీవేమి చూచితివి. ఏమి వింటివి.

విజ—నేనామోముఖమున నే యామోహనసుందర నడఁగియుండు నానుకభావపరిపాకమును గాంచితిని. ఇదికాక నేఁటిరేయి యాస్వగతమును మిషఁ బన్ని యామె యేకాకసకృత్యమును గావించఁగోరుచున్నదో నేను స్వయముగ వింటిని.

చంపతరాయ లాతురతతో నిట్లడిగెను:—ఏమి! ఆరాకసకృత్య మేదియో చెప్పుము.

విజ—మహారాజా! నింద్యమగు నాహీరాదేవికృత్యమును దుచ్ఛమగు నామెయుద్దేశమును నోట నుచ్చరించుటకూడఁ బాతకమని తోఁచుచున్నది. ఆమాట చెప్పుటకు నొకటిరెండుగంటలపూర్వమే హీరాదేవిముఖ మతిభయావహమైపోయెను. ఆమాట విని శంభ కిఁడు వినంతనే మహాగాఢశత్రుండుగూడ భయభీతుండై పోయెను. నాకా మాట వినినంతనే ప్రాణసంకటమై పోయెను. ఆమాటయే నేనిప్పుడు పలుకవలసియున్నది. చెప్పకయుండఁ దప్పదు—మహాత్మా! హీరాదేవి రేపటిభోజనమున విషము గలిపి తమప్రాణములఁ గొనఁగోరుచున్నది.

చంప—ఏమి! హీరాదేవి నాకు విషమిడఁ గోరుచున్నదా! కాదు. కాదు. అట్లెన్నఁడుఁగాజాలదు. నీవసత్యము పలుకుచున్నావు.

విజ—లేదు మహారాజా! నేనిప్పుడు నసత్యముఁ జెప్పను. తమరు నమ్ముఁడు. నేను నిజముఁజెప్పుచున్నాను. వింధ్యవాసినీదేవి

సాక్షిగఁ జెప్పుచున్నాను నేనెప్పుడు నసత్యముఁ బలుకుట యెఱుఁ
గను.

చంప—ఐన నీమాట యథార్థమే యగునా? హీరాదేవి నాకు
విషమిడఁగోరుచున్నదా?

విజ—ఔను. మహారాజా! యథార్థము. విజయ యెప్పుడు
సత్యమునే పలుకును. తమరు నన్ను విశ్వసించినను సరే. విశ్వసింప
కున్నను సరే. మఱొక్కసారి చెప్పుచున్నాను. రేపటిభోజనమున
విషము కలుపఁబడును. మొదటినుండియుఁ దమ రేదేనిఁ బ్రతిక్రియ
నాలోచింపకున్నఁ బశ్చాత్తాపింపవలసివచ్చును. తమవంటిరత్నము పో
వుటవలన బుందేలఖండమునందలి స్వాతంత్ర్యప్రియు లగునాత్మలు
దుఃఖమగ్నములై పోవును. ఈదౌర్భాగ్య యగువిజయ తన్నుఁ దా
శోషిణిగ నెంచికొని పరితాపమునఁ బరితప్తయై పోవును. మహారాజా!
తమరు నామాటల నమ్మక హీరాదేవివలలోఁ జిక్కకుందురుగాక.
నిష్కారణముగ నాత్మనాశనమునకుఁ గారణభూతులు గాకుందురు
గాక.

చంప—విజయా! నీవు చెప్పినది సత్యమే కావచ్చును. కాని
నాకింకను నమ్మిక కలుగుటలేదు. నీమాటల విశ్వసించి యొద్దియేఁ
గార్యము సేయఁ జిదప నీమాట లసత్యములుగఁ బరిణమించినచో
వ్యర్థముగ లోకమున నాకు నగుబాటు వాటిల్లును.

చంపతరాయలమాటలు విని విజయకుఁ జాల విచారము గలి
గెను. అతనితో నింకనేమియు సంభాషింపకయే యటనుండి వెడలి
పోవలయునని యామె యొకమారు తలఁచెను. తనమాటలపై నాతనికి
విశ్వాసము లేనప్పుడు కానున్నదేదియో యగునని యెంచెను. కాని
తానాయాలోచనము నుదర్చునది యెవ్వరిఁ గూర్చియో—త ప్రాణప్రియుఁ

దగుభద్రసాలుని తండ్రినిఁగూర్చి యని యామెకు జ్ఞప్తికాఁగా నామె యాయాలోచనమును విడిచివైచెను. అన్ని తెఱంగులయవమానముల సహించియు, సాధ్యమగునంతవఱకుఁ బ్రయత్నము సల్పి చంపతరాయ లను విషప్రయోగమునుండి తప్పించుట యామె తనముఖ్యకర్తవ్యమని యెంచెను. ఆమె మిక్కిలి వినీతయై యిట్లనెను.

“మహారాజా! నామాటలపైఁ దమకు విశ్వాస మొదవుట కేమి యొనరింపనగును. నామాటలందలి యాథార్థ్యము తమకెుకుల నెట్లు ప్రమాణితము కాఁగలదు?”

చంప—ఎద్దియేని ప్రత్యక్షప్రమాణముఁ జూపిన విశ్వసింప వచ్చును.

ఆసమయముననే చంపతరాయల కోకమంగళమూర్తి గాంభీర్యభరితముగఁ దనవంకకు వచ్చుచుండుట కానవచ్చెను. అతఁ డేమి యో పలుకఁబోవుచుండ నింతలో నామూర్తియే యిట్లుగ్గడించెను.

“చంపతరాయా! నీవు నన్ను గుఱుతించితివా!”

చంప—“ఆ”

మూ—నీవు బాగుగ నెఱుఁగుదువుగదా నాకసత్యమన్నఁ గడు నేవగింపని!

చం—ఆ.

మూ—నామాటయందు నీకు విశ్వాసముండునా!

చాలసేపటివఱకు యోచించి చంపతరాయ లాయొకటియుత్తరమునే యొసంగెను.

అదివిని యాభవ్యమూర్తి ప్రసన్నతతో నిట్లనెను:—

“చంపతరాయా! ఈబాలికమాటలయం దవిశ్వాసము వీడుము. ఈమె సత్యమూర్తి. ఈమె నీతోఁ బలికినదంతయు నిజము.”

చంపతరాయ లేమియు ననలేదు.

మూ—హీరాదేవియాచరణముల విమర్శించుటకు నాకధికారము లేదు. ఐనను నీకుఁ బ్రతికారమొనర్చుట కామెపన్నినయుపాయము నాకిష్టము కాదు. నీకుఁబ్రతికృతి యొనర్చుటకై నీప్రాణములఁ గొనుటకై నేను హీరాదేవికన్న నెక్కువయాతుర్యముతో నున్నాను. నిన్నీలోకమునుండి పంపివైచుటయే నాతీవ్రప్రతిజ్ఞ. ఐనను నేను హీరాదేవియాసురమార్గము నవలంబింపనేరను. చంపతరాయా! యుద్ధక్షేత్రమున నాతో ద్వంద్వయుద్ధముఁ జేసి చచ్చుట నీకిష్టమైనచో విజయమాటల సంపూర్ణముగ విశ్వసించి రేపటియాపదనుండి కాపాడుకొను నుపాయ మరసికొనుము నాప్రతిజ్ఞను స్మరించుచు—నా శత్రుఁ డన్యహస్తమున, నదియు నింతనీచముగఁ జంపఁబడుట నేను సహింపఁజాలను."

చంపతరాయలు చాల కలఁతఁజెందెను. అతఁడు తనఖడ్గపుంఖముపైఁ జేయియిడి యెదుటివ్యక్తి వంకకుఁ జూడసాగెను. ఆసమయమున మరల నావ్యక్తి మిక్కిలిశాంతభావమున నిట్లుపలికెను:—

"శస్త్రప్రయోగమున కిది సమయముగాదు. నాకోమలమనోవృత్తిప్రేరణచే నిన్నిపుడు హీరాదేవిఘోరకృత్యమునుండి రక్షింపఁ గోరుచున్నాఁడను. నీపైఁబడనున్నయాపద నీకు నేను మున్నుగనే తెలియఁజేయ యత్నించితిని. కాన నీహృదయముఁగూడఁ గొంతకరఁగి యుండును. ఇట్టిసమయమున మనయాయుధములు సంపూర్ణముగఁ బనిచేయఁజాలవు. చండకరుఁడు భూమిని సంతప్తమొనరించుచుండ వైరాగ్నిఁ బ్రజ్వలింపఁజేయు మనమస్తములఁగూడ బాగుగఁ గాల్చుచుండ, నెదుట శవరాశి పడియుండ, రుధిరప్రవాహములు ప్రవహించుచుండ, నారక్తమునసే మనమిరువురము సంసిక్తులమై యుండ నాసమ

యయమున మనశత్రువులు పరియుక్తములు కావలయును. ఇట్టిశాంతి మయ మగునిశాసమయమున, శయనాగారమున నెప్పుడు నెట్టివీరున కుఁగాని జచ్చుటకుఁగాని చంపుటకుఁగాని యిచ్చవొడమఁబోదు.”

చంపతరాయలు కామాట సమ్మత మయినది. అతఁడు కృపాణమునుండి తనచేయి తీసివైచెను.

మూ—చంపతిరాయా! నా కార్య మంతయు విజయ కావించివైచినది. ఇంక నేను పోవుదును. నీవీమెమాటయందు విశ్వాసముంతువుకాదా!

చం—ఉంతును.

కొంచెముసేపటిలో నాభవ్యమూర్తి యదృశ్యమైపోయెను.

విజ—మహారాజా! ఇప్పుడు నామాటయందుఁ దమకు విశ్వాసము కలిగినదా?

చం—శుభకరణునిమాట నెవ్వరు విశ్వసింపరు! శుభకరణుఁడు నాకు శత్రువు. స్వాతంత్ర్యమునకు శత్రువు. ఐన నాతఁడు సత్యమునుండి తొలఁగువని స్వప్నముననైన నేనంగీకరింపఁజాలను. విజయా! హీరాదేవిసమ్మాన మంతయు వట్టినటన యని నాకిపుడు సంపూర్ణవిశ్వాసము గలిగినది. తనవంచనం బడి రేపు నేను మరణింపవలయు నని యామె వాంఛించుచున్నది. దానినుండి తప్పించుకొనుట కుపాయముఁ బాక నేదియోని నీవే యెఱింగింపుము.

విజ—(మిగులసంతసముతో) మహారాజా! తెమరు దయయుంచి నాపలుకుఁ బాటించి నాప్రయత్నమున సఫలంగుంవకాశము నాకొసంగినారు. రేపుభోజనసమయమునఁ దమయెదుట నిడుభోజనపాత్రము స్వీకరింపక యెద్దియోదోసము నెంచి దానిఁ ద్రోసివేయుఁడు.

ఇడికాక, హీరాదేవి తమ్మేపదార్థము భుజింప ననురోధ మొనర్చునో దానిఁ దమదు భుజింపవలెను. అంతే—ఇఁక హీరాదేవి యూట యే మియు సాగదు. రేపుదయమునసే నేను మొదట గిరిజతోఁ గలిసికొని వృత్తాంత మంతయు నడిగెదను. ఏదేని విశేషవిషయ మున్న సర్వ రమే తమ్ముఁ గలిసికొని తెలియఁజేసెదను. కాని భోజనసమయమున అకుఁ దమ్ము నేఁగలిసికొనకున్నచో నేనిప్పుడు చెప్పినట్లు చేయుఁడు.

చంప—(శాంతముగ) సరియే. నాకంతయుఁ దెలిసినది. కాని నీవు హీరాదేవిపాత్ర లెటింగించుచుండు నీగిరిజ యెవరు!

విజ—ఆమె హీరాదేవికిఁ జాల విశ్వాసపాత్రయగునొకదాసి. కాని గిరిజ యామె యయోగ్యకఠోరకార్యములకుఁ జాల వగచుచుం డును. ఆగుప్తమంత్రణావృత్తాంత మామెయే నాకెఱింగించెను.

చం—ఇప్పుడిలఁ గల్గురాజులు సరదారులు నందఱు నానాఁటి మంత్రణయందుఁ బాల్గొంరా?

విజ—చిత్తము. మఱియు నప్పటినుండియు వీరందఱు నిచ్చట నిలిచిపోయిరి.

చం—నాప్రార్థనాపత్రము నవమానించుటకుఁ, దద్విరుద్ధముగఁ బ్రజలఁ బ్రోత్సహించుటకు, స్వాతంత్ర్యప్రయత్నముల విఘ్నమా పాదించుటకు, నన్నిదుమలఁ బడఁద్రోయుటకునై కదా యానాఁడు మం త్రణము జరిగినది. స్వధర్మమును నాశనముసేయ, బుందేలురబుందే లత్వమును శూన్యమొనర్ప, దేశమును బరాధీనముఁ గావింపనేకదా యానాఁడు వీరందఱు సమావేశమైరి! బుందేలురసంఘశక్తిని, ఐకమ త్యమును విధ్వంసమొనర్చుటయేకదా వీరిముఖ్యాశయము! ఓపరమే శ్వరా! ఇట్టి నికృష్టకార్యములు నీవెట్లు చూచుచుంటివి! ఇట్టి హృదయశూన్యులగు రాక్షసులు నీరాజ్యమున మనుష్యులలో

గలసి మెలసి యొక్లు నివసింపఁగనుచున్నారు. సరే. ఇక్కడి కిదియు నైనది! బుందేలఖండపురాజసంస్థానములనుండి నాప్రార్థనాపత్రిక కుత్తరము లభించినది. బుందేలఖండస్వాతంత్ర్యపతాకక్రింద నొక్క ప్రభువైన నిలువరాఁడని యిఁకఁ దెలిసిపోయినది. ఇఁక వారిమిత్రత్వ శత్రుత్వములు నిర్ణీతము లైనవి. కావున మొదట నీయింటివేగుల నాశ మొందింపవలయును, మంచిది. విజయా! ఇఁక నీవేగుము. నీవు ఢాంఢేరున కేగినపిదప నీజననియగుసుఫలాదేవికి నాసందేశ మొంద జేయింపుము. మహీంద్రాచంపతరాయ లామెపుత్రికాలలామనిస్తులగుణ జాలముఁ గాంచి యెంతయు సంతసించె ననియు, బుందేలఖండమున సుఫలాదేవివంటిమాతలే యుండుదో దేశౌన్నత్యస్వాతంత్ర్యముల విలంబ మేమియు నాశంకింపరాదనియు, నాపలుకులుగ నీవామెతోఁ జెప్పుము. యథాసాధ్యముగ నామె కంచుకిరాయల నుచితమార్గము నకుఁ ద్రిప్ప యత్నించునదిగ నాప్రార్థన యనికూడఁ దెలియఁజేయుము.

విజ—(ఇంచుక ఖిన్నురాలై) మహారాజా! ఇంకను దండ్రి గారి నుచితమార్గమునకుఁ దెచ్చుటకుఁ బ్రయత్నమా! ఇప్పు డాయన ఢిల్లిలో బంధింపఁబడియున్నారు.

చం—నాకతనిసమాచారము పూర్తిగఁ దెలియదు. నీవుఁ దెలిసినది చెప్పుము.

అటుపై విజయా కంచుకిరాయలు హీరాదేవితోఁ గలిసికొనుట, రహస్యాలోచనము సలుపుట, తదనుసారముగ ఢిల్లీ కేగుట, యచ్చట బద్ధుఁడగుట—యావద్వృత్తాంతము నాతనికిఁ జెప్పెను. అది విన నాతనికిఁ జాల సక్కజము జనించెను. అతఁ డిట్లనెను:—"ఇపుడు రోషనారదినములుగూడఁ గడచినవి. ఐన నామె కడుదుష్టురాలు. క్రూరురాలు. కంచుకిరాయలఁ దనకడ బద్ధునిఁజేసి యామె యొనర్పని

దేమి యుండును? కనుకనే వైళము రణదులహాఖానుని నాకడనుండి
విముక్తునొనరించెద. ఏలయన, నాతని విడలక కంచుకిరాయలకు
విముక్తి కలుగదు. (కొంచెమాఁగి యోజించి) ఒరుఁ డెవ్వఁడేనేగి రోష
నారతో రణదులహాఖానువృత్తాంతముఁ దెల్పినను నామెకు నమ్మక
ముండదు. కాన రణదులహాఖాను స్వయముగ నటకేగి తనదుస్థితిఁ
దెలిపికొన్నచో నప్పుడు రోషనార తాన కంచుకిరాయల సాదరముగ
విడిచివైచును."

విజ—అట్లగునెడలఁ దమకు గొప్పకష్టము సంభవించునుగదా!
తమరు రణదులహాఖానుని బంధించి యుంచితిరని పాదుషా యెఱుఁగఁ
గనే తత్సేనలు తమరాజ్యము ముట్టడించును. ఇది పాదుషాతోఁ గల
హామునకు సమయము కాదని తమకు బాగుగఁ దెలియనే తెలియును.

చంద—ఎట్టకేల కెద్దియో యొక్కతెఱఁగున నేను రణదుల
హాఖానుని బంధించినవార్త పాదుషా కెఱుకపడక మానదు. ఇట్టి
యెడ ముందుగనే రణదులహాఖానునివదలివైచుట మేలని నాతలఁపు.
ఢిల్లీలో దర్బారువేళఁ బాదుషా నాయెడఁ జూపినమంచితనమునకు
మాఱుగ రణదులహాఖానును విడుచుట చాలమంచిది. దీననేమియుఁ
గాకున్న నధర్మయుక్తమున లోకనిందకు వెఱచియైనఁ బాదుషా కొంత
కాలము విప్లవముఁ గావింపకుండుటమాత్రము నిక్కువము. అయిన
ఢిల్లీనే నేనిగృహచోరుల ప్రమదించివైతును. ఏకాంతనీతిచే నేను
దర్బారున నమీరుపదవిని నధికారిత్వమును స్వీకరించితినో, రణదుల
హాఖాను నింకను బందెముంచుటవలన దానికేమియు ఫలము చేకు
అదు—జయసింహునియాలోజనము సరిగనున్నది. ఎంతవఱకు బుం
దేలఖండ మంతయు నుచితరీతి సిద్ధపడదో, యెంతవఱకు నిచ్చటిదేశ
ద్రోహులు పూర్తిగఁ గనఁతేఱకుందురో, యంతపర్యంతము బాదు

హాను బహిరంగముగ నెదుర్కొనుట తగదు. అతనిని మాయతో నుంచఁదగును. ఇంతలోనతనితోఁ బగపెంచుట బుందేలఖండమునకు హానికరము. రణదులహాఖానును వదలివైచుటవలన శాకేమియు నష్టము గలుగదు. నీవునాయెడఁ గావించినయుపకృతికిఁ బ్రతికృతి పూర్ణముగ నెట్లును దీఱదు. ఐన నేనునీజనకునిఁ దప్పక క్షేమశీఘ్రముగ విడిపింతును. రణదులహాఖానుని విడిపించివైచి ఢిల్లీకిఁ జేర్చుటా రేపువేకువనే యెవనినైన మహీంబౌకుఁ బంపుదును. ఇఁక నీవు చనుము. చింతాశంకలఁ దక్కియుండుము. నీతండ్రి యనతికాలముననే ముక్తుఁడై యేతెంచును.

విజయ యటనుండి బయలువెడలెను. అస్త్రరి నామెనయనములఁ గృతజ్ఞతాబాష్పములు క్రిమ్ముచుండెను. పోవుచు డామ రుద్ధకంఠమున నిట్లనెను.—"మహారాజా! తమరు మాకెంతయు నుపకారాం [illegible] గెష్టై తమయెడఁ జాల కృతజ్ఞనై యుందును [illegible] టో స్వాతంత్ర్యసంపాదనమున దమకు మొట్టమొదట ధాంధేరునుండియే సాయము లభింపఁగలదు."

చంపతరాయలశయనగృహమునుండి వెలువడి విజయ వెడలిపోయెను.

* * * *

మఱుచటినాఁడు పెందలకడనే వింధ్యసన్నాహము పెద్దయాడంబరమున జరుగుచుండెను. శుభకరణుఁడుదక్క బుందేలఖండమందలి రాజు లెల్లరు నాఁటివిందునఁ బాల్గొనిరి. పర్వతసింహునిపేరను చంప

తిరాయునిదండనే యుండెను. సదా[illegible]యము నాతని సంతోషపఱచు
టకై పర్వతసింహుఁడు జొక్కియొనసత్కారచేష్ట [illegible]చరించుచుండెను.
హీరాదేవి మిక్కిలిశ్రద్ధతో వడ్డించు నేర్పాటులఁజూచుచుండెను. ఇంత
మంచిపరిభువర్యు లైక్యమందిరనియు వీరెల్లరు స్వాతంత్ర్యప్రాప్తికై
పోరాడుదురనియు, ఛత్రసాలుఁడు లోలోన నుప్పొంగిపోవుచుండెను.
తనజనకునిఁ జంపతిరాయుల [illegible], [illegible]ముగ్నుఁగఁ గాంచి
యతఁడు చాలఁగనచ్చెరువందెను. [illegible] మనోరథము లెల్ల సఫలములు
కానున్నవని హీరాదేవి తలఁచుచుండెను. సన్నాహమంతయు నయి
నది. హీరాదేవి మనమునఁ గులుకుతగలు లేవఁదొడఁగెను. [illegible]
ఖవై ఖరిమండిరే జనులకుఁ దనతోఁపలిగుట్టుబాట తెలియునేమోయను
భీతిచే నామె యించుకతడ వటనుండి తొలఁగియుండెను. భోజనారం
భసమయ మాయెను. చంపతిరాయలు విచారనిద్రనుండి యొక్కసా
రిగ మేల్కాంచెను. పక్వాన్నభరితమగుతనముంగిటిబంగరుపాత్రముఁ
దిలకించి యతఁడిట్లనెను:— "నేను బంగరుపాత్రమున భుజింపను.
కాన దయసేసి నాకొకకంచుపాత్రముఁ దెప్పింపుఁడు."

హీరాదేవి నేఁడెట్లైనఁ జంపతిరాయులఁ గడుసంతుష్టునిఁ జేయఁ
గోరుచున్నదని పర్వతసింహుఁడు తలఁచుచుండెను. అతనియాకోర్కె
నుఁదీర్చుటకై నవ్వుచు నతఁడిట్లనెను:— "మఱొకపాత్రి మేల! నాపా
త్రము వెండిది. రండు నేఁడుమన యిరువురిపాత్రముల మార్చుకొం
దము. ఈన సిపేరిమయమగువ్యాపారము మనకెల్లపుడు స్మరణయం
దుండుగాక."

చెంతనున్న పాచకుఁడు పర్వతసింహునియాజ్ఞను వైళంబ పాలిం
చెను. పర్వతసింహుఁడు కడుహర్షమున [illegible]పాత్రమందలిపదార్థ
ముల భుజించుట కారంభింపఁ జంపతిరాయలకు మరల నొకసారి విజ

యు చెప్పినది నిక్కము కాదా యనిసందియము గలిగెను. ఇంతలో హీరాదేవి తిరిగి యటకు వచ్చెను. పాత్రములు మాయమైయుండుట జూచి యామె కను క్షుభితహృదయమున నిట్లనెను.—

“ఏమైనది! పాత్రము లెవరు మార్చిరి! ఇపు డేమగునో! ఇందు నగముపదార్థములు తినవైచిరే!”

హీరాదేవివ్యాకులతం గాంచి పర్వతసింహుండు నవ్వుచు నిట్లు వలికెను —“ లోకమున మైత్రి స్థిరపఱచికొనుటకై యుష్ణీషముల నన్యోన్యము మార్చుకొనుచుందురు. మేము మాపాత్రిలను మార్చుకొంటిమి! ఇందాశ్చర్యపడుటకు నాతురతపడుటకు నేమున్నది!”

ఆసమయమున జంపతరాయలు దృఢగంభీరదృష్టితో హీరాదేవివంకం జూచుచుండెను. ఆమకుం దనభవిష్యము విస్ఫుటముగం గన్పట్టందొడంగెను. ఇంకం దనసౌభాగ్య మొకటిరెండుగంటలకంటె నెక్కువసేపుండదని యామె తెలిసికొనెను. శత్రునాశముకొఱకు పన్నినపన్నుగడ తననాశమునకే యయ్యెనని యామె కెంతయు శోకము గలిగెను. ఆశోకమునసే యామె యింక మాటాడక తనశయనాగారమున కరిగెను.

చంపతరాయ లింత [illegible] గ [illegible] సముగ [illegible] [illegible] నిముసోన్నావములం బరి[illegible] కుచుండెను. అయి పో [illegible] [illegible] పర్వత [illegible] సింహుం [illegible] బ [illegible] యుండెను. “ [illegible] [illegible] సింగలిపహా [illegible] విషము కలిసియున్నది. ఇం [illegible] బహుసైన ప్రమాదము.”

చంపతరాయలు పర్వతసింహునిభోజనమధ్యముననే మాన్పించినను ఫలమేమియు లేకపోయెను. ఒక్కగంట యగునరి కాతనిపై విషప్రభావము కన్పడ వచ్చెను. వివిధౌషధము లొసంగంబడినవి. ఓఝాలోని గొప్పగొప్పవైద్యు లెన్నియోయుపాయము లొనర్చిరి. కాని

హీరాదేవికలిపినవిష మనన్యప్రతిఘటనీయప్రభావశాలియై యుండెను. పర్వతసింహునిశరీరపాటవ మాతఁడంతకుఁ గృశించిపోవుచుండెను. రాజవైద్యులందఱు నిక గడియ రెండుగడియలలో మహారాజుగారు కాలుని కతిథులు గాఁగలరని చెప్పిరి. ఆప్తస్థితులగువారెల్లరు మిక్కిలి దుఃఖితులైరి. విమలాదేవునిరోదనము మితిమీఱిపోయెను. తుదకుఁ బర్వతసింహుఁ డతికష్టమునని ట్లు వాక్రుచ్చెను. “ నాకొఱ కెవరును విచారింపకుఁడు. నేనొనర్చినఘనకార్య మేదియునుఁ దలచికొని నాకొఱకుఁ బ్రజలు దుఃఖించుటకు నేనట్టిదేమియు నాజన్మమునఁ గావించియుండలేదు. బిడ్డా! విమలా! నేఁడు నేనిన్ను బంధనములనుండి విడిపించుచున్నాను. ఇఁక నీవాపాతకి హీరాదేవికడనుండకుము. ఈశ్వరుఁడు నీకు మంగళమొసంగుఁగాక!”

పర్వతసింహుఁడు చాలఁగఁ జెప్పఁగోరుచుండెను. కాని బాధ మిక్కుటమగుచుండుటచే నేమియుఁ బలుకఁజాలకుండెను. కొంచెము సేపాగి యతఁడు మరల మెల్లమెల్లగనిట్లనెను —

“ చంపతరాయా! నేటిదనుక నేను మీయెడఁ గావించిన యనుచితనీచవర్తనమునకై నన్ను మన్నింపఁగోరుచున్నాను. నన్ను క్షమించితిమని వచింపుఁడు.”

చంపతిరాయలు రుద్ధకంఠమున నిట్లనెను —నేను మిమ్ము క్షమించితినో లేదో మీకెల్ల తెలియనగును! ఈశ్వరకృపవలన నెట్లో మీరీయాపదనుండి తొలఁగితిరేని, నేను మిమ్మెంతగ క్షమించితినో మీకెఱుకవగును.

పర్వ—ఇఁక నే బ్రతికెదనని యాసించుట వ్యర్థము. నేటివఱకు నేఁగావించినదుష్కృత్యములవలనఁ గలిగెడుపరకపీడ యెట్లును గలుగును. కాని యిప్పుడు గలుగుచున్నవేదనవలననే కొంత మనశ్చాంచల్యమునాకుఁ గల్గుచున్నది.

మొదలిడినది. ఇంక నే బ్రదుకునాశ నిరర్థకము. మృత్యువునాకు జాల చేరువగం గన్పించుచున్నది.

తర్వాతం గొంతసేపు పర్వతసింహుండు విశ్రాంతి తీసి కొంచెము ఆగిన వెనుక మరల నాతండు చిక్కిన ఓపికతో బలుకసాగెను —

"అహాంతకి యిట లేదుకద!"

హీరాదేవి యట లేదని యతనికిం దెలిపినతోడనే మరల నాతం డాకృశించుచున్నస్వరమున నే యిట్లనెను —

"బాగున్నది. అవసానకాలమున నా పాతకిని కన్పడకుండుట యు సద్భాగ్యమే. చంపతిరాయా! కొంచె మింకనుం జెంతకురంపు. హృదయము తేలికపడునంతవరకు నేను సుఖముగ మరణింపం జాలను. ఈసమయమున నిలంగూడియున్నరాజు లందరిముందుల నేనియో ర్ఛారాజ్యమును మీకిచ్చుచున్నాను. మీరీసింహాసనమున ఛత్రిసాలు నాసీనుంజేయుండు.

చంప — వలదు మీయాజ్ఞను నెఱవేర్పంజాలను. ఓర్ఛా రాచగద్దెకు నుత్తరాధికారి యువరాజు విమలదేవుండేకాన ఛత్రిసాలుండు స్పృశింపనైనంజాలండు. విమలదేవుని గద్దెపైం గూరుచుండం బెట్టి కాపాడుచుండుటమాత్రము నాకర్తవ్యమగును.

పర్వతసింహుండు కడునాశ్చర్యమున నిట్లు పలికెను — ఏమి! విమలదేవుండు గద్దె నెక్కునా! చంపతిరాయా! విమలదేవుండు రాజ సింహాసనారూఢుండగుటకు నర్హుండై యుండునుం గాండు. అతండు నా కొడుకు కాడు. శాస్త్రసమ్మతముగ నుత్తరాధికారియుం గాడు. నాకు వాస్తవమున నుత్తరాధికారులు మీరే. కనుక నేనోర్ఛారాజ్యమును మీకిచ్చినైచుచున్నాను. ఛత్రిసాలుం డోర్ఛాసింహాసనముపైం గూ

రుచుండుట నాకోరిక. విమలదేవుఁడతనితోనుండి సౌఖ్యముగఁ దన కాలముఁ బుచ్చఁదలఁచెను. వింధ్యవాసినికూడ మహోత్సవసమయమున నిదియే తఱియిచ్చుగాఁ దెలిపెను. విమలా! నీవెవరవో నాకుఁ జెప్పుము. పిదప నేను శెపిదంపునరకమునకుఁ బోవసిద్ధపడుదును"

ఆసమయముననే హీరాదేవి కర్కశరవమున నఱచుచు నాగది లోనికిఁజొచ్చివచ్చెను ఆమె యిట్లు పలికెను.—"[illegible]రకమునకుఁ బో యినను సరే. విమలదేవునిఁ గూర్చి యొకక్షణమైనఁ [illegible] నీవు స్వతంత్రుఁడవు [illegible] కనుక నీతోడు నిచ్చుటరాజలంపటతో డనుఁ జెప్పుచున్నాను. [illegible]దేవుఁడే యోగాభ్యాసము [illegible]రాజు. అతనికే గద్దె [illegible] ప్రయత్నముగ నౌరుని [illegible] మధ్యింపఁజేయు నెన్నఁడును బ్రియత్నింపరాదు"

ఇదివినిన పర్వతసింహునకు మేరలేనికోపము కలిగెను. క్రోధమునూలమున నాతనికి మృత్యువు కొంతముందుగనే [illegible] మోయుని యెల్లరకు భయము గలిగెను లేచి నిలుచుటకై యత్నించు చాలవ్యాధులగాసి [illegible] సలిపెను. నిలువ సాధ్యముకాదని కూర్చుండ నైనఁ బ్రయత్నించెను అదియు నశక్యమగుటచేఁ బట్టరానికోపము తో నాతఁడు హీరాదేవివంకఁ జూడనారంభించెను.

ఇంతలో హీరాదేవి యతనిచెంతకు వచ్చి నిల్చి తన సౌభాగ్యా లంకారముల దీసి విసరివైచుచు, లలాటమందలి తిలకముఁ దుడిచివై చుచు నిట్లు పలికెను —"హీరాదేవి నీభార్య కాదు. ఓర్ఛారాజమా తపైఁ గోపముఁ జూపుటకు నికేమియు నధికారములేదు"

పర్వతసింహుని కోపము పరమావధి నందెను. తనదేహమున మిగిలియున్న సమస్తశక్తినిఁ బ్రోవుచేసి యతఁడిట్లనెను.—

'పో! పాపినీ! రాక్షసీ! హంతకురాలా! చండాలురాలా! అధ
మురాలా!—" ఇంక నాతని కెక్కుడు పలుకుటకు శక్తి లేకపోయెను!

పదునాల్గవప్రకరణము.

కార్యసాఫల్యమునకు విఘ్నము

ఆంధ్రాధిపతి యగుపంచాననుఁడు సామాన్యమృగముల పాలిటి
భయంకరదండధరుండై [illegible] సింహాసనముపై గాని కఠినాధికముగు
పేరిను యుండెను. సూర్యదేవుఁడు విశ్వము నాత్మతేజస్సత్త్వమునఁ బరిం
చుచున్నను గగనోద్యానవిహారిణి యగుమధ్యకన్య (కన్యారాశి) పై
శీతలదృష్టిప్రసారమే యొనరింపఁగోరును తేజస్సులకు సూర్యచంద్రు
లసైతము లుప్తప్రాయులుగ నొనర్చి యహంకారగర్జనములతో గగ
నవీధినల్లాడలఁ దాండవించు మేఘదేవుఁడు నిజాశ్రితులపై నానంద
మునఁ గృపావర్షముఁ గురియుచున్నాఁడు. ఆవిధముననే ఢిల్లీసింహాసన
ముపైఁ గూరుచుండి ప్రజల ననేకవిపత్తులపాలొనర్చు మహాధర్మాంధుఁ
డగుపాదుషాహాకు సంతోషపురమున ననేకవిధముల సంతానానందమున
మగ్నుఁడగుచుండెను ఆసమయమున నతఁడు మత్తావేశము, రాజ్య
తృష్ణ, అధికారమదము, మున్నగుదుర్గుణములచే విముక్తుఁడై, పేర్మి
స్వభావుఁ డయ్యెను. రాజ్యపాలనమునఁ గుదురని మనశ్శాంతి, పం
డితులతో శిష్టగోష్ఠివిమర్శనమునఁ గలుగనిసుఖము, కుమారుజుడువుటచే

గలుగని యానందమునఁ దనప్రియపుత్రిక యగు బదరున్నిసాను గాంచు టకో డదేరకుఁ గలుగుచుండి యతఁడు చాలకాలమునుండి యిట్లే కృంగియే యుండెను. తనకుమారులు తనవలెనే దురాశాపూరితులై పెత్తనాసిద్ధికై తన్ను సింహాసనభ్రష్టునిఁ గావింప వెనుకాడరను భయంకరశంకా పీడితుఁడై యాతఁడు యథాశక్తిని వారికి దూరముగనే యుండెడి వాఁడు. రాజపుత్రియగు జేబున్నిసా తక్కుంగల యంతఃపురకాంత లనే పోలి స్వసఖీపరివృతయై యుండెడిది అంతఃపురమునందలి యావ శ్యకార్యములందే మగ్నయై యుండెడిది. అందుచేఁ బాదుషాదృష్టి విశేషముగ నావంకకుఁ బోవుటలేదు. బదరున్నిసా మందహాసవదన. నిష్కపట. సరళ. మిగుల బుద్ధిమతి. మఱియు బాల్యమునుండియుఁ దండ్రియగు నలంఘీరామెను బహువిధములఁ బ్రేమించుచుండెను. రాజకీయము లగు చిక్కులచేఁ దనమన మాకులితమైనప్పు డాతఁడు రాజసభనుండి వెలికి వచ్చి కుమార్తెయగు బదరున్నిసామందిరము దెస కరుగుచుండును.

నేఁ డాంతరంగిక రాజసభలో దేవగడదుర్గవిషయము చర్చింపఁ బడెను. అందుచే సార్వభౌముని మనసు కొంచెము వ్యాకులిత మయ్యెను. బహదూర్‌ఖాన్ కోట చిరకాలమునుండియు ముట్టడించియున్నను దానిని స్వాధీనపఱచుకొన లేదయ్యె. శీఘ్రముగఁ దనసాయమునకై యొకమహాసైన్యము రాకున్నచో ముట్టడి యెత్తివేయఁబడునని యతఁ డొకపత్రముఁగూడ నంపెను ఈవిషయమును చర్చించుటకే నేఁడు పాదుషాహు దననియమితసభ్యులఁగూడి యాంతరంగికసభాస్థానమునఁ జాలసేపు కూరుచుండనయ్యెను. తుదకు జయసింహుఁడు దేశమున నందందు విచ్ఛిన్నమై తిరుగుచున్న కొంతసైన్యము నొకమాసములో రప్పించి, దేవగడమునకుఁ బంపెదనని చెప్పెను. అట్లే నిశ్చయించి

పాదుషా యాంతరంగికసభనుండి వెడలి వచ్చెను అట్లయ్యు నాతని మనసు శాంతి నందలేదు. అందుచే బదరున్నిసామందిరమునకేగవలసిన యావశ్యకత కలిగెను.

పాదుషాకుఁ బరమప్రియురాలుఁ బ్రధానపత్నియు నగు నాయషా బేగము మందిరమునకు సమీపముననే యమరభువనతుల్యమగు బదరున్నిసానివాసస్థాన ముండెను. దానివెనుకటిభాగమున పావనకాళిందీప్రవాహ ముండెను. ఎదుట గృహోద్యానము ఎడమవైపునఁ దనతల్లియగు నాయషాబేగముయొక్కయు దక్షిణపార్శ్వమున సోదరుఁడగు ముఅజ్జముయొక్కయు నివాసస్థానము లుండెను. ఇట్టి పవిత్రతలచేఁ బరివేష్టితమైన యాస్థానము బదరున్నిసాదివ్యసౌందర్యముచే విరాజమాన మగుచుండెను. అనేకమందిరములను దాటుచు, అనేకములగు విలాసస్థానములందును సమీపస్థములగు సుందరదృశ్యములందును మందిరములందును వినంబడు మధురసంగీతముఁ గొంచెమైన నాలకింపక పాదుషా బదరున్నిసానివాసస్థానముఁ జేరెను. ఆసమయమున బదరున్నిసా యమునానదీప్రవాహము వీక్షించుచు సాలోచనయై కూర్చుండి యుండెను. తండ్రియాగమనవార్త వినఁగనే స్వాగత మొసంగ నామె బయటికి వచ్చెను. ఆమె యత్యంతప్రసన్నవదనయై కాన్పించినను జాలసేపటినుండి చింతావృతయై కూర్చుండియుండుటచే నామెముఖమున స్తబ్ధతాగాంభీర్యములచాయ యించుక కాన్పించుచునే యుండెను. అట్లయ్యు నామె సహజసరళయగుటచే దేవతయట్లుండెను. ఆమెను గాంచఁగనే యౌరంగజీబు మహానందమునఁ దనచింతలనన్నిటి మఱచిపోయెను. బదరున్నిసా యతని వెంటనిడికొని నడుమనున్న పెద్దగదిలోనికి వచ్చెను. పాదుషా కూర్చుండినంతఁ బ్రథమమున లోకాభిరామాయణ మారంభమయ్యెను. కాని యామె మొదటివిచార మామెను

గంభీరముగనే యుంచుటచే, సంపూర్ణముగఁ బ్రసన్నత నొసంగకుండు టచే బాదుషా కామెచింతాకారణ మగుచయ్యెను. సార్వభౌముఁడు ప్రసన్నుఁడై యుండుటఁ గాంచి యామె యాసమయముఁ దనకార్యసిద్ధికై మిగుల నుపయుక్తమైనదిగఁ దలఁచి తనప్రసంగము నీవిధముగఁ బ్రారంభించెను.

“ మహారాజా! ఆకసమందలి యీనక్షత్రము లెల్లప్పు డిట్లాడుచునే యుండును. కాని యాయాటలయందు వానిమన స్సెన్నఁడు విరక్తిఁ గనదు. యమునాప్రవాహము రాత్రిందివము లిట్లు ప్రవహించుచునే యుండినను దానిమనసు గూడ విసుఁగునందుట లేదు. కమలము లెల్లపుడును బుట్టుచునే యుండును. వికసించుచుండును. వాఁడిపోవుచుండును. విదళితము లగుచుండును. ఐనను నవి నిరతానందమున నుండును. వాని కెట్టియాపదయొక్కయు, విచారముయొక్కయుఁ దలఁపే యుండదు. కాని మానవుని యవస్థఁ బరీక్షింపుఁడు. వానిస్వేచ్ఛాభోగములకై యింతసామగ్రి సమకూడియే యున్నను సామాన్యముగ వాఁడువిచారగ్రస్తుఁడే యైయుండును సుఖ[illegible]ములు మిగులఁ గొలఁదిగనే య[illegible]ను. [illegible] [illegible] మున మా[illegible] [illegible]ఁ జెంది వివిధ[illegible] ములకుం[illegible] బరుగెత్తుచుండును [illegible] బరుగెత్తి వానికి సంపూర్ణస్వేచ్ఛ దొరకదు [illegible] ప్రదములగు నిన్నివస్తువులుండఁగనే [illegible] చింతావిపన్నుఁడై యేల యుండవలయునను విషయమునే యాలోచించుచుంటిని.”

తనకొమరితెగంభీరవదనము నవలోకించి యౌరంగజేబుగూడ

మిగుల గాంభీర్యముగ నిట్లనెను —“ అమ్మాయీ ! మానవునిబుద్ధి యెల్లప్పుడు ముందునకే పరువెత్తుచుండునని బహుశః నీవెఱింగియుండవు. తనకు లభ్యమగువస్తువునుండి క్రమక్రమముగఁ దనమనసు దొలఁగించి దుర్లభమగువస్తువుపై మనసు నిల్పుట మానవస్వభావము. వానిచింతాకష్టముల కదియే కారణము. కాని మఱియొకదృష్టిఁ జూచిన నది మానవుని యుత్తమత్వమే యగును. దానిచే వాని యాశయములున్నతములై వానియభివృద్ధికిఁ గారణ మగుచున్నవి. ఒకసాధారణ సైనికుఁడు సేనాని యగుట కిచ్ఛగించును. సాధారణసేనాపతి మంత్రిత్వము నాసించును. ఆమంత్రి సింహాసనసంపాదనేచ్ఛ నుండును. ఈవిధముగఁ బ్రతివ్యక్తియు నున్నతమర్యాదాపదవులకై పరిశ్రమించుచుండును. తుద కొకసామాన్యసైనికుఁడుగూడ నవకాశము లభించిన ముకుటసింహాసనాధికారి యగుచుండుటయే దీనికి ఫలము. ఒకదేశముపై నధికారములభించినంతనే చుట్టుప్రక్కల నున్నదేశములపై వానిదృష్టి ప్రసరించుట సహజము. తనయొద్దనున్నభోగసామగ్రి యంతయుఁ జాలదని యెంచి యతఁడు పరవస్తువుల నపహరించు దురాశకు లోనగును. ఈదురాశయే బాబరు నల్పమగుసమర్కండుదేశమున నుండనీయక యతనిచే హిందూస్థానము నాక్రమింపఁజేసెను. అక్బరునకు సింహాసనారూఢుఁడగుసమయమునఁ గలరాజ్యముచే సంతృప్తి కలుగలేదు. అతఁడు తనజీవన మంతయు హిందూస్థానమందలి యన్యరాజ్యముల జయించుటయందే కడపివైచెను. వంగవిహారదేశముల నతఁడు స్వాధీనము చేసికొనెను. రాజపుత్రస్థానమందలి చాల రాజ్యముల నతఁడు తనసామ్రాజ్యమునఁ గలిపెను. గుజరాతుపైఁ దనయధికారము స్థాపించెను. బుందేలఖండస్వాతంత్ర్యము నంతమొందించెను. హిందూస్థానమందలి విశేషభాగములపై ముగలులయధికా

రము స్థాపింపఁబడినను దక్షిణభాగ మింకను సామ్రాజ్యాంతర్గతము కాలేదు. దానిని స్వాధీనపఱచుకొనుటకై నేను ప్రయత్నించుచున్నాను. ఇది యంతయు మానవుని యుచ్ఛ్రాయత్వమునకును ధైర్యశాలిత్వము నకును ఫలము.

బద— కేవలము దమయొక్కయుఁ, దమసంతానముయొక్క యు సుఖమునుగోరి యింతటిమహాసామ్రాజ్యము స్థాపించినవారు తమ యుచ్ఛ్రాయములు, దురాశలు నెందఱిమానవులయభిలాషలఁ జంపివై చుచున్నవో యెందఱు తన్మూలమున నపరిమితములగు నాపదలపా లగుచున్నారో, యెందఱు తిండిలేక పరమదరిద్రులగుచున్నారో తెలి సికొనుటకై యెన్నఁడైనఁ బ్రయత్నించిరా ! ఈగౌరవసంపదలమూల మున నెందఱు నిర్ధనులుగ నొనర్పఁబడిరో ! ఇంతటిసుఖవిలాససామగ్రి సమకూర్చుట నెందఱు స్వసుఖములఁ గోల్పోయిరో ! దేశదేశవిజయ మునకై యెందఱువనితలు విధవలైరో ! బిడ్డలు దిక్కుమాలినవాం డ్రైరో కదా ! ఇంతటిమహాసామ్రాజ్యస్థాపనమున నెందఱు నిష్పా పులు వధింపఁబడిరో !— దేవరవారు నన్ను క్షమింతురుగాక. భగ వంతుఁ డిట్టిదోసముల సైరించునా ! నిర్భాగ్యులుగూడ భగవంతుని భృత్యులే కదా !

ఔరం—(సగర్వముగ) ఆభగవంతునియిచ్ఛల నంద ఱెఱుం గఁజాలరు. తచ్ఛాసనములఁ దెలిసికొనుట సుసాధ్యమగుకార్యము కాదు. కాని యతనిదృష్టికిఁ బ్రపంచమంతయు సమానమే యనుట మాత్రము నిస్సంశయము.

బద— ప్రపంచమునంతను సమానదృష్టితోఁ జూచుభగవం తుఁడు, మానవులఁ దనభృత్యులుగ నెంచుపరమేశ్వరుఁ డిట్టినిర్బంధ ముల నేల యిచ్ఛగించును ! ఏదియేనొకవ్యక్తి సుఖవిలాసములకై

లక్షలకొలఁదిజనులమరణమును, గోట్లకొలఁదిమానవులదారిద్ర్యమును
నతఁ డెట్లు సహించును!

పాదు—(సాశ్చర్యముగ) అమ్మాయీ! బదరున్నీసా! నేఁడు
నీవిట్టిపొరబాటుమాటల నాడనేమివచ్చినది! నీవంశ మింతటి గొప్ప
సామ్రాజ్యాధిపత్యము వహించుట భగవంతునియౌదార్యముగ నీవెం
చుటలేదా! నిన్నిట్టిపదవి నుంచినవానికి నీవు కృతజ్ఞవు కానక్కఱ
లేదా! మఱియు మనయీమాట లన్నియు భగవంతునికి సమ్మతము
లుకాకున్నచో న్యాయాధికారులుఁ, బండితులు, దేవదూతయాజ్ఞకు
విరుద్ధములని యనరా!

బద—మనకారణమున భగవంతునియనన్యభృత్యుల కెట్టిహాని
యుఁ గలుగనప్పుడే మనకు భగవంతునియౌదార్యముఁ దలపనగును.
కృతజ్ఞతమాటయా! ఆభగవంతుఁడు తనసేవకు నిట్టిస్థితిలో నుంచిన
నందుండియే వాఁడతనియెడఁ గృతజ్ఞుఁడై యుండఁదగు. పండితన్యా
యాధికారులపరిసంగముల కేమి! వారికి రాజధనమునుండి యాత్మజీవన
మునకై కావలసినంతయుపాధి లభించుచున్నది. అన్యాయముపాల
గుపరిజకూడ నేపండితునో, న్యాయాధిపతినో, తనపక్షమునఁ గలిపికొ
న్న, నాతనికి దండము కల్గునను భీతి లేకున్న, నప్పు డాతఁడు త[illegible]లేక
ముగఁగూడ ఫత్వా నొసంగఁగలఁడు. ఇట్టిస్థితిలోఁ బరితప్త[illegible]నకా
ర్య మేది భగవత్సమ్మతమైయున్నది, యేది తద్విరుద్ధముగ నున్నదియని
యాలోచించుకొనవలయును.

ఔరం—భగవత్సృష్టి! దానిఁ జూచుటయుఁ దెలిసికొనుటయు
మనశక్తికి బాహ్యములు.

బద—మహారాజా! భగవంతునిసృష్టి సామాన్యమానవునికిఁ
గూడ సుజ్ఞేయమగునంత సౌష్ఠవముఁ గలిగియున్నది! ఒక్కసారి దేవర

వారు గగనముదెస దృష్టిఁ బఱపుదురు గాక. అచ్చట వేలకొలఁది, లక్షలకొలఁది నక్షత్రములు కన్పట్టుచున్నవి. కాని వానిలో నొక్కటియుఁ దనస్థానమును దాటి పోవఁగోరుచుండుట లేదు. తనప్రకాశము నధికముఁ గావించుకొనఁగోరి యెన్నఁడు నేనక్షత్రమును రెండవనక్షత్రపుగాంతిపై నధికారము వహించుట లేదు. సృష్టిశాసనము తన్నే స్థితినుంచిన నది యాస్థితినే సంతోషముగ నున్నది. ఏకర్తవ్యనిర్వహణమునకై తాను జన్మించినదో యాకర్తవ్యము నెఱవేర్చుచున్నది. దాని కేట్టినాశనదురాశయుఁ బుట్టదు. తన్మూలమున నది యెట్టియు ఔరాగ్యానుచితకార్యము నొనర్చుట లేదు. ఈనక్షత్రములు మాత్ర మాపరమేశ్వరునిసృష్టిలోనివి కావా! స్వసంఘమునఁ దిరుగుట, యాత్మీయుపత్రికల నెఱుంగుటయు, వానికి భగవత్సృష్టిమూలముననే కలిగినవిగదా! ఇట్టిస్థితిలో నన్నిటికన్న ముందుగ మనము వానికార్యములనే యుదాహరణముగఁ గొనవలయును. కాన, నెల్లరురాజులుఁ దమతమరాజ్యములతో నేల సంతృప్తి నందరాదు! నిష్కారణముగ నన్యరాజ్యములపై నధికారము వహింపనేల? హిందూస్థానమును దాము స్వాధీనమొనర్చుకొనుటకుఁగాని హిందువులస్వాతంత్ర్య మపహరించి వారినిఁ దమబానిసలుగ నొనర్చుకొనుటకుఁగాని నమత్కంధు మొగలుల కెట్టి యధికారము కలదు!

ఔరం — అమ్మా! నీవింకను నజ్ఞానురాలవు. సంపూర్ణ మగు ప్రపంచానుభవము నీకు లేదు. సృష్టిశాసనము, బలవత్తరుఁడు, నధికతరబుద్ధిశాలియు నగువాఁడు పరులదౌర్బల్యాజ్ఞానములవలనిలాభముఁ బొందఁజూచుచునే యుండునని మనకు నేర్పుచునే యుండును. ఈనక్షత్రములకు శక్తిసామర్థ్యములే యున్న నవి యెల్లపుడు యుద్ధమొనరించుచునే యుండుట నీవు చూడఁగలవు.

బల—మహారాజా! ఇది యంతయు మాయాబుద్ధిమత్త్వము. స్వార్థమునకై యేర్పఱచుకొనినది. పవిత్రుఁడగు నాయీశ్వరుఁ డెన్నఁడును బలవంతులగువారందఱుఁ దమకన్న దుర్బలులను బ్రదుకనీయకుండుటను సహింపఁజాలఁడు. సామాన్యముగఁ బశుపక్షులు తమకన్న బలహీనులగువాని నంతమొందించుట మనము చూచుచునే యున్నాము. కాని ప్రాణులనెల్ల నుత్తముండ నేనని చెప్పుకొనుమానవుఁడు తనదురాచరణములను సమర్థించుకొనుటకై యిట్టిమిషఁ గొనుట కేమియుఁ గారణము లేదు. భగవంతుఁడు మానవునకుఁ బుద్ధి నిచ్చియున్నాఁడు. మనసునఁ బ్రేమయు సమభావము నొసఁగినాఁడు. యుక్తాయుక్తవిచక్షణజ్ఞాన మొసంగినాఁడు. ఇట్టిస్థితిలోఁ బరులసౌఖ్యమునకై పాటుపడుటయు వారిమహత్త్వాభివృద్ధులఁ దోడ్పడుటయుఁ బ్రతిమానవునకుఁ గర్తవ్యమై యున్నది. బుందేలఖండమందలి సైనికులయొక్కయు యోధులయొక్కయు సంఖ్య చక్రవర్తిసైన్యమునెదుట నత్యల్పమే యగును. కాని యదియే, చక్రవర్తిసైన్యము బుందేలఖండములోనికిఁ బోయి యచ్చటిప్రజల విపన్మగ్నులఁగావించుటకు వారిపై వివిధదౌర్జన్యముల నెఱపుటకు వారిని నిర్భాగ్యులుగ బానిసలుగ నొనరించుటకుఁ దగినకారణము కాదు.

సరిగ నాసమయముననే పాదుషాయాగమనవృత్తాంతము విని బదరున్నీసాతల్లియు, ఔరంగజేబుప్రియభార్యయు నగునాయషాకూడ నచటికి వచ్చి మిగులవినయమునఁ గూరుచుండి యుండెను. ఆమె యీయదను మఱింత యుపయుక్తమని యెంచి తనకుమార్తెపక్షము వహించి యిట్లనెను:—"మహారాజా! బుందేలఖండము సమగ్రముగ న్యాయమును బొందఁదగినయవస్థయం దున్నది. [illegible]త్రసాలుఁ డానాఁడు సంపూర్ణమగు మానవసౌభ్రాతృత్వమున [illegible] మహాత్మ్యార్య

మొసరించియుండఁ దత్ప్రతీకార మాతనిప్రార్థనము న్యాయమైనదే యని యంగీకరించిననాఁడే యొసర్చియుండఁదగినది. అదియుఁగాక బాదుషావారే స్వయముగ నాతని నేదైవవరముఁ గోరుకొన నాజ్ఞా పించి యుండిరి. ఈ సేనకురాలికి మఱియేయితరవిషయమునను జితే లేదు. కాని దేవరవారి యాజ్ఞానుసారముగనే చేయఁబడినప్రార్థనము తప్పక సఫలీకృతమగుఁగాక యని నేఁగోరుచున్నాను.

ఔరం——ఈరాజకీయవిషయములు సామాన్యజనులకు గ్రహింపరానంతక్లిష్టములై యుండును. ఛత్రసాలునికి వరము గోరుకొన ననుజ్ఞ యొసంగఁబడినది. ఆవరము నెఱవేర్పఁబడలేదు. ఇందుఁగూడ రాజనీతి యున్నది. ప్రజలు దీనిని ప్రతిజ్ఞాభంగమని యెంతురుగాక! రాజకార్యనిర్వాహకులగువారిట్టిప్రతిజ్ఞాభంగములను లెక్కఁగొనరు. అనుకూలసమయములఁ బ్రతిజ్ఞ లొనర్పఁబడుచుండును. ఇట్లు కాకున్న దేశమున శాంతిసౌఖ్యములు స్థిరముగ నుండఁజాలవు. నేఁడే కొన్ని నియమముల నేర్పాటుచేసికొని తన్మూలమున బుందేలులకు స్వాతంత్ర్య మొసంగిన వారు రేపే యానియమములలెక్కఁగొనక వివిధవిద్రోహము లొనరింతురు. వారిస్వాతంత్ర్యము ఢిల్లీసామ్రాజ్యవిపత్కారణ మగును. చిక్కుకొన్నసింగమును బోనునుండి విడిచివైచి తాను స్వయముగ నాపన్నగ్నుఁడై యాత్మరక్షణమునకై సాధనముల నాలోచించుచుండుట బుద్ధిమత్త్వము కాదు.

పాదుషామాటల విన్నవారికి యచ్చెరువందలేదు. ఔరంగజేబు స్వవచనభంగ మొనర్చియే యింతటి మహాసామ్రాజ్యము స్థాపించెనని యూమె యెఱుఁగును. మురాదు, షుజాలొసంగఁబడినవాగ్దానముల లెక్కఁగొననివాఁడు. మీర్జుమ్లానుబోలుస్వామిభక్తున కిడినవాగ్దానముఁ ద్రోసివైచినవాఁడు——ఇంతయేల——తనజీవనమంతయు నీశ్వ

రారాధనమునఁ గడప నిశ్చయించికొనియు, దానిని వీడినవాఁడు నగు వాని కొకసామాన్యరాజకుమారుని యెదుటఁ దనప్రతిజ్ఞానిర్వహణముఁ గావింపఁదగు నావశ్యకత యేమున్నది? కాని బుందేలుల ఋజుత్వమును బాదుషా యాక్షేపించుట నాయుషా సహింపఁజాలదయ్యె. ఆమె సవినయముగ నిట్లుపలికెను:—

"దేవా! ఈహిందువులు ప్రతిజ్ఞాభంగమ్ము నెంతయుఁగనే యెఱుఁగరు. వారు పరుల మోసగింప నెంచుటఁ గాక పరుల మోసమునఁ బడియే నశించిరనుటకుఁ జరిత్రలే సాక్షులు. వారు తమప్రతిజ్ఞలను బ్రాణములకన్న నెక్కువగఁ జూచుకొందురు. ఏనియమములపై స్వాతంత్ర్యముఁ బొందుదురో వానినే వారుల్లంఘించివైతు రనియు రాజ్యవ్యవస్థకు భంగముఁ గలిగింతు రనియుఁ దలఁపరాదు.

ఔరం—మంచిది. ఇప్పు డీమాటలఁ జాలింపుఁడు. ఈవిషయమున నెప్పుడైన మంత్రులుమున్నగువారితో నాలోచించెదను.

తరువాతఁ గొంచెముసేపటివఱకు వివిధప్రసంగములు జరిగినవి. కొలఁదిసేపైనతరువాతఁ బాదుషా యచటినుండి రోషనారమందిరమున కేగెను. బుందేలఖండమునకు స్వాతంత్ర్యము లభించునని యానాఁడు బదరున్నీసాయు, నాయుషాయుఁ దలఁచిరి.

రోషనారమందిరమునఁగూడ నౌరంగజేబునకు బదరున్నీసాభవనమునందువలెనే యాదరసత్కారములు లభించెను. అచ్చట రోషనార ప్రశ్నించుటచేఁ గొలఁదిసేపటికిఁ బూర్వము బదరున్నిసామందిరమున నడచినవృత్తాంతమంతయు సంక్షేపముగ నతఁ డామె కెఱింగించెను. దానిని విని యామె మనసునమిగుల నసహ్యించుకొనెను. ప్రసంగవశమున నాయుషాయు, బదరున్నిసాయు బుందేలఖండస్వాతంత్ర్యముపైఁ జాల పట్టుఁబట్టిరనియుఁ బాదుషామాత్రము దాని కంగీక

కింపలేనిదియు నెఱింగి యప్పుడామె పాదుషామనసు విఱుగఁగొట్ట నది తగినసమయమని తలఁచెను. అప్పటికిఁ జంపతిరాయలచెఱనుండి విడివడి రణదులహాఖాను ఢిల్లీకిఁ జేరెను. చంపతిరాయనిసేవకు లతనిని ఢిల్లీయందు విడిచి చనిరి. రణదులహాఖానుఁ డానాటియుదయముననే ఢిల్లీకి వచ్చియుండెను. వెంటనే యతఁడు రోషనారాబేగమునుగలిసికొని తనవృత్తాంత మంతయుఁజెప్పి చంపతిరాయలవిషయమున నెక్కువగ మొఱలిడెను. అప్పుడు రోషనార యామాట లన్నియు—మఱియుఁ దనపక్షమునఁ గూడఁ గొంచె ముప్పుఁగారముఁగలిపి—పాదుషాతోఁ జెప్పవైచెను. చంపతిరాయ లవిధేయుఁడనియు విద్రోహియనియు, ఢిల్లీసామ్రాజ్యమునకు ఘోరశత్రువనియు, నాతఁ డీసమయమున బుందేలులనందఱ సార్వభౌమునకు విరుద్ధముగఁ బురిగొల్పుచున్నాఁ డనియు జక్రవర్తి బాగుగ విశ్వసించునట్లు చెప్పివైచెను. “బుందేలనరపతు లందఱు నాంతరంగికముగ నాతనితోఁ గలిసిపోయి యాతనినే స్వాతంత్ర్యమార్గదర్శకునిగఁ జేసికొనినారు. ఇట్టిస్థితిలో వారికి స్వాతంత్ర్య మొసంగుట యింద్రునకు వజ్రమిచ్చుటయే యగును. దీనిమూలమున నిష్కారణముగ నాపదఁ గొనుట మంచిది కాదు. మఱియొకసంగతి. చంపతిరాయ లిన్నిదినములవఱకు రణదులహాఖానునిఁ దనచెఱయందుంచి దేవరవారి నవమానించి యున్నాఁడు. అందుచే దేవగడదుర్గవిజయానంతరమునఁ దక్షణమే సైన్యమంతయు బుందేలఖండవిజయమునకై పంపఁబడుట యుచితము. మఱియు బుందేలఖండమున సామ్రాజ్యసైన్యము నెదురించుప్రయత్నము లన్నియు నెఱవేఱినపై రణదులహాఖానుని విడిచినాఁడు.” అని యామె చక్రవర్తికిఁ బోధించెను.

మఱునాఁడు రోషనారయనుగ్రహముఁ గంచుకిరాయరణదుల

సాఖానులిరువురు నాంతరంగికసభాస్థానమునఁ బాదుషావారియెదుటికిఁ గొనిరాఁబడిరి. వారిరువురును జంపతరాయలన్న మండిపడుచునే యుండిరి. అందుచే నాతనికి విరుద్ధముగఁ దాము చెప్పఁగలిగిన దంతయు వారు చెప్పివైచిరి. ముందుగ రోషనారయే యౌరంగజేబు మనసు విఱిచివైచెను. వారిమాటల విని యతఁడు మఱింత క్రుద్ధుఁడయ్యెను. అప్పుడే యతఁడు బుందేలఖండమును—విశేషించి మహోబారాజ్యమును—విధ్వంస మొనరింప సాధ్యమైనంతశీఘ్రకాలమున నొకమహాసైన్యముఁ బంపవలయునని యాజ్ఞాపించెను.

కొలఁదిసేపటికిఁ జంపతరాయలు విజయమందహాసముతో నాంతరంగికసభాస్థానమునుండి నెమ్మదిగ బయలువెడలుట కానవచ్చెను. అప్పటియాతనియానంద మపారము. తనచాతుర్యమునకై పొంగుల నానందించుచు హీరాశుభకరణపర్వతసింహాలతోఁ జెప్పఁదగు దాంత్రికవార్తల నాలోచించుచుండెను. ఆనందముమూలమున నాతనిపాదములు నేలపై నానుటలేదు—అతనికి విజయము లభించినది. ఇఁకఁ దాను యశస్వి యగుటలో నెట్టిసంశయము లేదు. ఆనాఁడే యతఁడటనుండి బుందేలఖండమునకుఁ బ్రయాణమొనర్చెను.

ఈవృత్తాంత మంతయు నాయషా బదరున్నిసాలకు నాఁడే తెలిసెను. వారు మనసున మిగుల దుఃఖించిరి. ఆయషా చాలసేపటి వఱకు బదరున్నిసా నోదార్చెను. ఆమెకు ధైర్యముఁ జెప్పెను. కాని యేమియు లాభము లేకుండెను. బదరున్నిసా దుఃఖ మట్లేయుండెను.

మఱునాఁటిప్రాతఃకాలమున బదరున్నిసా తనమందిరమునుండి యదృశ్యురాలై పోయినదనువార్త రాజమందిరమునం దంతట వ్యాపించెను.

పదునేడవప్రకరణము.



భ్రాంతినివారణము.

రాజా పర్వతసింహుఁడు మరణించు[illegible]రి నాఁడినమాట లన్నియు నిస్పృహామూలమునను, బిచ్చిమూలమునను జనించినప్రేలుడని చెప్పి హీరాదేవి విమలదేవునిచే నతనియపరకర్మలఁ జేయించెను. పర్వతసింహునిశరీరమున కగ్నిసంస్కారముకాఁగనే చంపతరాయలు ఛత్రిసాల దలపతులను దనసేవకాదిపరిజనమును వెంటనిడికొని మహోబాకు ప్రయాణమయ్యెను. విమలదేవునిపట్టాభిషేకసమయమున వచ్చెదమని చెప్పి తక్కుంగలనరపతులందఱుఁ దమతమస్థానముల కరిగిరి. విందు నాఁడు కనపడకుండఁ బోయినశుభకరుఁడు హీరాదేవికి మరలఁ గన్పింపలేదు. అతఁ డచ్చటనుండి సాగరరాజదుర్గమునకుఁ బోయి యచ్చట నోర్ఛానుండివచ్చునమాచారమునకై వేచియుండెను. అచ్చటనే యాతనికి భక్ష్యమిళితమగు విసముమూలమునఁ బర్వతసింహుఁడు మరణించెనని తెలియవచ్చెను. అనంతరమున నాతఁడు తద్విపన్మూలమున హీరాదేవి తనదౌర్మార్గ్యమునుఁ ద్యజించి సుమార్గమునకు వచ్చునని యూహించెను. కాని యాక్షణముననే యట్టిదుస్థితియందుఁగూడఁ జంపతరాయలనాశనమునకై యామె యత్యంతతాత్పర్యమున సైన్యమును సమకూర్చుచున్నదని యాతఁడు వినెను. ఇంతలోనే "నాఁటి గుప్తసమాలోచనసభయందలి రాజులందఱిసైన్యములును వచ్చి చేరినవి. మీరు తన్నాయకత్వము వహింపవలయును." అని తెల్పెడు హీరాదేవియాహ్వానపత్రమరుదెంచెను. ప్రతిజ్ఞాపిశాచగ్రస్తుఁ డగుశుభకరుఁడు తత్క్షణమే యోర్ఛాకుఁ బయనమయ్యెను.

ఓర్ఛా రాజమందిరమును జేరఁగనే యందఱికన్న ముందుగ నాతఁడు కంచుకిరాయని జూచెను. కంచుకిరాయఁ డతనితో “నేను సార్వభౌము నిట్లు సమాధానపఱిచితిని. బేగము నఃబ్బలొప్పించితిని.” అని స్వాధిక్యపూర్వకములగు డంబము లనేకములు పలికెను. తనమాటల విని చంపతరాయలపై సార్వభౌముఁ డెంతటిక్రోధము వహించెనో వర్ణించుచు నాతఁడిట్లనెను.

“శుభకరణా! రోషనారాబేగముయోగ్యతనుఁ దెలివితేటలను ఏమనివర్ణింతును. అన్నివిషయముల నామె హీరాదేవినిఁ బోలును. రణదుల్లాఖానుఁ డచటికిఁ జేరినతరువాత బేగ మొక్కంత యాలసించిన బహుశః బుందేలఖండము ఢిల్లీసామ్రాజ్యచ్ఛత్రచ్ఛాయనుండి తొలగిపోయియుండును. బుందేలఖండమునకు స్వాతంత్ర్య మొసంగవలయుననువిషయమునఁ బాదుషా నెవరు పురికొల్పిరో తెలియదు. కాని మనభాగ్యవశమున నాకుఁ దోచుటచే వెంటనే పోయి బేగముతో నింకఁ గొంచెమైన నాలసింపరాదని చెప్పితిని. బేగముతోఁ జెప్పి యంతటితో నేనూరకుండలేదు. ఒకవైపున రోషనారాబేగముచే సార్వభౌముని మనసు విఱిపించితిని. మఱియొకవైపునుండి నేను స్వయముగఁ బాదుషాయాస్థానముఁ జేరితిని. ఇంక నేమున్నది. మహీంబా రాజ్యము విచ్ఛిన్నమొనర్ప నాజ్ఞనిప్పించియే నేనటనుండి కదలితిని. వచ్చుసమయమున సార్వభౌముఁడు నాకుఁగూడ నొకరాజభక్తిప్రమాణపత్రము నిప్పించెను.”

తిరస్కారదృష్టుల నీక్షించుచు శుభకరణుఁ డాతనిమాటలను వినుచుండెను. అతఁ డేదియో సమాధాన మీయఁగోరుచుండ నంతలో హీరాదేవి యట కేతెంచెను. ఆసమయమున నామెమొగమున మాయాదుఃఖముయొక్కయు, వాస్తవికానందముయొక్కయు ఛాయ

లు సమ్మిళితములై కన్పట్టుచుండెను. శుభకరణునిఁ జూచినంత నామె యానంద మధికతర మయ్యెను. ఆసమయమున దానిని గుప్తమొనర్చుటయు నుచితమని యామె తలఁపక ప్రసన్నతతో నిట్లనెను.

“ఆహా! మీరు వచ్చినారు! సార్వభౌముఁడు మిమ్ముఁ జంపతరాయరాజ్యవిధ్వంసమునకై నియోగించినాఁడని మీరు వినియే యుండవచ్చును. మీరు బుందేలఖండమాండలికాధీశులసైన్యముల నన్నిటిఁ గూర్చుకొని మహీబాపై దండు విడియవలయునని ఢిల్లీనుండి రాజాజ్ఞాపత్రము వచ్చినది. మఱియు మీకు సహాయముగ ఢిల్లీనుండి సార్వభౌమునిసైన్యముఁగూడ వచ్చుచున్నది. ఆవశ్యకత కలిగిన సార్వభౌముఁడు స్వయముగ వచ్చును. అంతరంగికసభయందలి మననిర్ణయము శీఘ్రముగనే నెఱవేఱునని తోఁచుచున్నది. కంచుకిరాయలు తనకర్తవ్యము నతినిపుణతతో నిర్వహించెను. బుందేలఖండమందలి యధికమాండలికసైన్యములు మీకై మహీబామార్గమున నిరీక్షించుచున్నవి. ఎల్లుండియే మహీబాప్రయాణమునకు నిశ్చయింపఁబడినది. ఆనాఁడు స్వప్రతిజ్ఞానిర్వహణమునకై చక్రవర్తియాజ్ఞాపాలనమునకై మీకుఁ దత్తైన్యాధిపత్యము వహింపనగును.”

శుభకరణుఁ డత్యంతవ్యథితహృదయుఁడై మహీబాదేశముపై కేగుసైన్యమున కాధిపత్యము వహించెను. ఇప్పుడు మనము మహీబారాజ్యవినాశనమునకుఁ గాక బుందేలఖండభావిసుఖాశావినాశనమునకై బయలుదేఱుచున్నాము. చంపతిరాయవిధ్వంసమునకై వెడలుచున్నారము. సమరదేవతారాధనమునకై కాక యనుచితకపటాహ్వాచరణమునకై యరుగుచున్నాము. అని యాతనియంతరాత్మ చెప్పుచుండెను. సైన్యవందన మందుకొనుసమయమున, నశ్వారూఢుఁ డగునప్పుడు, ప్రయాణారంభసమయమున నొసంగువేఁ దుదకు స్వాశ్వచాలనసన్నా

హా కాలమున నాతని మొగముపై సమానమగు నిరుత్సాహమే కానవ
చ్చెను. కాని శుభకరణుఁడు మహీబాదెసకుఁ బోవుచున్నకొలఁది
నాతని మనము ప్రతిజ్ఞాపిశాచాధిష్ఠిత మయ్యెను. అతని ప్రాతస్తేజో
భాసితమగు వదనము రాక్షసతేజోమిళిత మయ్యెను. అతని కాటుల
స్థైర్య మాసురనైష్ఠుర్యసమ్మిళిత మయ్యెను. ప్రఖరకిరణసంతప్తభువ
నుఁడగు మధ్యందివమార్తండునిమాడ్కి శుభకరణుఁడు భయంకరుఁడై
యుండెను. తదధీనులగు సత్సైన్యపతులకుఁగూడ నతనిఁజేర భీతివొ
డము చుండెను. సైన్యములు తమయధిపునివదనము వీక్షించుట
మానివైచెను. ఒక్కక్షణమైన వ్యర్థము కాకుండ శుభకరణుఁడు మ
హీబాకుఁ బోవుచుండెను.

విజయమాటలచేఁ జంపతరాయలు తనప్రార్థనాపత్రమును
బుందేలఖండ నరపతులందఱు నారీతి నవమానించిరని యెప్పుడెఱిఁగెనో
యప్పటినుండి యతనికాపాదమస్తక మగ్నితప్తమైన ట్లుండెను. స్వాతం
త్ర్యప్రాప్తికై యందఱు నైక్యముంది ప్రయత్నించుట యెల్లరవిధియు
నియుఁ దత్కర్తవ్యనిర్వహణమున సాయపడకుండుట దాని నిరాకరిం
చుట, తద్వ్యతిరేకమగుప్రయత్న మొనరించుట, దేశక్షేమమును,
ప్రజాకల్యాణమును, భూతదయను, సత్యోదారసర్వస్వమునుఁ
బట్టిచూచిన మహాపరాధమనియు నతఁ డెల్లప్పుడుఁ దలఁచుచుండెను.
అందులకే ముందుగ నీగృహశత్రువుల నిర్మూలింప నతఁడు నిశ్చయిం
చుకొనెను. మహీబాకుఁ బోయి యతఁడు యుద్ధమునకై సంపూర్ణప్ర
యత్న మొనరించెను. నిత్యముఁ బ్రాతఃకాలమునుండియే మహీబా
రాజప్రాసాదమునెదుట నాయుధములరాసులు కూడుచుండెను. సా
యంకాలమునకు నవి యన్నియుఁ బంచి యొసఁగబడుచుండెను. ఈప్ర

మము పదునైదుదినములవఱకుండెను. ఈశత్రువుల యుపయోగ
మంతయుఁ దన సోదరుల వధించుటకేకదా యని ఛత్రసాలుఁడు మిగుల
విచారించుచుండెను. “మనము మన సోదరులనే దేశద్రోహులని యెంచి
చంపివైచిన నింక చక్రవర్తిసైన్యముతో నెవరిసాయమునఁ బోరెదము!
ఇంక స్వాతంత్ర్యప్రాప్తి యెవరికౌను! శుభకరణునివంటి వీరపురు
షునిహృదయమునందలి వైరబంధనములను బ్రయత్నించి, యతనికి
లోబడియైన, లేకున్న నతనినుండి క్షమాప్రార్థన మొనరించియైన, శిథి
లమొనర్చినచో, బుందేలభూపతులను శత్రువులుగనెంచి వారిపై నా
యుధముల నెత్తుటకు మారుగ వారిశంకితాలోచనముల మాన్పి వా
రిని స్వాతంత్ర్యయుద్ధసంసిద్ధుల నొనర్పఁ బ్రయత్నించినచో, స్వాతం
త్ర్యమార్గ మెంతసుగమమగును! పరస్పరవైరముల మాని బుందేల
ఖండమందలి నష్టశేషమగుశక్తిని నాశనమొనర్చుటకు మారుగ నేక
సూత్రగ్రథితముఁ గావించిన నది యెంతటి బలాఢ్యము, నజేయము,
నభేద్యము నగును.” ఇట్టి యనేకాలోచనలచే ఛత్రసాలునిమనసు
నిండియుండెను. కాని స్వాతంత్ర్యప్రాప్తికై తనతండ్రి యొనర్చుప్ర
యత్నములఁ గాంచిన నాతనివిచారము హృదయముననే యంతరించు
చుండెను. ఉత్తమమగు బుందేలఖండస్వాతంత్ర్యాదర్శము మనసున
నిడికొని, యనేకవత్సరములనుండి నిరంతరప్రయత్నములఁ గావించుచున్న
నాతండ్రి యెన్నఁడును బుందేలఖండమున కహితకరమగుకార్యముఁ
గావింపఁడని భావించి యతఁడు తనయాలోచనల మనసుననే యణఁచి
యుంచుచుండెను. నెమ్మదినెమ్మదిగ దినము లనేకములు గడచిపోయె
ను. తుదకు సంగ్రామావసరము హఠాత్తుగ వచ్చెను. చంపతరాయని
సైన్యము మహేబానుండి వెడలకమున్నే శుభకరణునిసైన్యము మహే
బాకైదుక్రోశములదూరమునకు వచ్చెను. చంపతరాయ లది చూచి

మతింతయు సిద్ధుఁ డయ్యెను. ఛత్రసాలుని కోశమహాసైన్యాధిపత్యము స్వీకరింప నయ్యెను. దలపతికుమారుఁడుఁగూడ జనకునితోడి యాహావమునకు సంసిద్ధుఁ డయ్యెను. చంపతరాయని చపలతురంగము మహీబాసైన్యమునకు ముందు పరుగిడఁ దొడంగెను. ప్రయాణసన్నాహము తెల్పు రణదుందుభులు కర్కశధ్వానము లొనర్పసాగెను. మహీబాదేవతలు బుందేలఖండరాజసుల్లతోడి యాహవమునకై శీఘ్రముగ ముందున్కు రాదొడఁగిరి.

సంగ్రామప్రయత్నముల నొనర్చి శుభకరణుఁడు చంపతరాయసైన్యాగమనము నిరీక్షించుచుండెను. ఆసమయముననే చంపతరాయవదననిర్గత మగువింధ్యవాసినీజయజయధ్వానము స్పష్టముగ శుభకరణునికర్ణములఁ బడెను. ఆజయధ్వానమునకుఁ బ్రతిధ్వనము వినవచ్చుటకుముందుగనే శుభకరణుఁడు తనసైన్యములకు మహీబాసైన్యాక్రమణమునకై యాజ్ఞ నొసంగెను. తత్క్షణమే సేనానాయకాజ్ఞ నిర్వహింపఁబడెను. శూలధారులు శూలములను, భల్లహస్తులు భల్లములను బైకిఁ దీసిరి. శతఘ్నులు ధ్వనింప మొదలిడెను. తుపాకులగుండ్లు పరువిడుచుండెను. ఖడ్గములు విద్యుత్సన్నిభముగఁ బ్రకాశించుచుండెను. అశ్వికులుఁ, బదాతులు, భల్లధారులు, శతఘ్నిధారులు, వీరులు, యోద్ధలుఁ, దత్క్షణమే యొక్కమాఱుగఁ జంపతరాయలసైన్యముపైఁ బడిరి.

చంపతరాయలసైన్య మాప్రతిఘటనమునకుఁ దగినసమాధాన మొసంగెను. ఖడ్గధారులతోఁ బోరాడసాగిరి. ఎట్టిసైనికుల నట్టివా రెదుర్కొనిరి. కాని యుద్ధము చాలకాలమువఱకు జరుగలేదు. కొలదిసేపటిలో వ్యవస్థయంతయు భగ్నమై రణక్షేత్రమంతయు భిన్నభిన్నమయ్యెను. రెండుసైన్యములును సంకులయుద్ధ మొనరించెను. ఆస

మయమున శత్రుమిత్రనిరూపణములేకుండెను. వయోబలాదులయం దెవనికి నమానుఁడగుసైనికుని వాఁడు వెదకికొనుట మిగులఁ గఠినమ య్యెను. ధర్మయుద్ధ మసంభవ మయ్యెను భల్లధారులు, శూలధారు లపైని, శూలధారులు శతఘ్నిధారులపైనను బడి యెద్దియో యొక విధముగఁ దమయెదుటఁ బడినవైరిని జంపివైచుచుండిరి.

మొదటివాఁడు చంపతరాయనికే విజయము లభించెను. దలప తిరాయనియసమానపరాక్రమముమూలమున శుభకరణునిసైన్య మొక క్రోశముదూరము వెనుకకుఁ బోయెను. ఆనాఁడు జనకతనయులకు భీక రసంగ్రామము జరిగెను. ఛత్రసాలకుమారుఁడు ఖడ్గ మొరనుండియైనఁ బైకిఁ దీయలేదు. పితృపుత్రులపోరాటమువీక్షించుచుండెను. ఇంత మందివీరులు పరస్పరవైరము వీడి బుందేలుల వాస్తవికవైరులతోఁ బోరాడిన బుందేలఖండము క్షణముకాలములో స్వతంత్రమగుఁగదా యని యతఁ డాలోచించుచుండెను. తనసోదరులపైనే ఖడ్గము దూ యుట మహాపరాధమనియు నన్యాయమనియు నతనికిఁ దోఁచుచుం డెను. కాని దలపతిరాయనిమనసునమాత్రము పోరాటవుఁగోరికతప్ప మఱియేమియు జనింపలేదు. చంపతరాయ కొనర్చునదంతయు బుందే లఖండక్షేమమునకే యని యతఁడు దృఢముగ నమ్మియుండెను. కాల ట్టిమే యతఁడాడినమాఁట ప్రాణములొడ్డి యమునిభాతిఁ బోరొనర్చెను. శుభకరణుఁ డతితీవ్రముగ ముమ్మారు చంపతిరాయలసైన్యము నెదు ర్కొనెను. కాని దలపతిరాయనియుద్ధసామర్థ్యముమూలమున నతనికి ముమ్మారును వెనుక కనుగిడనయ్యెను. ఇంతియేకాక మూడవమారు శుభకరణునిసైన్యము క్రోశముదూరము వెనుకకు మరలునంతతీవ్ర ముగ దలపతిరాయలు శుభకరణునిప్రతిఘటనమునకుఁ బ్రత్యుత్తర మొసఁగెను. చంపతరాయలు 'దలపతిశౌర్యమును మిగులఁ గొనియా

డెను. సంధ్యాసమయమున దలపతిరాయనిఁ బ్రశంసించుచుఁ జంపత
రాయనిసైన్యములు తమశిబిరముఁ జేరెను.

శుభకరణుఁడును సామాన్యవీరుఁడు గాఁడు. ఒక్కయాపజయ
మున వెనుకకుమరలువాఁడు గాఁడు. మరునాఁడు సూర్యోదయము
కాఁగానే యాహవపరిత్నయము కొనసాగుచుండెను. కొలఁదిసేపటికి
యుద్ధ మారంభమయ్యెను. ఆనాఁ డన్నపానములవింత యేరికిని లేదు.
రవి యస్తమించుదనుక నల్లే యుద్ధము జరుగుచుండెను. శుభకరణుని
సైన్యమును జంపతరాయలసైన్యము తీవ్రముగఁ బ్రతిఘటింపసాగెను.
కాని యాసైన్యపంక్తి నది భేదింపఁజాలకపోయెను. మహావీరులు పర
స్పరయుద్ధమున మరణించుచుండిరి. శవరాశి పడియుండెను. రక్తవా
హినులు ప్రవహించుచుండెను. ఆభయంకరసమరరంగదృశ్యమును, నా
త్మసోదరరక్తవాహినులను, శవరాసులనుగాంచి ఛత్రసాలుఁ డతిదుః
ఖితుఁ డగుచుండెను. తనసోదరుల దూరాయమానమనూరణము వానిఁ
డు చూడఁజాలకుండెను. ఆనాఁడుగూడ నతఁడు పోరాడలేదు. ఖడ్గ
మొరనుండి తీయలేదు. ఊరక యుద్ధమును జూచుచుండెను.

రెండవనాఁటిభయంకరయుద్ధారంభమునకు ముందుగ నతఁడు
తనతండ్రియొద్దకేగెను. నాఁడు పోరెట్లు సలుపవలసినదియుఁ జంపతరా
యలు తనసేనానులకు బోధించుచుండెను. శౌర్యలక్ష్మియుక్తుఁ డగు
దలపతిరాయలు తదేకచిత్తమునఁ జంపతరాయలమాటలవినుచుండెను.
చారణులు, సమరగాయకులుఁ జంపతరాయలమాటలు సమాప్తినందు
చెప్పుడా, వీరజనమానసోత్సాహజనకములగు గీతముల మనము మొద
లిడు చెప్పుడా యని నిరీక్షించుచుండిరి. ఇంతలో యువరాజగుఛత్ర
సాలుఁడు ముందునకు వచ్చి చంపతరాయనితో నిట్లనియెను.—

“తండ్రీ! ఈయుద్ధము కడు నిర్దయమై యున్నది. ఈయన్యో

వ్యయుద్ధమున బుందేలఖండమునకుఁ గలుగులాభ మేమి? బుందేలుల
మారణమున బుందేలఖండమున కెట్టిహితము చేకుఱును? ఈయంతః
కలహములనే, పోరాటములనే బుందేలఖండపుశక్తియంతయు నశించి
పోయిన, దానియసమానస్వాతంత్ర్యతేజము మంటఁగలిసిన, నాకలహాగ్ని
నే యింతమందివీరు లాహుతియైన, నింక స్వాతంత్ర్యప్రాప్తి యెట్లు?
ఈయుద్ధమున బుందేలఖండమున కేహితమును జేకుఱదని నాతలంపు.

చంపతరాయ లాశ్చర్యక్రోధముల నిట్లనిరి:—"ఛత్రసాలా!
నీవిట్టిమాటల నాడుచున్నావా! బుందేలులహిత మెంతుఁ గలదో
నేను బాగుగ నెఱుఁగుదును. స్వాతంత్ర్యదేవీసేవనే తనజీవనమందలి
యధికభాగముఁ గడపినవానికి నీబోధనము ధృష్టతయే యగును. నీ
యిట్టిపిఱికిమాటల విన్న నాకధికవిచారము గలిగినది. మరల నెవ్వ
రైన నిట్టిమాటల నాడితివేని—" చంపతరాయలు తనక్రోధమును
మనముననే యడఁచి యుంచుకొనెను. చారణులుచ్చైఃస్వనమున బుం
దేలశౌర్యగానము మొదలిడిరి. చంపతరాయదళపతిరాయాది వీరు
లుత్సాహభరితు లైరి. రణదుందుభులు తీవ్రముగ ధ్వనించెను.
గగనభేది యగువింధ్యవాసినీజయజయధ్వానము విజృంభించిపోయెను.
చతురంగముఁ జొచ్చి యోధులు రణదేవతను తృప్తిపఱుప యత్
నించుచుండిరి. కాని ఛత్రసాలుఁ డానాఁడును పోరాడలేదు. ఆనాఁ
డు నాతనికృపాణ మొఱయందే యుండెను.

బుందేలఖండమునఁ బరస్పరయుద్ధము చాలదినములవఱకు జరు
గుచునే యుండెను. కాని సమాప్తి నందలేదు. అల్లయ్యుఁ జంపత
రాయ లిన్నినాళ్లనెన్నఁడు నపజయముఁ గాంచి మఱలియుండలేదు.
కాని యిట్లే యింకఁ గొలఁదిదినములవఱకు జరిగిన నానాఁటికి నవస్థ
దుష్టతర మగుచుండు ననియు యోధులు క్రమముగ నాశనము నం

ముమురనియు నతఁడు నిశ్చయముగ శంకించెను. శుభకరణునిసైనికులు గూడ కొందఱు నిరుపయోగులే యైరి. కాని హీరాదేవి మాటిమాటికి నూతనసైనికుల నంపి తత్స్థానము నింపుచుండెను. అందుచే శుభకరణునిసైన్య మింకను ముట్టడిలో నిలిచియుండెను.

శుభకరణచంపతరాయలసైన్యముల రెంటికిని సమానమగు భయంకరయుద్ధము సంభవించినను జంపతరాయలపక్షమే బలవత్తరముగ నుండెను. శుభకరణునిసైనికులు చాలమంది మరణించిరి. ఔరంగజేబున కీవార్త తెలియఁగనే యతఁడు చంపతరాయల నోడింప యత్నించుచుండెను. చక్రవర్తి ప్రచండసైన్యము తమ్ము ముట్టడింపవచ్చుచున్నదని వినినను జంపతరాయనిధైర్యము వీడలేదు. అతఁడుఁ దత్ప్రతిఘటనమునకై సంసిద్ధుఁ డయ్యెను. చక్రవర్తిసైన్యము హఠాత్తుగ వచ్చుటఁ గాంచిన నతనికి రవ్వంతయుఁ జింత కలుగలేదు. ఛత్రసాలుఁ డిన్నిదినములనుండియు దూరమున నుండియే యాహవవైచిత్రిఁ గాంచుచుండెను. కాని యువ్వాలఁడు నందు దుమికెను. తనకృపాణము నొరనుండి బహిర్గత మొనర్చెను. అతని యుద్వేగోత్సాహముఁగాంచిన మిగిలియున్న చంపతరాయసైనికులకు నూతనోత్సాహములు గలిగెను. చక్రవర్తి శుభకరణుల సంయుక్తసైన్యములకు వారు కాలులపగిదిఁ గన్పట్టఁదొడఁగిరి.

ఔరంగజేబు మహాకుటిలనీతిజ్ఞుఁడు. దూరదర్శి. అతఁడు శుభకరణునిసైన్యసహాయమునఁ జంపతరాయలఁ బట్టుకొన నుపయుక్తమగు స్థానము వెదకి యందుండియే ముట్టడి నారంభించెను. రెండువైపుల నుండియు భయంకరసమర మారంభ మయ్యెను. శుభకరణసార్వభౌములసైన్యము సంఖ్యనుబట్టి యత్యధికతరముగ నున్నను నౌరంగజేబునకు గృహశత్రువగు శుభకరణునిసహాయము లభించినను దత్ప్రతిఘ

టనముల నొక్కించుకమైన లెక్కఁగొనక చంపతరాయలపక్షమందలి వీరు లనేకులు తమపరాక్రమసౌష్ఠవముఁ బ్రకటించి శౌర్యమునఁ బోరాడి శత్రుప్రాణముల హరించి తమప్రాణముల నర్పించిరి.

చంపతరాయనిశూరులు మరణించుటఁబట్టి తత్సైన్యము దుర్బలమై కాఁజొచ్చెను. నగముమంది శుభకరణునితోడి యుద్ధమున కుపకరించిరి. మిగిలినవారు మిగుల నాయాసముఁ జెందియున్నయదనుననే ఢిల్లీసైన్యము నెదిరింపవలయ్యెను. ఏబుందేలులకై తాను పోరాడుచుండెనో వారే తనశత్రు లగుటయు, నావశ్యకతకలిగినప్పు డేరిని విశ్వసింపవలసియుండెనో, వారే విశ్వాసఘాతుకు లగుటయుఁ జంపతరాయలు సూచెను. ఇప్పు డాతని కేరిపైని విశ్వాసము గలుగుట లేదు. ఇఁక మహీబాను రక్షింపఁజాల మనియు నాతఁడు తలఁపసాగెను. అతఁడు తనకన్నులయెదుటనే చక్రవర్తిసైన్యము మహీబాను విధ్వంస మొనర్చుట సహింపఁజాలక మహీబాను వీడిపోయెను. బుందేలఖండ స్వాతంత్ర్యయోధులు తుద కరణ్యావాసముఁ గైకొనిరి. స్వీయపరాక్రమముల యవనసైన్యవిధ్వంస మొనరించుచుండిన ఛత్రసాలదలపతిరాయు లిరువురుఁ జంపతరాయలఁగూడి యడవి కేగిరి. ఛత్రిసాలుని తల్లి సరళాదేవియు వారివెంటఁ జనెను. ఇప్పుడు చంపతరాయని వెంట నియతులగు నేఁబదిమందివీరులుమాత్ర ముండిరి. ఐనను హీరాదేవి యచ్చట సైన్యసంగ్రహ మొనర్చుచునే యుండెను.

మహీబాపై సామ్రాజ్యపతాక లెగురసాగెను. హీరాదేవియానందమునకు మేఱలేకుండెను చంపతిరాయలు పత్నీపుత్రద్వితీయుఁడై 'మహీబానువీడిపోయినట్లే యీప్రపంచమునుండికూడ వెడలిపోవలయు' నని మాత్రమే యిప్పుడామె యాశ తనకుఁ దనభర్తను రాజ్యైశ్వర్య

ములనిప్పించిన చంపతరాయులనే యారాక్షసి యిప్పుడరణ్యముల పా లొనర్చెను.

హీరాదేవి సాధ్యమయినంతవఱకు బుందేలఖండమునందలిబల మునంతను నేకమొనర్చి చంపతరాయనికి విరుద్ధముగఁ బాదుషాకు సాయమొసంగుచుండెను. దినదినము నెచ్చటనో యొకచోటఁ జక్రవర్తి సైన్యములతోఁ జంపతరాయనికిఁ బ్రతిఘటనము గలుగుచునే యుం డెను. ఆకాలమున ఛత్రసాలదలపతులు తమప్రాణములకొడ్డి యాద ర్శప్రాయమగు పరాక్రమము నెఱపుచునే యుండిరి. కాని వారియను చరులగు సైనికులు క్రమముగా [illegible].

తుద కత్యంతశోచనీయమగు నవసరము తటస్థించెను. సౌభా గ్యసింహు [illegible] నెంచేసి శత్రువులఁజూడ నరయఁ గోరి యరిగెను. చం[illegible]రాయుని కెలుసలుఁ దిరుగుచుండ నొకపొద క్రింద వానికళేబరము కానవచ్చెను. దానియంత్యక్రియల నిర్వహించి చంపతరాయ లోకఞాతిగుట్టపైఁ గూరుచుండి యుండెను. ఛత్రసాల దలపతులు సమీపమున నాసీనులై యుండిరి. సరళాదేవి శోకదగ్ధాం తఃకరణయై పతిపుత్రుల హీనావస్థను గాంచుచుండెను. వారియను చరు లందఱు మరణించిరి. చాలసేపు శోకనిమగ్నుఁడై యుండి చం పతరాయలు శ్మశానశాంతితుల్యమగు నాశాంతిని భంగపరచుచు నిట్లు నుడివెను.

“ అత్యంతవికటమగు నవస్థ సంప్రాప్త మయినది. పోరాడి ప్రాణము లర్పింపవలయును. లేదా నిర్లజ్జులమై శత్రుహస్తమున నాత్మార్పణ మొనరించుకొనవలయును. వేరుమార్గము లేదు. బ్రదికి యుంటయా, మరణించుటయా; పోయి శత్రువునకులోఁబడి సిగ్గు మాలి జీవనముఁ గడపుటయా, లేక వైరి నెదిరించి పోరాడి నిష్కలం

కులమై యొకటిరెండుజాములలో వీరగతి నొందుటయా !" యనుచింత యొకటే యిపుడు నిర్ణేయము. మరణించుట సులభమే యగును. కాని మరణసమయమునఁ గన్నులయెదుటఁ గన్పట్టు మాతృదేశదురవస్థాచిత్ర మనవ్యావేదనాకరముగ నుండును. అయిన జీవించియుండమా ! బ్రతికి ప్రతిజ్ఞాభ్రష్టుఁ డగునౌరంగజేబునకు బానిసలమై యుందుమా! ఛీ! అట్టి జీవనము నరకవాసముతో సమము. మరణించినపై స్వర్గముఁ జేరి యమరులకు బుందేలులదాస్యవృత్తాంతము వినిపింపఁగలుగుదుము. బానిసలమై యిచ్చటనేమి యొనర్పఁగలము ? ఇంక నేను నిశ్చయించు కొంటిని. అమరులకర్ణములఁ దెరచుటకై వారిదృష్టి బుందేలులదాస్యదుర్దశదెస కాకృష్ట మొనరించుటకై సాధ్యమైనంతశీఘ్రముగ నేను దివిజులచరణసన్నిధిఁ జేరెదను. ఇప్పుడు ముందుగఁ గానవచ్చుశత్రుసమూహముపై దుమికెదను. నాప్రాపంచికకర్తవ్యము ముగిసినది. బుందేలఖండస్వాతంత్ర్యసంపాదనమునకై నాయోపినకొలఁదిఁ బ్రయత్నించితిని. ఇంక దేవతలసన్నిధిఁ జేరి బుందేలుల స్వతంత్రత నొనర్ప వారిఁ బ్రార్థించెదను. (భార్యఁజూచి) నీవు నిరర్థకముగ శోకింపకుము. ఛత్రసాలా ! దలపతీ ! మీరును దుఃఖింపకుఁడు. ఇక నేను రెండుమూఁడుజాములవఱ కుండువాఁడనే. ఆకాలము మనకు సంతోషమునఁ గడపనగును. రండు. మనము ప్రేమపూర్వకాలింగన మొనర్చుకొందము. మనయంతిమజీవనానందానుభవముఁ గొందము. ఇఁక నేను శాశ్వతముగ మీనుండి వేఱయ్యెదను.

నరదేళావి యింతదనుక వెక్కివెక్కి యేడ్చుచుండెను. ఇపుడామె గుండెబ్రిద్దలగునట్లు లేడ్వఁదొడఁగెను. ఆమెవైపుఁ జూచి చంపతరాయ లిట్లనెను.

" నీకుఁ బిచ్చియెత్తినదా యేమి ! వనమున నలుగడల వైరిసై

నికులు సంచరించుచున్నారు. వారేవేళ వచ్చి మనపైఁ బడుదురో తెలియదు. ఆసమయమునఁ బరస్పరాలింగనదర్శనసంభాషణాద్యభిలాషలు మనసుననే యుండిపోవును. తన్మూలమున శత్రువుల నుఱుమాడుటయుఁ గష్టసాధ్యము కావచ్చును. కాన నిప్పుడే మనకోర్కెల నెరవేర్చుకొందముగాక.”

సరళ యేడ్చుచుఁ దనపతిపాదములపైఁ బడిపోయెను. ఛత్రసాలుఁడు సాశ్రునయనుఁడై తల్లిదండ్రులదెసఁ గాంచుచుండెను. కాని తాను శోకించుచున్నట్లు జనకునకుఁ దెలిసిన నతఁడు మిగుల దుఃఖించునని యెఱింగి యెట్లో శాంతివహించెను. చంపతరాయలు భార్యను చరణములపైనుండి లేవనెత్తి యిట్లు నుడివెను.

“ఇఁక మనము స్వర్గమునఁ గలిసికొందుము. నేను ముందుగ నది కేఁగి యచ్చటవలయు నేర్పాటు లొనరించి యుండెద. అంతదనుక నీవు నీమిగిలియున్న కార్యము నెరవేర్పుము. ఛత్రసాలుఁ డింకను గుజ్జవాఁడు. వానికి శాంతిధైర్యము లొసఁగూర్పు మాతృప్రేమ యావశ్యకము. వాఁడు యుక్తవయస్కుఁడైనంత నీవు నాయొద్దకురమ్ము. ఛత్రసాలా! నాజీవనమునందతిమహానుభవము నొకదానిని నీకెఱింగింపఁగోరుచున్నాను. దానిని సావధానుఁడవై వినుము. నాచేనైనప్రయాసము మరల నీచేఁ గూడఁ గాకుండ శ్రద్ధాళుఁడవై మెలంగుము.”

యువరాజగు ఛత్రసాలుఁడు చేతులఁ గట్టుకొని యవనతశిరస్కుఁడై తండ్రియెదుట నిలిచి యుండెను. దంపతిరాయలు నట్లే యతని సమీపమున నిలిచి యుండెను. ఇద్దరును తాత్పర్యమునఁ జంపతరాయలమాటల నాలకించుచుండిరి.

చంపతరాయలు తనపూర్వజీవనమునుపై సింహావలోకన మొనరించి యీరీతి నుడువ మొదలిడెను.

« ఛత్రసాలా! యుద్ధము ప్రారంభించినపై నొకమారు వృద్ధ గురుపరస్పరలక్ష్యపాలనము సూత్రమై నీవు నాతోఁ జెప్పియుంటివి. నీయా మాటయొక్క మూల్యమును నేను కడునాలస్యముగ నెఱిఁగితిని. నేను స్వాతంత్ర్యమును గోరి కాఁగలప్రయత్నమంతయు నొనరించితిని. సుఖవిలాసాదులఁ దృణీకరించి రాత్రిందివములు స్వాతంత్ర్యప్రయత్నమునసే మునిఁగి యుంటిని. సర్వకాలముల నదియే నాలక్ష్యమై యుండెను. మహారాజ్యసింహాసనారూఢుఁడనై యున్నను, నంతఃపురమున విశ్రాంతిఁ గొనుసమయమున, నాలయమున దేవీపూజాకాలమున, నెల్లపుడు నేను స్వాతంత్ర్యచింతామగ్నుఁడనై యుంటిని. మరి యొండేదియు నాకెన్నఁడుఁగాన్పించుటయే లేదు. ప్రథమమున సేనౌరంగజేబునకు సోమగధయుద్ధమున సాయ మొనరించి యుంటిని. మరల నిప్పు డాతనిమీఁదనే యాయుధ మెత్తితిని. మొదట శుభకరణుఁడు నేనుఁ గలిసి పోరాడుచుండెడివారము. ఇప్పుడు మేమన్యోన్యవైరమున మునిఁగి యున్నాము. ఒకప్పుడు నేను హీరాదేవి నోర్ఛాసింహాసనారూఢ నొనర్చుట యుచిత మని భావించి యుంటిని. ఇప్పుడామెసైనికులతోఁ బోరాడుట యావశ్యక మని యెంచుచున్నాను. కాని పరస్పరవిరుద్ధము లగు నీసర్వకార్యములను స్వాతంత్ర్యదివ్యజ్యోతియే నాకెల్లప్పుడు! గానవచ్చుచుండెను. ఇంత యయ్యుఁ దత్ప్రయత్నమున సాఫల్యము నందఁజాలనైతిని. నాయాశయముఁ బడయనేరనైతిని. « నామనోరథవైఫల్యమునకుఁ గారణ మేమి? నాప్రయత్నములసెట్టిదోష మున్నది?" యనువిషయముల నేను మిగులగ నాలోచించితిని. ఈనాఁటికి నాదోషము, ప్రమాదము, వైఫల్యకారణము, నాకెఱుకపడినది."

ఛత్రసాలదలపతికుమారు లిరువురుఁ జంపతరాయనివచనముల

నత్యంతశ్రద్ధతో నాలకించుచుండిరి. వారిరువురుఁ జంపతరాయలమా టలను దన్ముఖమున గోచరించుమనోవికారములను కాక తత్స్వరూప ముననే విలీనులై యున్నట్లుండిరి.

చంపతరాయ లిట్లు చెప్పసాగెను‌—‘‘ఛత్రసాలా! నేను భవ్య స్వాతంత్ర్యసౌధనిర్మాణమునకుఁ గడంగితిని. కాని తదారంభసమయ మున దానిపునాది దృఢముగ నున్నదా లేదా యని నేను బాగుగఁ జూడలేదు. స్వాతంత్ర్యప్రాప్తికై నేను సమరరంగమునఁ బోరాడితిని. కాని యెవరిస్వాతంత్ర్యమునకై నేను ప్రయత్నించుచుంటినో మొదట నేను వారిమనసులఁ బరిశీలింపలేదు. బుందేలులహృదయము లెంత వఱకు దాస్యభావాధిష్ఠితము లయ్యెనో, తదనుగాము లగుదోషములచే వారిసుగుణము లెంతవఱకు నశించి పోయినవో, యసహ్యులైరిదర్ప మగుబుందేలులస్వభావ మెంతసంకుచితమై మాత్సర్యావిష్ట మయ్యెనో నేనెన్నఁడు విచారించి యుండనైతిని. కాఁబట్టియే నావైరులు స్వా తంత్ర్యవైరు లని తలఁప మొదలిడితిని. అట్టివారిమనసుల స్వాతం త్ర్యకృష్టములుగ నొనర్చుటకు మాఱుగ స్వాతంత్ర్యనంద మొ(ఁ) గూర్చుటకు మాఱుగ యవనులట్లు వారుఁగూడ వైరులని భావించి తిని. స్వాతంత్ర్యప్రాప్త్యైకై యవనులతోడి యుద్ధ మెంత యావశ్యక మో వీరిని విధ్వంస మొనర్చు టంతకన్న నెక్కువ యావశ్యక మని యు నుపయోగకర మనియు నేభావించితిని. నాకు వీరియాత్మసర్వనిర్మా లనము కావింపనై యుండెను. కాని నేనట్లు లొనర్పక నిరాధారముగ మహాసౌధనిర్మాణమునకుఁ గడంగితిని. శుభకరణుఁడు నాకు ద్వేషి. హీరాదేవియు నాశత్రురాలు. మఱియు బుందేలఖండమునందలి రాజు లందఱు సామాన్యముగ నాకు వైరులే. కాని తద్వైరవినాశనమునకుఁ గాని తత్కారణ మరయుటకుఁగాని నేనెన్నఁడుఁ బ్రయత్నించియుంట

లేదు. నేనెల్లప్పుడును వారిని నావైరు లని భావించి వారితోఁ బోరాడు చుంటిని. ఇదియే నాప్రమాదము. స్వాతంత్ర్యసంపాదనముఁబోలు పవిత్రకర్తవ్యమును జేతఁ బెట్టుకొని యాత్మీయహితాహితజ్ఞానశూన్యు లగునాసోదరుల కుపదేశ మొసఁగి వారిని సుమార్గమునఁ బెట్టుప్రయత్న ము నేనెన్నఁడు నొనరింపలేదు. వారిని ధ్వంస మొనర్చినఁగాని స్వాతం త్ర్యప్రాప్తి కాఁజాలదను భ్రాంతిమూలకమగు దృఢాభిప్రాయము నా మనసున నుండెను. ఎవరిని బ్రార్థింపవలసి యుండెనో వారిని ద్వేషింప మొదలిడితిని. ఈకారణములచేతనే స్వాతంత్ర్యమునకై నాయొనర్చిన భగీరథప్రయత్నమంతయు నిష్ఫల మయ్యెను. ఛత్రిసాలా! యుద్ధారం భమునకుఁ బూర్వము నిర్ధకమగునన్యోన్యరక్తస్రావ మేల యని నీవ న్నమాట కర్థమును నేను చాల నాలస్యముగఁ దెలిసికొంటిని. అగుఁ గాక. కాఁదగినదేదో యైనది. నీకుఁ జెప్పఁదగిన దంతయుఁ జెప్పివైచి తిని. అన్యోన్యమాత్సర్యవైరభావములఁ ద్యజించి యేనాఁడు బుందే లులు చక్రవర్తి సైన్యములతోఁ బోరెదరో యానాఁడే బుందేలఖం డము స్వతంత్రమగును. పునాది దృఢ మొనరింపకయే మందిరనిర్మా ణమునకుఁ గడఁగుట మహామౌర్ఖ్యము."

ఛత్రి—(గంభీరముగ) తండ్రీ! నీయుపదేశానుసరణమే సర్వో త్తమ మగునాకర్తవ్యము. ఈయాపదనుండి బయల్పడినతరువాత నేను మీమార్గమునే యనుసరింప నిశ్చయించుకొంటిని.

చంప—అక్కఱలేదు. నామార్గమునే యనుసరింపనక్కఱలేదు. నావిధానమున ననేకగుణము లున్నవ నది కేవలనిర్దుష్టమని చెప్పరా దు. అందుచే నీయంశము నీకు బాగుగఁ దెలియపఱుపఁగోరుచున్నా ను! ఛత్రిసాలా! నేను నీకు గురుఁడనగుటకు యోగ్యుఁడను గాను.

నీకు గురువు కాఁదగువాఁడు భారతదేశమం దంతట నొక్కఁడే యున్నాఁడు.

దల—ప్రాణనాథస్వాములు కారా?

చంప—కారు. స్వాతంత్ర్యప్రయత్నమున వారు మన కింతటిసాయ మొసఁగుచున్నను, రాజనీతియుక్తము లగువిషయములందు వారిమన సంతయధికముగఁ జొరదు. కాని వారిచ్చగించిన బుందేలఖండము శీఘ్రకాలమున స్వతంత్ర మగుననుట కేమియు సందేహము లేదు. ఛత్రిసాలా! స్వాతంత్ర్యవిషయమున గురూపదేశముఁ బడయఁ గోరెదవేని దక్షిణమున కేగవలయును. అచ్చట శివాజి యనునొక మహాత్ముఁడు మహారాష్ట్రదేశమునకు స్వాతంత్ర్య మొసగూర్చియున్నాఁడు. నీవతనిసేవకుఁడవై యతని గురువుగఁ జేసికొనుము. తదుపదేశానుసరణమున బుందేలఖండస్వాతంత్ర్యప్రయత్న మొనరింపుము. అట్లగునేని నీకుఁ దప్పక విజయము లభించును. బుందేలఖండస్వాతంత్ర్యసంపాదన మనునాశయమును నీవు నిర్వహింతువేని, నాయాత్మకు స్వర్గసుఖమును మించినసుఖము కలుగును. చూడు. ఆయెదుటఁ గొందఱు యవనసైనికులు మనల ముట్టడింప నరుదెంచుచున్నారు. కుమారా! ఇప్పుడు నీవు శీఘ్రముగ నాత్మరక్షణోపాయము నెఱపుము. నేనిదె యంతిమసంగ్రామమున దుమికెదను. మంచిది. ఇఁక నేఁబోవుచున్నాను. పరమేశ్వరుఁడు మీకు శుభ మొసఁగూర్చుఁగాక.

ఇట్లు నుడివి చంపతరాయలు ఎదురుగవచ్చుచున్నసైనికులదెసకు మహోద్రిక్తుఁడై వెడలుచుండెను. కాని ఛత్రిసాలుఁ డాతని నడుమనే నిలిపి యిట్లు నుడివెను.

“ తండ్రీ! ఇప్పుడైన మీరు ప్రాణములఁ గాపాడుకొనవచ్చును. బుద్ధిపూర్వకముగ నగ్నిం దుముక నేమియక్కఱ కలిగినది!

చంప—ఛత్రసాలా! నేజీవించియుండుటకన్న మరణించుటయే బుందేలఖండమున కధికతరకల్యాణదాయక మని నీవెఱుఁగవు. ఇప్పుడు బుందేలులమనములఁ బ్రజ్వలించెడి మాత్సర్యాగ్ని నామరణమున నాఁపోవును. చాలమంది బుందేలులు చంపతరాయ లన్నను స్వాతంత్ర్య మన్నను నొక్కటె యని యెంచుచున్నారు. కాఁబట్టియే చంపతరాయనివైరులు స్వాతంత్ర్యమునకుఁ గూడ వైరులు, ద్వేషులు నగుచున్నారు. నామరణమున నాద్వేషము తనంతటఁ దానే నశియించి బుందేలులమనముల నిర్వ్యాజస్వాతంత్ర్యప్రేమోత్పత్తి యగును. కావుననే నేనీసమయమున మరణించి తీరవలయును. దాస్యకళంకితమగుబుందేలఖండనరకమున జీవించుటకన్న సమరరంగమునఁ బోరాడి వీరమరణము నందుటయే శ్రేష్ఠము. నీవేగి నీతల్లిని రక్షింపుము."

ఇట్లు నుడివి చంపతరాయలు ముందున కేగి యవనసైనికులపైఁ బడెను. దళపతి మహాపరాక్రమమున తత్సహాయ మొనరించుచుండెను. ఛత్రసాలుఁడు మాతృరక్షణసన్నద్ధుఁ డయ్యెను.

ఆనాఁటియాహవమునఁ జంపతరాయలు వర్ణనాతీతము,నపూర్వము నగుపరాక్రమముఁ బ్రదర్శించెను. నలువైపులఁ జుట్టి యవనసైనికు లతనిపై శస్త్రములఁ బఱుపుచుండిరి. బహుశస్త్రప్రహారమునఁ జంపతరాయనిశరీర మనేకస్థలముల రక్తధారామయమయ్యెను. అట్లయ్యు నాతనిఖడ్గ మట్లే ఖండనము సెఱపుచునే యుండెను. చంపతరాయ లట్లే యొకజామునుకఁ బోరుచునే యుండెను. ఈలోన నతఁడెందఱియవనులనో యమనగరమున కంపెను. అతని యసమానపరాక్రమముఁ గాంచి సమరదేవత తచ్ఛరీరమున సంచారమొనరించుచున్నట్లుండెను. నేఁటితత్పుత్రుంతిమయుద్ధసౌష్ఠవముఁ గాంచి యాతఁడు హృదయముగ నానందించుచుండెను.

శరీరమునందలి రక్తము ప్రవహించి పోవుచుండుటచేఁ జంపతరా
యలు క్రమక్రమముగ శక్తివిహీనుఁ డగుచుండెను. తనశరీరమున శక్తి
లేశమైన నున్నంతవరకుఁ బోరాడుచుండ నాతఁడు నిశ్చయించుకొ
నెను. కాని యతనిదేహమున నాఘాతములగుచున్నకొలఁది నాతని
దౌర్బల్యముఁ బెరుఁగుచునే యుండెను. ఆసమయమున నలువురుసై
నికులు ఖడ్గహస్తులై యతనిపై దుమికిరి. అట్టియవస్థనే చంపతరాయలు
ముప్వుర నంత మొందించెను. కాని నాలవవానిపై నతఁడు ఖడ్గ మెత్తఁ
జాలకపోయెను. అప్పు డతఁడు మరణోన్ముఖుఁడై వీరశయ్యఁ బడి
యుండెను. చాలమందిసైనికులు మహీబాదేశాధీశుఁ డగు చంపతరా
యలు మరణించె నని గట్టిగ నఱచిరి. అచ్చటికిఁ గొలఁదిదూరమున
దలపతిరాయలు యవనసమూహముతోఁ బోరుచుండెను. అతఁ డాకేక
విని తత్‌క్షణమే చంపతరాయలు పడియున్నచోటి కేగెను. చంపత
రాయలు శోణితసిక్తుఁడై భూమిపైఁ బడియుండుటను, సమీపమునఁ
దనతండ్రి యగుశుభకరణుఁడు ఖడ్గహస్తుఁడై నిలిచియుండుటను నతఁడు
చూచెను, తనతండ్రియే చంపతరాయలప్రాణములఁ గొనెనని యాతఁ
డెంచెను. వెనుకముందు లాలోచింపక యాతడు మహోద్రేకమునఁ
దండ్రిపై ఖడ్గ మెత్తుచుండెను. ఇంతలో నాతనికిఁ జంపరాయనిక్షీణ
స్వరము వినవచ్చెను.

"దలపతిరాయా! చాలును. ఆఁగుము. నిష్కారణముగఁ
దండ్రిఁ జంపి నరకభోగివి కాకుము. నేనిప్పుడే నీకుపదేశించిన దంతయు
నింతశీఘ్రముగ మరచిపోయితివా! ఇంకముం దెన్నఁడు స్వకీయులతోఁ
బోరాడవలదు.

పైకెత్తియున్నఖడ్గము నట్లే యుంచి దలపతిరాయ లత్యంత

దుఃఖమున “ ఈయనయే మీపై నాయుధముఁ బ్రయోగించెనుక
దా !” అనెను.

శుభకరణుఁడు వ్యథితుఁడై నడుమనే యిట్లనెను:—లేదు. శుభకరణుఁ డంతటియదృష్టవంతుఁడు గాఁడు. ఆహవమునఁ జంపతరాయని వధియించి ప్రతిజ్ఞానిర్వహణ మొనర్చుకొనుటదృష్టము శుభకరణున కెక్కడ! చంపతరాయ లీయరణ్యమున నున్నాఁడని వినఁగనే నాప్రతిన నెరవేర్చుకొందమని మహాశతోఁ బరువెత్తి యిటు వచ్చితిని. కాని యిచటికి రాఁగనే చంపతరాయ లీస్థితియం దుండుటఁ జూచితిని. ఇప్పుడు నేనీతనియంతిమకాలవేదనఁ గాంచి యానందించుచున్నాను.

చంపతరాయలు మిగులఁ గష్టమున నిట్లనియె:—దలపతీ! శుభకరణుఁడు నుడువుచున్నదంతయు వాస్తవము. అతడు నాపై నాయుధప్రయోగ మొనర్పలేదు. నీవు నిష్కారణముగఁ బితృవధ మొనర్పకుము.”

దలపతి, ఖడ్గముఁ గ్రిందవైచి చంపతరాయనిశిరముఁ దనతొడ నిడుకొని విలపించుచుండెను. ఇందుచేఁ జంపతరాయలవేదన కొంత తగ్గుచున్నట్లుండెను.

యవనసైనికులు మెల్లమెల్లగ నటనుండి జారుచుండిరి. వారిలోఁ జాలమంది మొదటనే చంపతరాయలమరణవార్తఁ బాదుషాకు విన్నవించుటకై వెడలిరి. ఆసమయమున ఛత్రసాలుని కవకాశము లభించెను. అతఁడు తల్లిని వెంటనిడుకొని యనేకయవనకళేబరములఁ ద్రొక్కుచుఁ జంపతరాయలు పడియున్నచోటికిఁ జనుదెంచెను.

ఇదియే సరళాచ్ఛత్రసాలులధైర్యమును బరీక్షించుటకుఁ దగిన సమయమై యుండెను. చంపతరాయనిమరణసమయవ్యాకులతను గాంచిన వారిహృదయములు శోకదగ్ధము లయ్యెను. కాని వారు నేత్రము

లనుండి యొక్క యశ్రుబిందువునైనఁ గార్పలేదు. దుఃఖవచన మొక టియు వారిముఖములనుండి వెలువడలేదు.

చంపతరాయల యీశోచనీయావస్థనుగాంచి శుభకరణుఁడు గూడఁ గొలఁదిసేపటిదనుకఁ దనపరితిన మరచిపోయెను. అతనికిఁ జం పతరాయనితోడి తన బాల్యమైత్రి స్మరణకు వచ్చెను. అతనిస్వభావ మార్దవము, నతనిచనువు, నతనియెదుటఁ జిత్రితము లయ్యెను. నడు మఁ గొన్నిదినములవరకుఁ దమకుఁ గలిగినవైర మొకదుస్స్వప్నమని యాతనికిఁ దోఁచెను. ఆసమయమున నతఁడు చంపతరాయనిఁ దనపూ ర్వమిత్రునిగనే భావించెను. "ఇప్పుడు నేనీతనియంతిమకాలవేదనఁ గాంచి యానందించుచున్నాను" అని తాను మొదట నన్నమాటఁ దలఁచికొని యతఁడు మిగుల దుఃఖించెను. నాపూర్వమిత్రుఁడు, సహ చరుఁడు నన్ను శాశ్వతముగ విడిచి పోవుచున్నాఁడుగదా యని యెంచి యతఁ డత్యంతవ్యథితహృదయుఁ డయ్యెను. అతఁడు చంపతరాయ నికై యేడువ మొదలిడెను:—

శుభకరణునినేత్రములనుండి స్రవించుచు న్న యశ్రుబిందువులు రెండు చంపతరాయలముఖముపైఁ బడెను. ఆసమయమున నతఁడు మందస్వరమున నిట్లనియె.—

"ఛత్రిసాలా! నేను నీతో వలదని చెప్పియుండ నీ వేల యేడ్చుచున్నాఁడు!" ఇట్లు చెప్పి యాతఁడు మిగులఁ గష్టమునఁ జూడ ఛత్రిసాలుఁడు నతనితల్లియుఁ గాక శుభకరణుఁ డేడ్చుచుంట కానరా నతనిమొగమున నాశ్చర్యచ్ఛాయ యుదయించెను. అతఁడు మిగుల మందము నస్పష్టము నగుస్వరమున నిట్లు చెప్పెను:—

"శుభకరణా! నీవు నాకై యేడ్చుచున్నావా! నేను మరణిం చిన నీకు దుఃఖము గల్గుచున్నదా!"

రణధీరుఁ డగు శుభకరణుఁడు మాటాడఁజాలక వెక్కి వెక్కి యేడువ నారంభించెను.

చంప—శుభకరణా! ఏడువకుము. నా మరణసమయమున నీమనను నిర్మల మైనది. అదియే నాకు సంతోషకరము.

తనశోకము నాఁపుకొని శుభకరణుఁడు మిగులఁ గరిసముగ నిట్లనియె.—చంపతరాయా! నేనసత్యముఁ బలుకను. నా మన సింకను నీవిషయమున నిర్మలము కాలేదు. నాకు బాల్యస్థితి జ్ఞప్తికి వచ్చినంత మాత్రముననే దుఃఖము గలిగినది.

చంప—శుభకరణా! నీమన సింకను నిర్మలము గాకుంటకు నీయెడ నేనేయపరాధ మొనరించితిని.

శుభ—ఈయంత్యకాలమున నాఘోరపాతకము నీస్మరణకుఁ దేనగును. పదునాఱువత్సరములు గడచిపోవుటచేతను, ఉన్నతస్వాతంత్ర్యాశయానుయాయి వగుటచేతను, నీవావిషయము మరచి యుండ వచ్చును. తత్పాతకస్మరణమునను బశ్చాత్తాపమునను నీయంతఃకరణ మీసమయమున నెట్లైనఁ జలించినఁ జాలును. ఆపశ్చాత్తాపమున నీయాత్మ పరిశుద్ధమై నీవు ప్రాణములను సులభముగ వీడవచ్చును. పదునాఱువత్సరములకుఁ బూర్వము నీవు నిర్బంధమున నేకన్యయొక్క కౌమారమునైన భంగపరిచితివా!

చంప— లేదు. నేనేకపత్నీవ్రతుఁడను.

శుభ—నీవొక్కతె కన్యాత్వముఁ జెరచుటయుఁ, దన్మూలమున నామె యాత్మహత్యఁ గావించుకొనుటయు మరచితివి కాఁబోలు.

చంప—నాకీసమయమున శక్తి యుండిన నిట్టియసహ్యమిథ్యాకలంకము నారోపించినందులకుఁ దగినఫలము నీకు రుచి చూపి యుం

జెడిపివాఁడను. నాపరివర్తనమున నైతికలంకమునైన నారోపించుట నన్ను ఘోరపరాభవముపా లొనర్చుటయే.

శుభ — చంపతిరాయా! ఈసమయమున నీమరణకాలము సమీపించుటచే నీశక్తు లన్నియు నణఁగుచున్నవి. కాఁబట్టియే నీస్మృతిశక్తియు నశించి యుండవచ్చును. లేకున్న నీవీరీతిఁ దిరస్కరింపవు. లలితానామధేయుని యగువనిత నీజ్ఞప్తియం దున్నదా?

చంప — ఆ. బాగుగ జ్ఞప్తియం దున్నది.

శుభ — ఆమె యాత్మహత్యచే మరణించినది. ఇదియు జ్ఞప్తియం దున్నదా!

చంపతిరాయలముఖమున నాశ్చర్యదుఃఖచ్ఛాయ కన్పింపఁదొడఁగెను. అతఁడు శుభకరునిప్రశ్న కెట్టిప్రత్యుత్తరము నొసంగలేదు.

శుభ — నీవామెకన్యాత్వముఁ జెఱచితివి. కావుననే యామె యాత్మహత్యఁ గావించుకొనినది.

ఇప్పటికిఁ జంపతిరాయనిశక్తి యంతయు క్షీణించిపోయినను బహుప్రయత్నమున నతఁడు సావేశముగ నిట్లనెను.

"నేనామెను సోదరిగ నెంచి ప్రవర్తించితిని. ఆత్మసోదరీవిషయమునను, మిత్రుఁడను నీవిట్టినీచాసహ్యసందేహముఁ బూనియుంటివా! ఛీ!"

శుభకరుఁడు దుఃఖమగ్నుఁడై యీరీతి సందిగ్ధదృష్టిఁ జంపతిరాయలదెసఁ జూడసాగెను. అతని యట్టియవస్థఁ గాంచి చంపతిరాయలు మరల నిట్లనెను —

"శుభకరణా! సందేహావిష్టుఁడవై దేశద్రోహ మొనరించితివి. ఇఁకనైన సావధానుఁడవు గమ్ము."

శుభకరుని దేశద్రోహము లనేకప్రాణహానులయ్యెఁ. — అనేక పిల్ల

ధ

నేను:—“ఈమాటయే నాకు ముందుగఁ దెలిసియుండిన... ..”

చంపతరాయనియాత్మ శరీరమును వీడిపోయెను. అతఁడు తుది సారి తనభార్యను, బుత్రుని, మిత్రునిఁ, గర్తవ్యదక్షుఁ డగుదలపతిరాయనిఁ గాంచి యమరలోకప్రయాణ మొనరించెను.

సరళాఛత్రసాలులు వెక్కి వెక్కి యేడువసాగిరి. శుభకరణుఁడుగూడ వారితోఁ గలిసి బాలకునిరీతి నేడ్చుచుండెను.

బుందేలఖండస్వాతంత్ర్యదీప మాఁడిపోయెను!

పదునెనిమిదవప్రకరణము



ఛాందేరరాజభవనము

జన్మజరామరణావస్థలుమూటికిని విశ్వ మంతయు నధీనము. కనుకనే వార్ధకమునఁ జాలకాలముపుచ్చి యవసానమునఁ బ్రభాకరభగవానుఁ డపరాశాభూమిజములపైఁ దనకాయము విసర్జించినప్పుడు నుషాదేవి కేమియు నాశ్చర్యముగలుగలేదు. ఆమె కాశ్చర్యము ప్రభాకరునియుత్తరాధికారికృత్యములందుఁ గలిగెను. సూర్యుని యుజ్జ్వలప్రభతోఁ బగఁబూనునతనియుత్తరాధికారి యగునంధకార మింతదనుక నేగహ్వరమున డాఁగియుండెనో కాని సూర్యునియస్తిత్వము గళితమగుటతోడనే యది సమస్తధరాతలమునను దనయధికారముఁ బఱపఁ జొచ్చెను. వివస్వద్భగవానుఁడు లోకహితరంజనములకై యొనరించి

నకార్యములనన్నిటి నాశమొందించి సర్వప్రపంచమును గాలసామ్రాజ్యము నెలకొల్పుటే తనకర్తవ్య మని భావించెఁ గాఁబోలు. కుందకుసుమములధావళ్యము, జపాపుష్పములయారుణ్యము, కేతకీకుసుమముల హారిద్రవర్ణము, దానికి సుంతయు నిష్టములుకాకుండుటచే నది యిన్నిటిపైని గాలిమఁ బూయ నారంభించెను. కొలఁదిసేపటిలో నీలాకాశమునుండి హరిద్భూతలమువఱకు రోదసి యంతట నంధకారసామ్రాజ్య మేర్పడెను. ఘూకములు, దుష్టనిశాచరములు, నంధకారమునకు జయజయధ్వానములు గావింపమొదలిడినవి. ఐనను సుఫలాదేవియు, విజయయుఁ దమయుద్యానవనమున నిస్తబ్ధలై కూరుచుండి యుండిరి.

తుదకు విజయకుఁ జెంతనున్న వల్లరీరుచిరకుసుమములుగూడ దృశ్యేతరములు కాఁదొడంగ నామె "ఇప్పటికి సూర్యుఁ డస్తంగతుఁడై కొంచెముసేపైనఁ గాలేదు. అంధకార మీసుందరకుసుమముల కెట్టిగతిఁ గల్గించినైచెను!" అనియెను.

సుఫలాదేవి మంజులస్వరమున నిట్లనెను.—ఈయంధకారము సూర్యున కుత్తరాధికారి. ప్రతాపవంతుఁ డగునొకవ్యక్తి యున్నిఁ జెడుటచే దౌష్ట్యముగల తదుత్తరాధికారి యుల్లేచేయుచుండును" అనియెను.

విజ—భాస్వంతుఁ డస్తమింపఁగనే యేరీతి నంధకారము నల్దెసల నుపద్రవ మారంభించెనో యాపగిదినే బుందేలఖండస్వాతంత్ర్యతరణి యగుచంపతరాయ లస్తంగతుఁడౌటనే యౌరంగజేబు సమస్తబుందేలఖండమున సంక్షోభ మొనరించుచున్నాఁడు.

సిట్టూర్పు పుచ్చి సుఫలాదేవి యిట్లనెను —ఇదియే యన్నిటికన్న దుఃఖదాయక మగుమాట. చంపతరాయలు స్వర్గస్థుఁ డగుటతోడనే సమస్తబుందేలఖండమును మ్లేచ్ఛసేన యంధకారమువలెఁ

గప్పివైచినది. ఈయంధకారమున హీరాదేవివంటిపిశాచినులు, శుభకరణునిఁబోలు పిశాచములు కుప్పిగంతు లిడుచు జనులసౌఖ్యమును భంగముచేయుదురు. చంపతరాయలు నేఁటివఱకుఁ జేసిన పావనసత్కార్యములెల్ల నీయంధకారమున నీపుష్పములవలె విలుప్తములై పోవును."

విజ—కాని యొకమాట. అంధకారమువలన నీపుష్పములు దృగ్గోచరములు కాకున్నను వీనిమనోజ్ఞపరిమళముమాత్ర మెప్పటియట్లు నిలిచి యున్నది. అట్లే చంపతరాయలకార్యము లదృశ్యములై యున్నను, దద్యశస్సౌరభము దశదిశల వ్యాప్తమై యుండును. ప్రాతఃకాలమున నీపుష్పములసౌందర్యము మరల మన కెట్లు కన్నుల పండు వొనర్చునో యట్లే బుందేలఖండపుదాస్యమను రాత్రి గడచి పోవుటతోడనే చంపతరాయలకార్యములును మరల మనకు నేత్రపర్వ మొనరింప మొదలిడును.

శుభగాదేవి కడువిచారమున నిట్లు పలికెను.—బుందేలఖండ దాసతారాత్రియా! ఈఘోరకాలరాత్రి యెప్పుడు గడచిపోవును! బుందేలఖండప్రజకు స్వాతంత్ర్యసూర్యమండలదర్శన మెప్పుడు లభించును! బుందేలఖండమున కిరమునఁ జంపతిరాయలు స్వాతంత్ర్యతేజముతో వెలుంగ నారంభించెను. కొన్నిదుష్టమేఘములు తత్సుందరకిరణములఁ బ్రజలవఱకుఁ జేరనీయవాయెను. కావుననే యీస్వాతంత్ర్యసూర్యప్రకాశమువలన దగినలాభము ప్రాప్తింపదయ్యె. ఇప్పుడు మేఘావృతమగుటచే చంపతిరాయప్రకాశము గూడ లేకుండఁబోయెను. బుందేలఖండగగనవీథి యంతయు నీలమేఘపరిపూరితమై యున్నది. అంతటను మ్లేచ్ఛబలాంధకారము వ్యాప్తమై యున్నది. బుందేలఖండభాగ్యోదయము [illegible]ల నెప్పుడగును! తద్గగనమునుండి యీనీలమేఘము లెప్పు

డు తొలఁగును! బుందేలఖండమున స్వాతంత్ర్యసూర్యద్యోతపాతము మరల నెప్పుడు గలుగును!”

విజ— చంపతరాయలకుమారుఁ డగుపుణ్యశీలుని ఛత్రసాలుని నీ వింకను జూడలేదు. కావుననే నీకీబుందేలఖండదాసతానిశీథిని చాల దుర్భరముగఁ గన్పట్టుచున్నది. వాస్తవ మేమనఁ జంపతరాయలు స్వాతంత్ర్యరవి కాఁడు. అతఁ డాసూర్యునిపథము సుగమ మొనరించు ననూరుఁడు. బుందేలఖండస్వాతంత్ర్య భాస్కరుని శుభాగమనము సూచించుచుండు నరుణుఁ డిప్పుడే యదృశ్యుఁడై నాఁడు. అరుణుఁ డేగినపిదపఁ గొంతసేపు బుందేలఖండమున నీయంధకారము వ్యాపించినది. కాని యిది కొలఁదికాలముననే వినష్టమై బుందేలఖండభాగ్యసూర్యుఁ డగుఛత్రసాలుఁడు స్వాతంత్ర్యతేజమున వెలుఁగందసాగును.”

విజయమాట సుఫలాదేవికి సరిగఁ దోఁచినది. ఆమె యెద్దియో పలుక సంసిద్ధయై యుండ నింతలో వారి కొకపరిచితస్వరము కర్ణగోచర మయ్యెను. ఎవరో యిట్లు పలుకుచుండిరి.— “ఈశ్వరునికృపవలన నీమాటలు యథార్థము లగుఁగాక! చంపతరాయ లొనరింపఁ బరిశిష్టమగుకార్యము ఛత్రసాలునిచే నెఱవేర్పఁబడుఁగాక!”

ఆపవిత్రస్వరమును గుఱుతించినతోడనే విజయాసుఫలాదేవు లిరువురు లేచి నిలువఁబడి నాలుగడుగులు ముందునకుఁ జని కడువినయపూర్వకముగ శిరముల వంచుచు మహాత్ముఁడగు ప్రాణనాథస్వామిక మ్రొక్కిరి.

ప్రాణనాథస్వామి యిరువుర దీవించి యిట్లు పలికెను:— “సుఫలాదేవీ! నీవు నాకిచ్చటనే తటస్థించుట మంచిపని యైనది. ఇప్పుడు నాతో నింకను ముగ్గురుజనులు గలరు. మేము రహస్యమున నీతో నింక యావశ్యకమగు సంభాషణ మొనరింపఁ గోరుచున్నాము.

సుఫ — మహాత్మా! తమ రామోదమున వారలఁ దోడ్కొని యంతఃపురములోనికి దయసేయుఁడు. అచ్చట బాగుగ మాటాడుకొన వచ్చును.

కొలఁదిసేపటికి సుఫలాదేవియుఁ బ్రాణనాథస్వామియు నపరిచితులగునాముప్వుర దోడ్కొని యంతిపురమునఁ జేరిరి. విజయ చాకచక్యముతో నచ్చటి దాసీగణమునంతను దొలఁగించి చివరఁ దానుగూడ నటనుండి పోవుచుండెను. అటుపైఁ బ్రాణనాథస్వామి యిట్లనెను —

“విజయా! నీవిచ్చట నుండిన నష్టము లేదు. నీనుండి మేమే మాటయు దాపఁగోరుట లేదు.”

విజయ కూరుచుండినతరువాతఁ బ్రాణనాథప్రభువు సుఫలాదేవితో నిట్లనెను — “సుఫలాదేవీ! నీవిట్లాశ్చర్యమున నేల చూచుచున్నావు? ఈసరళాదేవి నీకుఁ జిన్ననాఁటి చెలికత్తెయే. నీవీమె నింకను గుఱుతింపలేదా! ఛత్రసాలా! దలపతిరాయా! ఈభవనము కంచుకాయలదే యయినను దీనియధికార మంతయు సుఫలాదేవిదే మీరెట్టిసంకోచముఁ బొందక సుఫలాదేవియాదరసత్కారముల స్వీకరింపుఁడు.”

సుఫలాదేవి వారల నెఱిఁగి చాల సంతసించెను. సరళాదేవిని గమనాదరమునఁ గూరుచుండఁబెట్టుచు నామె యిట్లనెను —

“ఇట్టిపావనశీలపాదము లిట మోపుట మామహాభాగ్యము. ఛాంధేర[illegible]జవంశము తనవెనుకటిదుర్మార్గమును వీడి యిటుపై శుభమార్గమునఁ జనుననుటకు మీయెల్లరిరాకయు సుశకున మనియే భావింపవలయును. సోదరీ! సరళా! బాల్యమున మనము చాలకాలము కలసిమెలసియే కడపి యుంటిమి. కాని యిప్పటికన్న నేఁడు నీవెంతయు శాంత

వుగను, బవిత్రవుగను బూజ్యవుగను జూపట్టుచున్నావు. ఛత్రసాలుని వంటిప్రతాపశాలి యగుపుత్రునిఁ గన్నయీపుణ్యజనయిత్రిపాదము లెల్లరుఁ దాఁకవలసినదే ”

అని పలికి సుఫలాదేవి సరళాదేవిచరణముల స్పృశించెను. కాని సరళాదేవి వెంటనే యామెను వారించి యిట్లనెను —“సోదరీ! నీవీ యభాగినిపాదము లంటకుము.”

సుఫ—దేవీ! ఇపు డీలోకమున లేకున్నను నాచంద్రతారార్కముగ వెలయునమరకీర్తిచే విలసిల్లు బుందేలఖండనరసింహునికిఁ బత్నివగుసౌభాగ్యము నీకు లభించినది. వారు వర్తమానమున నీలోకమున లేకుండుటమాత్రముననే నీవభాగినివి కానేరవు. నీవు వీరపత్నివి. వీరమాతవు ఇట్టియెడ వృథాగా స్వభాగ్యము దూషించుకొననేల? సోదరీ! నేనీయొరులసొత్తు (కొమరితె) వలననే ధన్య నని భావించుకొనుచున్నదానను.”

అని పలికి సుఫలాదేవి కొంతతడ వూరకుండెను. ఆమె తన మనముననే సరళాదేవిస్థితిఁ దనస్థితితోఁ బోల్చుకొనుచుండెను. ఆమె తలఁచినదిది —“సరళాదేవి యొకయాత్మాభిమానియు, స్వాతంత్ర్యప్రేమియు, స్వదేశసేవకుఁడు నగుమహాత్ముని ధర్మపత్ని. మఱినేనో యొకపరాధీన... ..” ఇటుపై నామెయాలోచన నడవలేదు. ఏమైనను దనపతి యామెకుఁ బూజ్యదేవత. కాన సరళాదేవి భర్తకన్నఁ దనభర్త యేవిషయముననను నలఁతి కాఁడనియుఁ, దనస్థితి సరళాదేవి స్థితికంటెఁ జెడినది కాదనియు నామె నిశ్చయించుకొనెను. ఆవల నామెయోజన ఛత్రసాలునివైపు పోయెను. అతనియసామాన్యవిక్రమముం గూర్చి యామె యింతకుమున్నే విని యుండెను. అతనిక్షాత్రతేజ మామెకుఁ బ్రత్యక్షముగఁ గనఁబడుచుండెను. భీషణమయ్యుఁ

జేసినమాయమయినట్టియుఁ, దేజోవంత మయ్యు నశక్తమైనట్టియు ఛత్రసాలుని వదనమునంకిఁ దిలకింప సుఫలాదేవి కించుకసేపటివఱకు "సరళాదేవి యొకమహాపరాక్రమశాలియు, స్వదేశాభిమానియు, స్వధర్మనిరతుఁడును, బరమసుందరాకారుఁడు నగుకుమారునిఁ బడసెను. కాని నేను పుత్రరహితను. నాముంగిట నొకవత్సమ్ముఁడైనను లేఁ" డని యించుక దుఃఖము గలిగెను. కాని త్వరితముగనే యామెమనమున నాతఁ డొక్క సరళాదేవిపుత్త్రుఁడే కాఁడు. పుత్త్రరీతిని సేవఁ జేయించుకొనుటకు సమస్తబుందేలఖండమునకు నధికారము గలదు" అను నూహ పుట్టెను. ఐన నీయపత్యకసంబంధమువలన నామెకు సంతుష్టి చేకూఱదాయెను. అపు డామె సరళాదేవితనయునిగుణజాలమును దనకొమరితగుణజాలముతోఁ బోల్పనాగెను. అప్పు డామెకు సుగుణములందును, సౌందర్యమునందును విజయాఛత్రసాలు లిరువురు సమానులే యని తోఁచెను. ఇరువురిదాంపత్యము నామెకుఁ జాలఁ జక్కఁగఁ దోఁచెను. వీరిరువురకును బెండ్లి యైనచో సులభముగనే తనకుఁ బుత్త్రరూపమున ఛత్రసాలుఁడు లభించు ననియు, సరళాదేవికి విజయవంటికన్య లభించు ననియు నామె యోజించెను. ఈతుదియాలోచనమువలన నామె మిగుల సంతోషముఁ జెందినది. ఆమె వాత్సల్యభావమున ఛత్రసాలునవంకఁ జూచెను. పిదప విజయవంకకు దృష్టి మరల్చెను. అప్పు డామెకుఁ దనతలఁపుల ప్రతిబింబము విజయయాననమునఁ గన్పట్టెను.

సుఫలాదేవి తనమనమున నాయతిథులభోజనావాసాద్యుపచారరచనలు కావలయు నని యెంచుచు విజయతో నేమియూ చెప్పఁగోరుచుండ నింతలోఁ బ్రాణనాథస్వామి, యామెతో నిట్లని పల్కెను. "సుఫలాదేవీ! సరళాఛత్రసాలదంపతిరాయలు చాలదినములనుండి

యలసి వచ్చిరి. నిన్న రాత్రినుండియు వీరన్నపానముల స్వీకరింపలేదు. వీరియాతిథ్య మత్యావశ్యకము. కాని తమసంకల్పసిద్ధి యగుదనుక వీరు విశ్రాంతిఁ గొనరు. అన్నపానముల గ్రహింపరు. ఇది వీరి శపథము.

సుఫలాదేవి చేతులు మోడ్చి యిట్లనెను—స్వామీ! నేఁజేయఁదగుసేవ యేదేనిఁ గలదేని సెలవిండు. నాకు వీరిసంకల్పము తెలిసినచో దాని నెఱవేర్చి వీరల సంతుష్టిపఱుప యత్నింతును.

సుఫలాదేవిమానసౌన్నత్యముం గాంచి ప్రాణనాథప్రభుఁడు గడు హర్షమున నిట్లనుడివెను —మహారాజు చంపతరాయలు స్వర్గస్థుఁ డగుటవలన, మహీబా రాజకుటుంబమునకుఁ బ్రాప్తించిన విషమస్థితి బుందేలఖండ మెఱుంగును. తొల్లి చంపతరాయల స్వాతంత్ర్యపతాక యెగిరెడిస్థానమున నేఁడు ఢిల్లీవిభునికేతన మెగురుచున్నది. చంపతరాయలదేహావసాన మయిపోయినది. తత్కుమారుఁ డగుఛత్రసాలుఁడు వనమునఁ దిమ్మరవలసివచ్చెను. కాని కృతఘ్నయు, దుష్టయు నగు హీరాదేవి యంతమాత్రమున నయినఁ దనివి నొందదయ్యె. ఆమెదృష్టియందు ఛత్రసాలకుమారుఁడుఁగూడ కంటకభూతుఁడై పీడించుచున్నాఁడు ఈతని బందీకృతునైనఁ జేయవలయును. లేక యితనియసువులైనఁ గొనవలయు నని యామె వాంఛించుచున్నది. సరలాదేవియుఁగూడ నామెకుఁ జాలద్వేషము. సరళాదేవిచ్ఛత్రసాలకుమారులజాడఁ దెలిసికొనిన దుర్మార్గుఁడకు నామె చాలబహుమానము నొసంగును. కాన నామె సేవకబృందమును చాలఁగ వీరిజాడఁ గనుఁగొనుటకై నల్దెసలఁ బఱపియున్నది. వీరల కెవ్వ డెట్టియాపద తటస్థించునో యని మాకు భయమగుచున్నది. ఆశ్రయమునకై వీరనేక బంధువులకడకు, మిత్రులకడకు నేగిరి. కాని కొందఱు హీరాదేవిభ

యమువలనను, మఱికొందఱు పాదుషాకు వెఱచియు వీరికిఁ దమకడఁ దావొసంగరైరి. కాన వీరు శరణమిడుదువనిచ్ఛతో నీకడకు వచ్చి యున్నారు."

సుఫ—స్వర్గవాసి యగుమహీంబామహారాజు సమస్తబుందేల ఖండమునకును జాలఁగ నుపకృతి యొనరించెను. ఆయుపకృతి యొక్క కొంతభాగము నాకుఁగూడ లభించెను. కాని రణములహాఖానును విముక్తునిఁ జేసి వారు మాకుఁ గావించినయుపకార మమూల్యము. ఆఋణము మేమెన్నఁడుఁ దీర్చికొనఁజాలము. అట్టి పరోపకారపరాయణుఁ డగుమహాత్మునిభార్యాపుత్రులసేవ యొనర్ప ధాంధేరరాజ్య మంతయును సిద్ధమై యున్నది. ఇచ్చట ధనవైభవములు, దాసదాసీజనములు, దుర్గములు, ప్రాసాదసౌధములు, సేనాబలములు, సర్వముఁ దమయధీనమే. తమకుఁ దోఁచినవిధమున వీనిని వినియోగింపుఁడు. దీనిని మహీంబారాజప్రసాద మనియే భావించి వలసినన్నాళులు సుఖముగ నిటవసింపుఁడు. తమ్ము సేవించుటచే మమ్ము మేముధన్యులముగ నెంచుకొందుము."

ప్రాణ—(గద్గదస్వరమున) సుఫలాదేవీ! నీవు ధన్యురాలవు. నీవు నేడు బుందేలఖండగౌరవముఁ గాపాడితివి. ఏజనులహితమునకై చంపతరాయలు పలుకష్టముల కోర్చి యనేకప్రయత్నములు సలిపి తుదకుఁ దనప్రాణము లర్పించెనో వారిలో నొక్కరును జంపతరాయలపత్నీతనయులకుఁ దమకడ నాశ్రయ మొసంగరైరి. ఇంతకు మించి బుందేలులకృతఘ్నతయు నపుంసకతయు నింకేముండును! ఈసమయమున నీవిట్టిసాహస మొనరించి బుందేలఖండగౌరవము నిల్పితివి. ఒక్క సరలాదేవియే నీచెంత నుండును. నేను రేపు సూర్యోదయము కాక

మున్నే ఛత్రసాలదలపతిరాయుల వెంటఁగొని యిటనుండి వెడలిపోవుదును.

సుఫ—(కడువినయమున) స్వామీ! కొంతకాలము తమకును, ఈయిరువురియువరాజులకుఁ బరిచర్యసలుపుభాగ్యము మాకు లభించు నెడల ధన్యుల మగుదుము.

ప్రాణ—ఇంక మేమిచట నెక్కువతడవుండఁజాలము. బుందేలఖండపారతంత్ర్యము నానాటికిఁ బెంపొందుచున్నది. తదుద్ధరణతత్పరులకు క్షణమాత్రవిశ్రాంతియు హానికరము. ఇట్టితరి క్షణమాత్ర విలంబమైనఁ బ్రజ కనేకదుఃఖములకు నవమానములకు సంకటములకు హేతువగును.

సుఫ—మహాత్మా! అట్లైనచోఁ దమరు ధాంధేరసేనాదుర్గముల నుపయోగించుకొనవచ్చును. మునుపు మహోబాదుర్గశిఖరమున నెగిరినస్వాతంత్ర్యవైజయంతిని నేఁడు ధాంధేరదుర్గశిఖరమున నెలకొల్పుఁడు. ధాంధేరసేనాబలము సమస్తబుందేలఖండమును స్వతంత్ర మొనర్ప సమరరంగమున దుమికెనన మాకంతకన్న గర్వకారణ మేముండును!

ఛత్ర—ఇది మఱియు నుత్తమమగుమాట. ధాంధేరదుర్గము లభించినచో బుందేలఖండపారతంత్ర్యము తత్క్షణమే తొలఁగిపోఁగలదు. కాని మ్లేచ్ఛులతోఁ బోరుసమయ మిది కాదు. వెనుకటివలెఁ బ్రయత్నము విఫలము కాకుండుటకై యీసారి బుందేలఖండము దంతట నేర్పాటు జరుగవలయును. అందుచే ముందుగ మన మెన్నఁడుఁ గత్తి నెత్తరాదు. కాన ధాంధేరదుర్గమున స్వాతంత్ర్యధ్వజము స్థాపింపరాదు. భావికాలమున నది యెట్లును దప్పదు.

సుధ—అనుకూలసమయము ప్రాప్తించువఱకు మీరిచ్చటనే యేల యుండరాదు !

ఛత్ర—(సోద్రేకముగ) ఉచ్చకర్తవ్యపాలనమునకు శక్తిలేక వట్టిడంబములు వలికెడుజనులుమాత్రమే యనుకూలసమయమున కెదురుచూచుచుందురు. ఇట్టికార్యముల కనుకూలసమయమనుమిష నిడువారు కేవల మనర్హు లని యెంచఁదగును. తనయింటఁ దగులొన్న యగ్గి నార్పుట కనుకూలసమయపరీక్షయం ఎట్టిది! భీషణరోగగ్రస్తమగుతనదేహము నీరుజ మొనరించుకొనుట కనుకూలసమయ పరీక్షయన నర్థమేమి? ఆత్మవైభవాధికారములఁ గోల్పడకుండఁ గాపాడుకొనునెడ సమయము వ్యర్థముగఁ బోనియరాదు. ఈసమయమున మనము పారతంత్ర్యనరకమున జీవనముఁ గడపుచున్నాము. ఈనరకమునుండి బయటఁబడుట కిదియే యనుకూలతమమగు నవసరము. తమకార్యతాత్పర్యవిహీనతవలన ననుకూలసమయచ్ఛలమును బన్నిడియితరబుందేలరాజులవలెనే మనముగూడ నూఱక కూఁకుచుంటిమేని నియ్యగ్ని బుందేలఖండము నంతను భస్మీభూత మొనరించివైచును. ఈవ్యాధి బుందేలఖండమును భక్షించివైచును. తద్వైభవమంతయు నాశనమైపోవును. అప్పటికిని మన కనుకూలసమయము లభింపదు. స్వకర్తవ్యనిర్వహణపరులగు వారికి సమయమెప్పుడును బ్రతికూలముగ నుండదు. కర్మపరులు తాము సమయము ననుగమింపక సమయమునే స్వానుకూలముగఁ గావించుకొందురు. కాల మనుకూలముగ నుండనప్పుడు దాని ననుకూలముఁ గావించుకొనుటయందు నష్టమేమున్నది? కాలము తాను స్వయముగ నొనర్చునకార్యములవలె నుత్కృష్టకార్యములను మానవసాహాయ్యము లేక యెన్నఁడుఁ గావింపనేరదు. కాన ననుకూలకాలమున కెదురుచూచుట తగదు. తండ్రి

గారి నిర్యాణమున కనంతరము నేఁటివఱకు మనము కాలము నలసత లోనే పుచ్చినాము. అనుదినము నస్తమించుసూర్యుఁడు మనవార్తలఁ దండ్రిగారి కందఁజేయుచుండును. కాన మన మింక సమయము వ్యర్థముగఁ గోల్పోవరాదు. మహానుభావు లగుప్రాణనాథస్వాములవారు తమయీశ్వరసంకీర్తనముం గట్టిపెట్టి బుందేలఖండస్వాతంత్ర్యమున మగ్నులైరని యస్తమితుఁ డగుసూర్యునివలనఁ దండ్రిగారికిఁ దెలిసినపుడు వారి కెట్టిమహానందము చేకుఱును!

సుభ—ఏమి! ప్రాణనాథస్వాములవారు మనపరతంత్రతఁ దొలఁగింపఁ బ్రయత్నింతురా? అట్లైన స్వతంత్రతాదేవి యగుసాధ్వి వింధ్యవాసిని హస్తమున ఖడ్గముఁ దాల్చి మనకు సాహాయ్య మొనర్చునని భావింపవలయును.

ప్రాణ—నేను యథాపాధ్యముగఁ దప్పక మీకోఱకుఁ బ్రయత్నముఁ గావింతును. వనమున నివసించి భగవదారాధనము సలుపుటకంటె జనపదమున వసించి యనాథులకు దీనులకు సహాయ మొనరించుటయే యుత్తమమని నేఁదలఁచుచున్నాను.

సుభ—ధన్యులరు. మహాత్మా! అట్లైన-నో బుందేలఖండమునకిది గొప్పసౌభాగ్య మని యెంచవలయును. బుందేలఖండమునకు సుదినములు చాల సమీపించినవి. కనుకనే తమమనసున నిట్టిభావము లుదయించినవి. స్వర్గవాసి యగుమహోబామహారాజునకు నప్పటప్పటికిఁ దమవలన నాయోజనాదిసహాయ్యము లభించుచునే యుండెడిది. తమరు హృదయపూర్వకముగఁ దదభీష్టసిద్ధిని గోరుచునే యుండెడివారు. కాని యీకాలమునఁ దమ రిప్పటివలె స్వయముగఁ బ్రత్యక్షముగ నేకార్యము గాని యుద్యోగదాయిత్వము గాని వహింపకుంటిరి. నేఁడు తమరీ భారమును గోరి వహింపసంసిద్ధులైతిరి. కావున నీక ఛత్రిసాలుఁడు

విజయి యగుటకు సందియ మేమియులేదు. బుందేలఖండము స్వతంత్రమొనర్ప స్వాములవా రెట్టిప్రయత్నము సల్పెదరు?

ఛత్ర—తండ్రిగారు తమయవసానకాల మాసన్నమగుటఁ గాంచి మాకొకయుపదేశ మొనరించి మేము విజయులము కాకుండుటకుఁ గారణములఁ దెల్పిరి. ఆకారణములఁ దొలఁగించుభారమునే స్వాములవారు వహించిరి. స్వాములవచనములన్న బుందేలఖండమున కంతకు నెట్టిగౌరవమో ప్రజలు వారియాజ్ఞ నెట్లు శిరసావహింతురో తమరు స్వయముగ నెఱుఁగుదురు. ఎల్లి సూర్యోదయ మయినదిమొదలు ప్రభువుల యధికారయుక్తమగువాణి సమస్తబుందేలఖండమునను స్వాతంత్ర్యోపదేశసుధాధారలఁ జిలుకుట కారంభించును.

సుభ—ఇంక బుందేలఖండభాగ్యోదయమున కెట్టిసందియము లేదు. సరియే. రేపుప్రత్యూషమున స్వామితో మీ రెటకేగుదురో వచింపుము.

ఛత్ర—నేనౌరంగజేబుసరదారుఁ డగు జయసింహునిసేనతో దక్షిణమున కేగెదను.

సుభ—నీ వాతనికడ సేవ నంగీకరించితివా యేమి?

ఛత్ర—(గంభీరముగ) స్వాతంత్ర్యప్రాప్తికై నేను కొంతకాలమువఱకు నీచములు, నప్రియములు నగుకార్యములునయిత మాచరింపవలయును.

సుభ—జయసింహుఁ డేవనికై దక్షిణమునకుఁ బోవుచున్నాఁడు.

ఛత్ర—బహదూర్‌ఖాఁ కోకా యను చక్రవర్తిసేనాపతి యొకఁడు చాలదినములనుండి దేవగడమున ముట్టడి వైచియున్నాఁడు. పాదుషాయాజ్ఞానుసారముగ జయసింహుఁడు అతనికి సాయము చేయ నేగుచున్నాఁడు.

సుభ—ఐన నీవు పాదుషాపక్షమునఁ బోరెదవా?

ఛత్రి—ఔను. అవసరమైనచో నేను యుద్ధముఁగూడఁ గావింపవలసియుండును.

సుభ—ఢిల్లీసామ్రాజ్యమూలవిచ్ఛేదముఁ గావింపఁగోరునాతఁడు తత్సేనాసాహాయ్యముల నెట్లుపొసరించును?

ఛత్రి—రాజకీయకారణములవలన నొక్కొక్క సమయమున నప్రియము లగుకార్యములఁగూడఁ జేయవలసి యుండును. దక్షిణాపథమున కేగుటకు జయసింహునితోడు నాకు బాగుగఁ దోఁచుటచే నేనాతనితో వచ్చుటకే నిశ్చయించుకొంటిని. పాదుషాసేనలోఁ గలియుమాట తరువాతవచ్చినది.

సుభ—(ఆశ్చర్యముగ) కాని నీవిట్టిసమయమున దక్షిణమునఁ గరిపప్రవాస మొనరించుటకును నౌరంగజేబుసైన్యమునఁ జేరుటకు నావశ్యకతయేమికలిగె?

ప్రాణ—దక్షిణమున “శివాజీయను నొకమహారాష్ట్రదేశపు మహాత్ముఁడు దనదేశమును స్వతంత్రము గావించుయత్నమున నున్నవాఁడు. అతఁడు చాల సమర్థుఁడగు రాజనీతిజ్ఞుఁడు. అతనియొద్ద గురుశిక్ష నందుటకై ఛత్రిసాలుఁడు దక్షిణమున కేగుచున్నాఁడు. స్వాతంత్ర్యము సంపాదించుటకై మనము తురకుఁ బాదుషా సైన్యములతో నతిభీషణసమరము గావింపవలసి యుండును. కనుక మొదటినుండియుఁ దదాంతరికస్థితి బాగుగ నెఱిఁగియుండుట యావశ్యకము. పాదుషాసైన్యమున యుద్ధరహస్యము లెట్టివో సైనికులకు నధికారులకుఁ గలయన్యోన్యసంబంధ మెట్టిదో మున్నగు ననేకావశ్యకవిషయములఁ దెలిసి నుట కిదియే సర్వోత్తమమగు సమయమని యితనికిఁ దోఁచుటచే ను సార్వభౌమునిసేనతోఁ గలియ నుద్దేశించెను.

ప్రాణనాథప్రభునిమాటలు వినుటచే సుఫలాదేవి యాశ్చర్యము తొలఁగి సమాధానముగలిగెను. ఆమె యిట్లనెను —"నేనొక్క సరలాదేవిపరిచర్యమాత్రమే చేయవలయునా? ఇదికాక ప్రభువువారి యానతి వేఱొండేమైనఁ గలదా!"

ప్రాణ—బుందేలఖండమునఁ దక్కిన యేర్పాటు లన్నియు నగువఱకు నీకీకార్యమే చాలును. జయసింహుఁడు మహచంపతిరాయల చిరమిత్రుఁడు. కాన ఛత్రసాలునివిషయమున నాకేమియుఁ జింతలేదు. కాని సరలాదేవి నెచ్చట నుంచవలయునని మాత్రమే యోచించుచుంటిని. నీతో నేతద్విషయిక మగుసంభాషణము గావింపనంతదనుక నాకు మిగుల చింతగ నుండెను. ఇఁక మేమెల్లవిధముల నిశ్చింతుల మైపోయితిమి. నిరాతంకముగ మామాకార్యములఁ గావించుకొందుము. కాని సుఫలాదేవీ! ఒకమాట నీకొఁ జెప్పఁగోరుచున్నాను. సరలాదేవి యిచట నున్నమాట యేరికిఁ దెలియరాదు. ఇందుఁ జాల శ్రద్ధతో మెలఁగవలయును. కంచుకిరాయలు సంపూర్ణముగ హీరాదేవికి వశీభూతుఁ డనియే తలఁపవలయును. కావున సరలాదేవి కెవ్వ డెట్టి యాపద సంభవించునో చెప్పఁజాలము. ఎవ్వరికిని జంపతరాయల రాణి—ఛత్రసాలునిజనని—యిచ్చట నున్నదని తెలియకుండు నేర్పాటు నీవు గావింపవలయును.

సుఫ—మహాత్మా! తమరీవిషయమున నేమియుఁ జింతింపకుఁడు. అన్నియేర్పాటులు నేఁజేసెదను.

జల—(ప్రాణనాథస్వామితో) కంచుకిరాయలు నేఁ డెచ్చట నున్నాఁడు?

విజ—వింధ్యవాసినీమహాస్నానసంగరము తంత్రిగా రిట రాలేదు. ఢిల్లీనుండివారు మరలి వచ్చినసమాచారముమాత్రము వ

నది. కాని యింతఁడనుక వారిచటఁ జేరుకొనలేదు. బహుశః ప్రస్తుత మున వారోర్చాయందే యుండియుందురు.

సుఫ—(ప్రాణనాథునితో) ఇతఁ డెవరు!

ప్రాణ—ఇతఁడు సాగరదేశాధీశుఁ డగుశుభకరణునికుమారుఁడు. ఈతనిపేరు దళపతిరాయలు.

సుఫ—ఇఁతడు హీరాదేవిమండలిలో నుండవలసినవాఁడే. తమ కనుచరుఁ డెట్లయ్యె!

ప్రాణ—ఇతఁడు చంపతరాయలభక్తుఁడు. ఛత్రసాలుని ప్రియమిత్రుఁడు. ఎందులకో తెలియదు కాని, శుభకరణుఁ డీతని రాజ్యమునుండి వెడలనడిపెను. చాలదినములనుండి యితఁడు ఛత్రసాలునితోడనే యున్నాఁడు. బుందేలఖండస్వాతంత్ర్యవిషయికము లగుసాహాయములనితఁ డెల్లపుడు యోచించుచుఁ దత్ప్రయత్నములు సల్పుచుండును. మొన్న జరిగినచంపతరాయలయంతిమయుద్ధములం దితఁడాతని కెంతయు సాయ మొసఁగి మహాపరాక్రమము నెఱపెను. ఇప్పుడితఁడు బుందేలఖండమునం దంతటఁ బరిభ్రమించి దేశమునస్వాతంత్ర్యప్రేము లగుయువకు లెందఱు కలరో, యవసరమగుతఱి, మనకచటనుండి యెంతెంతసాయము లభించునో తెలిసికొనును.

సుఫ---ఇతనిచరిత మంతయుఁ గడుఁ బ్రశంసనీయముగ నున్నది.

కొలఁదిసేపటిలో భోజన మారంభ మయ్యెను. చంపతరాయుల నిర్యాణానంతరము ఛత్రసాలదలపతులకు నేఁటిభోజనమే యించుక రుచించినది. కాని పతిమరణాతుల యగు సతలాదేవి కుమారుని భావివియోగమున నైనవిచారమున నేమియు భుజింపదయ్యెను.

భోజనానంతర మెల్లరు విశ్రమించిరి. జాముర్రాతి యుండఁగనే ప్రాణనాధస్వామియు, ఛత్రసాలదలపతిరాయులును లేచి ధాంధే

రరాజప్రాసాదమునుండి బయలుదేఱిరి. సరళాసుఫలాదేవులనుండి దీవెనలఁ గొని ఛత్రసాలుఁడు విజయవంకకుఁ దిరిగెను.

సుఫలాదేవి కానందాశ్చర్యములు రెండుఁ గలిగెను.

ఛత్ర—విజయా! జయసాగరసరోవరతటమున నేను నీతోడను విమలదేవునితోడనుఁ గావించినప్రార్థన నీజ్ఞప్తియం దుండవచ్చును. విమలదేవుఁ డావిషయమున నేమియు జేయఁజాలకపోయెను. కాని నీవింతయుత్తమముగ నెఱవేర్చినదానికి నేనెంతయు గర్వించుచున్నాను.

విజ—విమలదేవుఁడు, కన్పట్టురీతిని, వాస్తవముగ యువరాజు కాఁడు. అతనికి వృథాదోష మారోపింపకుఁడు.

విజయాచ్ఛత్రసాలులు పరస్పర మెంతయో సంభాషింపఁగోరుచుండిరి. కాని యిరువురును దమతమహృదయభావముల వ్యక్తీకరింపనది యుక్తసమయము కాదని యెంచిరి.

ప్రాణనాథప్రభువు తనయిరువురిశిష్యులను వెంటఁగొని బుందేలఖండస్వాతంత్ర్య సంపాదనప్రయత్నమున ఘాంఘేరరాజభవనము నుండి వెడలిపోయెను.

పందొమ్మిదవప్రకరణము

లలితాదేవిప్రేతమూర్తి

శుభకరణునకు భూచక్రమంతయుఁ గడుభయంకరముగఁ దోఁపసాగెను. అతనిమనమునందలినిరాశ యంతకంతకుఁ బెరుఁగుచుండెను. అతఁడు మిగుల నుత్సాహరహితుఁడై పోయెను. మనసు తెఱపి చేసికొనుటకై వేఁటాడఁ బోవుచుండెడివాఁడు; ఒక్కజంతువు నైనఁ జంపకయే యడవినుండి మఱలి వచ్చుచుండెడివాఁడు; మృగయామధ్యమున నెవ్వఁడైన నొకమృగమును బరిమార్చునవసరమ్ము ప్రాప్తించునెడ మనుజులకంటె వన్యమృగములు తక్కువ క్రూరము లనియుఁ దక్కువహింస్రము లనియు నెంచి యాతఁడు దన్మారణేచ్ఛ వదలుకొనుచుండెడివాఁడు. కొంచెముసేపు తనమనశ్చింతఁ దొలఁగించుకొను నభిప్రాయమున నతఁ డొకయుద్యానవనమున వాహ్యాళి సలుపఁబోయి యట యామములకొలఁది విహరించుచుండెడివాఁడు. ఆసమయమున నచటిపుష్పము లన్నియుఁ దన్ను గేలిసేయుటకై నగుచున్న వని యాతనికిఁ దోఁచెడిది. అతఁడు తోఁపునుండి వెడలుసమయమున నతనినిరాశ మఱింత హెచ్చుచుండెడిది. ఇనమండలాంతరనివిష్ణుఁడై చంపతరాయలు అత్యంతకోపనుఁడై తనవంకఁ జూచుచుండు నని యూహించి యాతఁడు పగలెప్పుడు నాకసమువంకఁ జూచెడివాఁడు కాఁడు. ఇఁక రాత్రివేళ బుందేలఖండస్వాతంత్ర్యమునకై పోరాడి మరణించినవీరు లెల్లరు నంబరవీథి నక్షత్రరూపమున నాసీనులై యుండి, తనవంకఁ దదేకదృష్టితోఁ దిలకించుచుందు రనుతలంపుచే నభము వీక్షింప నతనికి సిగ్గగుచుండెడిది.

శుభకరణుఁడు జయమంది యోర్ఛాకు మఱలివచ్చుచుండుట విని హీరాదేవి యతివిస్తృతము లగుస్వాగతరచనల నమర్చెను. జయశాలి యగుశుభకరణుఁడు తన్నతిముదమునఁ గలిసికొను ననునాసతో హీరాదేవి యతని నెదుర్కొనఁ బోయెను. కాని మార్గమధ్యముననే శుభకరణుఁడు తనకుఁ బ్రత్యుద్గమన మనావశ్యక మనియు, నోర్ఛా చేరినపిదప మందిరముననే కలిసికొనవచ్చు ననియు వార్త నంపెను. పాపము హీరాదేవిమొగము చిన్నబుచ్చుకొని మరలవలసివచ్చెను.

హీరాదేవి తనమందిరమున నొకగదిలోఁ గూరుచుండి కంచుకిరాయలతో నెద్దియో రహస్యాలోచన సల్పుచుండెను. యామినీవిభుఁడు తనదివ్యతేజముచే వారిరుపురియంతర్గతదుష్టభావముల వారిముఖములపైఁ బ్రకటితములఁ గావించుచుండెను. ఇంతలో నొకభవ్యమూర్తి కవాటముఁ దెఱచి హీరాదేవికడ కేతెంచి నిలిచెను. హీరాదేవీకంచుకిరాయు లిరువురు లేచి నిలువఁబడిరి.

హీరా—రండు రండు! మేము మీకొఱకే యెదురుచూచుచుంటిమి. మీరు వచ్చుటలోఁ జాల జాగయినది. కాని యిది యేమి! మిమ్ము గుర్తించుటకే వీలులేకుండనున్నారు. ఇన్నినాళ్లు రణక్షేత్రమున నుండుటవలన మీమొగము పూర్తిగ మాఱిపోయినది.

శుభ—(మిగులగంభీరముగ) ఏనరుఁడు నితాంతనిర్దయత్వమున స్వభ్రాతృగణమును వధించునో, దొంగలకు సాయ మొసంగి తనయింటినే దోఁపించునో, తనరాష్ట్రదేవత నవమానింపఁ బరులఁ బ్రోత్సహించునో యాహంత, యాపాపి, యెట్లు ప్రసన్నతతో నుండఁగలఁడు? నేనగణితము లగుహత్యలఁ గావించితిని. అపరిమితము లగుదుష్కర్మలఁ గావించితిని. నేను బుందేలఖండరాష్ట్రదేవతను

మ్లేచ్ఛసార్వభౌమునియధీన మొనర్చివైచితిని. ఇఁక నాకుఁ బ్రసన్నత యెట్లుండును? నావదనము కాంతిహీనమై కాక మఱెట్లుండును!

ఇంతవట్టు పలికి శుభకరణుఁ డించుక సేపూఱక నిలిచెను. అతఁడు తనస్మృతిపథమున సమరకాలపుటంతిమచిత్రము రచించుకొని తన మానసికనయనముల వీక్షించుచుండెను. కొలఁదిసేపటిలోనే యతనికిఁ జంపతరాయలరక్తసిక్తాంగము కన్పడసాగెను. చంపతరాయల యంత్యవాక్యములుగూడ నతనికి జ్ఞప్తికి వచ్చెను. అతఁడు కఠుఖన్నుఁడై హీరాదేవిం జూచి యిట్లనెను.

"హీరాదేవీ! లలితవిషయమున నీవు నాతో వచించిన దంతయు నసత్యము. నీవు నాచేఁ జంపతిరాయలు లలితకన్యాత్వము భంగపఱిచె నను పాఠముం జదివించి యతని నాశనమొనర్ప నన్ను సంసిద్ధునిం జేసితివి. పవిత్రస్వాతంత్ర్యకార్యమునుండి నన్ను నీవు తప్పించితివి. బుందేలఖండము సర్వనాశన మొనరింప నన్ను నీవు ప్రోత్సహించితివి. ఈయుత్కృష్టదోషమునకై నీకుఁ దగుశిక్ష నొసంగుటకే నేనిటకు వచ్చితిని. వచింపుము. నీవేమార్గమున నరకమున కేఁగఁగోరుచున్నావు?"

శుభకరణుని యీతలఁపనివిక్షృతప్రశ్న విని హీరాదేవిప్రాణము లెగిరిపోయెను. ఆమె యెంత యదరెనో యంత బెదరెను. లలితకు సంబంధించినకథ యిన్నివత్సరములపిదప—నతనియుఁ దదుద్దేశము నెఱవేఱినపిమ్మట—నీరూపమునఁ బరిణమించునని హీరాదేవి స్వప్నముననైనఁ దలఁపలేదు. ఈసరికిఁ జాలవఱకు లలిత యెల్లరి స్మృతినుండియు గళితమై పోయెను. ఆమెయసమసౌందర్యము, వినయాద్యగణితసద్గుణములు, నాకస్మికశరీరవిసర్జనము మున్నగుననేకవిషయములు పిహితములై పోయెను. పదునాఱువత్సరములు గడచిపోయినవి. శుభకర

ణునకు లలితవృత్తము లింకను జ్ఞప్తియందున్నదని హీరాదేవి తెలిసికొనుటకుఁ దగినసంఘటన మేమియు నపుడు జరిగియుండలేదు. లలిత విషయమున హీరాదేవి శుభకరణునిమనమున నామెను స్మరించుట కూడఁ బాప మని యెంచునంతటియసహ్యత జనింపఁజేసెను. "శుభకరణునికి లలిత జ్ఞప్తికి రాకుండుఁగాక. లేనిచో నెట్టియాపద నెదుర్కొనవలసివచ్చునో" యనితఁ హీరాదేవి కోరుచుండెడిది. కాని శుభకరణునిస్మృతియందు లలిత యింకను నున్నదనియు, నదికాక తానతనితోఁ జెప్పినదంతయు నసత్య మనియుఁ, గల్పితమనియుఁ గూడ నతనికిఁ దెలిసె ననియు నెఱిఁగి హీరాదేవి భయాద్భుతంబులచేఁ జాలఁ గలఁగిపోయెను. కలఁతమూలమున నామెనోటినుండి మాటకూడ వెలువడఁజాలకుండెను. తుదకు శుభకరణుఁడు క్రిమ్మఱ నిట్లనెను.

"నరకమున కేగుటకు నీయంత నీవై యెట్టిమార్గముఁ జెప్పఁ గోరుట లేదని తోఁచుచున్నది. బుందేలఖండమును బారతంత్ర్యకర్దమమునఁ జిక్కించి, నామతి విభ్రిష్టము గావించి, నాచే ననేకరాక్షస కృత్యములఁ జేయించి, చంపతరాయలను, బుందేలఖండమందలి యనేకవీరవరులను హత్య చేయించి నిజపతిమరణమునకు హేతుభూతవై నీవు కావించినభయంకరదోషములకు, నీకేశిక్ష నొసంగవలయునో యని చాలసే పాలోచించితిని. కాని నీపాపములు మానవునకుఁ గల్పనాతీతములై పోవుటచే వానికిఁ దగినదండనము యోజింపఁజాలకపోయితిని. కాన నీకెట్టిదండన మొసంగఁదగు నని నిన్నే యడుగుచున్నాను. కాని నీకు నీవై యిది చెప్పఁగోరుట లేదు కాఁబోలు! కావున నీశిక్ష నేనే నిశ్చయింపవలయును."

అని పలికి శుభకరణుఁడు యోజింపమొదలిడెను. ఒకమనుజుని జంపువాని శిరము నఱకవలయు ననియు, దేశద్రోహము జేయువానికిఁ

ప్రాణదండనము చాలుననియు, దేశధర్మబంధుప్రేమములనుండి యీ
కఠినమనసును మఱలించువానిని వధస్తంభమున వ్రేలాడఁదీయుట
న్యాయ మనియు నతఁడు బాగుగ నెఱుఁగును. కాని యతిభయంకర
ముగ నీయపరాధము లన్నియుఁ గావించు నొకవ్యక్తికి లభింపఁదగు
దండనము నాతఁ డూహింపనైనఁ జాలకుండెను. అతఁడు భయకంపి
తుఁడగు కంచుకితాయులవైపు చూచెను. హీరాదేవికై యతఁ డేదైన
శిక్ష దెల్పునేమో యని యతఁ డాశించెను. కాన నతఁడు కంచుకి
తాయుల నిట్లు ప్రశ్నించెను.

«మహాశయా! మీరు వచింపుఁడు. మీరు ఢిల్లీరాజసౌధ
ములందు వత్సరములకొలఁది వసించితిరి. హీరాదేవి యిప్పటివఱకుఁ
గావించినగురుతరాపరాధముల నెల్ల మీరు బాగుగ నెఱుంగుదురు.
ఆయపరాధము లన్నిటికి నేశిక్ష విధింపవలయునో, యీమె నేరీతి యమ
పురి కంపఁదగునో, మీరే వచింపుఁడు. ఈమెకుఁ దక్కు శిక్ష నొసంగి
పాపముఁ గట్టుకొనుట నాకిష్టము గాదు.”

ఇంతలో హీరాదేవి తనమనసును గొంత కుదురుపఱచుకొని
భయచిహ్నములను గృత్రిమహాసముమఱుఁగున డాచిపెట్టెను. ఇప్పు
డామె యీసంఘటనవుమర్మభాగముం జేరసంసిద్ధ యయ్యెను. ఆమె
తనముఖముపై నుండి యాశ్చర్యప్రసారము నింతయుఁ దగ్గించక కమ
నుకుమారమగుస్వరమున నిట్లనెను:—

«మహారాజా! మొదట మీరించుక శాంతింపుఁడు. నిశ్చయ
ముగ నాయపరాధ మేమైన నున్నచో దానికై మీ రొసంగుశిక్ష
నేను కడుసంతుష్టినై స్వీకరింతును. కాని నాకుశిక్ష విధించుటకు
మున్నుగ మీరించుక యాలోచింతురుగాక. సాగరదేశపుసాధ్వీమణి

యగులలితపై నేనసత్యకళంక మాపాదించితి ననియేకదా మీరు చెప్పునది!”

శుభకరణుఁ డామెను దిరస్కారదృష్టితోఁ జూచుచు “అవును” అని యుత్తర మిచ్చెను.

హీరా—చంపతరాయు లామెకన్యాత్వమునకు భంగము గలిగింపలేదని మీకు విశ్వాసము కలిగినదికదా!

హీరాదేవి దార్ఢ్యమును జూచి శుభకరణునకు ఖేదాశ్చర్యములు రెండును గల్గెను. అతఁ డిట్లనను:—“లలిత నాకేమగునో నీకుఁ దెలియునా! ఇపుడు నీవామెవిషయమునఁ బలుకనున్న పెద్దిరో, యీామె నాసోదరియనుమాట స్మృతియం దుంచుకొని పలుకుము. ఆమెకామార్యము నష్టపడలేదు. తనసోదరీసోదరులహితమునకై ప్రాణము లొసంగుచంపతరాయులవంటి సదాచారసంపన్నుఁ డగుమహాత్ముఁ డొకసుశీల యగుకన్యకతో సరసమాడ సిద్ధపడెనని యంగీకరించుట మిక్కిలి నికృష్టమగుపని. వారిరువురినుక్కవయుఁ బరిశుద్ధము. పాపరహితము. లలితను జంపతరాయులు తనసోదరిగ భావించుచుండె నని సంపూర్ణ ..గ నిశ్చితమైపోయెను. హీరాదేవిముఖకాంతి క్షీణించుచుండెను. ఏ నామె కృత్రిమధైర్యమున నిట్లనెను:—“మీరిప్పుడే నిదురించి లేచినట్లు తో(చుచున్నది. కానిచో స్వప్నదృష్టమైనట్టియుఁ గల్పితమైనట్టియు, నసత్యమైనట్టియు దృశ్యముపై మీకింతవిశ్వాస మెట్లు కలుగును! మీరు స్వప్నమునఁ గాంచినలలితాచంపతరాయుల నిర్దుష్టవ్యవహారమే యాధారముగఁ గొనికదా మీరు నామాట లసత్యములని పరిగణించుచున్నారు!

శుభ—ఏమి నీయమానుషధృష్టత! నాకు లలితాచంపతరాయులవ్యవహారము పరిశుద్ధమనియుఁ, బాపరహితమనియు నమ్మకము

కలిగినది మొదలుకొని నామనమున భగ్నమాత్మకకల్పనాతరంగములో
నుప్పతిల్లఁజేయుచిద్దురను పరిత్యజించినాఁడను. అప్పటినుండియుఁ గను
నింద్యమగుపద్ధతిఁ దాల్చి నిష్కారణముగ నేను దేశభక్తిపరాఙ్ము
ఖుఁడ నైతినని తెలిసికొంటిని. ఆసమయమున నాముఖముపైఁ బ్రభ
వించిన లజ్జాశోకపశ్చాత్తాపములప్రసారము నేఁటివఱకు నచలమై [illegible]
యున్నది కనుకనే నీకు నావదన మింతమ్లానముగను, వికృతముగను
గన్పట్టుచున్నది. నామొగముఁ జూడ నీకుఁ జంపతరాయలవృత్తము
నిర్మల మైనదనియు, నేనింతదనుక ఘోరప్రమాదమునకు వశుఁడనై
యుంటి ననియుఁ దేటపడును.'

హీరాదేవి మతింతదార్ఢ్యమున నిట్లడిగెను—కాని లలిత చం
పతరాయలపాపవర్తనమున నాత్మహత్యఁ గావించుకొనలేదని మీకు
నమ్మక మెందువలనఁ గలిగెను?

శుభ—లలిత మరణించువఱకుఁ జంపతరాయ లామెయెడ
సోదరునివలెఁ బ్రవర్తించె నని నాకు సంపూర్ణముగుప్రమాణము లభిం
చెను.

హీరా—(వికటముగ నవ్వుచు) సంపూర్ణముగుప్రమాణమా!
లలిత చంపతరాయలఁ దనసోదరునివలెఁ జూచుకొనెడిదనుట కెట్టిప్ర
మాణము నవసరము లేదు. కాని లలితయెడఁ జంపతరాయలమనసు
నిష్పాపముగ నుండెననుటకు మీకెట్టిప్రమాణము లభించినది? చంపత
రాయలమనసుమాట మీకెవరుచెప్పిరి?

శుభ—స్వయముగఁ జంపతరాయలే!

హీరా—(భయము నటించుచు) స్వయముగఁ జంపతరాయ
లే! మనుష్యకోటిలోని చంపతరాయలా! లేక పిశాచకోటిలోనిచంపత
రాయలా! లలితవిషయమున మిమ్మెవరు సమాధానపఱిచిరి!

శుభ — హీరాదేవీ! నీవలె హృదయశూన్య లగుకుష్టులసంఘములకును నావలె విచక్షణలేని నరాధములసంఘములకును [illegible] దుఃఖదాయక మగుపిశాచత్వ మున్నది. కాని చంపతరాయలవంటి మహాత్ములు దివ్యమగు సూర్యలోకమున కేగుదురు. చంపతరాయలు లలితకన్యాత్వమును భంగపఱుపలేదని నాకెట్లు విశ్వాసము గలిగెనో నీకుఁ దెలియఁజేయుచున్నాను. వినుము. చంపతరాయలప్రాణావసానసమయమున నేనాతనికడనే నిల్చియుంటిని. అతఁ డవసానకాలమున రుధిరరంజితమగువీరోచితశయ్యపైఁ బడియుండెను. అతనిమైహికవిచారములు గళితములై పోవుచుండెను. అతఁడు స్వర్గలోకద్వారావరణమునఁ జేరుచుండెను. ఆసమయమున నేనతనికి లలితను జ్ఞప్తికిఁ దెచ్చితిని.

హీరాదేవిమానసమునఁ బెద్దయాఘాత మయ్యెను. ఆమె నకుమానే యిట్లు ప్రశ్నించెను. "ఆసమయమునఁ జంపతరాయలకు స్మరణశక్తి యుండెనా! విచారించి మాటలాడుట కాతనియందు సమర్థత యుండెనా!

శుభ — ఆఁ. అతఁడు మరణించువఱకుఁ దెలివి గలిగి యుండెను. లలిత యాత్మహత్యసేసికొని మరణించె నని నావలన విని యతఁ డెంతయుఁ జింతించెను. అదియు నామె కన్యాత్వము భంగపడుటచే నని విని యతని కాశ్చర్యదుఃఖము లినుమడించెను. ఇఁక నే నాదోషము నతనిపైనే మోపుట వినుటతోడనే యతఁడు మేరలేని దుఃఖమున నన్ను నిందించి తానెల్లప్పుడును లలితను సోదరిగఁ జూచుకొనుచుంటినని స్పష్టముగఁ జెప్పెను. హీరాదేవీ! ఇఁక నీకుఁ దెలిసినదా నాకుసమాధాన మెట్లు కలిగినదో! నీవు వ్యర్థముగ లలితాచంపతరాయలపైఁ గళంక మారోపించి నన్నుఁ జంపతరాయలకు శత్రు



నింగావించి బుందేలఖండస్వాతంత్ర్యప్రయత్నమున విఘ్న మాపాదించిన ట్లేక నంగీకరింతువా!

శుభకరణునిమాటల విని మాయావిని యగుహీరాదేవి నవ్వ నారంభించెను. ఆమె నవ్వుచు నిట్లనియె.—మీరు గూడ నెంతయు మాయికులు! యుద్ధరంగమున నిర్భయముగఁ గత్తి జళిపించువీరుఁడు సామాన్యప్రాపంచికవ్యవహారముల నింతయమాయికుఁడై యుండుట మిక్కిలి యాశ్చర్యకరము! చచ్చువఱకు మీయెడ నంతటినైరముఁ బూనినచంపతరాయలు మరణకాలమున నింతసరళుఁడు, సత్యసంధుఁడు నని మీరెల్ల భావించితిరి! ఆతనిమాటపై మీకు వెంటనే నమ్మక మెట్లు కలిగెఁ?

శుభ—ఆతఁడు నీవలె నసత్యవాది కాక మూర్తివహించిన సత్యావతార మగుటవలననే. తనయావజ్జీవితకాలమున నసత్యమును నింద్యమని నిరసించుచుండెడివాఁడు మరణకాలమున నసత్య మేల పలుకఁబోవును!

హీరాదేవియోష్ఠముల నింక నాకపటహాస మట్లే యుండెను. ఆమె నవ్వుచు నిట్లు పలికెను. ‹‹ఇదియే యమాయికత్వ మందురు. హీరాదేవీశుభకరణుల మరింపింప నెల్లవిధముల నసమర్థుఁడై పోవుట యెంచి చంపతరాయ లీపన్నగడఁ బన్ని యుండును. (కంచుకిరాయల వంకఁజూచి) ఏమందురు! మీకుఁగూడ నిట్లు తోఁచుటలేదా!

వార్ధకమువలనను, భీతివలనను గంపించుచు గంచుకిరాయ లిట్లనెను:—‹‹సరి. నీమాట నేఁటివఱకెన్నఁడేని నసత్యమాయెనా! ఢిల్లీని రోషనార, బుందేలఖండమున హీరాదేవి. వీరిమాట నెవ్వరు నెన్నఁడు గొట్టివేయఁజాలరు!

కంచుకిరాయలమాట విని శుభకరణుఁ డింకను గుపితుఁడై

యుదలిచి యిట్లనెను:—నోరు మూయుము. అర్థములేనిమాటలాడ
కుము. మీరిరువురుఁ గలిసి నన్ను మోసగింపఁగోరుచున్నారు. ఇఁక
శుభకరణుఁడు వెనుకటివలె మూర్ఖుఁడు గాఁడు. ఇంతవఱకు హీరా
దేవిమాటలు విని నేను నాకర్తవ్యముల నెల్ల ధ్వంస మొనర్చితిని.
కాని యిపుడు నాకన్నులు విడినవి. నేనిఁక మీమాటలఁ జిక్కువాఁడఁ
గాను హీరాదేవీ! ఇపుడు నీవు నీయపరాధములకు శిక్ష ననుభవింప
సంసిద్ధవు గమ్ము. నేను నీకు మరణదండన మొసఁగ నిశ్చయించుకొం
టిని. నేఁటివఱకు నేనెందఱోబుందేలులయసువులనైనఁ గొంటిని. కాని
యీహత్యల కన్నిటికిఁ బ్రాయశ్చిత్త మొక్కనీవధతో నగును. నీవు
బ్రదికియుండునంతకాలము బుందేలఖండమునకు స్వాతంత్ర్యము లభిం
పదు. కనుక బుందేలఖండస్వాతంత్ర్యదేవికి నిన్ను బలియొసంగెదను.
హీరాదేవీ! ఇంక నీవు చచ్చుటకు సిద్ధపడుము. నేను నీమాటలవిలు
వను జంపతరాయలవిస్మృతిప్రలాపములపాటిఁ గూడ గణింపను.
ఇఁక నీప్రాణముల నేరీతిఁ గొననగునో చెప్పుము. కత్తికనొక్కియా,
ముష్టిఘాతములనా, పదప్రహారములనా! కాని యిందేమార్గము నవ
లంబించినను నీయపవిత్రదేహముం దాఁకవలసివచ్చును. అట్లు తాఁకు
టవలన నాకుఁ గలుగుపాపమునకుఁ బ్రాయశ్చిత్తముగఁ గంచుకిరా
యులవంటి మరియొకద్రోహిని వధింపవలసివచ్చును. కావున నిరువురి
నొక్కనారియే వధించుట యత్యుత్తమము."

తనప్రాణముల కింతటి పెద్దచేటు వాటిల్లుచుండుటఁ జూచి కంచుకి
రాయలు సహింపఁజాలకపోయెను. అతఁడు తత్క్షణమే యిట్లనెను.-
"శుభకరణమహారాజా! మీరిట్టియన్యాయముఁ జేయకుఁడు. మొదటి
మాట యేమన నేను నిరపరాధిని. నన్ను వధించినచో సాధ్వియగు నా
సతి విధవయై పోవును. ఏమియు నెఱుఁగని నాకూఁతురు దిక్కులేనిదై

పోవును. రెండవమాట యేమన మీరు వీరవరులు. మీకు హీరాదేవి [illegible]గ్రాంగముపైఁ జేయి యెత్తుట తగదు. అటుపై మీ చిత్తము [illegible] కానిండు. కాని యెట్లుచేసినను బాగుగ విచారించి చేయుఁడు.

శుభ—(కొంచెముశాంతించి) నీవు చెప్పినది వాస్తవము. సాధ్వియగునీవన్ని, దేవియగు నీకొమరిత వీ[illegible] విడిచి వైచుచున్నాను. కాని యిప్పుడు నీవిచటనుండి వైళంబ వెడలిపొమ్ము. ఒక్కక్షణమైన నిట నుండరాదు. కాని హీరాదేవినిమాత్రము చంపకవిడువను. స్త్రీహత్య సల్పుటయందు దోషము కలదు. కాని ప్రపంచమునకహితముఁగూర్చు నిట్టిరక్కసులజీవములఁ గొనుటవలన మిక్కిలి పుణ్యము గలుగును.

కంచుకిరాయలు «బ్రతుకు జీవుఁడాయని కాళ్లు నెత్తి నిడికొని యచటినుండి పరుగెత్తెను. పోవునపు డతఁడు హీరాదేవివంకఁ జూచుట యైన నావశ్యకమని యెంచలేదు.

కంచుకిరాయలు వెడలిపోయినపిదప శుభకరణుఁడు హీరాదేవితో నిట్లనెను.—«హీరాదేవి! నేను నిహారిణములఁ గొన దృఢనిశ్చయము నొనర్చుకొంటిని. ఇఁక నీజీవనము నాలుగైదుక్షణములే యుండును. నీయంత్యకాలము మిక్కిలి యాసన్నమైనది. ఇప్పుడైన నొకమాట యథార్థముగఁ జెప్పుము. లలిత యాత్మహత్య యెందులకుఁ జేసికొనెనో నాకు సరిగఁ దెల్పుము.

హీరా—మహారాజా! నేను రాజకీయవిషయముల నసత్యము పలికి యుండును. పరులమీఁద గుట్టు మ్రుచ్చుచేసి యుండును. కాని మీతో నొక్కమాటైన నసత్యముఁ జెప్పియుండను. లలితకు నాకుఁ బరస్పరము సోదరీప్రేమ వెలయుచుండెడిది. అట్టియామె గూర్చి నే నిట్టినిచమిథ్యావచన మేల చెప్పుదును! బే[illegible]దిగర్భముగఁ దెలివచ్చి

నతఁడామె యిచ్చిన మృతదేహము మీరు గుఱుతించి యుంటిరి కదా! ఆమె శరీరమందలి నగలు వస్త్రములు మీరే గుఱుతించితిరి కదా! అసమయమున లలిత యాత్మహత్యఁ గావించుకొనెనని మీకు నమ్మకము గలిగియుండెను గదా!

శుభ—ఔను. లలిత యాత్మహత్యఁ గావించుకొనెనని నే నిప్పుడు నంగీకరింతును.

హీరా—లలిత యెప్పుడును బ్రసన్నమనస్కురాలై యుండెడిది. ఆమె సౌభాగ్యవహమగుస్థితిఁ జూచి యొరులెల్లరు నామెయెడ నీసు వహించుచుండెడివారు. ఆమెకుఁ బ్రపంచమున నేవస్తువునందును వాంఛ లేకుండెడిది. అట్టియెడ నామె యాత్మహత్యవంటి భీకరకార్య మేల యాచరించినది! ప్రపంచమున నేరికిఁ దనముఖముఁ జూపరాదను నిచ్ఛ యామె కేలపొడమెను! ఆమె తనజీవనము నేల విసర్జించెను!

శుభ—(గంభీరముగ) అదియే ప్రశ్న!

హీరా—చంపతరాయలు లలితకన్యాత్వము భంగపఱుప నిచో—

శుభకరఁడు మిగుల దుఃఖితుఁడై పోయెను. అతఁడు మాట నడుమనే యిట్లు నుడివెను—"మరలఁ జంపతరాయలా! లలితాకన్యాత్వభంగమా! హీరాదేవీ! చంపతరాయలతో నాకుఁ జాలకాలము గాఢమైత్రి యుండె నని నీ వెఱుఁగవు కాఁబోలు. అతనియందుఁ గల గుణము లన్నియు నేనెంతయు బాగుగ నెఱుఁగుదును. అతనియందు దుర్గుణ మొక్కటియుఁ బేరునకైన లేకుండె నని కూడ నేను బాగుగ నెఱుఁగుదును. నీమాటలలోఁ బడి నేనాతనితోఁ బగఁబూనినప్పు డా మహాత్ముని గుణములఁ జూచి లోలోననే విముగ్ధుఁడనై పోవుచుండెడివాఁడను. చంపతరాయల నోటినుండి యతనిజీవితకాలమున నెన్నఁడు

నొక్క కల్లపలుకేని వెలువడలేదని నాకు నిరూఢమగువిశ్వాసము గలదు. సెవంటిమిథ్యావాదినియే కాదు. సాహొదాకాశవాణియేని జంపతరాయ లసత్యవాది యని వచించినచో నేను విశ్వసింపఁజాలను. చంపతరా యలమాట యసత్య మని నేనెన్నఁడు నంగీకరింపఁజాలను. ఈసమ యమున లలిత తానే వచ్చి చంపతరాయలు నాకన్యాత్వదుఁను భం గపఱిచె నని వచించినను జంపతరాయలమాటపై నేనామెను గూడ నమ్మఁజాలను. నామనసున నుండెడుసంశయము చంపతరాయలయాం త్యవచనములతో నిర్మూలమైపోయెను. ఇఁక నామనసున నానందేహా ము గ్రిమ్మఁజాలుఁ బాదుకొల్పుట కీశ్వరునికైనఁ దరముకాదు. హీరాదేవీ! ఇఁక నీవు చంపతరాయలవిషయమున మరల నామనసును గలుషిత మొనర్ప వృథాయత్నము సలుపకుము. లలితయాత్మహత్యకు సరియగు హేతువుచెప్పి శాంతముగ నీయొనర్చినయపరాధములకు శిక్షఁగొన నంసిద్ధవుగమ్ము.

హీరా—ఆవిషయమున నాకుఁ దెలిసినది నేను మొదటనే తెలియఁజేసితిని. మరలఁ జెప్పుచున్నాను. పదియాఱువత్సరములక్రిం దట నీస్థలముననే లలిత తానాత్మహత్య గావించుకొన నిశ్చయించు కొంటినని నాతోఁ జెప్పినది. తత్కారణములఁగూడ నాతోఁ జెప్పివై చినది. అప్పుడుగూడ నింతరాత్రివేళయే. ఆకసమునఁ జందురుఁ డిట్లే వెలుఁగుచుండెను. శీతవాహనదీజలములను దాఁకివచ్చెడిచల్లనిగాలి లలిత వ్యధితహృదయమును శాంతపఱుప యత్నించుచుండెను. వాని కన్ని టికిఁ బలికెడిశక్తి యుండినచో—హీరాదేవిమాట కల్లయో నిజమో చెప్పియుండును—కాని కొంచెమాఁగుఁడు—" హీరాదేవి తనతావు నుండి లేచి నిలువఁబడి తనగదియందలియొకప్రక్క కవాటమువంకఁ జూచుచు శాంతమై యిట్లనెను. "ఆత్మహత్య చేసికొనువారలకుసద్గతి

లభింపదని మీ రెఱుఁగుదురుకదా! వారియాత్మ యీచంద్రికయు నాస్థలముననే పిశాచరూపమున ద్రిమ్మరుచుండును. ఇంతకన్న వారికి వేఱుగతియే లేదు. లలిత యనెడి యొకచిటిగుట్టపైనుండియే బేత్వానది యందు దుఱికి తనప్రాణముల వీడియుండెను”

శుభకరణుఁడు వాతాయనములోనుండి యాగుట్టవంకఁ జూడ నారంభించెను.

హీరాదేవి మెల్లమెల్లగఁ బాదము లెత్తుచు ముందునకుఁ బోవ జొచ్చెను. కొంచెముదూరము ముందునకుఁ బోయి యామె యిట్లనెను:—ఆమె ప్రాణత్యాగసమయమున నామెపదునైదేండ్లసుందరి. ఆమెముఖము చంద్రునివలె విలసిల్లుచుండెడిది. ఆమెనేత్రములఁ దారకాకాంతి వెలయుచుండెడిది. ఆమెకు ధవళవస్త్రములం దెక్కువమక్కువ. ఆమె జ్యోత్స్నగర్భమున విహారము సల్పుచుండునెడ నీకారణముననే దూరమునుండినఁ గనఁబడకుండెడిది.

శుభకరణుఁడు బాగుగ దృష్టి లగ్నము చేసి యాచాటిగుట్టవంకకుఁ జూచుచుండెను.

హీరాదేవి మఱిరెండడుగు లిడి యాగుట్టదిక్కునకే వ్రేలుఁ జూపి యిట్లు పలుకఁజొచ్చెను.

“లలిత యాగుట్టపైనుండి నదిలోని దుఱికినప్పుడు గూడ నామె తెల్లచీరనే ధరించియుండెను. అప్పటినుండియు నామెప్రేతమూర్తి యప్పుడప్పు డాగుట్టపైనే చంద్రికారాత్రియం దిటునటుఁ దిరుగుచుండు నని వినుచున్నాను. మీరు కొంచెముసేపటివఱకు శ్రద్ధతో నటుప్రక్కనే చూచుచుండుఁడు. ఆమెకు నాసఖ్యసత్యములు కొంచెమేని జ్ఞప్తికి వచ్చినవో నామె యిపుడుఁగూడఁ దప్పక మన కగపడును. నాపక్షమునఁ దప్పక సాక్ష్యమిచ్చును.”

ఆమెమాటలపై నమ్మకముంచి శుభకరుఁడు మిక్కిలిశ్రద్ధతో నాగుట్టవంకకుఁ జూచుచుండెను. అగుట్టకొనకే వ్రేలితోఁ జూపుచు హీరాదేవి యిట్లనెను.

«ఇఁకఁ గొంచెముసేపటికే మీకు లలితప్రేతమూర్తి యటఁ దిరుగుచుఁ గన్పడును. లలిత యాత్మహత్య యేల చేసికొనెనో మీ రామెనే యడుగుఁడు. ఆమె మీకు యథార్థమగుహేతువుఁ జెప్పును."

శుభకరుఁ డాగుట్టవంకకే దృష్టి నిగిడ్చి చూచుచుండెను. అటువైపు చూచుచునే యతఁడు హీరాదేవి నిట్లడిగెను. «నిజముగ నా మెప్రేతమూర్తి యచటఁ గన్పడునా! కన్పడినను నేనడిగినప్రశ్నకుత్తరమొసంగునా?"

అతనిని మాటలలోఁ బెట్టి యతనిధ్యానము నన్యాసక్తముఁ గావించి యతని పట్టునుండి పాఱిపోవఁ జూచుచుండెను. హీరాదేవికి నొకటి యదను లభించెను. ఆమె యటనుండి పాఱిపోఁ జూచుచుండెను గాని యామెపదములు వచ్చుటలేదు. ఐనను జలసాహసించి యామె మెల్లమెల్లగ నటనుండి వెనుకకు జరుగసాగెను. తుదకామె యాగృహమునుండి బయటఁ బడిపోయెను. శుభకరుఁ డానమయమున హీరాదేవి యటనుండి వెడలిపోవుటకూడఁ దెలియనంతటి తదేకదృష్టి నాగుట్టఁ జూచుచుండెను. కొంచెముసేపటి కతని కాగుట్టపైనే పదునేనువత్సరములసుందరబాలిక యొకర్తుక తెల్లచీరఁ గట్టుకొని యగపడెను. అది లలితప్రేతమూర్తియే యని యతఁడు నమ్మెను. అతఁడు మిక్కిలి యాతురతతో నిట్లనెను.—«లలితా! లలితా! నీవేయావమున నుంటివి! ఇప్పు డిచటి కెట్లువచ్చితివి! నేను నిన్నొక్కమాటయే యడుగఁగోరుచున్నాను. నాకొఱ కొక్కక్షణము నిలువుము. నేని

ప్పుడే నీచెంతకు వచ్చుచున్నాను. నేనచ్చటకు వచ్చువఱకు నదృశ్య వు కాకుండుము."

అని పలికి శుభకరుఁడు నదియందు దుమికెను. గృహమునుండి వెలువడి తిన్నని దారినిబడి నదియొద్దకుఁ జేరుటకుఁగాని హీరాదేవివంకకుఁ జూచుటకుఁగాని యతనికి జ్ఞానములేకుండెను. అతఁడు వేగముగ నదీనీరమును ఛేదించుకొనుచుఁ దిన్నఁగ నాగుట్టదెసకుఁ బోవుచుండెను. అతనిదృష్టి యాప్రేతాత్మపైనే లగ్నమై యుండెను. అతఁడు ముందువకుఁ బోవుకొలంది మనసునందలియాతురత వర్ధిల్లుచుండెను. అతని కించుకభయముగూడఁ గల్గెను. ఆభయము ప్రేతమూర్తితో మాటాడవలసియుండెనని కాదు. ఆప్రేతమూర్తి యెచ్చట నదృశ్యమైపోవునో, దానిఁ గలిసికొను నవకాశము జాఱిపోవునేమోయని. బేతవానదీజలపటలమును నాకాశమండలము పూర్ణముగఁ బ్రతిబింబిత మగుచుండెను. బేతవానది సర్వాలంకారయుక్తమై మందగమనమునఁ దనపతిఁ గలిసికొనఁబోవు నొకయభిసారికయో యనఁ నొప్పుచుండెను. మాటిమాటికిఁ దీరవాయుస్పర్శముచేఁ దదభిసారికాముఖమున క్షణికలజ్జాతరంగములు లేచుచుండెను. ఆనాయికదెస నీక్షించుచు నొక పరమసుందరి యగుబాలిక ధవళవసనముల ధరించి వెన్నెలయందు నిలువఁబడి దరహాస మొనరించుచుండెను. బేతవాసుందరి యెవరో, యామె యెవరిఁ గలిసికొనఁబోవుచున్నదో యామెకుఁ దెలియును. బేతవాసుందరి సింగారముఁ గాంచుటయందు నిమగ్నయైన యా తాంగికిఁ దనవంక కెవ్వరో వచ్చుచుండిరనుజాడకూడఁ దెలియలేదు. ఇంతలో నెవ్వరో వచ్చి తనహస్తముఁ బట్టుకొనుట యామె కనుభూతమయ్యెను. ఆమె యదరిపడి దృష్టి మఱల్చునరి కొకబలిష్ఠపురుషుఁ డామె తనహస్తముఁ బట్టికొని దయార్ద్రముగఁ దనవంక నీక్షించుచుండుట

కానవచ్చెను. ఇంతలో నాపురుషుఁ డామెతో నిట్లనెను:—«ఓశో భనప్రేతమూర్తి! మొదట నాప్రశ్న కుత్తర మొసంగి పిదప నదృశ్యురాలవుకమ్ము.»

ఆబాలిక యతనివిక్రృతవచనముఁ దెలిసికొనఁజాలకుండెను. మిక్కిలి కష్టములోఁ దన్నుఁదాఁ గుదురుపఱిచికొని యిట్లడిగెను —«మీ రెవరు! నన్నుఁ బ్రేతమూర్తి యని యేల యనియెదరు! మీరు నా కరము నేల గ్రహించితిరి! మీప్రశ్న మేమి!»

శుభ—(ప్రసన్నతతో) నే నొక్కటియే యెఱుఁగఁగోరుచున్నాను. నీవీప్రేతరూపము నెట్లు తాల్చితివి!

బాలి—మీకుఁ బిచ్చియెత్తలేదుకద! నేను ప్రేతరూపమున నుండ నెక్కడ! చక్కని మనుష్యరూపమున నుంటిని.

శుభ—నన్ను మోసగింపఁజాలవు. నీవు వనితవు కావు. నా మృతసోదరి యగులలితప్రేతమూర్తివి. నీవీస్థితి నెట్లు పొందితివో సరిగఁ జెప్పుము.

బాలి—బాగుగఁ దెలివిఁదెచ్చుకొని నన్నుఁజూడుఁడు. నేను ప్రేతను గాను. వనితను.

శుభ—నీవు వనితవైనచో నింతరాత్రివేళ నీనిర్జనస్థానమున నేల తిరుగుచుంటివి!

బాలి—ఈదేశమునకు వచ్చుటకు నాకిదియే మొదటిసారి. ఇచట నాకెవ్వరుఁ బరిచితులు లేరు. నేను వాహ్యాళికై యిప్పు డిట వచ్చితిని.

శుభ—నీనివాసస్థల మేది.

బాలి—ఢిల్లీ.

శుభ—నీపేరేమి!

బాలి—(సాలోచనముగ) నన్ను బదరున్నీసా యందురు.

శుభ—(సాశ్చర్యముగ) బదరున్నీసా! నీవు మహమ్మదీయ కన్యవా!

బద—అవును.

శుభ—అట్లైన నీవు హిందూస్త్రీవేష మేల ధరించితివి!

బద—నాకిట్టివేషమే యిష్టము. తఱచుగ నీవేషమునే తాల్తును.

శుభ—నీవు ఢిల్లీలో నెచ్చట నుండుదువు! అచ్చటఁ బనియేమి!

బద—నేను ఢిల్లీసార్వభౌముఁ డగునౌరంగజేబు కొమరితను.

శుభ—(సాశ్చర్యముగ) నీవు సార్వభౌమునికుమారివా! మఱి నీకిచ్చట నేమిపని!

బద—నేను నాగరరాజ్యాధిపతు లగుశుభకరణులపుత్త్రరత్న మగు దలపతిరాయల యన్వేషణమున నిట కేతెంచితిని. మీరు దయతో నాకాతనిజాడఁ దెలియఁజేసెదరా!

శుభ—నాగరరాజ్యాధిపతి యగుశుభకరణుఁడను నేనే. దలపతిరాయలు నాపుత్త్రుఁడే. కాని యిప్పు డతఁ డెచ్చటనున్నాఁడో నాకుఁ దెలియదు. చంపతరాయలు బుందేలఖండస్వాతంత్ర్యమునకై యారంభించినయత్నము సఫలము కాదయ్యె. చంపతరాయలు హతుఁ డయ్యెను అతనియనుచరులు వర్తమానమున నడవుల నజ్ఞాతవాసము సలుపుచున్నారు. వారితోడనే దలపతియు నుండును.''

బదరున్నీసాముఖము వాడిపోయెను. ఆమె మిగుల దుఃఖితయై యిట్లడిగెను —బుందేలఖండస్వాతంత్ర్యయత్నము సఫలము కాలేదా! నాకెవ్విధమును దలపతిరాయలజాడ లభించుట సాధ్యము కాదా!

బదరున్నీసా యడిగినరెండుప్రశ్నల కుత్తరముగ శంభుకరణుఁడు "కాదు" అని పలికి క్రమ్మఱ హీరాదేవిప్రాసాదమువంకఁ బోయెను. మందిరమున హీరాదేవికై యెంతవెదకిన నామె యగపడలేదు. హీరాదేవి తన్నసత్యమున వంచించెనని యాతనిక్రోధము మించెను. హీరాదేవి పూర్తిగ నసత్యవాదిని యని యతఁడు తెలిసికొనెను. కాన నామెను దండింపవలయు ననుతనయుద్దేశము నాతఁ డింకను దృఢపఱిచికొనెను. అవల నతనికిఁ దనకుమారుఁడు దలపతిరాయలు నాతని వెనకు బదరున్నీసాయు స్మరణకు వచ్చిరి. కొలఁదిసేపటికి వెనుకఁ దాను బదరున్నీసాను గలిసికొనినతావున కతఁడు త్వరితముగ నేగెను. కాని బదరున్నీసా యచట లేకుండెను. అతఁడు మిగుల ఖిన్నుఁడై యెదుటి నిబిడారణ్యమునఁ జొచ్చి యదృశ్యుఁ డయ్యెను.



ఇరువదవప్రకరణము.

నూతనవిపత్కారణము

ఓర్ఛానగరనివాసులు నేఁడు వివిధవితర్కముల నొనర్చుచు సభాభవనముదెస భయదృష్టులఁ బఱపుచుండిరి. తమయారణ్యకస్వాతంత్ర్యమునకు విఘ్నమాపాదించు సింగంపుగుహదెసకు వనమృగములెట్టిభయతిరస్కారపూర్ణములగు దృష్టులఁ బఱపునో యట్టిదృష్టులనే యోర్ఛానివాసులు వీరసింహదేవనిర్మిత మగు నాసభామందిరపుదెసకుఁ బఱపుచుండిరి. ఎల్లరు నేదియో యొకవిధముగ శీఘ్రకాలముననేదియో యొక నూతనవిపత్తు రానున్నదని చెప్పుకొనుచుండిరి. వీరసింహుడా మందిరమును నిర్మింపఁజేసి యందు యువరాజగుసలీముతో సమావేశ మొనరించెను. తరువాతఁ గొలఁదిదినములకే యోర్ఛా స్వాతంత్ర్యముం గోల్పోయెను. పర్వతసింహుఁ డాసభామందిరముననే షహజహాన్‌చక్రవర్తి కాతిథ్య మొసంగెను. అటుపైఁ గొలఁదిదినములకే పర్వతసింహునకు రాజ్యమును వీడి యడవులకు వెడలనయ్యెను. తరువాత హీరాదేవి యాసభామందిరముఁ దెఱపించి యందు బుందేల భూపతులసభ నొడఁగూర్చెను. తత్సభానంతరముననే తత్క్షణమే పర్వతసింహునిమరణము, భయంకరమగునన్యోన్యయుద్ధము, నిరర్థకమగు వేలకొలఁదిజనులనాశనము, ఓర్ఛారాజ్యము వివిధవిపన్మగ్న మగుటయు సంభవించెను. ఈతీరున నాసభామందిరచరిత్రము విపద్భరితమై యుండెను. అది తెఱవఁబడినప్పుడెల్ల తమపై నేదియో యొక మహాపద వచ్చి పడనున్నదని యోర్ఛానివాసు లెంచుచుండెడివారు.

సమావేశసభాభవనపుటలంకరణమును, శోభను గాంచిన నేఁ

డు మరలఁ బ్రజలలో వివిధవితర్కము లుదయించెను. ఏవఁ దను
కేదియో మహాసంకటము సంభవింపనున్నదనియే యెల్లరివితర్కముల
యందలిముఖ్యాభిప్రాయమై యుండెను. ఒకతార్కికశేఖరుఁ డనేక
సామంతులఁ గూడి యౌరంగజేబు ఓత్సాహు తానున్నాఁడనియు నిది
యంతయు నతనిస్వాగతప్రయత్నమనియు వచించెను. మఱియొక
తార్కికశిరోమణి యూరక ప్రజలకుఁ బాదుషా రాకను గూర్చి యూహిం
గింపమొదలిడెను. వారినిఁ జూచి మూఁడవనైయాయికరత్నము ఊర
కుండఁజాలకపోయెను. అతఁడు మొదట నగ్నినుండి ధూమోత్పత్తి
యగునను పూర్వసిద్ధాంతము బోధించి యటుపై నిశ్చయముగ సభా
మందిరపువెలుంగునుండి ధూమోత్పత్తి యగుననియు నీవెలుంగు ఔరం
గజేబును నిమిత్తముగ నొనర్చి యోరాగ్యనగరముం గాల్చి భస్మీకృత
మొనర్చివైచు ననియుఁ జెప్పెను. రాజ్యాధికారులు రాజ్యముపై నూ
తనవిపత్తు రానున్నదనియు, వ్యాపారము వ్యాపారులతో విపన్నమగు
ననియు, నీరీతి నెల్లరు భీతులై యూపద్విషయమున బహువిధములగు
మాటలాడఁజొచ్చిరి. బాగుగ నలంకరించుకొని యుత్తమములగువస్త్ర
ముల ధరియించి కంచుకిరాయలు మిగుల గరువముఁ బ్రజలనీక్షిం
చుచు ననేకులగుసరదారులతోఁ గూడి సభాభవనపుదెస కరుగుచుం
డెను. వయసుతోఁబాటు జ్ఞానముగూడఁ బెరుఁగుచుండు నని తలఁచు
చుండినయొకవృద్ధసజ్జనుఁడు కంచుకిరాయలఁ గాంచి డగ్గఱి వినయపూ
ర్వక మగునమస్కార మాచరించి యిట్లనియె.—"మహారాజా! ఔరం
గజేబు చక్రవర్తికి మానవులయుష్ణరక్తమునఁ దానమాడ మిగుల నిచ్ఛ
కలదనియు నందుచే బుందేలుల గానుగలో నైచి పిండించి తద్రక్తము
తెయఁబడుననియు వింటని. ఈమాట నిజమే యగునా?"

కంచుకిరాయ లీప్రశ్న కెట్టిసమాధానము నొసంగలేదు. తిర

స్కారపూర్ణమగుదృష్టి నాతనిపైఁ బఱపి ముందునకు సాగిపోయెను.

అతఁడు నాలుగడుగులైన నిడకమున్నే యొకవృద్ధవిధవ యాత

నిఁ గలిసికొని బహువిచారమున నిట్లడిగెను. "రేవు పాదుషాయాన

తిచేఁ బ్రిజలకందరములు నఱకఁబడునని వింటిని. నాయట్టివిధవలగు

ముదుసలడ్రైన రక్షణ ముండదా?

కంచుకిరాయ లాముదుసలిబ్రిశ్నకుఁగూడ నేప్రిత్యుత్తరము

నొసంగలేదు. అతఁడు మానవుల కుప్పనుండి ముందునకు సాగెను.

కొలఁదిదూరమున నతనికి దేశీభక్తులు కాన్పించిరి. వారందఱు రాజును

జుట్టి యిట్లడుగసాగిరి. "రేవు పాదుషావారు బుందేలులెల్లరు బొరెకు

గడ్డముల నుంచుకొనఁదగునని శాసింతురఁట. ఇంక మాతృభక్తులకుఁ

గూడ గడ్డముల నుంచుకొననగునా !"

కంచుకిరాయ లధికకష్టమున నాసమూహమధ్యమునుండి వెడలి

ముందునకేగెను. ఇంతలో లోభియగునొక వైశ్యుఁ డతని నాఁపియిట్ల

డిగెను.—"ఇంక యవనులపద్ధతి ననుసరించి యుపనయనములు జరు

గునని వింటిని. నేను పూర్వవిధానమున స్వధనవ్యయముతోఁ గట్టి

వాని కుపనయనముఁ గావింతునా ! లేక యిఁకముందు పాదుషాపక్షు

మున నుపనయనము కావింపఁబడునా !"

కంచుకిరాయ లీప్రిశ్నమునకుఁగూడ నెట్టిప్రిత్యుత్తరము నొసం

గలేదు. అతఁడు నాల్గడుగులైన నిడకమున్నే విద్యానంతుఁ డగునొకఁ

డతనిఁ గలిసికొనెను. అతఁడు రాజును నిలిపి యిట్లు నుడువసాగెను:—

"అన్నిరాజకార్యాలయములలో ఫార్సీ యుపయోగింపఁబడు నఁట.

ఫార్సీ యపసవ్యముగ వ్రాయఁబడునని మేమెఱుంగుదుము. కాని

యావ్రాఁతలో సిరాబుడ్డి తిన్నఁగ నుంపఁబడునో తలక్రిందుగనుం

పఁబడునో, కలము తిన్నఁగఁ బట్టుకొనఁబడునో లేక తలక్రిందుగనో,

అక్షరముల తిన్నఁగ వ్రాయనగునో తలక్రిందుగనో తెలియుట లేదు. దేవర వారివిషయము నెఱింగించిన నెంతయు ననుగ్రహింపఁ బడుదును."

ఇట్టియనేకప్రశ్నములు వినుచు వినుచుఁ గంచుకిరాయలు విగుల వ్యాకులమందెను. సాధ్యమైనంతశీఘ్రముగ నడుగిడుచు నతఁడు సభామందిరద్వారముఁ జేరెను. అచటి కేగినపై నభీష్టసిద్ధి యగుట కింకను నాలస్యము పట్టుననియుఁ గొలఁదిసేపు తానచ్చటనే నిలువవలసియుండుననియు నెఱిఁగి యతఁడు మిగులఁ జింతించెను.

రాజసభాభవనము నేఁడు బాగుగ నలంకరింపఁబడి యుండెను. దాన నెల్లెడల నుత్తమములగు మైనపువత్తులు తమసుగంధోజ్జ్వల్యముల నలుగడల వల్లుకొనఁజేయుచుఁ బ్రకాశించుచుండెను. ఆకాంతి యట నొక్కచోఁ గూడుచుండియున్న యొకయువకునిచింతామగ్నమయ్యుఁ బ్రసన్నముగు వదనముపైఁ బడుచుండెను. ఆయువకుని మొగమున నౌరంగజేబుమొగమందలి గాంభీర్యము గాని ప్రౌఢతగాని లేవు. అతని మానసికచాంచల్యము సహంభావము మున్నగు వానిఁ గాంచిన యొకసాధారణమానవుఁడుగూడ సభాభవనమున నేఁడౌరంగజేబుసభ జరుగునని తలంచు నోర్ఛానివాసులు పొరపడుచున్నారని యెఱుఁగఁగలఁడు.

బుందేలఖండమునం దంతటఁ దనయధికారము స్థాపించి బుందేలులదాస్యశృంఖలముల దృఢపఱచి యులంఘీఖు ఢిల్లీకి మఱలిపోయెను. బుందేలఖండస్వత్వము నతఁడు హరించెను. ఇట్టియవస్థలో నతనికి బుందేలఖండమున నుండ నావశ్యకత యేముండును! ఆసమయమున నతఁడు దేశాంతరాక్రమణచింతానిమగ్నుఁడై యుండనోపు. భాగ్యవంతు లెల్ల భుజించినపైఁ దమదిచ్ఛమునకై ఉడగయు విప్ర

గ్గాండ్రపగిది, మృగపతిచే వేఁటాడఁబడినదానియందలియెమ్ములఁ గొఱుకనేతెంచు కాకశునకములభంగి, నిస్సత్త్వబుం దేలకళేబరములఁ గొల్లగొట్టెసి యీయాయువకుఁ డలంఘ్యదునిప్రియశునకమై యుండవచ్చును. భిన్నభిన్నమనోవికారరంజిత మగునాతనివదనము స్వాభావికస్థితిఁ జెందిన నీవిషయము సుజ్ఞేయ మగును.

చింతామయమగునాయవస్థలోఁ జాలసేపు భావిసుఖరాజ్యమున మనోవిహార మొనరించినపై నాయువకుని కేవో హఠాత్తుగ జ్ఞప్తికి వచ్చినట్లయ్యెను. ఇప్పటివఱ కాతనివదనము కాల్పనికవిలాసచ్ఛాయాచ్ఛాదితమై యుండెను. అతఁడు కల్పితాధికారమదాంధుఁడై యుండెను. కాని యిప్పు డాతనిముఖము స్వాభావికరూపముఁ దాల్చెను. ఇఁకఁ దెలిసినది. అతఁడు మనపూర్వపరిచితుఁ డగుసరదార్ రణదులహఖానుఁడు.

రణదులహఖాను గద్దియపైఁ గూరుచుండి తనసుఖాధికారములఁ దలఁచికొని యొడలు మఱచుచుండెను. సమర్కండులోనివీధులలోఁ దాను భైక్షుక దురవస్థలోఁ గాలముఁ బుచ్చినతనపూర్వావస్థ యాతనిస్మరణకు వచ్చెను. అటుపై నుచ్ఛ్రాశ లాతనిఁ బిచ్చివానిఁగఁ జేసివైచెను. స్వదేశవైభవముపై నధికారము వహింప నతఁ డెంతయు నసమర్థుఁడై యుండుటచే విజితదేశముఁ జేరి స్వజాతిసోదరులసాయమున నతఁడు స్వభాగ్యపరీక్ష నొనరింపనెంచెను. ఢిల్లినిఁ జేరుమార్గమున నెలలకొలఁది దాననుభవించినదుర్దశ యతనిస్మరణకు వచ్చెను. ఢిల్లినిఁ జేరినపైఁ దనయదృష్ట మెట్లు విపర్యస్త మయ్యెనో, జోగియగుతా నెట్లు భోగియయ్యెనో, కొలఁదిదినములకుఁ బూర్వమే సమర్కండువీధులయెదుటఁ జేతులఁ జాచిన బిచ్చగాఁడు ఎంతశీఘ్రముగ నౌరంగజేబుసభయందలిసామంతుఁడై వేలకొలఁదిప్రజలపారితోషిక

ముల నందఁజొచ్చెనో, మున్నగువిషయముల స్మరించి, యతఁడు తన్నుఁదానే ధన్యుఁడనని యెంచుచుండెను. కొలఁదిసేపటిలో స్వాభావికస్వరూపమునఁ గన్పట్టు నాతనిముఖము, వివిధవికారాచ్ఛాదితము గాఁజొచ్చెను. వైభవశిఖరారోహణమునఁ దన్నడ్డి ఘోరావమాన మొనర్చిన చంపతరాయచ్ఛత్రసాలుల కెల్లు తాను వ్యాజసహితముగఁ బ్రతీకార మొనర్చెనో, యౌరంగజేబు నెల్లు తనయెడఁ బ్రసన్నునిఁ గావించుకొనెనో, తుదకు స్వబుద్ధిచేఁ దానెంతటిశౌర్యపౌరుషవంతమగుకార్య మొనరించెనో—యీసమస్తవిషయముల స్మరించుకొనుచు—నొక్కటొక్కటిగ వైభవాద్రిశిఖరముల దర్శించుచు—జింతామగ్నుఁ డగురణదూలహాఖాను వైభవాద్రికూటముఁ జేరెను. అతఁడు తనసమూహాసమయమున రచించినయుచ్ఛ్రాయోచితమునఁ దాను బుందేలఖండమండలి యొకపౌరుషహీనుఁ డగుభూపతిఁ బదభ్రష్టు నొనరించి తత్సింహాసనముపై నధికారపూర్వకముగఁ గూర్చుండి యున్నట్లు, బుందెలఖండమండలి మాండలికనరపతులెల్ల రవనతశిరస్కులై సవినయులై, తనయెదుట నిలువఁబడ తనవదనము నీక్షించుచున్నట్లును, నతఁడు చూచుచుండెను. వారిలోనివాఁడే యగునాపదభ్రష్టుఁడగునరపతికూడ మాటాడక నిలువఁబడి యొకసామాన్యపదవి నందిప్రసన్నుఁడై యున్నాఁడు. ఈరీతిగ బుందేలఖండమండలి దృశ్యాదృశ్యములు, సజీవనిర్జీవములు నగుసమస్తసంపదలుఁ దనవశమయ్యెను. తనయిచ్ఛవచ్చినట్లు వానినిఁ దాననుభవించుచుండెను." అనియు నతఁడు భావించుచుండెను ఇంతలో నాతనికిఁ గంచుకిరాయలు స్మరణకురా, నింతదనుక నాతఁడు సభకు రాకుండుటకై యాశ్చర్యము జనించెను. ప్రశ్నింపఁ, గంచుకిరాయలు చాలసేపటినుండియుఁ గ్రిందికి వచ్చియుండెననియు, సభామందిరప్రవేశమునకై యనుమతి వేడు

చుండెననియుఁ దెలియవచ్చెను. ఎద్దియేని జంతువు తనవలఁ దగు లుకొనినప్పుడు వేటగాని కెంతటియానందము కలుగునో యప్పు డాతని కట్టియానందము కలిగెను.

రణదుల్లాఖానుఁడు తనరాకఁ గోరినాఁడనుమాట వినఁగనే యతఁ డత్యంతశీఘ్రగమనమున ఖానుఁడున్న పెద్దగదిలోని కేగి సవినయముగ వంగి నమస్కార మాచరించి యొకమూల నిలువఁబడెను. ఖానుఁ డతనిఁ దనసమీపమునఁ గూర్చుండ సంజ్ఞ యొనరించినంతనే యతఁడు క్రమపూర్వకముగ జరిగి యచ్చోటికి బోయి కూర్చుండి యిట్లనెను.

“దేవరవా రీసమయమున నన్నుఁ బిలిపించుట మహాద్భాగ్యమని యెంచుచున్నాను. ఆజ్ఞాపింపుఁడు.”

రణ—రాజా! నేనీసమయమున నత్యంతావశ్యకమగు నొకవిషయమున సమాలోచన మొనరింప మిమ్ముఁ బిలిపించితిని. మీరు ఢిల్లీసామ్రాజ్యమున కత్యంతక్షేమకాంక్షులును, బుద్ధిమంతులు నగు భూపతులు. నాకు మీయభిప్రాయ మొసఁగుటయే కాక నాయాశయసిద్ధికై సాయపడెదరనికూడ నేను విశ్వసించుచున్నాను.

కంచు—తప్పకుండ సర్వవిధములఁ దమయాజ్ఞాపాలనమునకై నేను సంసిద్ధుఁడనై యున్నాను. తమరు నారాజ్యమునంతను—ప్రాణమునైన గోరినను—నొసంగుటకు నాకెట్టిసంశయము నుండదు.

రణ—రాజా! చాలును. నాకు మీపై సంపూర్ణవిశ్వాసము కలదు. కాఁబట్టియే యీసమయమున మిమ్ముఁ బిలిపించితిని. ఇప్పుడు నేను నాయభిప్రాయము వెల్లడించెదను. సావధానులై వినుఁడు.

కంచు—అఁ, ఆజ్ఞాపింపుఁడు. నామనసంతయుఁ దమపదములకే యున్నది.

రణ—మొట్టమొదటివిషయ మిది. మీకొఱకై తెమూలమున నేను తీవ్రములగు ఖేదమై శల్యములకు లోనై నెలలఁగొలఁదిగఁ జింప తరాయని [illegible]ంతుఁ బడియుండనయ్యెను. నేనామెకు న్యాయసమ్మతముగుశిక్ష యొద్దియోని విధింపఁదలఁచుచున్నాను. మీరు నాయభిప్రాయము నెంతవఱ కామోదింతురు!

కంచు—మహాశయా! నేనేమని మొఱపెట్టుకొందును! స్వయముగ నేనే యీమూలమున వికలుఁడనై యున్నాను. ఆమె ఢిల్లీ సామ్రాజ్యమునకుఁ బద్ఛత్రకాంక్షులకుఁ బ్రాణశత్రువు. దేవరవారామెకై యెట్టిదండనము నిర్ణయింతురో నేను వినవచ్చునా?

రణ—ఆఁ. ఆఁ. శ్రద్ధతో వినుఁడు. ఈవిషయమునకే మిమ్ముఁ బిలిపించితిని. ఆమెను వెంటనే రాజ్యమునుండి తఱిమివేయనగును. లేకున్న నామెకు మీరాజ్యముపై నెట్టియధికారము లేకుండునట్టు లామెను ధనహీనుఁడగునెవనికో యొకనికి నొసఁగి వివాహ మొనరించి పరిత్యజింపనగును. ఇట్లనియే నేనెంచుచున్నాను. ఇంతటిగొప్పరాజ్యమున కధికారిణి కాఁదగినయోగ్యత యుప్రతిష్ఠాకారిణి యగునామెకు లేదు.

కంచు—మీయాజ్ఞాపరిష్కార మత్యంతోత్తమము, యోగ్యము, నేను జిరకాలమునుండియు నామెకై యిట్టిదే యగునేర్పాటు నాలోచించుచుంటిని. చిరకాలమునుండియు, నారాజ్యమును ఢిల్లీసార్వభౌమునికి సమర్పించు నుద్దేశముగూడ నాకుఁ గలదు. నాకు కుమారుఁడు లేనేలేఁడు. ఇట్టియయోగ్యయగుకొమరితె నాయుత్తరాధికారిణిగా నుంపఁగోరను.

రణ—రాజా! మీసామర్థ్యము నెంతని పొగడవచ్చును! నేనుగూడ మీయాజ్ఞాభిప్రాయమును సంపూర్ణముగ నామోదించుచు

న్నాను. కాని మీయభిప్రాయమును గొలఁదిగ విపర్యస్త మొనరించిన శ్రేష్ఠతరముగ నుండునని నాయభిప్రాయము.

కంచు—చిత్తము. ఆజ్ఞాపింపుఁడు. నేనన్నివిధములఁ సంసిద్ధుఁడనై యున్నాను. నాకెందును బాధలేదు.

రణ—హిందూమహమ్మదీయులపొందుఁ బెంప నీసమయమున నెట్టిమహాప్రయత్నము లావశ్యకములై యున్నవో, మీరెఱుఁగుదురు. హిందుస్థానమందలి భిన్నభిన్నదేశములలో ముసల్మానుల రాజ్యములు కొన్ని స్థిరపడునేని, దన్మూలమునను, రెండుజాతుల యేకీభావవర్ధనమునను, నిస్లాముమతము స్థాపించుటయం దధికమగు సాయము లభింపఁగలదని, పాదుషావారియభిప్రాయము. ఈసమయమున సామాన్యముగ హైందవరాజ్యము లన్నియు ఢిల్లీసామ్రాజ్యమునకు సామంతములే యైయున్నవి. హిందూస్థాన మంతయు మావశమునసే యున్నది. కానఁ గొన్నిచిన్నచిన్న రాజ్యములుగూడ ఢిల్లీ రాజసభయందలి యుత్తములగుసరదారులవశమై. భవిష్యత్కాలమున సౌష్ఠవవిశ్వాసముల కవకాశము లభించును. ఈయభిప్రాయముతోడనే పాదుషావారు తమసర్దారులకు గొప్పగొప్పరాజ్యముల నొసంగి వారిని రాజులుగ నొనర్పఁ గోరుచున్నారు. భగవంతునియనుగ్రహమున నిప్పుడు బుందేలఖండముపై ముసల్మానులకు సంపూర్ణమగు నధికారము లభించినది. ఈతరుణమున నిచ్చట నొకయవనరాజ్యము స్థాపింపఁబడుట యుక్తమని తోఁచుచున్నది. మీరు మీరాజ్యమును బాదుషావారి కర్పించిన వారు దానిని నాకే యొసంగెద రని నేను నమ్ముచున్నాను. ఏల యన, ధాంధేరమునందును, తత్సమీపస్థలములగుస్థలములను, నాకెట్టివాంఛ యున్నదో వారెఱుఁగుదురు. కాని యందు మీరేగతినైన నాలసింపవలసివచ్చును. ఇట్టిస్థితిలో మీరు

స్వీయముగనే మీరాజ్యములలోఁ గొంతభాగమును నాకొసంగినఁ బని యంతయు ముగియు ననియు, మన మిరువురముఁ గలిసి ఢిల్లీసామ్రాజ్యమునకు మహాత్సేవల జేయఁగలమనియు నాయభిప్రాయము. కొమరితెను మీరెవ్వైనఁ బరిత్యజింతురు. ఇఁక మీరాజ్యమున కుత్తరాధికారు లెవరును లేనేలేరు. మీరు జీవించియున్నంతకాలము—మీరు చిరకాలము జీవించియుండునట్లు భగవంతుఁ డనుగ్రహించుఁగాక—మీరు నిరాతంకముగ రాజ్యాధికారులై యుండుఁడు. నానివాసమున కొకసామాన్యగృహము చాలును. తరువాత మీయిష్టమువచ్చినట్లు-అట్లే—"

రణదుల్లఖానుఁ "డట్లే" యని యూరకుండెను. ముందేమి చెప్పనగునో యతనిమనసునఁ దట్టలేదు. కంచుకిరాయలు ప్రథమముననే తనరాజ్యము నంతను ఢిల్లీసార్వభౌముని కప్పగించుటకుఁ బ్రకటించినను, రణదుల్లఖానుని ప్రస్తావ మాతనిఁ గొలఁదిగఁ జింతితునిఁ జేసివైచెను. రణదుల్లఖానును బ్రసన్నుం జేసికొనుటకు మాత్రమే ప్రకటింపఁబడిన తనయిచ్ఛ నెఱవేర్పుటకై తనపై నింతటినిర్బంధము నునుపఁ గాంచి యాతఁడు మనసునఁ గొంచెముగఁ జింతించెను. కాని యాసమయమున ఖానునియిచ్ఛకు విరుద్ధముగ నేమైనఁ జెప్పుటకుఁగూడ నతనికి సాహసము లేకుండెను. అతఁడు మహాసంశయమునఁ బడెను. మిగులఁ గష్టమునఁ దనవ్యాకులత నడఁచుకొని యాతఁడిట్లనియె—"చాల బాగుగ నున్నది. నేనేవిషయమునను జెప్పఁదగినదేదియు లేదు. ధాంధేరమును జేరఁగనే యీవిషయమును నామంత్రులతో నాలోచించి వెంటనే తమకుఁ దెలియఁజేసెదను."

అటుపైఁ గొంచెముసేపటివఱకు వివిధప్రసంగములు జరుగుచుండెను. "నాచక్రము నడచినది. మంచిమృగమే చేఁజిక్కినది."

అని చెప్పి ఖానుఁడు మిగులఁ జిన్నవోఁ దయ్యె. “ఇప్పటికిఁ బీద తనమున్నఁగొన్నఁ జాలు. అటుపై నేమగునదియుఁ జూడవచ్చును.” అని చెప్పి కంచుకివారలు కొలఁదిసేపటిలో ఖానునియనుమతిఁ బొంది తనవారిఁ జేరెను. మార్గమున వరుఁడు “ప్రాణములు దక్కె నదియు పదివేలు” అని చెప్పుచుఁ బోవుచుండెను.

ఇరువదియొకటవప్రకరణము

జయసింహుఁడు—ధరిత్రీపాలుఁడు

నిజముగువిజయలాభానందము సమరరంగమున నాత్మపరాక్రమ ప్రదర్శనమున విజయు లగువారికిమాత్రమే తెలియును. అన్యులు దాని నూహింపనైనఁ జాలరు. దేవగఢదుర్గమును జయించి చక్రవర్తి సైన్యము విజయోత్సవకలన మగ్నమై యుండెను. సైన్యమున నెల్లె డల గానవాద్యములు జరుగుచుండెను. యవనసైనికులు కొన్నిచో టుల మద్యపానమత్తులై పడి యుండిరి. మఱికొన్నిచోటుల ననేకవిధ ములఁ బల్లటీలఁ జేయుచుండిరి. వారికాళ్లు లాసమయమున భూమిపై నానుటలేదు. వారిమస్తిష్కములు సప్తమాకాశమున నుండెను. క్షణ క్షణమును “తానాకిరి” “కిటకిటతాంయ్ తాంయ్” లపై “వహా వ్వా వహావ్వా” లయు “సుభాన్ అల్లా” లయు వర్షము కురియు చుండెను. సైన్యములోనిచిన్నపెద్దలెల్లరు నానందమగ్నులై యుండిరి.

సగమురాతిరి కడచిపోయెను. చంద్రుఁడు క్రమక్రమముగ గగనమధ్యమును జేరెను. జగత్తు నిద్రాదేవతారాధన మొనరించు చుండెను. దేవగఢమునకు నలువైపుల గుడారముల వైచికొనియున్న యవనసైనికుల విజయోత్సవము నూతనచ్ఛాయఁ గొల్పుచుండెను. జయసింహుఁడు దొంతరౌతులచే విజయవార్త ఢిల్లీకిఁ బంపి సావకాశముగఁ దనశిబిరమునుండి బయల్వెడలి మనోహరచంద్రికం దిరుగుచుండెను. "విజయలాభవృత్తాంతము విని పాదుషావారు మిగులఁ బ్రీతన్నులై సంతుష్టు లగుదురు. ఇంతటి సులభముగ దేవగఢ యుద్ధవిజయము విని నాపై నపారమగుకృప వహింతురు. వారు నాయెడ నత్యంతకృతజ్ఞులై యుందురు." అని యీమొదలగు నాలోచనములు కూరుఁడు రాజభక్తుఁడు నగు నా రాజపుత్రుని మనసున నుత్పన్నము లగుచుండెను. అతని వదనమున వాస్తవికవిజయానంద మొలుకుచుండెను. అతఁడు తనపలు దెసలఁ జూచెను. సైనికులు, నాయకులు స్వేచ్ఛాయోగ్యతల ననుసరించి వివిధానందమగ్నులై యుండుటఁ గాంచి యతఁడు మిగుల సంతసించెను. ఇంతలో నెవని యసమానపరాక్రమకారణమున దేవగఢవిజయము లభించెనో యాఛత్రసాలకుమారుఁడు స్మరణకు వచ్చినంతనే యాతనిహృదయము ప్రేమాంకితమై కంపితమయ్యెను. చంపతరాయలమరణానంతరమున ఢిల్లీచక్రవర్తి మహోబారాజ్యమును వశపఱచుకొన్ననాఁటినుండియు నశరణుఁ డగుఛత్రసాలుఁడు జయసింహునియొద్దనే నివసించుచుండెను. జయసింహుఁడుగూడ నతనినిఁ దనపుత్రునిబలెఁ బ్రేమించుచుండెను. కావుననే యీయదనున నాతనిహృదయము తనయానురాగవిహ్వలమై యుండెను. కార్యాధిక్యమున నింతదనుక ఛత్రసాలకుమారుని యతులశౌర్యముఁ బ్రశంసించుటకుఁగాని, యతనియెడఁ గృతజ్ఞతఁ బ్రకటించుటకుఁగాని యాతఁ

కవకాశము గలుగకుండెను. ఇప్పు డవకాశముఁ బొంది యతఁడు మెల్లమెల్లగ ఛత్రిసాలునిశిబిరము దెస కరుగుచుండెను. నేఁటిఛత్రిసాలునిపరాక్రమముచేఁ బాదుషావారు సంతుష్టులై యతనిపైతృకరాజ్యము నతని కిచ్చివేయునని యతఁడు మార్గమునఁ దలఁచుచుఁ బోవుచుండెను. ఈభావన యతనికి మహానందదాయక మైయుండెను.

అతఁడు ఛత్రసాలకుమారునిపటకుటీరముఁ జేరినంతనే తత్సమీపమున వెన్నెలలో నొకయువకుఁడు ఱాతిపైఁ గూరుచుండి విచారమగ్నుఁడై యాలోచనాధీనుఁడై యుండుట కానవచ్చెను. కొలఁదిసేపాఁగి యువకునిదెసఁ జూచి జయసింహుఁ డిట్లడిగెను.——

“ఎవరు! ఛత్రిసాలకుమారుఁడా? ఏమివిచారమున మునిఁగి యున్నావు?”

కాని యతనిప్రశ్నకెట్టిప్రత్యుత్తరము రాలేదు. ఛత్రిసాలుని భుజములపైఁ జేయివైచి యతఁ డాశ్చర్యానురాగముల నిట్లడిగెను -

కుమారా! నీవేమాలోచించుచున్నావు? నీయీవిచారమునకుఁ గతమేమి? నేఁడు నీముఖమున విజయానందచ్ఛాయ కన్పట్టవలసియుండెను. నీవింతటినిరాశావిచారములకు లోనుగానేల? నీశౌర్యపరాక్రమములమూలముననే నేఁడు చక్రవర్తిసైన్యముల కీయానందానుభవభాగ్యము లభించినది. కాని నీవు స్వయముగ నింతటిఖిన్నుఁడవై యుండుట యాశ్చర్యకరమై యున్నది.

ఛత్రిసాలునివిచారాలస్యము భగ్నమైపోయెను. అతఁడు శీఘ్రముగ లేచి నిలువఁబడి వినయవినమితశిరస్కుఁడై యిట్లనియె.——

“ఆర్యా! ఇది తమవిశ్రాంతిసమయమై యుండ నిచటికి రా వేల శ్రమఁ జెందితిరి! ఆజ్ఞాపింపుఁడు. తమకీసమయమున నే నెట్టిసేవ నొనర్పఁగుదు?”

భత్రిసాలుఁడు స్వవిచారమగ్నుఁడై యుండి తనమాటల విన
లేదని యెఱింగి జయసింహుఁడు మరల నిట్లనియె. ‘‘కుమారా!
నేఁడు నీకు లభించినవిజయమునకై నీవేల యానందించుట లేదు?
నేఁటి నీశౌర్యమును బ్రశంసింప నిటకువచ్చితిని. కాని నీమానసికా
వస్థ కేవలవిపరీతముగఁ గన్పట్టుచున్నది. నేఁటివిజయలాభానంద మిం
చుకయైన నీకుఁ గలుగుట లేదా!

భత్రి—(సోద్రేకముగ) విజయము నందువా రొకరుఁ, దదా
నందము ననుభవించువారు మరియొకరా! నేఁడు ఢిల్లీశ్వరునికి విజ
యము కల్గినదానికై నాకానంద మేల? నేను నాకరినకర్తవ్యము
నెంచి పోరాడితిని. దేవగఢము మున్నెన్నఁడు పరాధీనమై యుండెనో
యిప్పుడు నట్లే. దానిపై ఆదిల్‌షాయధికార మున్ననేమి! ఔరంగజీ
బునధికార మున్ననేమి! శియామునల్మానులపతాక మెగురుచున్న
నేమి! సున్నీమునల్మానులకేతనము స్థాపింపఁబడిన నేమి! భత్రిసాలు
నికి రెండును సమానములే. కాని నేఁటిగనుక నేను భవదీయాగ్రను
మగ నుంటిని. మున్ముందు మదీయాశయసాఫల్యము, నత్యధికముగు
తమసాయము నాశించి యుంటిని. కాన నేను మిమ్ముఁ బ్రసన్నుల
నొనర్చుటకే హృదయపూర్వకముగఁ బోరాడితిని. దేవగఢదుర్గము
జయింపఁబడినఁ దమరుప్రసన్నచిత్తు లగుదురని నేనెఱుంగుదును
కావుననే నేఁడు నేను నాకటుకర్తవ్యముఁ బాలించితిని.

జయ—(చేతితో నెదుటఁ జూపుచు) నీసమీపమున నలువై
పులఁ గన్నెత్తిచూడుము అచ్చటవిజయోత్సవమగ్నులగుసైనికు
లెల్లరు యవనులేనా! వారిలో సగముకన్న నధికులు హిందువులు.
ఐన నేఁడు వారేల విజయోత్సవ మొనరించుకొనుచున్నారు! వాదు
షాకు జయము వచ్చిన వారేల యానందించుచున్నారు!

ఛత్ర—ఇదియే నాకును దెలియుట లేదు. స్వీయపరాక్రమ
మునఁ బోరాడి స్వదేశమును స్వయముగ నౌరంగజేబునకు వశమొన
ర్చినా రానందింపనేల? అయ్యా! తమరు నన్నుఁగూడ నీయజ్ఞానుల
శ్రేణిలోఁ జేర్పఁగోరుచున్నారా? ఈసైనికులయానందముఁ గాంచిన
నాకు మఱింతదుఃఖము గలుగుచున్నది. వారియానందమే నావిచార
మునకుఁ గారణము. నాయానందవిషయమే వారికి దుఃఖకారణ
మగును. స్వదేశదౌర్భాగ్యమును దమరు దీనిచే బాగుగ నెఱుంగఁగ
లరు.

జయ—స్వాతంత్ర్యభావము చంపతరాయమహారాజుతోడనే
నశించిపోయిన దని నేనెంచితిని. కాని నీవుగూడ నావర్ణముననే రంజి
తుఁడవై యుంటి వనియిప్పు డెఱిఁగితిని. కుమారా! ఎట్టైన నీతండ్రి
దుర్దశనుగాంచియైన నీనేత్రములు తెఱచుకొనవలసియుండెను. బుందే
లఖండమండలిభయంకరరక్తపాతముఁ గాంచియైన మాదేశకల్యాణ
మార్గము భ్రమాపూర్ణమని నీవెఱుఁగవలసినది. ఇంకను బుందేల
ఖండపుదుర్దినము లంతమందలేదని తోఁచుచున్నది. ఛత్రసాలా!
నిర్జలమేఘము లెన్నటికిని వర్షింపవు. అవి సూర్యచంద్రులగతి నడ్డు
టకుమాత్రమే. తన్మూలమున మఱియెట్టిలాభము నుండదు.

ఛత—(సోద్రేకముగ) అయ్యా! స్పష్టవచనమునకై నన్ను
మన్నింపుఁడు. తమరుతండ్రిగారిని నన్ను నిర్జలమేఘములతోఁ బోల్చి
తమ్ము సూర్యచంద్రులుగ భావించుకొని మేము తమతేజఃప్రకాశ
ముల నిరోధించువారమే యని నుడువుచున్నారు. తమ రిన్నినాళ్లనుం
డియు జన్మభూమిని బరిత్యజించి భారతవర్షమందంతట స్వప్రకాశ
వ్యాపనమునకై సార్వభౌమాస్థానమున నివసించుచున్నారుగదా! ఐన
నిప్పటివఱకు దేశమున నెంతటిప్రకాశము వ్యాపించినది?

జయ—(గంభీరముగ) ఛత్రిసాలా! నీమాటలచే నాకించుకయుఁ గ్రోధము కలుగుటలేదు. పాదుషాకొలువున నుండిననాచేఁ బ్రజల కెట్టియుపయోగముఁ గలుగలేదని నీవునాపై నారోపించిననిందకు నేనొక్కఁడనే పాత్రుఁడను గాను. కాని యన్యులదోషముల లెక్కపెట్టక యాత్మకర్తవ్యపాలన మొనరింపనగునని నాయభిప్రాయము. నేను చక్రవర్తియాస్థానమున నుండి ప్రజలకు గొప్పయుపకార మేదియుఁ జేయఁజాలకున్నను, ననుచితములు, నన్యాయపూర్వకములు నగునెన్నిపన్నులఁ దీసివేయించితినో, నీ వెఱిఁగియే యుండవచ్చును.

ఛత్రి—తమరు ప్రాఁతపన్నుల ననేకములఁ దీసియే వేయించితిరి. కాని వెంటనే పాదుషా క్రొత్తపన్నులఁ దగిల్చెను. ఒకయధికారము నొసంగి తత్సమమగునన్యాధికారముల రెంటిని లాగికొనుట, రెండుపన్నులఁ దీసివైచి, తత్తుల్యమగు తృతీయకరము విధించుట, మున్నగునవన్నియు రాజనీతు లని తమరు స్వయముగ నెఱిఁగియే యున్నారు. ఈవిషయమున నేను తమ కింతకన్న నధికముగ నేమిచెప్పఁగలను? తమ రాలోచించినచో—మహారాణా రాజసింహునిఖడ్గ మేయుదాత్తాశయముతో నొరనుండి బయల్వెడలెనో, దక్షిణమున శివాజీకృపాణ మెట్టిపవిత్రకర్తవ్యనిర్వహణమునకై బయలుదేఱినదో, తమప్రయత్నములకన్న శ్రేష్ఠతరము లగునట్టిమంగళమహాశయములతోడనే తుదివఱకుఁ దండ్రిగారు పోరుచుండిరి. ఉదయపురము సౌభాగ్యవంతమై యుండెను. దక్షిణనక్షత్రము తేజోవంతమై యుండెను. అందుచే మహారాణారాజసింహునియొక్కయు, మహాత్ముఁడగు శివాజియొక్కయు ప్రయత్నములు సఫలము లయ్యెను. కాని బుందేలఖండసౌభాగ్య మింతదనుక నిద్రాణమై యుండుటచే దండ్రిగారిప్రయత్నములు భగ్నము లయ్యెను. కాని యీకారణముననే తమరు

వారిని నిర్గలమేఘములతోఁ బోల్పుచుండురుగాక. ఇప్పటినుండు నిర్గల
ములై కన్పట్టెడిజలదములే శీఘ్రకాలములో బుందేలఖండముపై
స్వాతంత్ర్యవర్షముఁ గురియ మొదలిడును.

జయ—బుందేలఖండభాగ్యోదయ మెప్పటికైనను నాఁటువఱకు
నీవిట్టిహీనావస్థఁ బడి నీసమయము వ్యర్థముసేయకుండువుగాక యని
యు, నీతదిగ్విజయలాభముఁ బొంది నష్టమగునీపురాతనవైభవముపై
నధికారము వహింతువుగాక యనియు నేనాశించుచున్నాను. రేపటి
నుండి చక్రవర్తిసైన్యము ప్రయాణము సాగించును. నీవుగూడ నా
వెంట ఢిల్లీకి రమ్ము. నేఁటినియతులపరాక్రమవృత్తాంతము విని పాదు
షావారు మిగుల సంతసమున నీమైశ్వర్య మంతయు నీకు మరల నిచ్చి
వైతురు. ఛత్రసాలా! నీవు నామాటలఁ దిరస్కరింపకుము. నేనచ్చట
కేగి నీరాజ్యము నీకప్పింతును.

ఛత్ర—నాకు మహీంబారాజ్యప్రాప్తియే బుందేలఖండస్వాతం
త్ర్యప్రాప్తి కాఁజాలదు. అయ్యా! క్షుధార్తమగు మృగపతియాకలి
శునకముచేఁ గాని సృగాలముచేఁ గాని తీఱునది కాదు. చాతక మె
న్నఁడు గోతిలోనినీటిచేఁ దనపిపాసఁ దీర్చుకొనదు. కావున బుందేల
ఖండస్వాతంత్ర్యాభిలాష కేవల మహీంబారాజ్యముచేఁ గాని పాదు
షావర్బారుకఁ నమీరుబిరుదముచేఁగాని నెఱవేఱదు.

జయ—ఛత్రసాలా! నీవు బుందేలఖండస్వాతంత్ర్యము నింతగ
నభిలషింతువేని ఢిల్లీకి వచ్చి బుందేలఖండముపై న్యాయాధికారులు,
ననుచితములగు కరముల విధింపవలదనియు నచ్చట నెట్టియన్యా
యాచరణముజరుగరాదనియు బుందేలులయధికారములు బాగుగ రక్షిం
పఁబడవలయు ననియుఁ బ్రజలకు మతస్వాతంత్ర్య ముండఁదగు ననియు
నచ్చటిపరిపాలనము సవ్యస్థితమై యుండవలయు ననియుఁ బాదుషా

వారితో మొఱలిడుము. పాదుషా నీయీమాటలకు సమ్మతించి యీ
విషయమున నీకు వాగ్దాన మొసంగిన నీయిచ్ఛ నెఱవేఱినట్లేకదా!

భరత్రి—అయ్యా! మాకుఁ గావలసినది స్వాతంత్ర్యము. వా
గ్దానము కాదు. అక్బరుపాదుషా శాసనవిధాన మత్యంతసౌష్ఠవమున
నొప్పుచుండెను. తన్మూలమున బ్రజలెల్లరు సుఖులై యుండిరి. అట్ల
య్యు శూరశిఖామణి యగుమహారాణా ప్రతాపసింహుఁడు చిత్తూరు
నైభవముఁ దృణీకరించి బలవత్తరమగు చక్రవర్తి బలము ధిక్కరించు
టచే జీవనము నేలగడపెను?

జయ—(సప్రేమముగఁ జూచుచు) కుమారా! నీమాట కడు
చక్కగ నున్నది. పాదుషాకొలువున నమీరుపదవి స్వీకరించుసమయ
మునఁ జంపతిరాయలు నిట్లే నుడివియుండెను కాని కాలానుగుణ్యము
గు కార్యనిర్వహణము బుద్ధిమంతుల లక్షణము. అచ్చట కేతెంచి
పాదుషాకు నీయొనర్చినయుపకారముల నన్నిఁటి జ్ఞప్తికిఁ దెమ్ము. బుం
దేలఖండమునకు భాగ్యవశమున స్వాతంత్ర్యము లభించినసరే లేకున్న
నీయిచ్ఛవచ్చి నట్లొనరింపుము. కాని పాదుషావారు నీమాటకు సమ్మ
తించెద రని నావిశ్వాసము. నేఁటినీశౌర్యముమూలమునఁ బాదుషావా
రికి లభించినభూభాగమున బుందేలఖండము సగమైన నుండదు. వారు
శాంతిమనస్కులై నిష్పాక్షికము నాలకించిన నది తప్పక స్వీకరింపఁబ
డును. దాన వారికి లేశమైన హాని యుండఁబోదు.

భరత్రి—అయ్యా! సామ్రాజ్యమహాసభలోఁ బాదుషా యా
డినమాటల నన్నిటిని మఱచితిరా! ఆసమయమునఁ బాదుషా మా
ప్రార్థనము నెంతయు నవినయముగఁ దిరస్కరించునోతమకు జ్ఞప్తియం
దు లేదా? మాటిమాటికి భిక్షాందేహియనుటచే నేమగును? ఒకసారి

భిక్షాటనమున స్వాతంత్ర్యము లభింపదని తెలిసినతరువాత మాటి మాటికిఁ జేయిఁ జాచిన ఫలమేమి?

జయ—(సానురోధముగ) ఫలమున్నను లేకున్నను నీవు నాతో ఢిల్లీకి రావలయును. నామాట వినవలయును. ఇట్టిదీనాసహాయావస్థలో నిన్ను బుందేలఖండమున విడువఁ జాలను. హీరాదేవిగుప్తచారులు బుందేలుఖండమునం దంతట నీకై వెదకుచున్నారు. నీతండ్రి నాకు మిత్రుఁడై యుండెను. మిత్రుఁడే యననేల—సోదరుఁడే యైయుండెను—నీవు హీరాదేవిఁబోలు దుర్మార్గురాలివలలోఁ జిక్కి మహావిపత్తులపాలగుటకు నేను సమ్మతింపను. నీవు నావెంట ఢిల్లీకి రావలయును.

ఛత్రి—(గద్గదస్వరమున) అయ్యా! మీయాదరముచే నేనను గ్రహింపఁబడితిని. దీనికై మీకు నేనెంతయు ఋణినై యున్నాను. కాని నావిషయమున మీరింతగ ఖేదఁజెంద నక్కఱలేదు. హీరాదేవి నాప్రాణములఁ గొననున్నను నాకుఁ దద్విచారము లేదు. ప్రాణనాథస్వామిప్రయత్నమున శీఘ్రముగనే బుందేలు లెల్లరు స్వాతంత్ర్యప్రియులై నన్ను ప్రాణప్రియునిగఁ జూచుకొందురు. అయ్యా! తమరు నావిషయమున నేమియు విచారింపకుఁడు. మహోబాదుర్గము నన్ను రక్షింపఁజాలకున్నను, దండ్రిగారివలన నాకు లభించినయభేద్యధైర్యదుర్గము నన్నుఁ దప్పక కాపాడును. తండ్రిగారిప్రేమ నన్నుఁ గాపాడఁ జాలకున్న వింధ్యవాసినీ దేవ్యనుగ్రహము తనభక్తునిఁ గాపాడితీరును. నామనమున స్వాతంత్ర్యదివ్యజ్యోతి వెలుఁగుచున్నది. ధైర్యము నన్ను రక్షించుచున్నది. పవిత్రదేశహితకర్తవ్యము నామనసున లగ్నమై యున్నది. తమరు, ప్రాణనాథప్రభువు మున్నగు మహాత్ముల యాశీర్వాదములు లభించుచున్నవి. ఇఁక నే హీరాదేవికి వెఱవనేల? అయ్యా! నన్ను ఢిల్లీకి రానిర్బంధింపకుఁడు. ఈప్రాంతమున నేనింకను నొకకింపఁ

దగుమహాత్మ్యర్యమున్నది. నేనింతశీఘ్రముగ నిప్పుడే దక్షిణదేశము విడువఁజాలను.

జయ—(సాశ్చర్యముగ) నీవు మాతోఁగూడ బుందేలఖండమునకైన మఱలి రావా?

ఛత్ర—రాను. ఇంకను దక్షిణమునఁనే రెండుదినములవఱకుండనగును.

జయ—నీవిచ్చటనుండి యేమి చేయుదువు?

ఛత్రి—నాగురుదర్శన మొనరించుకొందును.

జయ—ప్రాణనాథస్వామి నేఁడు దక్షిణమునందే యున్నాఁడా?

ఛత్రి—లేదు. వారు బుందేలఖండమునందే తమకార్యము నిర్వహించుకొనుచున్నారు.

జయ—ఐన నీవిప్పుడిచ్చటనుండి దర్శింపఁగోరెడిగురు వెవరు?

ఛత్రి—మహాత్ముఁడగు శివాజీ!

జయ—(సాలోచనముగ సంతోషమున) ఐన నీవు మిగుల శ్రమముగను ప్రశంసనీయమును, యోగ్యమునగు కార్యముఁ జేయుచున్నావు. నీవు మిగులసంతసమున నామహాత్మునియొద్ద కేగి గురూపదేశముఁ బడయుము. అతఁ డన్నివిధముల నీకు గురువు కాఁదగినవాఁడు. కాని నీకార్యము నెఱవేఱినపైనే వెంటనే యిక్కడకే వారియొద్దకు వచ్చెదనని మాట యిమ్ము. నేఁటియుద్ధమున నీవొనరించిన కార్యము వ్యర్థము కాఁగూడదు.

ఛత్ర—నేనివిషయమున వారియనుమతినే కోరెదను. బుందేలఖండస్వాతంత్ర్యవిషయమున నేను వారియుపదేశము ననుసరించియే కార్యము నిర్వహించెదను. తండ్రిగారుఁగూడ సంతృప్తిగాఁ జేయుదురుదు అనుకొనుట నా

నిల్లొనర్చుటకే నాకాజ్ఞయొసంగిరి. వారు నాకు ఢిల్లీకిఁ బోవ ననుమతి నొసంగినఁ దమరు ఢిల్లీకిఁ జేరకమున్నే భవదీయసేవాగతుఁడనయ్యెద.

కొలఁదిసేపటివఱ కీమాటల నామాటలఁ జెప్పినపై జయసింహుఁ డచటినుండి వెడలిపోయెను. ఆసమయమున నతనినేత్రములు ప్రేమాశ్రుభరితము లయ్యెను. మార్గమున నెల్లెడలఁ బ్రజలు విజయోత్సవమగ్నులై యుండిరి. కాన జయసింహున కదేమియుఁ గానవచ్చుట లేదు.

మఱునాఁడు బహదూర్‌ఖాన్‌కోకాయొక్కయు జయసింహుని యొక్కయు సంయుక్తసైన్యము ఢిల్లీకిఁ బయనమయ్యెను.

ఛత్రసాలకుమారుఁడు వారివెంట నరుగలేదు.

ఇరువదిరెండవప్రకరణము

నిర్భాగ్యుఁడగు కంచుకిరాయలు

ప్రధాని యగుసజ్జనరాయఁ డన్వర్థనామకుఁడై యుండెను. కంచుకిరాయలు తనకాలము నంతను నౌరంగజీబునకును, హీరాదేవికిని [illegible] సలుపుటయందే కడపుచుండెను. కఠినము లగు [illegible] టకతనికిఁ దీరికయే లేకుండెను. నేఁడు [illegible] దలి యొకయమీరునకు స్వాగత మొసంగుట, యెల్లి మఱి యొకయమీరునకు విందు సేయుట, మఱునాఁ డొకసరదారునకుఁ

గానుకలు పంపుట, నాల్గవనాఁడు హీరాదేవిపిలుపున నోర్ఛాకుఁ బ్రయాణ మగుట—ఇంతే—ఇట్టిట్టిపనులయందే యెల్లపుడు నతని కాలయాపన. అతఁడు థాంథేరరాజసింహాసన మధిష్ఠించినది మొదలుగ నిట్టికార్యములనే మగ్నుఁడయి యుండుటచే నిప్పటివఱకు రాజకార్యముల నిర్వహింప నతనికిఁ దీరికయే కలుగలేదు. ఇట్టిదశయందైనను థాంథేరరాజ్యవ్యవస్థ చాల చక్కఁగ నుండెను. ప్రజలపై ననావశ్యకము లగుపన్నులు విధింపఁబడుటయు లేదు, వారియెడ నట్టియన్యాయములును జరుగుటయు లేదు. ప్రజలమొఱలకు సులభమగువిన్కియుఁ బూర్ణమగున్యాయమును లభించుచుండెడివి. ఇందువలననే థాంథేరరాజ్యమునకుఁ జాలయశము కల్గెను. ఈయశమునకుఁ బ్రధానకారణము ప్రధాని సజ్జనరాయఁడే. అతఁడు రాణిసుఫలాదేవియానతిని సమ్మతిని ననుసరించి మిక్కిలినైపుణితో రాజ్యకార్యముల నిర్వర్తించుచుండెను.

నేఁడు కంచుకిరాయలు మూల్యవంతము లగువివిధాభరణాంబరముల ధరించి సవిలాసముగ థాంథేరరాజసింహాసన మలంకరించి యుండి సరదారులనుండియు, నాగరకులనుండియుఁ, గానుక లందుకొనుచుండెను. ప్రజలకుఁగూడఁ జాలకాలమునకు నేఁడు రాజదర్శనభాగ్యము లభించెను. కాన రాజసభ యంతయు సరదారులతోను నాగరకులతోను నిండియుండెను. నేఁడు ప్రభువరు లేయుద్దేశమున నింతగొప్పరాజసభ గావించు[illegible]డిరో, యందేమి భాషింపఁ గోరుచుండిరో యని సజ్జనరాయఁడు క[illegible] మాశ్చర్యచింతాక్రాంతుఁడై యాలోచించుచుండెను. కంచుకిరాయలనిరోధమున నతనిభాషణము వినుటకై యొకప్రక్క జవనిచాటున విజయాసహితయై రాణి సుఫలాదేవి కూడ నాసీనయై యుండెను.

ఆహూతు లగునెల్లరు నుపస్థితులైరని సజ్జనరాయనిచే నెఱిం గింపఁబడి యాతఁడు తనవక్తవ్యము నిట్లారంభించెను.

“ నేఁడు ప్రజలరాజభక్తిచే నా కమితమగు గర్వము గలుగుచున్నది. మేము ధాంధేరరాజ్యగౌరవముఁ బెంపొందింప నవిరళప్రయత్నము సల్పుచుండుట మీ రెల్ల రెఱుఁగుదురు. కాని ధాంధేర రాజ్య మెంతగొప్పది యైనను మొగలుసామ్రాజ్యముతోఁ బోల్చి చూచిన బిందుప్రాయ మనువిషయముం గూడ మఱవరానిది. మన కింత గొప్పసామ్రాజ్యశరణము లభించుట మనమహాభాగ్యము. కొలఁదికాలముననే మనరాజ్యమునకు మొగలుసామ్రాజ్యముతో గొప్ప సంబంధము కలుగఁగలదని మీకెల్లరకుఁ దెలియఁజేయ మాకు మిగుల నానంద ముదయించుచున్నది. దైవవశమున నేఁటివఱకు మాకుఁ బుత్రసంతతి కలుగలేదు. భావికాలమునఁ గలుగునను నాశయు లేదు. వయసుగూడ వ్యతీతమై పోవుచున్నది. కావున నిటుపై మాయనంతరము మావలెనే మీహితముఁ గోరుపాలకులు మీకు లభించునే ర్పాటుఁ గావించుట మాపరమకర్తవ్యమై యున్నది. మాకుఁ బుత్రుఁడు లేకుండుటయు నొకవిధమున మంచిదే. ఏల యన నేఁటిబుధులు సామ్రాజ్యద్రోహులుగఁ బరిణమించుచున్నారు. వారిమస్తిష్కములు తారుమారై యున్నవి. వారిధ్యాన మంతయు స్వరాజ్యస్వతంత్రతలపై నిలిచి యున్నది. సాగరరాజ్యాధిపతి యగుశుభకరణుఁ డెంతటిపుత్రసౌఖ్యము ననుభవించుచున్నాఁడో మీకు బాగుగఁ దెలియును. తండ్రి సామ్రాజ్యపక్షమునఁ బోరుచుండఁ, గుమారుఁడు విద్రోహిమండలితోఁ గలిసి యున్నాఁడు. ఈవిప్లవకారులకు నాయకుఁ డగుఛత్రసాలుఁ డెంతదుర్మార్గుఁడో, యెంతమూర్ఖుఁడో యతనిమూలమున బుందేలఖండమున నెంతరక్తపాత మగుచున్నదో, యెఱిఁగుదు

మత్పృతులవలన నతనితండ్రి యగుచంపతరాయలప్రాణము పెట్టుబో
యెనో, తనరాజ్యైశ్వర్యములఁ గోల్పోయి యతఁడీసమయమున నెట్టి
లజ్జాతవాసము సల్పుచున్నాఁడో యది యంతయు మీరెల్లరు బాగుగ
నెఱుఁగుదురు. ఛత్రసాలదలపతులఁబోలుపుత్రు లుండుటకంటెఁ బు
త్రులు లేకుండుటయే మంచిది. కాన మీకు యువరాజు లేఁడను
చింత వలదు. మాకుఁ బుత్రుఁడే యుండినచో నతఁ డయోగ్యుఁడై
యుండినను మీవంటిరాజభక్తులు వివశులై యతనిని రాజుగ గణింప
వలసివచ్చును. మాకోరిక యేమన, నౌరంగ్జేబునకు మిగులఁ గృపా
పాత్రుఁడును, సామ్రాజ్యమున కసామాన్యభక్తుఁడుగ నుండి తన్మూల
మున మీ కెట్టియాపదయు రాకుండఁజేయువాఁడును, మాకుత్తరాధి
కారి కావలయును. భాగ్యవశమున మాకట్టివ్యక్తి యీసమయమునఁ
బ్రాప్తించినాఁడు. నేఁటిసభ మీభావిపాలకుని మీకుఁ దెలియఁజే
యుటకే యేర్పడి[illegible] " అ[illegible] కంచుకిరాయలు తనయుపన్యాస
ముపైఁ బ్రజల[illegible] యుంచు
కని పూరకుండెను.

ఆసమయమున [illegible] జను లెల్లరుఁ గసుప్రభువు సామ్రాజ్యభక్తుఁ
[illegible]రాగాకుమారునో, యట్టి యొకరాజకుమారునో దత్తునిగఁ
జేసికొ[illegible] నిచ్చి విశామా మొ[illegible]ర్చి కాని తనరాజ్యమున
కుత్తరాధికారిగఁ జేయు నని తలఁచుచుండిరి. కావుననే ప్రజల కో
నెట్టియుత్సేజమును బ్రకటలు కాలేదు. ఎ[illegible]రును బ్రభునియాజ్ఞ మీమా
టల వినుటకై మాటాడక యథాప్రకార ముగఁ గూరుచుండియుండిరి.

కంచుకిరాయలు మరలఁ దన యుపన్యాసము మొదలిడెను.
" యువరాజు లేకుండుటకు మీరు విచారింపరాదని మేమిప్పుడే చెప్పి
యుంటిమి. కాని యిందువలన సంతానము లేకుండుటయే శ్రేష్ఠమని

మీరు తలఁపవలదు. సంతతి యనఁ బుత్రుఁడుఁ గావచ్చును. పుత్రి
కయుఁ గావచ్చును. ఈకాలమునఁ బుత్రుఁడు లేకుండుటే మంచిది.
ఏలయన వానివలనఁ దఱచుగ ననేకకష్టములు సంభవించును. పు
త్రుఁడు తండ్రితో వాదులాడి వెడలిపోవుటయుఁ, దండ్రి యపమృ
త్యువునకుఁ గారణభూతుఁ డగుటయు మనము తఱచుగఁ గనుచున్నా
ము. కావున వ్యర్థమగుచింతవలనఁ బ్రయోజనము లేదు.

కంచుకిరాయల మాటల వినఁగ వినఁగఁ బ్రధాని సజ్జనరాయుని
కాశ్చర్యము దుర్భర మగుచింతయుఁ బొడముచుండెను. రాజు పలికె
డియామాటల నేల వారింపవలయునో యతనికి బోధపడలేదు. అప
లుకుల యభిప్రాయముఁ గూడ నాతనికిఁ దెలియలేదు.

కాని కంచుకిరాయలపలుకుల కంతము లేకుండెను. అతఁడు
చాలసేపిట్లే తల, తోఁక లేనిపలుకుల నాడుచుండెను. చివరకుఁ దన
యభిప్రాయముఁ దెల్పెను. "మేము మారాజ్యపుదిట్టతనమునకును,
సువ్యవస్థాపనమునకును జక్కనిమంత్రిఁ గావించితిమి. రాజకుమారి
శీఘ్రముగనే యొకసామాన్యుఁ డగుసరదారుకుమారునికిఁ గాని, జాగీ
రుదారుకుమారునికిఁ గాని వివాహితయైపోవును. ఆమెకుఁ దగినవరుఁ
డన్వేషింపఁబడుచున్నాఁడు. వివాహానంతర మామె తనగృహమునకు
వెడలిపోవును. సజ్జనరాయఁ డిపుడు చాలవృద్ధుఁ డై పోయినాఁడు. శరీ
రపాటవము తగ్గినది. వయసు మాకును జాలఁగనే కడచినను, మాకం
కను గొన్నాళ్లవఱకు నిర్వాహశక్తి యున్నది. మా యుద్దేశ మేమన
రణదుల్లాఖాఁ మహాశయుఁడు వచ్చి యిచటనే యుండి రాచకార్య
ములఁ జూచుచుండవలయును. శాసనపాలనాదులం దాతఁడు కడు
నేర్పరి. ఔరంగజేబు పాదుషా కతనియం దమితమగు దయ. మేము
బ్రదికియుండునంతకాల మతఁడు మాకు సాయ మొనరించుచుండును.

మాయనంతర మతఁడే యుత్తరాధికారి యగును. మీ రేమియుఁ గలఁ
తపడవలదు. ఆర్యసంతతికిని, మహమ్మదీయులకును బరస్పరద్వేష
కాలము గతించినది. ఇక నిరువురిసమ్మేళనమున కిది సమయము. ఆస
మ్మేళనమున నుపక్రమణిక యీరీతినే యుండవలయును. మీ కెట్టియ
న్యాయము, దౌష్ట్యము, జరుగదని విశ్వసింపుఁడు. తనదులహాఖాను
స్వయముగ బుద్ధిమంతుఁడు. మఱియు నేనాతని కింకను బోధించెదను.
మీ రన్నివిధములు నిశ్చింతులై యుందురుగాక."

కంచుకిరాయలవక్తృత్వము పూర్తి కాకమునుపే సభయం దం
తట నల్లరి యారంభమాయెను. జను లొకరితో నొకరు రహస్యసం
భాషణ మొదలిడిరి. చాలమందిసరదారులు, నాగరకులు లేచి యొద్ది
సేపు చెప్పఁగోరియు, సజ్జనరాయనిముఖముఁ జూచి మరల మాను
చుండిరి. కొందఱికి నూరకుండుఁడని సజ్జనరాయఁడు సంకేతముఁ గూడఁ
జేసెను. కంచుకిరాయలయుపన్యాసము ముగియుటతోడనే సభయం
దంతటఁ గోలాహలము రేగెను. కంచుకిరాయలు కినిసి యిట్లనెను —
"ప్రధానీ! ఇది యేమి! త్వరగ నీవు వీరి నందఱి నణఁచుము.
ఢిల్లీలో ననుదినము రాజసభ జరుగుచుండును. కాని యింతెప్పుడు
నిట్టియల్లరి చూడలేదు. మేమేమియు ననుచితవాక్యముల బలుకలేదే.
నీవు వీరల నడఁచుము. ఇంకను జెలరేగినవారి నుచితరీతి దండింపు
ము. ఇది నా యాజ్ఞ."

ప్రధానిసజ్జనరాయఁడు లేచి రెండుచేతుల నెత్తి యందఱకు
శాంతింప సైగచేయుచు మిక్కిలికష్టముతో వారిని శాంతింపఁజేసి
యిట్లనెను:— "మీ రింత వ్యాకులపడకుఁడు. మహారాజుగా రిట్లుప
పాదించిరి. దీనిసంబంధమగుకార్యక్రమ మేమియు నొనరింపఁబడ
లేదు. దీనిని మీరు యోజించి సమ్మతుల నిచ్చుటకు సమయ ము

న్నది. మహారాజుగారు మంచియాలోచనాపరులు. మీనమ్మతి లేక యు బాగుగ యోజింపక యు వారేకార్యము నొనరింపరు. బాగుగ నాలోచించి దీనిని వదలి వేయుటకూడ సంభవము. నేను సమయము చూచి మహారాజుగారి నీవిషయమున నొప్పించెదను. ప్రభువర్యులు మనప్రార్థన మంగీకరింతు రనునాశయుఁ గలదు."

కాని సజ్జనరాయని యీపలుకులు కంచుకిరాయలకు రుచింప లేదు. రణమలఖానును ఓర్ఛానభామందిరమునఁ దనతోఁ బ్రస్తావించి నపుడు తాను చింతాక్రాంతుఁడయి ఖానునిప్రస్తావమున కనమ్మతిఁ జూపినను, హీరాదేవి యతనికి మంచిచెడ్డలన్నియు బోధింప, నతఁడు తనరాజ్య మంతయు రణమలఖానుని కొనంగ సంసిద్ధుఁ డయ్యెను. అతఁడు తానుతా నీయుద్దేశమును వీడునేమో యని మతియొకమాటఁ గూడఁ జేర్చి చెప్పెను. ఆమె యతనితో నిట్లనెను.—"మాపుత్రిక మాకడనున్నప్పు డెల్లప్పుడును ఛత్రసాలుని యతనికార్యములను మెక్కలి మెచ్చుకొనుచుండెడిది. ఇంచుక యతనియెడ ననురాగము వహించి నట్లుకూడఁ దోఁచుచున్నది. విజయాఛత్రసాలురవివాహ మయి నచో ముమ్ముందు చాల ననర్థ మున్నది [illegible] గలిగును. ఛత్రసాలుఁడు [illegible] రల బుందేలఖండ[illegible] " [illegible] మాట యతనికి బాగుగ [illegible] రాజ్యము నంతను, ఖానున కిచ్చివేయ సంసిద్ధుఁ డయ్యెను. ఇట్టిదశ యందుఁ బ్రజలుమ సజ్జనరాయఁడును బలికినమాటలు కంచుకిరాయ లకు రుచింపలేదనిన నందాశ్చర్య మేమి ?

కడుఖిన్నుఁడై కంచుకిరాయ లిట్లు పలికెను.—"ప్రధానీ ! ఏమిట్లు పలుకుచుంటివి ! మేమేమి చేసిన ను జెప్పినను ముందుగ దూర

మాలోచింతు మని నీకుఁ దెలియును. ఇఁక నిట్టి నిరర్థక మగుమాట
లవలన నేమిప్రయోజనము! మేము చెప్పిన దంతయుఁ గమంగను
నొప్పంగ నున్నది. అందేమియు మార్పు కాఁజాలదు. ఈవిషయమున
మేమేమియు వినఁగోరుట లేదు.

సజ్జ—మహారాజా! ఇదంతయు బాగుగనే యున్నది. కాని
యొకహిందూరాజ్యము ముసల్మానులచేతిలోని కీవిధముగఁ జోవుట
చూడ జనులు సహింపఁజాలరు. ముసల్మానులు స్వయముగ నధికా
రము సేయుస్థలములఁగూడఁ బ్రజలు వారినటనుండి తొలఁగఁజేయు
టకై చింత సేయుచున్నారని దేవరవారు చూచుచునే యున్నారు.
అట్టితరి నెఱిఁగియుండియు, రాజ్యమున నూతనోపద్రవముఁ బొదు
గొల్పుట యెంతన్యాయయుక్తమో దేవరవారే భావింపఁగలరు. దేశ
మున ముసల్మానులదురాచారములు నానాఁటికి బెరుగుచుండుటఁ
గాంచియు నింతగొప్పరాజ్యము నొకముసల్మానున కొప్పగించుట గో
వును వ్యాఘ్రశరణమున నుంచుటే. యువరాజు లేనపుడు రాజకు
మారిక నొకయుక్తుఁ డగురాజకుమారుని కిచ్చి వివాహ మొనరించి
యాతనికే రాజ్యాధికారము నొసంగుట యెల్లవిధముల నుచితమగు కా
ర్యము. బుందేలఖండమందలిరాజ్యము బుందేలులహస్తములయందే
యుండఁదగును. ఇదియే శాస్త్రసమ్మతము. ఇదియే నీతియుక్తము."

కంచు—పండితా! నీవు వృథాగా నీవిషయమున సభనవేళ
ముం బూని మాక్రోధమునకు గురికాకుము. శాస్త్రమర్యాద మాకు
బాగుగఁ దెలియును. నీతితత్త్వము మేమెఱుఁగనిది కాదు. మేమీవి
షయమున బాగుగ విచారించితిమి. భవితవ్యమునుగూర్చి యెంతయో
దూర మాలోచించితిమి మీ రెవ్వ రింక నంతదనుకఁ దెలియఁజాలరు.
మఱియు—నీరాజ్యము మాయనం తరికిచ్చి యుటకైన మాకథి

కార మున్నది. ఇందెవ్వరియాతంకమును గలుగరాదు. ఈవిషయ
మున మాకెవ్వరేని విరుద్ధులైనచో రాజద్రోహులుగ నెంచఁబడు
దురు.”

అటుపై ననేకులు కోలాహలముచేయ మొదలిడిరి. “ఇక్లె
స్నఁడుఁ గారా” దని యొకరు “మే మిక్కడ నుండఁజాల” మని
మఱియొకరు, “ఇక మనకు వినాశకాలము వచ్చె” నని వేఱొకరుఁ
బల్కుచుండిరి. వివిధము లగువచనములను బెద్దకలకలమును విని కం
చుకిరాయలు, అన్నఁడు వ్యాకులుఁడు నయ్యెను. తుట్టతుద కతఁడు
సభ ముగియ నానతి యొసంగి తాను సభ వీడి లేచిపోయెను. అతఁడు
లేచిపోయిన వెనుక సజ్జనరాయఁడు రాజుగారిసంకల్పము నెఱవేఱుట
సంభవము కాదనియు నెల్లరు నిశ్చింతులై యుండఁదగు ననియు సర
దారులకు నగరవాసులకు నాశ్వాసన మొసంగెను. అప్పు డతికష్టమున
జనులమనసులు కుదుటఁబడెను. ఎల్లరుఁ దమతమ యిండ్లకేగిరి. కం
చుకిరాయ లున్మత్తుఁ డయ్యెనని యూహాఁపు చాలమంది తలఁచిరి.

సూర్యభగవానుఁడు లోకము వీడి యేగెను. అల్లనల్లన నల్లని
రాత్రి వెలువడుచుండెను. ఆమె తనపతి యగుచంద్రదేవునిరాకఁ బ్రతీ
క్షించుచుండెను. విభునిరాకయందు జాగగుటఁ గాంచి యామె, యిం
చుక యుద్విగ్నతఁ గాంచెను ఆమె శ్యామవదనమునఁ జింతాచ్ఛాయ
కన్పడసాగెను. ఈరీతి రెండుగడియ లగుసరికిఁ దనకాంతుఁడు స్వర్గీ
యసుధారసమున స్నానమాడి తన్నుఁ గౌఁగిలింపఁ గరములు చాచి
కొని వచ్చుచుండుట యామెకుఁ గానవచ్చెను. ఆమెయు నతిత్వరిత
గతి నేగి నాథునియంకమునఁ జేరిసుఖముండెను.

ఆసమయమున రాణి సుఫలాదేవి విశ్వసనీయ యగునొకదా
సిని బ్రధానిసజ్జనరాయుని జీఁబంచెను. కొలఁదిసేపటికో వృద్ధుఁడగు

సజ్జనరాయ లేతెంచి సుఫలాదేవి కభివాద మొనరించి యిట్లు పలికెను. "సెలవిమ్ము. ఇంతరాత్రివేళ రాజ్యలక్ష్మి యీదాసు నేల రావించెను!"

సుఫ—ప్రధానీ! నేఁడు సభయందు జరిగినదంతయు మీరు చూచితిరి. దీనికిఁ బ్రతిక్రియకై యెట్టియుపాయ మాలోచించితిరో చెప్పుఁడు.

సజ్జ—శ్రీమతీ! మహారాజున కింముక మతి చలించిన ట్లున్నది. మహారా జనేకము లగుకృత్యములు సల్పుచుండెడివాఁడు. కాని నేఁటియాలోచనములఁ బోలునాలోచనములు మున్నెన్నఁడు వారి కుండుట వినలేదు. మనమింకను గొంతదిదినము లోపికపట్టి యొడరు చూచి మహారాజున కించుక నచ్చఁజెప్పుట బాగుగనుండునని నేఁదలఁచుచున్నాను.

సుఫ—ప్రధాని! అట్లు కార్యము సాగదు. గాంధారరాజ్యమును, రాజవంశమును, రక్షించుటకై మనమొక కపటమగు యేర్పాటు చేయవలసి యుండును. అందు సాయ మొనరించుటకే మిమ్మిపుడు పిలువనంపితిని.

సజ్జన—మంచిది. శ్రీమతి నాకేమి యాజ్ఞ వెట్టినను నిర్వహింప సంసిద్ధుఁడనై యున్నాను.

సుఫ—ప్రధానీ! మీరిప్పుడే విజయను గొని యోగాఖ్యా కేగుఁడు. వెలుపట మీయిరువురికొఱకు రెండశ్వములు నిలుపఁబడి యున్నవి. వాని నధిరోహించి మీరిరువురును వెంటనే యోగాఖ్యామార్గముం బట్టుఁడు.

సజ్జ—రాజకుమారిని గొనిపోయి యోగాఖ్యలో రాణిహీరాదేవియాశ్రమమున నుంచిరమ్మనియా శ్రీమతి యిట్లు ప్రయించుచున్నది!

కాని యీయుపాయమువలనను లాభము లేదు ఏల యన. హీరాదేవి—

సుఫ—ప్రధానీ! మొదట నామాట బూర్తిగఁ నాలింపుఁడు. మీరాబ విజయను గొని హీరాదేవికడ కేఁగుఁడు. ఆమె మిమ్మెఱుఁగును గదా! ఏగుటతోడనే మీరామెను రహస్యమున సందర్శించి ‹‹విజయను ఛత్రిసాలుని కిచ్చి వివాహము సేయుటయు, ధాంధేరరాజ్య మంతయు నతనికే యొసఁగుటయు, రాణిసుఫలాదేవి యభీష్టము. కావున నే మహారాజు నన్ను విజయతో మీకడ కంపిరి. విజయను ఛత్రిసాలునకుఁ బెండ్లి చేసినచో నాతఁడే ధాంధేరమున కుత్తరాధికారి యగుననియుఁ, గాన ననురూపులగు విజయావిమలదేవులకు వెంటనే వివాహము చేసినచో ధాంధేరరాజ్యమున కీయాపద తొలఁగి ఛత్రిసాలునకు రాజ్యము లభింపకుండు ననియు వారి యభీష్టముగఁ జెప్పిరి" అని యామెతో వచింపుఁడు. విజయావిమలదేవులవివాహ మొనర్చుటకు మీకు మహారాజుగారు సంపూర్ణాధికార మొసంగి రనియు నామెతోఁ జెప్పుఁడు. ఆసమయమునందామె శీఘ్రముగనే పెండ్లియేర్పాటులఁ గావించి విజయపరిణయము గావించును. సాధ్యమగునంత వఱకు మీరామెకు ఛత్రిసాలుఁడు వచ్చి వివాహమునకు విఘ్నముఁ గూర్చునేమో యనుభయముఁ గల్గించి వివాహము నతిత్వరితముగఁ జేయింపుఁడు. చాలు. ఇంతమాత్రముననే కార్యము నెఱవేఱును.

సజ్జనరాయనికి సుఫలాదేవిమాట యొక్కటియు బోధపడలేదు. అతఁడు వ్యాకులతతో నంతయు వినెను. సుఫలాదేవిమాటలు సమాప్తి నందినవెనుక గూడ జాలసేపతఁ డూరక యుండ సుఫలాదేవి మరల నిట్లనియె.—

‹‹ప్రధానీ! నా యుక్తి మీకు సమ్మతము కాలేదా! లేక మీరిం

తద్రాజ్యముయొక్కయు మీస్వామియొక్కయు క్షేమమునకై నంత యుసహ్యమాడ వెనుదీయుచున్నారు కాంబోలు. మీరు నేఁజెప్పినయీ కార్యము నొనరించినచో ధాంధేరరాజ్య మెన్నఁడు మ్లేచ్ఛులహస్తములఁ బడదని నమ్ముఁడు"

సజ్జ—శ్రీమతీ! మధురఫలప్రాప్తికై కంటకావృతములగువృక్షములఁ జేరవలసివచ్చును. ఆరోగ్యప్రాప్తికై విషతుల్యము లగునౌషధముల మ్రింగవలసివచ్చును. అట్లే మిగుల న్యాయయుక్తముఁ బవిత్రము, బుజాకలితము నగుపక్షమునకు విజయముఁ గూర్చుటకై యొకప్పు డసత్యము నన్యాయమును దోడు కావలసివచ్చును. ఇప్పుడు వచ్చినసందర్భమే నేను తమయాజ్ఞఁ బాలింప నెల్లవిధముల సంసిద్ధుఁడను. కాని యొక్కటిమాత్రము తమ రాలోచింపుఁడు. రాజకుమారి విమలదేవునికి వివాహిత యగుటయు నొప్పుకాదు. అట్లగుడ ధాంధేరమంతయు హీరాదేవికరతలమునఁ జిక్కును. అదియుఁ దక్కువ యనర్థము కాదు.

సుఖ—మీరీవిషయమునఁ జింత సేయవలదు. వాస్తవమున విజయ ఛత్రిసాలునికే వివాహిత యగును. నేను నారాజ్యము నెన్నఁడు హీరాదేవిచే జిక్కనీయను.

సజ్జనరాయనియాశ్చర్య మినుమడించెను. అతఁడు చకితుఁడై యిట్లడిగెను. "సరికాని యొకసారి విజయకు విమలదేవునితోఁ బెండిలి యొనర్చిదప మరల ఛత్రిసానిలుతో నెట్లు కాఁగలదు!"

సుఖ—ప్రధాని! ఇందొకగొప్పరహస్య మున్నది. మీకిదే చెప్పుచున్నాను. ఓర్ఛారాజగువిమలదేవుఁడు వాస్తవమున స్త్రీకాని పురుషుఁడు గాఁడు. కొడుకు లేకుండుటచేఁ దనరాజ్యము మహిబౌరాజులయధికారమున నెక్కడఁ బోవునో యను భయమున హీరాదేవి

తనకూఁతురగువిమలను విమలదేవకుమారునిగఁ జేసి పెంచినది. తన యాపన్నుగడ నెవ్వరెఱుఁగరని హీరాదేవి వెట్టినమ్మకము. కొలఁది కాలముననే యామె పెద్దయాడంబరముతో విమలదేవునకుఁ బట్టాభిషేకముఁ గావింపనున్నది. దీనికి ముందుగనే విజయావిమలదేవులవివాహము కావలయును. ఈ పెండ్లివలన విజయకన్యాత్వమునకు భంగము రాదు. ఇరువురికన్యకల పరస్పరవివాహము వాస్తవమునకు వివాహమే కాదు. ఛత్రసాలుఁడు బుందేలఖండమున స్వాతంత్ర్యము స్థాపించి రణమలహాఖానును బారద్రోలించిన పిదప విజయకు నాతనికి వివాహము కాఁగలదు. ఇఁక మీకంతయు జక్కఁగఁ దెలిసినదా?"

ప్రధానిసజ్జనరాయనికి బాగుగ సమాధానము కలిగెను. అతఁడు మిగుల సంతసించి విజయనుగొని యోరాఛకుఁ బయనమయ్యెను. మార్గమధ్యమున విజయవలన నతనికి విమలదేవుని స్త్రీత్వవృత్తాంతము సుఫలాదేవి కామెయే యెఱింగించెనని తెలిసెను.

కొంచెముసేపుండి సుఫలాదేవి యొకపత్రము నొకవిశ్వాసపాత్రుఁ డగుసేవకుని కిచ్చి దానిని ప్రాణనాథస్వామిని వెదకి యాతని కిమ్మని చెప్పెను. అతఁడును బత్రముఁగొని ప్రాణనాథప్రభునియన్వేషణమునకై బయలుదేఱెను.

ఇరువదిమూఁడవప్రకరణము.



శాపాదపి శరాదపి

అనంతవిశ్వమధ్యమున భగవంతుఁ డగుసహస్రకిరణుఁడు సుశో
భితుఁ డగుచుండఁగ, నగణ్యతారకామధ్యమునఁ దేజస్వియై కన్పట్టు
నిశాకరుఁడువోలె, ముప్పదిమూఁడుకోటుల దేవతాగణమున నోర్ఛాప్ర
జలకు నేకమాత్రపూజ్యుఁడై కానవచ్చుచతుర్భుజదేవుని భంగి, సం
ఖ్యమానగణమధ్యమునఁ బ్రాణనాథస్వామి యలౌకికతేజశ్శోభితుఁ
డై యుండెను. ఓర్ఛారాజసభాభవనమునఁ గూరుచుండి రణమలహా
ఖానుఁడు నేఁటిమూఁడవజామునఁ జతుర్భుజవిష్ణువిమూర్తి భగ్నమొన
రింపఁబడవలయు ననియు, రేపటికి దేవాలయము విధ్వస్తమొనరింపఁ
బడఁ దగుననియు సాధ్యమైనంత శీఘ్రముగ నాస్థానమున నొకయ
స్నత మగుమసీదు సిద్ధము చేయువలయుననియు నాజ్ఞాపించెను. దీనిని
వినఁగనే యోర్ఛాపురవాసు లత్యంతదుఃఖసంతాపములకు లోనై
కోపించి తుదకు దౌర్జన్యపరు లగుయవనాధికారులఁ దిట్టి శాపవర్షము
గురియించుచుండిరి. కాని వారికిఁ బ్రతీకారమార్గ మేదియుఁ గానవ
చ్చుటలేదు. ఓర్ఛానగరమునందలి చిన్నవియుఁ బెద్దవియు నగునఖిల
దేవాలయములు భగ్నము లయ్యెను. కాని చతుర్భుజదేవాలయము
నకు మాత్ర మట్టియవస్థ పట్టదని యెల్లరు విశ్వసించి యుండిరి. కాని
తుద కాయాలయముఁగూడఁ బడఁగొట్టఁబడునని యెఱిఁగినంత వారి
కసహ్యమగు సంతాపము జనించెను. వారి కాయదనునఁ గార్యాకా
ర్యజ్ఞానము లేకుండెను శ్రీరాణీదేవి తనపుత్త్రిఁ డగువిమలదేవిని వా

ప్రయత్నమున నుండెను. తనరాజ్యములో నెట్టియనర్థకార్యము జరుగుచున్నదో యనువిచారమే యాతనికి లేకుండెను. కాని మిగులఁ గష్టమునఁ బత్తనమందలి సుప్రతిష్ఠితులగువారు రాణీహీరాదేవి యొద్దకుఁ జని యొక్కైన రణదులహాఖానుని యాజ్ఞ నిర్వహింపఁబడకుండ చేయువలయు ననియుఁ జతుర్భుజదేవాలయము భగ్నముకాకుండఁ గాపాడఁబడుఁగాక యనియుఁ బ్రార్థించిరి. కాని హీరాదేవి “నేనిప్పుడు పెండిలిసందడి నున్నాను. అదియుఁగాక రణదులహాఖానుని యొక్కయు, నౌరంగజేబుచక్రవర్తి యొక్కయు నాజ్ఞకు విరుద్ధముగ నేప్రయత్నము నొనర్చుట సరికాదు. ఇప్పుడు రణదులహాఖాను నిచ్చవచ్చినట్లు కావింపనిండు. అతఁడు వెడలిపోయినపై మరల నూతనాలయములఁ గట్టుకొందము.” అని వారితోఁ జెప్పెను. ఇంతయే. ఇంతటి సంభాషణముతోనే వారికి సెలవు దొరకెను. ఇందుచే నోర్ఛానాగరికులనిరాశ పారము ముట్టెను. వారికి యోగ్యుఁడగుసహాయుఁడుగాని, మార్గదర్శకుఁడుగాని కన్పట్టుట లేదు. సూర్యోదయమప్పటినుండియే జనులు గుంపులుగుంపులుగఁ జతుర్భుజదేవుని యంతిమదర్శనాపేక్షులై యాలయముదెసకు సాగుచుండిరి. నగరమందంతట దుఃఖరోదనములు శోకధ్వనులు, సంతాపోద్వచనములు, నాత్మనిందావాక్యములు విన్పించుచుండెను. ఆనాఁడు ప్రిద లన్నను ముట్టలేదు. ఇంకఁ గొలఁదిసేపటిలోఁ బరమకృపాఘనుఁ డగు చతుర్భుజభగవానుని దర్శనము లేకపోవుఁగదా యనువిచారకరమగుభావన మెల్లరి కసహ్యవేదనఁ గల్పించుచుండెను. ఇంతలో నలువైపులనుండియుఁ బ్రాణనాథస్వామి వచ్చెనను సందడి యయ్యెను. ఓర్ఛానివాసు లెల్లరిమనములను నాశాతంతువులుత్పన్నము లయ్యెను. ఇప్పుడు స్వామి యేమిచేయుచున్నాఁడో చూతమని ప్రజలెల్లరు నాలయముఁ జేరిరి. కొలఁదిసేపటిలోఁ బ్రాణ

నాథప్రభునెదుట నగణ్యమగుప్రజాసమూహము నిండిపోయెను.

ప్రాణనాథస్వామి యొక యున్నతస్థానమున నిలువఁబడి యుపన్యాసమున మాటాడఁదొడఁగెను. ఆసమయమున నమృతవర్షము గురియుచున్నట్లుగ వినువారికిఁ దోఁచుచుండెను. ఇంతటిగొప్పసమావేశ ముండినను బ్రజలెల్లరుఁ దదేకచిత్తులై ప్రాణనాథప్రభుశియుపదేశామృతముఁ గ్రోలుచుండిరి. స్వామి యిట్లు చెప్పఁదొడఁగెను.

"సోదరులారా! బుందేలఖండమందలి సర్వవ్యాప్తమగు నేఁటి యీస్వాతంత్ర్యేచ్ఛ నామనమున కమితానందదాయకముగ నున్నది. స్వరాజ్యఫలముల నెల్ల రెఱిఁగినను నవిస్వరాజ్యవృక్షమునకే యుండు ననుమాట నెఱిఁగినవారుమాత్రము కొలఁదిగనే యున్నారు. కావుననే యనేకులు స్వవాంఛితఫలముల కాధారభూత మగు నావృక్షమునే యజ్ఞానవశులై నఱికివేయ సంసిద్ధు లగుచున్నారు. కాని నేఁటియీ స్వాతంత్ర్యేచ్ఛ యద్భుతముగ నున్నది. మీమనసుల నావరించియున్న యావేశము నడఁచికొని, శాంతముగఁ గర్తవ్యాకర్తవ్యముల బాగుగ నాలోచించుకొని యుక్తమగురీతిఁ బ్రవర్తించెదరుగాక యని నాప్రార్థనము. దేశము యవనులవశమైననాఁటినుండియు మన మనేకబాధల పా లగుచున్నామనుమాట యథార్థమే యగును. కాని మనబాధలఁ దొలఁగించుకొనవలయు నన్న ముందుగ మనయంతఃకలహముల నడఁచుకొనవలయు ననుమాట మీరు మఱవరాదు. ఇంతకాలమునుండియు వ్యక్తిసంబంధము లగువిరోధములను, స్వార్థపరత్వమును స్వాతంత్ర్యమార్గమున నడ్డముగఁ బెట్టి మనము స్వదేశము నధోగతిపా లొనరించివైచితిమి. తన్మూలమునఁ గలిగినఫలముల నిప్పు డనుభవించుచున్నాము. ఏవిధమునఁ బ్రజ లభివృద్ధిఁ గాంచవలయు నన్నను బ్రభుత్వము స్వదేశీయమే యైయుండవలయును. పరదేశీయులప్రభుత్వమున

నేదేశము నభివృద్ధిఁ గాంచఁజాలదు. తనచేఁ జిక్కినప్రదేశమును సర్వ విధముల మర్చల మొనరించి తద్దౌర్బల్యసాధనమున సాధ్యమైనంత యధికముగ స్వార్థసిద్ధిఁ బడయఁజూచుటయే వైదేశికప్రభుత్వస్వభావము. కావున రాజకీయస్వాతంత్ర్యమే దేశదౌర్బల్యవినాశనకర మగు దివ్యౌషధము. అంతఃకలహము లడఁగవలయును. ఐకమత్యము ప్రబలవలయును. జనులయాత్మ లన్నియు నొక్కమాఱుగ స్వాతంత్ర్యదాహమహాజ్వాలలచేఁ బ్రదీప్తములు కావలయును. ఆమహాజ్వాలాగర్భమునఁ బరప్రభుత్వము కరఁగిపోవలయును. కావున నీరహస్యముల బాగుగ నెఱింగి స్వదేశధర్మరక్షణమునకై యాత్మగౌరవరక్షణమునకై మీయంతఃకలహముల నెల్ల నడఁచికొని బుందేలఖండస్వాతంత్ర్యమే బుందేలప్రజాకల్యాణమే మీమనసుల నధిష్ఠింపఁజేసి చతుర్భుజదేవజయజయధ్వాన మొనర్చుచు నేకీభావబద్ధులై భావికాలమున జరుగఁబోవుస్వాతంత్ర్యయుద్ధమునకై సంసిద్ధులు గండు. పితృకితనము వీడుఁడు. ధైర్యముఁ బూనుఁడు. భూమ్యాకాశముల నిండుచతుర్భుజజయజయధ్వానములచేతనే వింధ్యవాసినీజయజయకారములచేతనే స్వదేశస్వాతంత్ర్యరక్షణమునకై మానసర్వస్వము నర్పించి యావశ్యకమైన బ్రాణములనైన నర్పించుటకు వెనుదీయ మని యేకకంఠ్యమున శత్రువుల కెఱిఁగింపుఁడు—

నేఁడు చతుర్భుజభగవన్మందిరము యవనులచే విధ్వస్త మొనరింపఁబడను న్నదని నేను వినినపుడు నాకుఁ గలిగినదుఃఖమునకు మేర లేదు యవనుల కీవిషయమున నొకమాట నెఱింగింపఁగోరుచున్నాను. మీరు స్వధర్మప్రచారమునకై యిట్టిదౌర్జన్య మేల కావింపవలయును. ఈరీతి నన్యమతస్థులధర్మమునకు భంగ మొనరింపకుండ, నన్యమతస్థులప్రాణము లపహరింపకుండ శాంతిమార్గముల స్వధర్మప్ర

భారము గాఁజాలదా! నోరుగలవానిదే రాజ్యమై, బలముగలవానికే నిరంకుశప్రపంచశాసనాధికార మైనచో నీలోకమందలియేజాతిప్రజలు సుఖముగ జీవింపఁగలరు! క్షణక్షణవిపర్యాసములకు లోనగునీప్రపంచమున గుండెపైఁ జేయి వైచికొని "నాయధికారనైరంతర్యములు స్థిరములే యగు" నని యెవ్వఁడు చెప్పఁగలఁడు! అట్టిచోనితరులు గూడ మనయట్టిమానవులే యనియు, మనమే వారియవస్థలయం దుండిన నట్టిబాధలకే లోనై యుండెడివార మనియు మీరేల తలఁపరు! హిందువునకుఁ దలపన్నా! మతాంతరుఁడు మీపరిపాలనమున జీవించుటకు, గాలిపీల్చుటకుఁ గూడ నర్హుఁడు కాఁడా? మాకే రాజ్యశాసనాధికార ముండి మేమేమీపై నట్టిపన్ను విధించిన మీరు సహింపఁగలరా! భారతదేశముననే నివసించుచు, భారతదేశమునఁ బండు పంటలనే యనుభవించుచు, భారతదేశనదీనీరములనే త్రాగుచు, భారతదేశసుఖదుఃఖములనెల్ల సమానభాగస్వాములమై యనుభవించుచుండు మనము, పరస్పరధర్మవినాశనము లేకుండ పరస్పరవిరోధముల మాని, "మనమెల్లరము భారతమాతృపుత్రులమే" యనుభావమున మైత్రితో నేల వసింపరాదు! అది యసాధ్య మెన్నటికిఁ గాదని యోచింగి మీరు యుక్తరీతిఁ బ్రవర్తింతురుగాక!—

ఇఁకఁ బ్రభుత్వమున నొక్కమాట. ఈజీవితస్వాతంత్ర్యనిరోధము, ఈపరధర్మాసహనము, మతముపేర జరుగునీఘోరదురాచరణము, నీయులంఘిరుప్రభుత్వముననే తలయెత్తినవి. కాని, యక్బరు, షాజహాన్ మున్నగు వెనుకటియవనసార్వభౌములకాలమున నుండలేదని మీ రెఱుంగుదురుగాక. సామాన్యప్రజ లొకవేళ మతావేశాంధులై యన్యులపై దురాచరణములకొడిగట్టినను, దేశరక్షణభారము నంతను వహించుచు నెల్లరియొద్దఁ బన్నుఁ గొనుచునుండెడిప్రభుత్వమే యీ

రీతిఁ బక్షపాతము వహించి తనధర్మము వీడి యిట్టియన్యాయము రాచరికములతోఁ గడంగుట మిగుల హేయము. ఇట్టిఘోరదురాచరణముచే యిటుపైఁ గూడఁ సాగుచుండిన నీప్రభుత్వ మచిరకాలముననే యంతరించుట తప్పదనియు, నివి యన్నియు వినాశనలక్షణములే యనియుఁ బ్రభుత్వమువారు బాగుగ నెఱుంగుదురుగాక."

అంతఁ జాలమంది సావేశముగ నిట్లనిరి. "స్వాతంత్ర్యయుద్ధము నేఁడే యారంభింపనిండు. చతుర్భుజపరమాత్మాలయరక్షణమె తన్మంగళకార్యారంభము కానిండు. తుదకు దీనిపరిణామముఁ గూడ సుఖదాయకముగనే యుండును. మనము తప్పక విజయము నందెదము"

ప్రాణ—(గంభీరముగ) నేఁడే యుద్ధ మారంభింపవలయునని నేనాజ్ఞ యొసంగను. మీకు నాయకుడగుఛత్రసాలుఁడు దక్షిణప్రాంతమునుండి మరలివచ్చువఱకు వేచి యుండఁదగుననియే నేఁజెప్పెదను."

కాని, యీమాట లావేశపూరితు లగునోర్ఛావాసులకు రుచింపలేదు. చాలమందియవనసైన్యప్రతిఘటనమునకై సంసిద్ధులు కాఁజొచ్చిరి. అప్పుడుమరల స్వామి యిట్లనెను.

"నిలువుఁడు! నిలువుఁడు! నిరాయుధు లగుమీరు నిరర్థకముగఁ బ్రాణములర్పింప సంసిద్ధులు కాకుఁడు. మీయీయవిచారంపుముప్పరిణామము కేవలమీయోర్ఛానగరమునకే కాక బుందేలఖండమున కంతటికి ననుభూత మగునని ముందుగ నెఱుఁగుడు. అటుపై ముందునకు సాగుఁడు."

ఇంతలోఁ జాలమంది యవనసైనికులు ప్రజలు తమ్ముఁ బ్రతిఘటించినఁదమ యిచ్చవచ్చినట్లు పురమంతయుఁ గొల్లఁగొట్ట నవకా

శమములభించుఁ గదా యని యెంచి యట వచ్చి సగర్వముగ సంచరిం
చుచుండిరి. ఎచ్చోటదా మెన్నఁడు స్నానపూజాది పవిత్రము కాలంత
నడుగిడరో యట్టిస్థానములు మదోన్మత్తులగుయవనులపాదతలాఘా
తములపాలగుటఁ గాంచి బుందేలులనేత్రములు క్రోధారుణితము
లయ్యెను. వారియావేశ మినుమడింపఁజొచ్చెను. ఇదంతయుఁ జూచి
ప్రాణనాథస్వామి యిట్లనెను.

"సోదరులారా! మీరీసమయమున శాంతి వహించి యుద్రే
కము మానియుండుదురుగాక. ఎట్టికార్యమునకుఁ గడంగకుందురుగాక.
ఇది నా ప్రార్థన. మీకు నాపై గౌరవ మున్న, భగవంతుఁడే సకలచ
రాచరప్రపంచసంరక్షకుం డనియు, ధర్మరక్షణపరుఁ డనియు, మీకు
సంపూర్ణమగు విశ్వాస మున్న, మీరు నామాటఁ బాటింపుఁడు.
శాంతి వహింపుఁడు. అట్లైనఁ జతుర్భుజదేవమందిర మసంఖ్యాకులగు
యవనులు వచ్చినను విధ్వస్తము కాఁజాలదు. భవిష్యత్కాలమున
రాఁబోవుస్వాతంత్ర్యయుద్ధమున మీ యుద్రేకముఁ, బరాక్రమముఁ
జూపుటకుఁ జాలినంతయవకాశ మున్నది. ప్రాణము లర్పింపదగునావ
శ్యకత యున్నది. దాని కిది తగుసమయము కాదు."

ఈమాటలను వినఁగనే యెల్లరు నెట్లో నిర్బంధమునఁ దమయు
ద్రేకమునణఁచుకొని నిశ్శబ్దముగఁ గూరుచుండి యుండిరి.

ఇంతలో నున్మత్తుఁ డగు నొకయవనసైనికుఁడు ముందునకు వచ్చి
మిగులమోటుదనమునఁ బ్రాణనాథస్వామితో నిట్లనియె. "ఓరీ! నీవె
వఁడవు! ఇచ్చటనింతటిసమూహము నేల కూర్చి యుంచితివి? నీవు
మహాద్రోహివిగఁ గన్పట్టుచున్నావు. ప్రజలను బాదుషావారికి విరుద్ధ
ముగఁ బురికొల్పుచున్నావు! కలది కలయట్లు నుడువుము. నీవెవఁ
డవు! ఇప్పుడు వీరితో నేమి చెప్పుచుంటివి!"

ప్రాణనాథస్వామి యొక్కమాటయైన నాడలేదు. శాంతగంభీరుఁడై నిలువఁబడి యుండెను. ప్రాణనాథుని యాశాంతిగాంభీర్యములఁ గాంచి యాయవనసైనికుఁడు మనసున మిగుల నసహ్యించుకొని కత్తి దూసి, "ఓరీదౌర్భాగ్యుఁడా! నేను నిన్ను ప్రశ్నించుచుండ నీవు మాటాడక గర్వముఁజూపుచున్నావా! అఁగుము. నేను నీయాగర్వమునకు, దౌష్ట్యమునకు, విద్రోహమునకు ఫల మనుభవింపఁజేసెద" ననుచు నాతనిఁజంప ముందునకు వచ్చెను.

అంతట గంభీరుఁడై ప్రాణనాథస్వామి యిట్లనియె.

"బుందేలఖండము స్వతంత్రమగువఱకు నేను మరణింపఁజాలను. నీవు నన్ను సమీపింపకుము. అచటనే దూరమున నిలువఁబడుము. నీయట్టి శాత్రవబోతుల నేముట్టను. (కసరుచు) నీవు దూరముననే యుండుము."

ప్రాణనాథస్వామిమాటల నేమిమాయ యుండెనో కాని యాయవనుఁడు నిజముగ రెండడుగులు వెనుకకు వైచెను. వాఁడు వెనుకకుఁ బోవుటఁ గాంచి యోర్ఛానివాసులు ప్రచండప్రాణనాథజయజయధ్వానములఁ గావించిరి. అంత రణదుల్లాఖానుఁడైన యాయవనుఁడు గాంచెను కోపముతో తనప్రక్కనే నిలువఁబడియున్న మఱియొకనితో నిట్లనియె.

"ఓయీ! కాసిం! చూచితివా. ఈద్రోహిని దండింప ఫిదాయీఖానుఁడు తనసైన్యము వెంటఁగొనివచ్చుచుండనోపు. నీవీక్షణమ పోయి యాతని వెంటఁగొని శీఘ్రముగ రమ్ము. విద్రోహియగు సన్న్యాసిప్రాణనాథుఁడు పట్టువడినాఁడని నీవతనితోఁ జెప్పుము. శీఘ్రముగఁ బొమ్ము. ఓసన్న్యాసీ! నీవీక్షణమ వీరి నందఱి నిటనుండి తొలఁగింపుము. లేకున్న నీయెదుటనే వీరినందఱి నంతమొందించెద"

ఓర్ఛానగరవాసులు ప్రాణనాథస్వామికైన యీపరిభవము సహింపఁజాలకపోయిరి. వారు రణమలహాఖానుని ముక్కలుముక్కలుగ నఱకివేయుటకై వానిపై దుముకనుండ స్వామి మిగులఁ గష్టమున వారిని సంజ్ఞచే వారించెను. కాని స్వయముగ వానిమాటకుఁ బ్రత్యుత్తర మొసంగలేదు.

కొలఁదిసేపటిలో నాయుధహస్తు లగుపెక్కండ్రు సైనికుల వెంటనిడికొని ఫిదాయీఖానుఁ డటఁ జేరెను. వానిని జూడఁగనే రణమలహాఖానుఁడు మరల మహాక్రోధమునఁ బ్రాణనాథస్వామితో నిట్లనియె.

“ఓసన్న్యాసీ! నీవు బుందేలఖండమం దంతట విద్రోహము వ్యాపింపఁ జేయుచున్నా వనియుఁ, బ్రజలను బాదుషావారికి విరుద్ధముగఁ బురికొల్పుచున్నా వనియు నేను విని యున్నాను. కావున నీజీవనము నంత మొందింపవలయునని నేఁగోరుచున్నాను.

ప్రాణ—(మిగుల శాంతముతో) కాని బుందేలఖండమునుండి యవనాధికారము నెగురఁగొట్టువఱకు నేను మరణింపఁజాల నని మొకటనే నీతో నుడివియుంటిని.

రణ—నాయిచ్ఛకు విరుద్ధముగ జీవించియుండ నీ వెట్లు సాహసింపఁగలవు? ఫిదాయీఖాఁ! వెంటనే యీయయోగ్యునికంఠము నెగురఁగొట్టుము.

కాని తేజస్వంత మగుప్రాణనాథునిమొగముఁ జూచిన ఫిదాయీఖానున కాతనిపైఁ జేయి సాగింప సాహసము లేకుండెను. అతఁడు తనసేనాని నొకనిఁజూచి యిట్లనియె.

“హైదర్‌ఖాన్! ఒక్కవ్రేటున నీజోగిశిరమును శరీరమునుండి వేఱుసేయుము.

రణదుల్లాఖాను తనకప్పగించినకార్యము ఫిదాయీఖానుఁడు హైదరున కప్పగించుటఁ గాంచి ప్రాణనాథస్వామి మందహాస మొనరించెను.

మందహాసమున గభీరుఁడై యున్న ప్రాణనాథునిఁ జూచి హైదరు తనసహచరుఁ డగునొకనితో నిట్లనియె.

"మహమ్మద్ ఖాన్! తల వ్రేలవైచి చూచుచున్నా వేమి! ఖానుగారియాజ్ఞ నెఱవేర్చి యీ కాఫరుకంఠమును మొక్కజొన్నపొత్తువలె నఱుకఁగొట్టుము."

పాప మామహమ్మదుఖాను మిగుల వ్యాకులపడెను. వాఁ డెవరితోఁ జెప్పనేరఁడు! కావున గతిమాలినవాఁడు హైదరుఖానునితో నిట్లనియెను.— "బాగున్నది! మీరుండఁగనే నేనొక్కవిద్రోహిశిరము నఱుకఁగొట్టుదునా! నేనన్నఁడు నట్టియవిధేయత నొనర్పఁజాలను. మీరించుకయైన సంశయింపక నేలపైఁ దలక్రిందుగఁ బడునట్లు ఈనిర్భాగ్యునికంఠముపై నొక్కవ్రేటు వేయుఁడు."

హైదరుఖాను మఱేమియుఁ జెప్పఁజాలక ఫిదాయీఖానునిఁ జూచి యిట్లనియె.— "మహాశయా! ఇట్టిగొప్పగొప్పవిద్రోహులఁ జంపుట తమవంటినాయకులకు శూరులకుఁ దగినకార్యము. పాప మీసామాన్యసైనికు లిట్టిసాహసకార్యము నొనరింప నెట్లు చాలుదురు."

అంత ఫిదాయీఖానుఁడు మాటాడక రణదుల్లాఖానునిఁ జూడసాగెను. ప్రాణనాథునిపైఁ జేయియెత్తుట సామాన్యకార్యము కాదని యిప్పుడు రణదుల్లాఖానునికిఁ దెలియవచ్చెను. తన్మూలమున నతఁడు మనసున నెంతయసహ్యించుకొన్నను నేరితోడ నేమియుఁ జెప్పఁజాలఁడయ్యె. ఎవనిపైఁ జేయియెత్త నేనే సాహసింపఁజాలకుంటి నట్టివానిని సామాన్యసేనానులు, సైనికులు నెట్లు చంపగల్గుదు రని యతఁ డెం

చేను. చంపతరాయలచెఱనుండి విడివడిననాఁటినుండియు నతఁడు నిర
పరాధులగు హిందువులకంఠముల ఖండించుటయే తనకర్తవ్యమని
నిశ్చయించుకొనియుండెను. ఏకమాత్రకృపాణధారచేతనే యతఁ డిం
తదనుక ననేకహిందూమస్తకముల ఖండించి యుండెను. మఱియు
నాతఁ డాకార్యమును బాగుగ నభ్యసించి యుండెను. కాని ప్రాణ
నాథునిపైఁ గత్తినెత్త నాతనికి ధైర్యము చాలకుండెను. తన్మూలమున
మనసున నతఁడు మిగుల లజ్జితుఁ డయ్యెను. మిగులఁ గష్టమున సా
హసించి యధరము బాగుగ దంతములచే బాగుగ నణఁచిపట్టి స్వరూ
పము నుగ్రముగ నొనరించి శరీరమునందలి బలమంతయు నేకత్రిత
ముఁ గావించి ముందునకు సాగి స్వామిపై ఖడ్గమెత్తఁ జేతులెత్తెను.
కాని ప్రాణనాథస్వామి ప్రతిఘటనప్రయత్న మేమియు నొనర్పక
శాంతుఁడై పర్వతముభాతి నిశ్చలుఁడై నిలువఁబడి యుండెను. అ
తఁడు చేతినెత్తి స్వామిపై వేయఁబోవునంత లోఁ వేగముగ సుందరి
యనునొకబాలిక యచటి కేతెంచి రణదుల్లాఖానునిహస్తముఁ బట్టు
కొని యిట్లనెను.

“రణదుల్లాఖాన్! నీవెట్టియన్యాయ మొనరించుచున్నావు!
ఈమానవుఁ డెవరో నీవెఱుఁగుదువా! జాగ్రత్త. ఇఁకముం దెన్నఁడు
నిట్టికార్యముఁ జేయకుము.”—మిగులఁ గ్రోధమున ఖానుఁ డామెకర
ము విదళించి యిట్లనెను.

“ఓసీ! మూర్ఖురాలా! నీవెవ్వతెవు! నీదురదృష్టము నిన్నిట
కీడ్చుకొనివచ్చినట్లున్నది. నడువుము. దూరముగఁ దొలఁగుము. లేకున్న
నీఖడ్గము ముందుగ నీరక్తముతోడనే తనదాహముఁ దీర్చుకొనఁగలదు”

ఆబాలిక సహాసముగ నిట్లు వచియించెను.

“రణదుల్లాఖాన్! కొంచెము తెలివిఁదెచ్చుకొమ్ము. కన్నులఁ

దెఱచి నేనెవ్వతెనో ముందు బాగుగఁ జూచు మటుపై నిట్టినిర్ధకవచే నము లాడవచ్చును. '

స్వామిసంరక్షణమునకై దేవత యెద్దియో స్వయముగ వచ్చి యుండవచ్చునని ప్రజలెల్లరుఁ దలఁచుచుండిరి. తనకై యింతటికష్ట మంది యచటి కేతెంచిన యాబాలిక యెవతెయో, యెఱుంగ స్వామి యు నుత్కంఠఁ గొనియుండెను. ఎల్లరు సాశ్చర్యముగ నాసుకుమారిం జూచుచుండిరి,

రణదులహాఖానుఁ డామెం జూచి యిట్లు చెప్పెను. "ఈగాలి కకుఁ బిచ్చియెత్తిన ట్లున్నది. లేకున్నఁ బ్రాణములు బరువయ్యెనో! నీకు నీప్రాణములపై మక్కువయున్న నాయెదుటినుండి తొలఁగిపొమ్ము. నిన్ను మరల నేనాజ్ఞాపించుచున్నాను. లేకున్న నొక్కదెబ్బతోనే నిన్నంతమొందించివైచెదను."

బాలిక కధికతరముగు నావేశము గలిగెను. ఆమె తీవ్రముగ నిట్లనియె. "ఓయయోగ్యుఁడా! తెలివి దెచ్చుకొని కన్నులఁ దెఱచి నేనెవ్వతెనో చూడుము. రాజకుమారి యగుబదరున్నీసా యీక్షణ ముననే ససైన్యముగ నిటనుండి వెడలిపోవ నీకాజ్ఞ నొసంగుచున్నది."

రాజపుత్రి యగుబదరున్నీసానామము వినఁగనే రణదులహాఖా నునికిఁ గొఱతవేసిన ట్లయ్యెను. కోసిన రక్తము కానరాదు. వానిమొ గము వెల్లనయ్యెను గజగజ వణఁకుచు నాతఁ డంజలి ఘటించి రాజ పుత్రియెదుట నిలువఁబడియెను— భయకారణమున వానిముఖము నుండి యొకమాటయైన వెలువడలేదు. రాజపుత్రి వానిఁ గాం[illegible] దన్ని యిట్లనియె:—

"ముందుగ నీమహానీయుల మన్నింప వేడుకొనుము. వారు నిన్ను క్షమించిన నేను క్షమింతును."

రణదులహాఖానుఁడు రాజపుత్రియాజ్ఞను యథాయోగ్యముగఁ బాలించెను. స్వామియు మిగులసంతసమున క్షమించివైచెను. అతఁడు తనసైనికులతోఁగూడ నటనుండి వెడలునప్పుడు ఐదఖన్నీసా యతనితో నిట్లనియె:—

"చూడుము! నీవు ఢిల్లీసార్వభౌమునిప్రజవు. సార్వభౌముని కపఖ్యాతిఁ దెచ్చుకార్యము దేనినిఁజేయఁగూడదు. సామ్రాజ్యోన్నతస్థితి యంతయుఁ బ్రజలపై—నందు విశేషముగ హిందూప్రజలపై నున్నది. మరియు హిందువులు మొదటినుండియు న్యాయబుద్ధులు, విశ్వాసపాత్రులు నై యున్నారు. వీరిపై నెన్నఁడు నెచ్చట దౌర్జన్యము నెఱపరాదు. వీరియెడ దయాపూర్వకము, నుత్తమము నగుప్రవర్తన నెఱపిన నీటికిబదులుగఁ దమరక్తమునైనఁ బ్రవహింపఁజేయ సంసిద్ధులగుదురు. వీరిని బాధించుట వీరిమతవిషయములఁ గల్పించుకొనుట మిగుల ... యుక్తము. వీరియెడ సత్ప్రవర్తనముఁజూపిన వీరు మీకె న్నఁడుఁ గష్టములఁ గల్పింపరు. ఎల్లవేళల మీకు సాయపడిరాజ్యమున శాంతిస్థాపన మొనరింతురు. వీరు క్రోధించిరేని భారతదేశమున యవనసామ్రాజ్యవినాశనమే యని యెఱుఁగుఁడు. అన్యాయాచారుల భగవంతుఁ డసహ్యించుకొను ననియు జ్ఞప్తియం దుంచుకొనుఁడు. అన్యాయదౌర్జన్యములకు భగవంతుఁ డెన్నటికి సమ్మతింపఁడు. నీయాదురాచరణములమూలమున బాదుషావారికిఁ గను నపఖ్యాతి కలుగుచున్నది. జాగ్రత్త. ఇంక ముందెన్నఁడు నిన్ని పాపరములరెంటఁ బాపాత్ముఁడఁజేసివైచుకార్యము దేనిని నొనరింపకుము. పొమ్ము. నీకాశ్యమున నుండుము."

రణదులహాఖానుఁడు సైనికుల వెంట నిడికొని నిశ్శబ్దముగ నట నుండి వెడలిపోయెను. పోవుతరి నతఁడు రాజపుత్రికిని బాణనాథస్వా

మికిని వినయపూర్వకనమస్కారము లొనర్చెను. నగరవాస లెల్లరు ననూహ్యమగునీరీతినిజచతుర్భుజ లయము, బ్రాణనాథుఁడు రక్షింపఁబడుటఁ గాంచి భగవానునికి బదరుస్సిసారుఁ గృతజ్ఞత నొసంగుచు స్వామియాజ్ఞఁ గొనితమతమయిండ్లకు వెడలిపోయిరి. అటుపై నీనాఁడు మరియేవిశేషసంఘటనము జరుగలేదు.

వివాహప్రయత్నముల నిమగ్నయైయున్నహీరాదేవికిఁ జతుర్భుజాలయ మింకను గూల్పఁబడలేదని యొకింగిసంత నచ్చెరువు జనించెను. ఇంతలోనే రణదులహాఖానువివాహనము మరలివచ్చిన దని యామెయెఱిఁగెను ఆమె యబ్బురము మఱింత యధిక మయ్యెను. ఔరంగజేబుచక్రవర్తి కొమరితె స్వయముగఁ దనపత్త్రమున కేతెంచి చతుర్భుజదేవాలయము విధ్వస్తము గాకుండఁ గాచినదని యామెకుఁ దెలిసినప్పుడు తనయౌదాసీన్యమునకై యామె యత్యంతలజ్జిత యయ్యెను. అట్లయ్యు నామె ఛత్రసాలుని విధ్వంస మొనరించి యటుపై ముసల్మానులదురాచరణమును బ్రతిఘటింపఁబూనెద నని తలఁచి సంతృప్త యయ్యెను. ఇంతకన్న నధికముగ విచారించుట యనావశ్యక మని యెంచి యామె మరలఁ దనకుమారునివివాహోత్సవప్రయత్నముల నిమగ్న యయ్యెను.

. . ..

వింధ్యవాసినిధ్యానతాత్పర్యమున మునిఁగియుండుటచేఁ బ్రాణనాథస్వామికి నద్ధరాత్రి మెప్పుడు గడచినదియుఁగూడఁ దెలియదయ్యె. ధ్యానము వీడినపమ్మట సూర్యభగవానునికరినశౌసన మంతమొందిరడనిశుచిచ్లి యేఋబడి చాలకాలమునుండియే యారబ్ధమైయుండుటఁ దంయుకుటగాం చెను. ప్రాతఃకాలమునఁ దనయెదుట నుండినవారెల్లరుఁ దొలఁగిపోవుటయుఁ, జతుర్భుజదేవాలయమును యథావిధ

మున నుండుటయు వింధ్యవాసినియే ప్రత్యక్షముగ సాంజలియై తన యె
దుట నిలువఁబడి యుండుటయుఁ గాంచి యాతఁడు మిగుల నచ్చెరు
వందెను. చిత్రకూటనివాసిని యగువింధ్యవాసిని మనోజ్ఞమూర్తి తం
మందిరమును దివ్యాయుధమునువీడి యట కేఁగవచ్చెనో, యున్నతాస
నమునఁ గూరుచుండి భక్తులసేవల నందెడిదేవి సాంజలియై యంతటి
నమ్రభావమునఁ దనయెదుట నేల నిలువఁబడియుండెనో, ప్రథమ
మున నాతఁ డెఱుంగఁడయ్యె. అతఁడు సవినయముగ "జగజ్జనని !
వింధ్యవాసినీ ! ఈసేవకునికి నీయాజ్ఞ యేమి ?" యని యానమూ-
నముగనుండెను. ఇంతలోఁ గొంతసావధానతతోఁ జూచితన యెదుట
రాజపుత్రి యగుబదరున్నీసా నిలువఁబడి యుండుటఁ గాంచెను.
ధ్యానస్థుఁ డగుటకు వెనుకటిచిత్రము లన్నియు నాతనిమనశ్చక్షువునె
దుటఁ బ్రత్యక్షము లయ్యెను అప్పు డాతఁ డాబాలిక యున్నతోదా
రాశయములఁ బ్రశంసించుచు నిట్లు నుడివెను.

"బొగ్గుగనిలో వజ్రము పుట్టినట్లు, కంటకావృత మగువర
న్యామునమనోహరమగు గులాబిపువ్వు పుట్టినరీతి, వివిధభీకరజంతును
యమగువనధినుండి యుత్తమతేజస్వంత మగువజ్ర మ్ముద్భవించుచు
న్నదో యట్లే యసురవంశమున దేవివగునీ వుద్భవించితివి నీయసామా
న్యగుణములు నిశ్చయముగ దేవిగుణములతోఁ బోలినవి. నేను నిన్ని
ప్పుడు దేవతవని యెంచియే సంబోధించితిని [illegible] దైత్యగురుఁ డగు
భార్గవునకుఁగూడ నీయట్టిదే [illegible] దునుద్వితీయకన్యా
రత్నముండెను. శ్రీరామచంద్రుని యర్ధాంగి యగుసీతాదేవియు లంకా
ధీశుఁ డగురావణునికొమరితయే యని చెప్పుదురు. మంచిది. నీవి
క్కెంతసేపటినుండి నిలిచియుంటివో చెప్పుము

బద—స్వామి ధ్యానస్థులై నప్పటినుండియు—

ప్రాణ—ఇట్టికోమలకుసుమమును నేను నాలుగుజాములవఱకు నిలిపి యుంచితినా! సుకుమారి? నీకోమలచరణములు బాధపడుచుండవో పు. కూర్చుండి నీయాకస్మికపశ్చరణమునకుఁ గారణమేమో నా కెఱింగింపుము.

స్వామియానతి నంది బలదుర్న్నిసా నేలపైఁ గూరుచుండి బహువినయమున నిట్లనియె:—“ప్రభూ! మీరు జ్ఞానులు. సర్వజ్ఞులు. వర్తమానకాల మనుగురుయవనికాంతర్గుప్తమగు భవిష్యత్కాలము మీదివ్యదృష్టిమూలమున మీకువిస్పష్టమై కానబడుచుండును. శీఘ్రకములుఁ, బవిత్రములు నగుమీవాక్యములమూలమున బుందేలఖండస్వాతంత్ర్య మెప్పుడు లభియించునో యనిమాత్రము, నేవినఁగోరుచున్నాను.”

ప్రాణ—నేను దివ్యదృష్టి గలవాఁడను గాను. రహస్యజ్ఞానినను నభిమానముగూడ నాకు లేదు. అయినను బుందేలులకూఁసిక వస్థ సావధానముగఁ బరికించినవాఁడ నగుటచే బుందేలఖండస్వాతంత్ర్యము మిగులదూరమున లేదని నేను చెప్పుచున్నాను. కాని ఢిల్లీ సార్వభౌమునికో మరితే కింతటిబుందేలఖండస్వాతంత్ర్య మింత యేల! తత్కాలము నెఱుఁగుటకే యూమె నాల్గుజాములవఱకు నిలువఁబడి యుండ నేమి యావశ్యకత యుండెడి?

బల—నాయైహికజీవనంపు సుఖమయత్వము గాని, దుఃఖమయత్వము గాని సంపూర్ణముగ బుందేలఖండస్వాతంత్ర్యనిర్భరమై యున్నది! స్వామీ! స్వతంత్రబుందేలఖండము నేనెన్నఁటికిఁ గాంచఁగల్గుదును?

ప్రాణ—బహుశీఘ్రకాలమున—మాసచతుష్టయముననే! బుందేలఖండమునుండి యవనసర్వ మంతర్హితమై యిచ్చటిపరిజలు

స్వతంత్రు లగుదురు. ఢిల్లీశ్వరునిశక్తి యత్యధిక మగుట బుందేలుల స్వాతంత్ర్యవినాశనప్రయత్న మొక్కటియు మిగుల్పఁబడదు. అట్లయ్యు బుందేలుల కొక్కవరి స్వాతంత్ర్యము లభించిన వారు తద్రుచి నెఱింగిన నన్యులెవ్వరు దాని నపహరింపఁజాలరు. వారిని నేనుస్వాతంత్ర్యప్రయత్నమునకై సంసిద్ధుల నొనర్చితిని. గొప్పవారగునాయకులను, రాజకుమారులను ఛత్రిసాలునిపక్షమునఁ జేర్చ సాగరదేశపుయువరాజగు దలపతిరాయలు దేశమం దంతటఁ దిరుగుచున్నాఁడు. చంపతరాయలు స్వర్గవాసి యగుటచేఁ దత్పూర్వ మాతనియెడను, దశాశయములయెడను, దమకుఁగలద్వేషభావమునుబ్రజలు వీడినారు. ఈ కారణముననే ఛత్రిసాలుఁడు స్వాతంత్ర్యకేతనస్థాపన మొనర్పఁగనే యెల్లరురాజకుమారులు సేనానులుఁ, దచ్ఛాయాగతులుఁ గా సంసిద్ధులై యున్నారు. ఇంతియకాక హీరాదేవియు నామెభక్తులగుముువ్వురునలువురు కంచుకిరాయలఁబోలువారు తప్ప తక్కుంగలనరపతులెల్లరు సర్వవిధముల ఛత్రిసాలునికి సహాయభూతులై బుందేలఖండమును స్వతంత్రమొనర్ప నున్నారని దలపతిరాయ లనుచున్నాడు. హీరాదేవికుమారుఁ డగువిమలదేవుని సమ్మతింపఁజేసి యతనిఁదనపక్షమునఁ గొన దలపతిరాయలు నేఁడిటకు రానై యుండెను. విమలదేవునిఁగూడి యతఁ డిట రావలసియే యుండెను. ఇంతదనుక నేలరాఁడయ్యెనో తెలియఁగరాదు.

బద—(ప్రసన్నయై) సాగరయువరా జిప్పుడే యిటకువచ్చునా!

పాత్రి—అగును. బహుశః అతఁ డిప్పుడే వచ్చుచుండనోపు. నీకతనితో నేఁటిపరిచయము!"

బదరున్నీసావదనము లజ్జారుణితము కాఁజొచ్చెను. ఆమె కొంచె మూఁగియిట్లుచెప్పెను.

“ అతనితోడి పరిచయముఁ బోలుపరిచయము ముల్లోకముల మఱియేరితోడను నాకులేదు.”

ప్రాణనాథస్వామికి మిగుల నాశ్చర్యము గలిగెను. అతఁ డేదియో చెప్పనుండ నింతలో దలపతిరాయ అచటికేతెంచి తచ్ఛిరము స్వామిచరణములఁ జేర్చెను. అతనిఁ బ్రేమముమిగుల లేవనెత్తుచు స్వామి యిట్లడిగెను:—“ దలపతీ! ఈ బాలికను నీవు గుర్తించుచున్నావా ? ”

చిరకాలమునకు నేఁడిరువురినేత్రములు సమ్మిళితము లయ్యెను. హఠాత్తుగ బదరున్నీసా నటఁ గాంచి దలపతిరాయ అధికాశ్చర్యమగ్నుఁ డయ్యెను. దలపతిరాయలదర్శనమున బదరున్నీసాయానందమునకు మేర లేకుండెను. తెనయచ్చెరువు కొంత తగ్గినంతనే దలపతి యిట్లనెను:—

“ నేనీబాలికను గుఱుతించునట్లు ముల్లోకముల మఱియేరిని గుర్తింపనేరుఁగ?” ప్రాణనాథస్వామి సరళభావమున నిట్లువచించెను—

“ ఇట్టిదేవితోడిపరిచయము మహాభాగ్యము. నేటియుషఃకాలమున రణదులహఖానుఁడు నా పాత్రిణముల హరించి యీ యాలయమున విగ్రహములను విధ్వస్తములఁ గావింపఁ గడ నీయుదారయగు బాలిక యడ్డుపడి మమ్ముఁ గాపాడెను. ఈకుమారి తాను ఢిల్లీశ్వరుని పుత్రిక నని చెప్పకొనుచున్నది. కాని యీమె తనసుగుణములచే బుందేలఖండమండలిమహద్వంశసంజాత లగురాజకుమారికలఁగూడఁ బరాభూతలఁ గావించుచున్నది. నిష్కలంకము లగునిమెసుగుణసౌందర్యములఁ గాంచిన నీమె యొకసామాన్యబాలిక కాక యసామాన్యయగుదేవి యని తోఁచును. దలపతీ! ఈమె బుందేలఖండమునకుఁ బరమశత్రుఁ డగువానికొమరితె యయ్యు, బుందేలఖండస్వాతంత్ర్య

చింతఁదగిలియున్నది. అసురవిధ్వంసిని యగుదేవయానియో, జానకి యో యవఁదగు”

దలపతిరాయ లిట్టిమంచియదనును బోగొట్టునా? అతఁడు శీఘ్రముగ నిట్లనెను

“అసురకన్య యగుదేవయాని దేవకుమారుఁడగు కచునికరగ్రహణ మొనర్పయత్నించెను. మఱి యాజానకియో, శ్రీరామచంద్రుని యర్ధాంగియై త్రైలోక్యధన్యతఁ గాంచెను. అట్లే యీయవనకన్యక యు నేఁబుందేలరాజకుమారుని నే పెండ్లియాడఁ దలఁచిన నందిమె యపరాధ మేమియు లేదుకదా?”

ప్రాణ—సాధారణముగ నేఁటియవనయువకులు నైతికముగ నత్యంతాధఃపతితులై యున్నారు. ఈబాలిక పవిత్రాంతఃకరణమును, సుగుణములను, గోమలబుద్ధినిఁ గాంచిన హిందూయువకుఁడే యీమె కనురూపుఁడగుపతి యగునని తోఁచుచున్నది.

బద—(గద్గదస్వరమున) స్వామీ! ఉన్నతవంశసంజాతుఁడగు నేహిందూయువకుఁడైన నన్నుఁ బరిణయమాడ మాటయిచ్చినఁ దత్కార్యము నిందనీయము కాదుగదా!

ప్రాణ—(సోద్రేకముగ) బదరున్నీసా! నీవు నీతిపవిత్రతామూర్తి కల్యాణములయాకారమవు. నిన్ను గ్రహించిన నమరులు గూడ ధన్యులగుదురు. ఇంక మానవులమాట యడుగనేల! నిన్ను గ్రహింప సంసిద్ధుఁడై యున్నభాగ్యశాలియగు నాహిందూయువకుఁ డెవఁడు?

బదరున్నీసా సలజ్జయై దలపతిచరణముల దెసఁజూడఁదొడఁగెను.

ఇంతనేపటికిఁ బ్రాణనాథస్వామి కన్నివిషయములుఁ దెలిసెను. సమస్యలన్నియు నాతనికి బోధపడెను. ప్రసన్నముగ నతనిముఖము

కొంచెముగ వ్యాకులిత మయ్యెను. తరువాత చంచల మయ్యెను. తుదకు విచారమగ్న మయ్యెను.

దలపతిరాయలును స్వామికి సంపూర్ణముగ విచారింప గనుపొసంగవలయునని యెంచి యిట్లనియె:—"ప్రభూ ! ఛత్రసాలుఁ డచిర కాలమున బుందేలఖండమును జేరును. జయసింహునిసైన్యము ఛత్రసాలునివరాక్రమమునుమూలమున విజయమై ఢిల్లీకిఁ బోయినది. మహాత్ముఁ డగుశివాజీని దర్శింప ఛత్రసాలుఁను దక్షిణప్రాంతమున కేగినాఁడనియు శీఘ్రకాలమునఁ దద్దర్శనముఁ గావించుకొని యతఁడు బుందేలఖండమునకు మరలి వచ్చుననియు నాకుఁ దెలియవచ్చినది. ఛత్రసాలుఁ డిట రాఁగనే స్వాతంత్ర్యసమరారంభ మగునుగదా ! భావివింధ్యవాసినీమహోత్సవము నాటికి బుందేలఖండమున స్వాతంత్ర్యపతాక యెగురుచుండునట్టిప్రయత్న మొనర్పనగును."

ప్రాణనాథస్వామి ప్రముదితాంతఃకరణమునఁ గంపితుఁ డయ్యెను. కొలఁదిసేపటికి స్వామి ప్రాతఃస్నానాదులకై బేతవానదీదిశ కేగెను.

ఆసమయమున దలపతిరాయలు బదరున్నీసా నిట్లడిగెను. "రాజకుమారీ ! ఢిల్లీయందలి రాజమందిరసౌఖ్యముల వీడి, నీవీబుందేలఖండమున కెప్పుడు వచ్చితివి ! "

బద—యమునాతీరమున మీతోడిసంభాషణమునకుఁ బూర్వమే రాజమందిరసుఖములచే నామనసు నిండిపోయి యుండెను. నేవాంఛించినసుఖము నందుటకే ప్రాసాదసుఖముల వీడనయ్యెను. సాధ్యమైనంతవఱకు నేను మీమార్గమున సాయ మొనరించెద నని మీతో నుడివియుంటిని. అంగులకే రాజమందిరమునకు మరలి పోయితిని. అచనెటింగి నేను పాదుషా వారికి బోధించి బుందేలఖండము స్వతంత్ర

మొనర్చి వారు సమ్మతించునట్లుకూడఁ జేసితిని. కాని యాసమయము
ననే లేచి వారు రోషనారమందిరమునకు వెడలిరి. అచ్చటరోషనార
కొన్నివిరుద్ధవాక్యము లాడుటచే వారియాశయము మరల విపర్యస్తమై
మొదటియట్లు మరల బుందేలఖండమునకు వైరులైరి. ఆనాఁడే నావి
శ్వాస మంతయు నశింపఁదొడఁగెను. రాజమందిరములను వీడి మిమ్ము
వెదకుచు నిట కేతెంచితిని.

దల—(సప్రేమముగ) నీసౌందర్య మెంతటియుత్తమమో నీసు
గుణము లంతటియుత్తమములు. బంగారమున సుగంధ ముండదని
ప్రజ లాడుదురు. కాని నీవు బంగారమై యుండుటయు, గంధవతివై
యుండుటయుఁగూడఁ నేఁగాంచుచున్నాను. సువర్ణము నీసౌందర్య
ము. సుగంధము నీసుగుణములు. ఇంక నీకవిశ్వాస మక్కఱలేదు.
బుందేలఖండ మతిశీఘ్రకాలమున స్వతంత్రతఁగాంచును. ఛత్రసా
లుఁడు బుందేలఖండమునఁ బ్రవేశింపఁగనే యొక్కొక్కబుందేలుఁడు
నాయుధహస్తుఁడై కానఁబడును. ఆసమయమున నొక్కక్షణమున
బుందేలఖండమునుండి యవనశాసన మెగిరిపోవును.

బద—మఱి యప్పుడు!

దల—మఱి యప్పుడు సంపూర్ణముగ నేను నీవాఁడనై పోవు
దును.

అటుపైఁ జాలసేపటివఱకు వారిప్రేమాలాపము సాగుచుం
డెను.

కాని మేమిప్పు డాప్రేమాలాపముకన్న నధికతరమహత్త్వపూ
ర్ణములగు సంఘటనములకడకు పాఠకులఁ గొనిపోవలయును.

ఇరువదినాల్గవప్రకరణము

శివాజీతో సమావేశము

పర్వతమహాగర్భమున జన్మమొందు భిల్లకన్యక లెవ్విధమునఁ దమజీవనమంతయుఁ దత్పర్వతతటవిహారములనే పుచ్చుచుందురో, ఋషికన్యకల కేవిధమునఁ దమతపోవనము వీడి స్థలాంతరమునకుఁ బోవ మనసురాదో, విశాలనేత్రములు గలవారిణులు, తనుమధ్యములు గల సింహాంగనలు, మంజులగమనము గలహంసవనితలు, మధుర రుతములు గల కోకిలలు నేపగిది నొక్కమ్మడి జనసంఘమున నడుగిడ నొల్లకుందురో, యట్లే హిమాలయము, వింధ్యాచలము, సహ్యాద్రి మున్నగు గంభీరజనకగృహముల జననమొందు కన్యకలుగూడ వనవాసముననే తమయధికజీవనభాగమును గడపుచుందురు. “సేనరణ్యవాసినిని. వన్యకుసుమములుదక్క నాకు వేఱే యాభూషణములు లేవు. బాలసూర్యుఁ డొసంగు పచ్చనిపచ్చడము, రజనీకాంతుఁ డొసంగు తెల్లనిపచ్చడము, కాంతునియనుపస్థితిని రజని యొసంగు నల్లని పచ్చడముఁ దక్క నాకు మఱేవస్త్రము లేదు.” అని ప్రతిగిరికన్యయు భావించును. కాఁబట్టి యావనవాసిని యగు పర్వతకుమారి, తనపతి కడ కేఁగుచుండునప్పు డామె ప్రతిస్థలమునను యువతులు సింగారమెట్లు చేసికొందురో చూచుటకై కుతిమ్మరుచుండును. జనకుఁ డగు పర్వతునిగృహమునుండ శ్వశురాలయమున కేగుతఱిఁ బ్రతివాహినియు తల్లియు నొకపత్తనముకడకుఁ దిరిగి యచటివనితల యభిరుచిని దన నిర్మలమానసమునఁ బ్రతిబింబిత మొనర్చుకొని మరల సరణ్యమార్గమును బట్టును. వనమునఁ బ్రవేశించుటతోడనే యచటిప్రకృతిసౌం

దర్యముఁ గాంచి, యామె యువతులకృత్రిమశృంగారము మఱచిపో
వును. మరల నాలుగైదువంకరలు తిరిగి శృంగారప్రియులగు కాంతల
వీక్షింప నామె వేఱొకనగరముఁ జొచ్చి, యటనుండి వెనుకటివిషయ
ముల మఱచుటచేతనో, యేమో కాని మరల నరణ్యమార్గముఁ
గొనును.

పాపము " భీమ " చాల యమాయిక. ఏమాయ నెఱుఁగని
శూద్రకులమున నామె జన్మించెను. ఇఁక నామె యమాయికత
చెప్పుటకేమున్నది! సరియగు శృంగారశిక్ష నందుటకు భీమ యెన్ని
యో కుటిలగతులఁ గాంచెను. నగరమందలివిలాసవతులు మొదలుకొని,
గ్రామమందలి నీరోగయువతులవఱకు " లింబాజీపటేలు " కూతు
రగు " సుభీ " మొదలుకొని సార్వభౌమకుమారి యగు బదరున్నీసా
వఱకు నామె యెందఱియువతులశృంగారముఁ జూచియుండెనో లెక్క
లేదు. అరణ్యమునఁ గొంచెము దూర మేగుసరికి భీమ యంతయు
మఱచి మరల శృంగారము నెఱుఁగఁ జోరమార్గముఁ బట్టుచుండెను.
భీమకు శృంగారలాలసయు, నమాయికతయు మితిమీఱియుండుటచే
నామె నిత్యము శృంగారప్రియులగు జానపదనాగరయువతీమణుల సహ
వాసముననే మునిఁగియుండెడిది.

బాలసూర్యనిభీతాంశుకము ధరించి సరళ యగుభీమ యొయ్యా
రముగ లింబాజీపటేలుగృహము ప్రక్కనుండి పోవుచుండెను. లింబాజీ
కేకమాత్రపుత్రిక యగు " సుభీ " దాసిచెంతనే నిలిచి దానివిలోల
వస్త్రముఁ గాంచుచుండెను. సుభీ భీమ యామెను దనకుఁ దగినశిక్షకు
రాలుగ భావించి చాలప్రసన్నతఁ గాంచెను. మొదట నామె సుభీకో
మలపదపల్లవముల స్పృశించెను. దాన సుభీకిఁగూడ నానంద మొదవెను.
ఆమె మిగుల సంతసముతో భీమకు సపర్యసేయ మొదలిడెను. భీమయు

సుభీతో నెయ్యముఁ బెంపొందింపసాగెను. తుదకు భీమ సుభీకొనునఁ గరములుంచెను. ప్రవాసమునసుభీవలనఁదనకుఁజాలశ్రృంగారశిక్ష లభింపఁగల దని భావించి భీమ తత్కరములతో నామె నింకను జేరఁదీసికొనియెను. భీమకుఁ దగయానందావేశమున సుభీ తత్తరపడుటకూడ తెలియలేదు. సుభీని బొందుటచే భీమ కమితానందముకలిగి యామె నెచ్చట నుంచఁదగునో, యెచ్చట నుంచఁదగదో యామెకుఁ దెలియక తుదకు సుభీని దనగర్భమున నిడికొనియెను.

కొలఁదిసేపటిలోనే గ్రామమందంతటను భీమసుడిగుండమునఁ డి సుభీ మునిఁగిపోయె నని కోలాహలము నిండెను. ఎల్లరు వలలు మున్నగుసాధనములఁ దీసికొని నదివంకకుఁ బరువిడిరి. తమతమశౌర్యములఁ బ్రకటింప వివిధోపాయములఁ గావించిరి. తేపలపై నెక్కి పెద్దవారు సుభీ నిర్లక్ష్యత్వము నిచ్చవచ్చినట్లు నిందింపసాగిరి. ఆమె నెవరికిఁ దోచినరీతి వారాడిరి. పాపము పటేలోకమాలఁ [illegible]రు చుండి యేడ్చుచుండెను. అతనినిఁ జాలమంది చుట్టి నిలిచి పిల్లవిషయమున నేమియు శ్రద్ధవహింపక యిచ్చవచ్చినట్లు తిరుగనిచ్చె నని యతని నిందింపఁ దొడగిరి. మున్గిపోయినబాలికనుదీయు ప్రయత్నముల నెవ్వరుఁ జేయుటలేదుకాని, తమతమబుద్ధిశౌర్యముల నందఱును [illegible]గ వర్ణించుచుండిరి. ఆగుంపున నొకతేజశ్శాలియగు యువకుఁడు వారివినోదవర్తనముఁ జూచుచుండెను. బాలికను దీయుట కెవ్వరికిని సాహసములేకుండుటఁ గాంచి సహింపక యాతఁడు ముందునకు వచ్చి యిట్లనెను. «ఇట్టితర్కవితర్కముల కిది సమయము కాదు. ఎట్లో శీఘ్రముగ బాలికను దీయుటకు యత్నింపవలయును. లేకున్నఁ గొలఁదిసేపటిలో నామెప్రాణములు వోవును. మీచేఁ గాకున్నచో నామె

యెచ్చట మునింగినదో, యాస్థలము నాకుఁ జూపుఁడు. నే నామెను వెంటనే తీసివైతును "

అని పలికి యావీరవరుఁడు పకేలుగృహమునుండి వెలుపలికిఁ బోవుచుండెను. ఇంతలో లింబాజియుఁ బక్కిపజను లనేకులును, "శ్రీశివాజీమహారాజునకు జయము" అని యఱచిరి. సుభ్రం దీయుటకై పోవుయువకుఁడు నడుమనే యాగెను. అతఁడు విస్మితుఁడై చూచునది లోకబలిష్ఠుఁడగు మహారాష్ట్రుఁ డొకకేలఁ గత్తి నూని రెండవచేత సుభ్రకవలంబ మొసంగి మందహాస మొనర్చుచు వచ్చుచుండెను. అతనివస్త్రము లన్నియుఁ దడిసియుండుటచేఁ గండలు దేఱిన జిగిబిగి యొడలంతయు బాగుగఁ గన్పట్టుచుండెను. తళుకులఁ జిమ్ముచున్నతని వెడఁదకన్నులు అమితానుగ్రహభూతదయ వర్షించుచుండెను. గడ్డమువలన నతనిప్రసన్న ముఖగాంభీర్య మింతను బెంపొందెను. అతని విశాలలలాటము నిష్కలబుద్ధిశాలితఁ బ్రకటించుచుండెను. "ఇంతకష్టమోర్చి యింతదూరమునఁ బ్రవాసమొనరించుటకు నాకు సాఫల్యము లభించెను. నాకు సాక్షాత్పరమేశ్వరునిదర్శన మయ్యెను." అని యాయువకుఁడు భావించెను. ఈవిచారమున నతఁ డానందపులకితుఁడై యొక్కయడుగు ముందున కేగెను. అతులితభక్తిభావమున నాయువకుఁడు శివాజీపాదములఁ బడెను. అంతటిభక్తిభావము శ్రీకృష్ణపరమాత్మపాదములఁ బట్టుతఱి నర్జునునకైనఁ గలిగియుండదు. మహావీరతీర్థంకరునకు వందన మాచరించునపుడు శ్రేణికమహారాజునకుఁ గూడఁ బుట్టియుండదు. బోధివృక్షతలమున భగవానుఁడగు గౌతమబుద్ధునిచరణసేవ సలుపునెడ నశోకసార్వభౌమునకుఁ గూడ నుదయించియుండదు.

అపరిచితవేషము, నపరిచితభాషయు, నపరిచితముద్రయుఁ గల

యొకతరుణుఁ డింతభక్తితోఁ దనపదములఁ బట్టుటఁ జూచి శివాజీ కడు విస్మితుఁ డయ్యెను. అతనిహృదయమున నొకయపూర్వభావ ముదయించెను. అతఁడు గద్గదస్వరమున నిట్లనెను.

"ఓయపరిచితయువకుఁడా! మన మొక్క భారతమాతపుత్రులమే. జగజ్జనని భవాని యగు, భారతమాతకుఁ దమపుత్రు లందఱు సమానులే. అట్టియెడ నాపదములఁ బడనేల? లెమ్ము. నన్నాలింగనము సేసికొనుము."

ఇట్లు పలుకుచు శివాజీ రెండుచేతులతోఁ బట్టి యాయువకుని లేవనెత్తుచుండెను. అతఁడును దనయనములన్నిహాబొప్పములఁ దుడిచికొనుచు, సూర్యునివలెఁ దీక్ష్ణము, చంద్రునివలెశీతలమును, నగ్నివలెఁ దేజో[illegible]ము, జలమువలె నిర్మలము, వజ్రమువలె గంభీరముఁ, గుసుమమువలె సుకుమారము నగు శివాజీరూపమువంకఁ జూచుచు వినయపూర్వకముగ నిట్లనియె.

"మహాత్మా! భవత్సందర్శనాభిలాషనే నేను బుందేలఖండమునుండి యింతదనుక నేతెంచితిని. ఇన్నిదినములప్రయత్నమునకు నేఁడు నాకు ఫలము లభించినది. నేను మహీంబాభూపతి చంపతరాయకుమారుఁడను, ఛత్రసాలుఁడను. నా దేశము మొసల్మానులవశమైనది. అచ్చటిప్రజలు వారియుపద్రవములకు నన్యాయములకుఁ జాల కలకటపడియున్నారు. నేను నా దేశమును స్వతంత్ర మొనరింపఁగోరుచున్నాను. ఈవిషయమునఁ దమయొద్దనుండి గురూపదేశముఁ బడయఁగోరుచున్నాను. తమసదుపదేశమును వేదవచనమువలెఁ బవిత్రముగ నెంచి తదనుసారమే కార్య మొనరించెదను. తమరు గురువులు. నేను శిష్యుఁడను. గురువులకుఁ జేసేవ యొనర్చుట శిష్యులపరమధర్మము. కావుననే తమచరణములఁ దాఁకితిని. అనుగ్రహించి నన్ను

వచ్చి శిష్యునిగఁ జేసికొని, నాయొనర్చుసేవ నంగీకరింపుఁడు. సాధ్యము
గునేని నన్నుఁ గొంతకాలము తమసేవయం దుంచనిండు. తమయను
దినకార్య ప్రయత్నాదికముఁ గొంతకాలము పటుకుఁ జూచి శిక్షఁ బొందు
నవకాశము నాకొసంగుఁడు. ఇవ్విధముఁ దము రెన్నఁడు నన్నుఁ
దమకడ శిష్యత్వమున కర్హునిగ నంగీకరింతురో యానాఁడు గురూప
దేశ మొనరించి శిష్యునిగఁ జేసికొని నాకరముల బుందేలఖండము
స్వతంత్రము కావింపఁబడున ట్లాశీర్వాదము నొసంగుఁడు.”

శివాజీనేత్రములనుండి ప్రేమబాష్పములు ప్రవహింపఁజొచ్చె
ను. సుభీభుజముపై నుండి హస్తము నెత్తి యది ఛత్రసాలునిభుజ
ముపై నిడి ప్రేమపూర్వకముగ నిట్లు నుడివెను.

“ మాతృభూమి కింతహృదయపూర్వకముగ సేవఁజేయు
ధన్యుఁడ వగు నోయువకుఁడా! మహారాష్ట్రదేశమున నేను నీకు స్వా
గత మొసంగుచున్నాను. నాయుద్దేశములను గార్యములను నన్నుఁ
బోలినయొకమిత్రునిఁ బొందుటచే నాకవర్ణ్యమగు నానందము ప్రాప్తిం
చినది. నీవింకకతడ విచ్చుటనే యుండును. నే నీబాలిక నామెజన
కుని కప్పగించి యిట నేతెంతును. అపుడు నేను శాంతముగ రహస్య
మున నీతో సంభాషించెదను.”

ఇట్లు పలికి శివాజీ లింబాజీఎటేలుకడ కేగి సుభీ నతని కప్ప
గించి యిట్లనె.—“ కొనుము. ఇదే నిశన్నియ వచ్చినది. ఈమెకు
నిర్లక్ష్యత హెచ్చు. అహమదునగరపు చాందబీబీవలెఁ గత్తిఁ ద్రిప్ప
టగో నీమె వెనుదీయునదికాదు. ఢిల్లీపాదుషాసరదారు లిరువురు దిలేర్
ఖాన్ జయసింహులు గొప్పసైన్యముతో మహారాష్ట్రదేశముపై దాడి
వచ్చుచున్నారు. ఆసమయమున నీ వధమమొకవందమందితరుణవీ
రులఁ గొని యరుణకేతనమును కే తేరవలయును.”

పటే—మహారాజా! మాగ్రామమునఁ గల్గి(బగ)నేగిన్నవా రందఱు భవదాజ్ఞానుసారము సేవయొనర్ప సంసిద్ధు [illegible] ఖమునుండి వెలువడిన ప్రతిశబ్దమును జగదంబ యగు భవానినోటి నుండియే వెలువడినదని మాయెల్లర దృఢవిశ్వాసము మనుజునియాజ్ఞ నుల్లంఘింపవచ్చుఁగాని భగవతియాజ్ఞ నుల్లంఘింప నెవరితరము? మహా రాజా! దయచేసి తడిసినవస్త్రములవీడి యీపొడివస్త్రములధరింపుఁడు."

శివాజీ యేమియుఁ బలుకక తనతడివలువలఁ దొలఁగించి పటే లొసంగిన వలువలఁదాల్చెను. పిదప లింబాజీపటేలు తను నతివినయమున నిట్లనియె.

"పలికి ధనహీనులకు ధనము, దిక్కులేనివారికి దిక్కు, దుష్టశి క్షకులు, గోబ్రాహ్మణప్రతిపాలకులు"—అని జనులాడునది యెంతి యు యథార్థము. దేవరపవిత్రపదకమలములు నాయీకుటీరము మెట్టు టచే నే నెంతయు ధన్యుఁడను. దేవర కాతిథ్య మొసంగి నాయింటఁ గల సామాన్యభోజ్యముల దేవరసేవయం దుపస్థితములఁజేయు మహా భాగ్యము నాకు లభింపఁగలదా?

శివాజీ సాభిమానముగ నిట్లు పలికెను.—"నేను నీవాఁడను. సమస్తమహారాష్ట్రమునకు నట్లే నేను నీమాటల నెవ్వఁడు తిరస్క రింపఁజాలుదును? [illegible] యావశ్యకములగు మహద్విషయములఁ జర్చించుటకై యీబుందేలయువకునితో నేగవలయును. రెండుజా ములు కాకుండఁగనే రాఁగల్గుదును. అపుడు నీకోర్కె నెల్లించి నీయింట భుజింతును."

సర్వజనులయభినందములను స్వీకరించుచు శివాజీ యటనుండి బయలుదేఱుచుండఁ బటే లిట్లు పలికెను:—దేవా! ఆబుందేలయువ కుఁడు నిన్నసాయంకాలముననే యిట కేతెంచియుండెను. అతఁడు

తనమధురభాషలవలనను బవిత్రవర్తనమువలనను మాకెల్లరకుఁ జాల ప్రేమాస్పదుఁ డయ్యెను. "శివాజీమహారాజుదర్శన మెట్టిది? పలు కెట్టిది? వారిదర్శనము సర్వసులభ మగునా? కాదా? స్వాతంత్ర్య ప్రాప్తికై వారు మొదట నే మొనర్చిరి? వారియుద్ధప్రక్రియ యెట్టిది! ఏయాయుధములను వా రుపయోగింతురు!" మున్నగు బహువిధప్రశ్నముల నాతఁడు వచ్చుటతోడనే మ మ్మడిగెను. మహారాజదర్శనోత్కంఠచే నతనికి రాత్రి యంతయుఁ గన్ను మూఁతవడదయ్యె. నేన తనిఁ గొని దేవరసేవయం దుపస్థితుఁడనుగా సిద్ధపడితిని. కాని సుభీస్తిటఁ బనుటచే నాఁగిపోవలసివచ్చెను. దేవరకృపవలన సుభీప్రాణములు దక్కెను. ఆబుందేలయువకుని ప్రయత్నముగ మహారాజదర్శనమును లభించెను."

ఆవల మరల శివాజీజయజయకార మయ్యెను. జయజయకారము ప్రతిధ్వనింపకపూర్వమే యతఁడు ఛత్రసాలునిఁ దనవెటఁ గొని యటనుండి వెడలిపోయెను. ఒకవినోది, యాబుందేలయువకునితోఁ గూడ మహారాజు, చూచుచుండఁగనే యంతర్హితుఁడయ్యె నని చెప్పెను. ఎల్లరు గ్రామస్థులుఁ గను గంభీరముద్రఁ దాల్చి భవానిసదయసహాయమువలన మహారాజు తా నేమి కోరిన నది యొనరింపఁగలఁడని పలుకుచుఁ దమతమ యిండ్ల కేగిరి.

శివాజీమహారాజు ఛత్రసాలుని వెంటఁగొని స్వాతంత్ర్యవిషయికములగు ప్రసంగములఁ గావించుచు భీమానదియొడ్డున కేగి యటనుండి యానదీతీరము వెంబడి చాలదూరముపోయి తుద కొక యెత్తైన ప్రదేశముకడఁ జేరుకొనెను. దూరమునుండి యాతావుఁ గాంచినచో నట మనుజావాసముండవచ్చు ననునూహకూడఁ గలుగదు. శివాజీ యొకపెద్దశిలకడకుఁ బోయి "ఏసాజీ" యని బిగ్గఱగఁ బలుకుటతో

డనే "మహారాజా" యని వినఁబడెను. ఆశిలబ్రద్దలై లోనికేగుట కొకచక్కనిమార్గ మేర్పడెను. ఛత్రిసాలునకుఁ జాల విస్మయము గలిగెను కాని యాతఁ డేమియుఁ బలుకక శివాజీ వెన్వెంట నాగుహఁ జొచ్చెను. కొంచెముదూర మేగునరి కొకసభామంటపము కానవచ్చెను. అచ్చట గాలియు బాగుగఁ దగులుచుండెను. వెలుఁగునకుఁ గొదువలేకుండెను. భూమిగర్భమున దాఁగియున్న యింతటిగొప్పమంటపముఁ గాంచ ఛత్రసాలునివిస్మయమునకు మేరలేకుండెను.

ఛత్రిసాలునిమనఃస్థితి గ్రహించుటకు మహారాష్ట్రదేశమునం తను దనపలుకుపై నాడించుజాణయగు శివాజీకి విలంబమేల యగు? అతఁడు తత్క్షణమే ఛత్రిసాలునితో నిట్లనెను.

"ఛత్రిసాలా! ఈదివ్యమంటపముఁ జూడ నీకు గడునాశ్చర్యము గలుగుచున్నదికాఁబోలు. కాని యిట్టిగుప్తస్థలములును గుప్తమార్గములును, స్వాతంత్ర్యకార్యముల నెంతయుపకరించునో నీకుఁ దెలిసినపుడు నీయాశ్చర్య మినుమడించును. మహారాష్ట్రమండలిమహాత్ములు సన్న్యాసులు నిచటివారికి సమత్వతత్త్వమును బాగుగ బోధించిరి. కాని స్వాతంత్ర్యమునకై పోరుసల్పువారు చాలతక్కువమంది యేర్పడిరి. శూరులు చతురులు, రాజనీతిజ్ఞులు నగుమహారాష్ట్రులు బహుమినిరాజ్యసేవామగ్నులై యుండిరి. కావున మొట్టమొదట నరుణకేశనతెలమునఁ గూడినవారు రాజకీయవిషయములయం దజ్ఞులు, నపరిచితులు నై యుండిరి. మహానుభావుఁడగు రామదాసస్వామి కర్మమార్గోపదేశ మొనరించి, చాలమంది తరుణవయస్కుల నరుణకేశనముక్రిందఁ గూర్చెను. మహారాష్ట్రమందంతటను బతాకలు మాటుగఁ గృపాణములే కల్పింపఁదొడఁగినవి. హరినామమునకు మాఱుగ హరహరమహాదేవశబ్దములు వినఁబడసాగెను కాని యను

భవము గలమ్లేచ్ఛసైన్యము నెదుట మేము నిలువఁజాలమని యెంచి యెదురు వేచి రహస్యాక్రమణము సేయ మొదలిడితిమి. నామహారాష్ట్ర శూరులు లెక్కకుఁ జాలకొలఁదిమందియే యైనను ప్రబలమగు బీజాపురపుసైన్యముపై నదరున రహస్యాక్రమణము సల్పి నిత్యము జయముఁ గాంచుచుండెడివారు. ఇట్టియాకస్మికరహస్యధాటీసమయమున నక్కియుండుటకిట్టి గుప్తస్థానములు బాగుగ నుపకరించును. గుప్తస్థానములం దక్కడక్కడ దారులుగూడ నేర్పడియున్నవి. కావున నేఁడు మహారాష్ట్రులేస్థానమున నంతర్ధానమయిరో యెవరికిని జాడ తెలియదు. వారు రేపే యాకావునుండి నాల్గయిదుయోజనములదూరమున నెచ్చటనో తేలుదురు. ఇటులు మేము రెండుమూడుగుప్తధాటులు గావించి శత్రుల నిరర్థకులఁ గావించి చాలఁగ భోజ్యపదార్థములను, మందుగుండ్లను మందును గొల్లఁగొట్టినవస్తువులఁ గొని కొలఁదిసేపటిలోనే యిట్టియొకగుప్తస్థానమున నంతర్ధానమై పోవుచుందుము. కావుననే మాకేమియు నష్టము గలుగదు. శత్రువులుమాత్రము సంకటమునఁ బడిపోవుదురు. ఛత్రసాలా! నీకిప్పుడిట్టిగుప్తస్థానములయుపయోగము తెలిసినదా! రాజస్థానమందలిరాజపుత్రులు బుందేలఖండమందలి బుందేలులు, గొప్పవీరులు రణప్రియులు నగుదురు. కాని వారు బలాబలములను సమయాసమయములను భావింపఁజాలరు గుట్టుమట్లనెఱుఁగరు. వారు తిన్నగఁబోయి పగతుర నాక్రమింతురు. ఇటుచుగ స్వనాశనమునకే కారణభూతు లగుదురు కాని గుప్తధాటు లొనరించుటకుఁ బ్రబలశత్రువు లొంగఁడు."

ఛత్రసాలుఁడే కాగ్రమనస్కుఁడై యాసిమాటలు విన్నియు వినుచుండెను. అతనిచేతిని బట్టుకొని శివాజీ యిట్లనెను.—

"రమ్ము. మన మాకడఁ గూరుచుందము. ఈతావుననే

మనసంభాషణము జరుగు నని నేను మొదటనే నిశ్చయించుకొంటిని. నేను నింబాజీపటేలుగృహమునకు నిర్హేతుకముగ రాలేదు. అచ్చట నీతో సమాగమ మగు నని నే ననుకొనుచుంటిని."

శివాజీవంకకు భక్త్యాశ్చర్యములతోఁ జూచుచు ఛత్రసాలుఁ డిట్లనెను.—"మహారాజా! తమసందర్శనమునకై నే నిటకు వచ్చుచుండుట తమ కెట్లు తెలిసెను? విశేషించి, తమ్మన్వేషించుకొనుచు నేనీగ్రామమునకే చేరుదు నని తమ కెట్లు తెలిసెను! ఈస్థానముననే తమరు నాతో సంభాషింపుదు రని యెట్లు నిశ్చయించితిరి!

ఛత్రసాలునిప్రశ్న కుత్తర మీయకయే శివాజీ "ఏసాజీ! ఒకసారి యిటురమ్ము." అని పిలిచెను.

వెంటనే యేసాజీ వచ్చి శివాజీయెదుట నిలువఁబడెను. అపుడు శివాజీ ఛత్రసాలునితో నిట్లనెను.—"ఛత్రసాలా! నీ వితని నెప్పుడైన నెచటనైనఁ జూచి యుంటివా!"

ఛత్రసాలుఁ డేసాజీ నాపాదమస్తకముఁ దిలకించి యిట్లు చెప్పెను. "లేదు, మహారాజా! నే నితనిఁ జూచుటకు నేఁడే మొదటిసారి."

అటుపై శివాజీ నవ్వుచు నిట్లనెను:—రాజధానియందు ఢిల్లీసేన విడియున్నను రాజస్థానమందలిరాజపుత్రులకు శత్రులవృత్తియే తెలియదు. శత్రుసేన రాజప్రాసాదమునఁ బ్రవేశించువఱకు బుందేలఖండమునందలి రాజన్యులకు శత్రువులు తమదేశము స్వాధీనపఱచుకొని నాశనముచేసిరనికూడఁ దెలియదు. దీనికి ముఖ్యకారణ మేమనఁగ, శత్రువృత్తాంతముఁ దెలిసికొనుటకు బుందేలురు రాజపుత్రులు నెట్టి యుపాయములను నలుపరు. శత్రుశిబిరముల గుప్తరూపమునఁ జొచ్చి తద్వృత్తాంతములను సాంగోపాంగముగఁ దెలిసికొనుట వారికిఁ దెలి

యుక్తమో లేక యది యనుచితమనియుఁ బిఱికితన మనియు వారు భావిం
తురో కాని యిది గొప్పలోటు. లేక ప్రమాదము. ఛత్రసాలా!
అసంఖ్యాకులగు నాగూఢచారులలో నేసాజీ యొకఁడు. నే నితని
దేవగఢవృత్తాంతముఁ గొనిరమ్మని పంపితిని. దేవగఢమును జయించి
సైన్యము ఢిల్లీకి మరలినతోడనే యితఁడుగూడ మరలిరాసాగెను. నీవు
దేవగఢమునుండి బయలుదేఱుసరి కితఁడుగూడ వేసము మార్చి నీవెం
టఁబ్రయాణమయ్యెను. మార్గమధ్యమునఁగూడ నీతఁ డెన్నియో సా
రులు వేసము మార్చికొనెను. అప్పటప్పటికి వివిధరూపములతో నా
జాడ నీకెఱింగించినదికూడ నితఁడే."

ఇపుడు ఛత్రసాలునికన్నులు విడినవి. దేవగఢమునుండి బయ
లుదేఱుసమయమున నేసాజీతోబోలు నొకమనుజునితోఁ దనకు సంభా
షణ జరిగినట్లు, జ్ఞప్తికి వచ్చెను. పిదప నతఁ డేసాజీయే యని గ్రహిం
చెను. ఇఁకఁ దానాఁగినయెల్లతావులందును సకలవిధసౌకర్యములు నేల
కలిగినవో యతనికిఁ దెలిసెను. శివాజీశంకరుఁ గృతజ్ఞతాపూర్వకదృ
ష్టులఁ జూచుచు నతఁ డిట్లు పలికెను:—

« మహానుభావా! తమచాతుర్యము రాజనీతిజ్ఞతయు నవర్ణనీ
యములు. నిన్నసంధ్యాకాలమున నేసాజీయే నన్నుఁ గొనివచ్చి నన్ను
లింబాజిపటేలుగృహముకడ నిలిపె నని నాకు బాగుగఁ దెలిసినది.
నేను చాలగుప్తముగ యాత్ర సల్పుచుంటిని. ఐనను గుప్తచరునివలన
దేవర నాజాడఁ దెలిసికొంటిరి. అతనిసాయముననే తమరు నన్నుఁ
దమపాదసాన్నిధ్యమునకుఁ బిలిపించి నాకపరిమితోపకార మొనరించి
తిరి.

శివాజీ గంభీరభావమున నిట్లు పలికెను.—« ఛత్రసాలా! నేను
కేవలము నాకర్తవ్యమును నిర్వహించితిని. అనేకకష్టములసహించుచుఁ

గహోరమగు పరివాసశ్రమ మనుభవించుచు, నలంఘ్యమగు వింధ్యా ద్రిని లంఘించుచు, దుస్తరమగు నర్మదానదినిఁ దరించుచు బుందేల ఖండమువంటి దూరదేశమునుండి కేవలపరోపకారతత్పరుఁడై యొక యువకుఁడు నాకడ కరుదెంచుచున్నాఁ డని వినినపుడు నేనూరక కూరుచుండి నీకేమియు సౌకర్యము నలుపకున్నచోఁ బరమేశ్వరునియెదుట నేను గొప్పయపరాధి నగుదును. నేను స్వయముగ నేతెంచి నిన్నుఁ గలిసికొనుటయే యుక్తమై యుండెను. కాని నీవు దేవగధమునుండి బయలుదేఱితివని నీయుద్దేశమేమో నాకుఁ దెలియదు. నాకు నీయుద్దేశము తెలిసినప్పుడు నీవు కడు త్వరితముగఁ బయనముసేయుచుంటివి. కానఁ జేయునది లేక నిన్నుఁ గలిసికొనుట కీస్థానము నిర్ణయింప వలసివచ్చెను. ”

అటుపై శివాజీ యించుకతడ వూరకుండెను. సరోజమరంద మునుగ్రోలు భ్రమరరాజముమాడ్కి ఛత్రిసాలునిదృష్టి తదేకలగ్నమై శివాజీముఖమున నిలిచియుండెను. శివాజీముఖకమలమునుండి యుపదేశామృత మెపుడు వెలువడునో తదానందము నే నెపుడు కనఁగల్గుదునో యని యతఁడు యోజించుచుండెను. కొంచెముసేపు విచారించి యిట్లు శివాజీ పల్కెను.—

“ ఛత్రిసాలా ! బుందేలఖండమునుండి యవనులఁ దోలుటకు నేఁటివఱకు ననేకయత్నములు జరిగియున్న వనియుఁ, గాని పర స్పరద్వేషవైరాదులచేతనే నేఁటివఱకు సాఫల్యము లభింపలే దనియు వినుచున్నాము. ఇది యథార్థముగునా ! బుందేలఖండమండలియాంతరికస్థితిగతులు నీకు బాగుగఁ దెలిసియుండును. కావుననే ని న్నడుగుచుంటిని. బుందేలఖండపురాజులు సర్దారులు నటనుండి యవనులఁ

పాఱఁద్రోలుటకై యైకమత్యముతోఁ బ్రయత్నములు సలుప రనుట
సత్యముకాదా !"

ఛత్రసాలుఁడు మిగుల ఖిన్నుఁడై యిట్లు పలికెను.—మహా
రాజా ! బుందేలఖండస్వాతంత్ర్యయత్నమున నేఁటివఱకు జనులకు
సంపూర్ణమగు విఫలతయే కలుగుచుండెను. కావుననే నేను దేవరవా
రిసాన్నిధ్యమున నుపస్థితుఁడఁ గావలసివచ్చెను. బుందేలఖండముపై
నుండి యవనులస్వామిత్వము తప్పక తొలఁగిపోవునని మాతండ్రి
గారి కత్యంతవిశ్వాస ముండెడిది. వారియందు గొప్పసాహసము,
నసాధారణమగు ధైర్యము, నతులితమగు క్షాత్రము నుండెడివి. కాని
యాయన్యోన్యకలహకారణముననే వారిరాజ్యము పోయెను. ప్రాణ
ములు పోయెను. తుదకు బ్రాణములకన్నఁ బ్రియతరమగు స్వా
తంత్ర్యాశయము నష్టమైపోయెను. అవసానమున శాశ్వతనిద్ర వారికిఁ బ్రా
ప్తించుకాలమున వారికన్నులు విడివవి. వారినేత యంతము పూసి
పోయి రాజ్యము యవనులకు వశమైపోయి వారైహికవాంఛల వీడి
స్వర్లోకయాత్రోన్ముఖు లయిన సమయమునఁ దమవిఫలతకు హేతువు వా
రికిఁ దెలిసెను. అసమయముననే వారు నన్నిటకు వచ్చి తమకడ
గురుమంత్రోపదేశముఁ బొంద నాజ్ఞాపించిరి. వారియావతిఁ తొ
లించుటకై వారియుదారాశయము నెఱవేర్చుటకై బుందేలఖండమును
యవనులకఠోరముష్టినుండి విడిపించుటకై నేనిప్పుడు తమసన్నిధి నుప
స్థితుఁడనైతిని. తమరు దయతో నాకు యోగ్యమంత్రోపదేశముఁ
గావింపుఁడు. స్వాతంత్ర్యసంపాదనకు సులభతరమగుమార్గమును దమరు
నాకెఱింగించి స్వాతంత్ర్యముకొఱకు పోరుటకు నాకు దివ్యశక్తికలుగు
నట్లాశీర్వదింపుఁడు.

శివా—(ప్రసన్నహాసముగ) ఉదాత్తమగు భూతదయాతిత్రము

నెదుట నిల్పికొని, యేమనుజుఁడు స్వదేశోద్ధరణమునకై హృదయపూ ర్వకముగ యత్నము సలుపునో, యాతనినెల్ల మన్మాతృభూమి పెమ్మ తేజోవిలసితమై యొప్పును. సితిహ్యాయ శమతాదేవతలు మంగళగా నము సేయుచు నతని వెన్నంటి తిరుగుదురు. [illegible] నుసెర్రిగు మందివ్య జ్యోతిని గెలబూని యాతనోన్నతి యతని [illegible] దును. ఔదార్యము, మాధుర్యము, సద్భావ [illegible] రలు వీచుచుండును. దక్షతయుఁ దత్పరతయు నాతని [illegible] టకముగ, సుగమముగ నొనరించును. ప్రసన్నతయు, స[illegible]యు నతనితూనసము నుత్సాహభరితముఁ గావించును. సంపన్నత[illegible]యు, నీరోగతయు, నిర్వ్యసనతయు, నతనిసంపాదితములు గా[illegible] ఈవిధమున స్వతంత్రతాదేవి పరివారమంతయు [illegible] ర్చును. కావున నానందవాహురువి [illegible] సాలా! నేనును నీవలె స్వతంత్రతాదేవి కొరకు భక్తుఁడను. ఇంతకు మించి నేను నీ కేమి చెప్పఁగలుగుదును!

ఛత్ర—(గంభీరముగ) మహారాజా! తమ రిట్లు పలుకవలదు. తమయందు గొప్పసామర్థ్య మున్నది. తమయధికార మత్యధికము. సమస్తభారతవర్షమునను యథార్థస్వాతంత్ర్యజ్ఞానము మొట్టమొదటఁ దమకే లభించినది. మన మనసుడిగుండమునఁ దిరుగుమహారాష్ట్రు లను ప్రథమమునఁ దమరే స్వదేశప్రేమపాకకు సంధించిరి. భారతవ ర్షమున స్వాతంత్ర్యబీజారోపణముఁ దొలుదొల్తఁ దమరే కావించితిరి. చైతన్యహీన్య మగుచుండు భారతవర్షపౌరుషమున మున్ముందు సుధా వర్షముఁ గురిపించినది తమరే. భారతవర్షభావిస్వాతంత్ర్యమున కాది గురువులు తమరే. స్వతంత్రతాదేవిమందిరముఁ జేరఁగోరు నావంటి

యల్పజ్ఞులకుఁ దమయుపదేశానుసారముగ నడచుట మొట్టమొదటికర్తవ్యము.

శివాజీయాసమయమున నెవ్వియో విచారములందు మగ్నుఁడై యుండెను. ఛత్రిసాలుఁడు మాటాడకుండ నాతనివంకకే చూచుచుండెను.

చాలసేపు విచారమగ్నుఁడై యుండి శివాజీ యిట్లనెను — ఛత్రసాలా! బుందేలఖండపరిస్థితియు మహారాష్ట్రపరిస్థితియు నొక్కటి కాదు. ఏప్రయత్నములవలన మహారాష్ట్రదేశమున స్వాతంత్ర్యము లభించినదో, కేవల మాప్రయత్నములవలననే బుందేలఖండమున స్వాతంత్ర్యము గలుగదు. దేశకాలపరిస్థితుల బాగుగఁ బరికించిన పిమ్మట సరియని తోఁచినమార్గము నవలంబించుట శ్రేయము. మహారాష్ట్రము చాలనాళ్లనుండి స్వతంత్రముగనే యుండెను. ఏతన్నివాసులు స్వరాజ్యస్వాతంత్ర్యసౌఖ్యముల మఱచియుండలేదు. కావుననే వారిని స్వరాజ్యాభిముఖులఁ గావించుట కధికకాలము, నధికపరిశ్రమయుఁ గూడ నావశ్యకములు కాలేదు. మహానుభావులగు రామదాసస్వామియుఁ గర్తవ్యదక్షులగు వారిశిష్యులును, బహుసంవత్సరములవిరళయత్నము సలిపి కేవలదైవాయత్తులై నిస్సత్త్వులగు మహారాష్ట్రుల నుపదేశామృతముఁ జిలికి తేజస్వులుగను సబలులుగను, స్వావలంబులుగను గావించిరి. అభిముఖులఁ గావించుటకుఁ గాలపరిశ్రమాధిక్య మావశ్యకము కాకున్నను నిస్సత్త్వు లగుటచే మహారాష్ట్రులస్వాతంత్ర్యమునకుఁ బునాది సిద్ధమగుటకుఁ జాలకాలము పట్టెను. కాని బుందేలఖండపరిస్థితి యిట్టిది కాదు. బుందేలఖండము నేఁడు యవనులయధికారముననే యున్నది. కాని యచటిస్వరాజ్యస్వాతంత్ర్యస్వావలంబనములకు గౌరవాస్పదమగు నితిహాసము కలదు. బుందేలురు

స్వరాజ్య స్వరూపమును మఱచిపోయియే యుండిరను, వారికి స్వతం
త్రతాశబ్ద మపరిచితముగనే కన్పట్టినను మధురస్వతంత్రతా ఫలముల
స్వాదముమాత్రము వా రిప్పటికి మఱచియుండరు. కావున వా రేఫ
లముల నాకాంక్షించుచున్నారో యాఫలములు స్వరాజ్యవృక్షము
ననే యుండు నని వారి కొకసారి విశ్వాస మెవుడు కలుగునో యప్పుడు
బుందేలఖండస్వాతంత్ర్యమునకు గట్టియగు పునాది సిద్ధమయ్యె నని
యెంచవచ్చును బుందేలఖండప్రజ యిక్కలి తక్కువకాలమునఁ గడు
సులభముగ సిద్ధపఱుపఁబడఁగలదు. ఇదికాక యచ్చటిప్రజ మాండలి
కనాయకులకు, సరదారులకు వశమై యున్నది. అంతకు మాండలిక
నాయకులు సరదారులు నన్యోన్య మైకమత్యమందిన నచ్చటిప్రజయు విశ
శమై వారికిఁ దోడ్పడఁగలసవచ్చును. ఛత్రసాలా! నీవు బుందేల
ఖండమునఁ జేరుటతోడనే మొదట స్వార్థత్యాగమునఁ గావించి ద్వేషవి
రోధబీజముల నాశనము కావింపుము. అభిమానులయెదుట నమ్రత
వహింపుము, బుద్ధిమంతులకు నచ్చఁజెప్పుము, నజ్ఞానుల కుపదేశ మొ
సంగుము, మూర్ఖుల కాపఁజూపుము, వారిమనములందు స్వాతంత్ర్యస
హానుభూతిఁ గల్గింపుము. మనఃప్రకృతులు తఱచు భిన్నము లగుట
వలన వ్యక్తిగతకలహము, వ్యక్తిగతద్వేషము, వ్యక్తిగతమాత్సర్యము
నిర్మూలము కాఁజాలవు. ఐనను సాధ్యమగునంతవఱకు నీవు బుందేలు
రన్యోన్యవైరభావముఁ, గలద్వేషమాత్సర్యములను మఱచి స్వాతం
త్ర్యప్రయత్నమున సహాయ లగు నుపాయ మొనరింపుము. ప్రథ
మమున స్వాతంత్ర్యపతాకాతలమున బుందేలుర నెల్ల నొక్కచోఁ
గూర్చి పిదప స్వాతంత్ర్యయుద్ధము నారంభింపుము."

ఉపదేశసుధాపానరోమాంచితుఁడై ఛత్రసాలుఁ డిట్లు పలికె
ను:—మహాత్మా! మహారాష్ట్రమున రామదాసస్వామివలెనే బుందే

లఖండమునఁ బ్రాణనాథస్వామి జనులకు స్వాతంత్ర్యశిక్ష నొసంగుచుఁ దిరుగుచున్నారు. బుందేలఖండమునఁ బ్రాణనాథస్వామివచనములు రాజాజ్ఞలకన్న మాన్యతరములై యుండును. ఇదికాక దలపతిరాయ నామకుఁ డగు తేజస్వి యగు నొకరాజకుమారుఁడుకూడ నేతదాదేశమునసే బుందేలఖండమునం దంతటఁ దిరుగుచున్నాఁడు. కావున బుందేలఖండమున స్వాతంత్ర్యవిషయికమగు సన్నాహము చాలఁగ జరిగిన దని నేను వక్కాణింపఁగలను

శివా—ఛత్రసాలా! బుందేలఖండమున నింతటిసన్నాహమైయున్న దో నీ విఁక మిగిలినకార్యము నెఱవేర్చుటకు వైళం బచటఁ జేరికొనవలయును. అచ్చట శత్రునాశక మొ. గ్రి జయశాలివి కమ్ము. స్వదేశముపైఁ గ్రిమ్మరి యధికారమునా . . . రాద్యమేలుము. తురుష్కులను మొగలులను విశ్వసింపక వారిసైన్యముల ఖండింపుము. అవి యత్యధికసంఖ్యాకములై నీపై ధాటిసల్ప నెంచినచో నాకు వార్తనంపుము. నే నెల్లవిధముల నీకుఁ దోడుపడి వారల ధ్వంసమొనరించెదను. నాతో వారు వైరముమొదలిడినసమయమున సాహూద్భవానీమాతయే నాకు సాయమొసర్చుటచే నేను ముసల్మానుల నెంతయు లెక్కఁగొననైతిని. గొప్పగొప్పయవనవీరులు నాతలఁద్రుంచుటకై దర్పపూరితులై నాపై కేతేర, నేను వారి నెల్లర మడియించితిని. కాన నీ వేమియుఁ జింతసేయకుము. నీదేశమున కేగుము. సేనఁ గూర్పుము. యవనుల దేశమునుండి పాఱఁద్రోలుము. ఎల్లప్పుడును గేల విచ్చుకత్తిని దాల్పుము. పరమేశ్వరుఁడు నిన్నుఁ గాపాడును. గోబ్రాహ్మణపరిపాలనము, వేదసంరక్షణము, సమరమున శౌర్యప్రదర్శనము క్షత్రియులముఖ్యకర్తవ్యములు. ఏతత్కార్యమున నీప్రాణములుగూడఁ బోయినను, నీవు సూర్యమండలము భేదించుకొని స్వర్గముఁ జేరి యు

చట నపారసౌఖ్యము నందుదువు. నీవు యుద్ధమున విజయివే యైనచో బుందేలఖండమున స్వరాజ్యము స్థాపితమగును. నీకీర్తి శాశ్వతమై వెలుంగును. కావున స్వదేశమున కేగి మ్లేచ్ఛులతోఁ బోరుసల్పుము. అవసరమైనచో బలీయ మగు శత్రుసేనపై గుప్తధాటి సల్పి తద్బలము గుందింపుము. విశ్వసనీయులగు బుందేలయువకుల మూఁకవేసములతో [illegible]. నియంతఃకరణమున బంధుస్నేహశైలమున వెలుంగు భూదనము ఎదనెల్లపుడు నుజ్జ్వలముగ నుంపుము. ఎంతవఱకు దాస్యనాశము కాకుండునో యంతవఱకు దేశమున శాంతిసుఖసద్భావములకుఁ బెంపుచేకూఱ దని నమ్ముము. పవిత్రస్వరాజ్యధ్యేయమును సతతము నీమొట్టయెదుట నుంచుకొనుము. బుందేలులు గొప్పవీరులు. వారియందొక్కమారు స్వరాజ్యప్రేమ ముదయించెనేని వారు కృతాంతునివలె నితాంతవిక్రమపరిగ్రహముఁ గావించి స్వరాజ్యస్థాపనముఁ గావించుకొందురు. ఛత్రసాలా! మన మాజగన్నియామకుఁడగు పరమేశ్వరుని సుతులమే కదా! మన మన్యాయమునకుఁగాని దురాచరణమునకుఁ గాని చేతఁ గృపాణముఁ బూనలేదు. స్వార్థసిద్ధిఁ గావించుకొనుటకుఁ గాని, పరులస్వాభావికాధికారములఁ దొంగిలించుటకుఁగాని, యనావశ్యకమగు రాజ్యతృష్ణను దృప్తిపఱచుకొనుటకుఁగాని మనము హస్తమున శస్త్రముఁ దాల్పలేదు. ఈశ్వరుఁడు వాంఛించున్యాయము వేఱుమార్గములఁ గాననగు విపత్తిచే మన మాయుధ మెత్తవలసివచ్చును. మన మాన్యాయశీలుఁడగు పరమేశ్వరుని తత్పరులమగు సేవకులము. మనవంటిసేవకులను విజయులఁ గావించుట కేవల మాతనివశము. నిష్కామబుద్ధితో స్వకర్తవ్యములఁ బాలించుటయే మనపని. విజయులమగుట యాపరమేశ్వరునియధీనము. మన మేకాగ్రమనస్కులమై యా

పరమేశ్వరునికార్యము నిర్వహింప సంసిద్ధులమైయుండు వారేఁను మన
యెడ సంతుష్టుండు కాకుండునా?

ఛత్రి—(గద్గదస్వరమున) మహారాజా! తమయుపదేశామృత
సేవనమున నామనమున నొకనూతనతేజస్సంచార మొదవుచున్నది.
నానిరాశమగు మనసు బలిష్ఠమయినది. ఇతికర్తవ్యతావిమూఢమగు
బుద్ధి ప్రౌఢమయినది. తేజోవిహీనమగు నాత్మవిశ్వాసము తేజోమ
[illegible] స్వతంత్రుఁడుగ స్వదేశమున కేగి దానిని స్వచ్ఛం
[illegible] దాస్యపంకమునుండి తొలగింపవలయు
న[illegible]ము చేయుటకు వాంఛించుచున్నాను. కాని దీనికిఁ బూర్వమొక
[illegible] ఢిల్లీ కేగవలసియుండును. మహారాజా! జయసింహునకు
నాపైఁ జాలప్రేమ కలదు. దేవగఢయుద్ధమున నేను ఢిల్లీశ్వరునిపక్ష
మునఁ బోరాడితిని.

శివాజీ ఛత్రిసాలునివంకకుఁ గను నానందమునఁ జూచుచు
నిట్లు పలికెను.—"ఢిల్లీశ్వరునితోఁ బోరుటకు మున్నే నీ వాతని
సేనాభ్యంతరస్థితుల నెఱింగితివి. చాల మంచిపని చేసితివి."

ఛత్రి—రాజా జయసింహుఁడు నతనిసైనికులుఁ దుదకు బహ
దూర్‌ఖాన్‌కోకాయు దేవగఢయుద్ధమున నామూలమున ఢిల్లీశ్వరుని
పక్షమునకు జయము లభించెనని యంగీకరించిరి. కావున జయసిం
హుఁడు నన్నొకసారి ఢిల్లీ కేగి సార్వభౌముని సందర్శింపవలయు నని
కోరుచున్నాఁడు. నన్నుఁగూర్చియు నా దేశముఁ గూర్చియుఁ బాదు
షాతో నివేదించునట. అతఁడు నన్ను ఢిల్లీకి రమ్మని చాల పట్టుపట్టెను.
కాని యట్లు చేసినఁ జాలకాలము వ్యర్థమగు నని నే నెంచుచున్నాను.
తమ రాజ్ఞ యొసంగినచో నేను ఢిల్లీ కేఁగక వెంటనే బుందేలఖండ

ము౯ జేరి సాధ్యమగునంత త్వరితముగ౯ జోరుసల్పి నాదేశము స్వతం త్రము౯ గావించుకొనెదను."

శివా—ఢిల్లీ కేగుట౯ జాలకాలము వ్యర్థమగు నని నేను ౼గీ కరింతును. కాని శాంతిమోపాయమగు యుద్ధమునకు ముందుగ నీ వొకసారి ఢిల్లీ కేగివచ్చినచో బుందేలు రందఱు నింక యుద్ధము తప్ప వేఱుపాయము లే దని గ్రహింతురు. బుందేలఖండమున వల నులు, నీచులు, విలాసలోలురు నగు రాజులే యెక్కువ ముండిరలరు. కాన సామోపాయము లన్నియు నెఱవేర్చిన౯గాని వారు యుద్ధము నకు౯ గడంగరు. కావున ఢిల్లీకేగి ముందుగనే ఢిల్లీపతిచే లేదనిపించు కొనుట యుత్తమము. నీవు జయసింహాలుఁడ. చెప్పినట్లు ఢిల్లీకి బొమ్ము. అటుట౯ బాదుషా నీతో సరళముగ మాటయైన నాడఁడు. సరళమార్గ ముల ననుగమించుటచే౯ బాదుషా లెక్క౯గొన౯ డని బుందేలన్పతు లకు బోధపడినప్పుడు వా రంతిమమార్గమగు యుద్ధము నంగీకరింపక తప్పదు. ఢిల్లీనుండి నీవు వెంటనే బుందేలఖండము౯ జేరుము. ఉపదే శించి, ప్రార్థించి యెట్లు సాధ్యమైన నట్లు జనుల నీపక్షమునకు౯ గొను ము. పిదప౯ బాదుషాతో౯ బోర సిద్ధపడుము. నీసామర్థ్యము, నీపవి త్రాశయము, నీనిస్స్వార్థవ్యాపారము౯ గాంచి బుందేలయువకులు నీ మాట౯ బాటింతురు. కొన్నిదినము లిచటనుండి నా కార్యప్రణాళిక౯ జూతు నని చెప్పితివి. కాని పరిస్థితులనుబట్టి స్వాతంత్ర్యమార్గము మారుచుండును. కావున నీకు స్వాతంత్ర్యప్రేమికంటె మిన్న యగు నేటొకమార్గ ముండఁజాలదు. కావున నిచ్చటను నీవు వ్యర్థముగ సమ యము౯ గోల్పోవకుము. నీవీరాష్ట్రమునుండి నాసాయము౯ గొని మన మిరువురము౯ గలిసి శత్రుంపులపై దాడివెడలినచో జనులు కీర్తి నంతయు నాకే యాపాదింతురు. దాన బుందేలఖండమున కంత లాభ ముండదు.

కావున నీవు స్వయముగ నీదేశమునకుఁ బోయి యుద్ధముసేయుము. కొలఁదికాలమునకే మిత్రశత్రులు వచ్చి నిన్నుఁ గలియుదురు. నీవు కీర్తిలక్ష్మినిఁ జేకొందువు నీయశమాచంద్రార్కము విలసిల్లును."

శివాజీయుపదేశము విని ఛత్రసాలునిహృదయ మాశోత్సాహభరితమై యాతనినేత్రములనుండి యానందాశ్రువు లొలుకఁ దొడఁగెను. అతఁ డపారమగు భక్తితో శివాజీపాదములఁ బడెను. శివాజీ ప్రేమపూర్వకముగ నాతని నెత్తి కౌఁగిలించుకొనెను. భరతవర్షస్వాతంత్ర్యేతిహాసమునఁ గల్యాణకరమగు నీతత్ప్రసంగము కడు మహాత్త్వపూర్ణముగ నెంచఁబడును.

త్వరితముగ ఛత్రసాలుఁడు దక్షిణమునుండి పయనమయ్యెను. వెడలునపుడు శివాజీ యతనికిఁ బ్రేమపురస్కారముగ నొకఖడ్గము నొసంగెను. ఆఖడ్గము తనకరమున నున్నంతకాలము స్వయముగ శివాజీ తనతో నున్నట్లు ఛత్రసాలుఁ డెంచుచుండెను.

ప్రచండమగు దేవగఢయుద్ధమున నౌరంగజీబునకే జయము లభించెను. ఔరంగజీబు దక్షిణాపథము నంతను దనవశము గావించుకొనఁగోరుచుండెను. తదిచ్ఛాపరిపూర్తికి మంచియారంభమే యయ్యెను—ఈవిజయకారణమునఁ బాదుషాయాజ్ఞానుసారముగ ఢిల్లీనగరమున గొప్పయుత్సవము జరిగెను. నగరమంతయు బాగుగ నలంకరింపఁబడెను. దీపకలు వెలిగింపఁబడెను. బాణసంచాలు కాల్పఁబడెను. మసీదులందు నమాజులు పఠింపఁబడెను. విజయమంది మరలి వచ్చు జయసింహునకును బహదూర్ ఖాన్‌కోకాకును నగరప్రవేశ సందర్భమున నాదరసత్కారములు గావింపఁ బెద్దయేర్పాటు సేయఁబడియెను. సాయంప్రార్థన యైనవెనుక నుజ్జ్వలప్రకాశమున నాజయశాలునకు స్వాగతము కానుండెను. ఉత్సవప్రియులగు ఢిల్లీనగరవాసులు విలువఁగల

వస్త్రములు ధరించి వితానమంటపమున విహరించుచుండిరి. వీరలకు స్వాగత మొసంగుటకుఁ బ్రార్థనానంతరము స్వయముగఁ బాదుషా కూడ వచ్చుటకు రానుండె.

నిష్కామముగ ధరాభాగముల కన్నిఁటికి నుపకృతి యొనర్చు సూర్యభగవానుఁడు భూమ్యపరార్థభాగము వెలిగింపఁజనెను. అలంఘిరుపాదుషా మనమునఁ బక్షపాతము నిండియుండెను. కానిమూలమున నతఁడు కొండొకకాలమున కొక యన్యాయముఁ గావింపనుండెను. కావుననే భాస్కరుఁ డింక నచట నుండుట యనుచిత మని భావించెఁగాబోలు. గజారూఢుఁడై యేతెంచుతరిని బాదుషా కడు నుదీర్ణుఁడై యుండు నని జనులెంచుచుండిరి. కాని యొకఘోరపాతకము నాచరించుమనుజునిముఖము సిగ్గుచేత నాత్మనిందచేత నెంతశోభాహీనమై యుండునో పాదుషాముఖ మానమయమున నంతశోభాహీనమై యుండుటఁ గాంచ నెల్లరికిఁ గడు నబ్బురమాయెను. సరిరే. శతఘ్నులు గర్జింపసాగినవి. కఠోరసమరవాద్యములు మొరయఁదొడఁగినవి. ఇరువురివీరులకు స్వాగతమొసఁగుటావున నొకయుద్దండమగు పటభవనము నిర్మింపఁబడెను. ఆభవనమున నొకయత్యున్నతాసనమున నౌరంగజీబాసీనుఁడయ్యెను. అందుఁ దమతమస్థానముల నుపస్థితులై యుండిన సరదారులు, వజీరులు, నమీరులు మున్నగువారెల్లరును బాదుషా వచ్చుటతోడనే లేచి యుచితాచరణముల సలిపిరి. వీరి విజేతల నగరప్రవేశము కాఁదొడఁగెను.

బహదూర్‌ఖాఁ కోకా కొంతయు విశిష్టులగు వీరులతోఁగూడ సదర్పముగ వితానమంటపము దెసకు సాగుచుండెను. కాని నగరవాసులదృష్టి యానివంకకుఁ బోలేదు. రాజాజయసింహుఁడును నమువ నమువ విజయకారణమున మందహాసమొనరించుచు, నొక్కొక్క

వ్వుడు తనతో నున్న యొకతరుణవీరునితో మాటాడుచు మండపము
వంకకు నడచుచుండెను. కాని యతనివైపునకును జనులదృష్టి పోలే
దు. అందఱిమనములకు నేత్రములకు నొక్కటే కేంద్రస్థానముగ
నుండెను. అందఱియంగుళులు నొక్కదెసకే చూపుచుండెను. అంద
ఱిస్వాంతముల నొక్కవిషయమే యధిష్ఠించియుండెను. దేవగఢ మెవ్వ
నియతులపరాక్రమమున విజితమయ్యెనో, ఢిల్లీవాసు లెట్లో ముందు
గనే వినియుండిరి. దేవగఢదుర్గమును జయించినవీరుఁడు కడు నద్భు
జుఁడు, మాంసలుఁడు—ననుభవశాలి, వయోవృద్ధుఁడుఁ, గాంభీర్యమూ
ర్తియు నై యుండు నని చాలమంది భావించుచుండిరి. కాని రాజా
జయసింహునెడమప్రక్క నశ్వారూఢుఁడై యున్న తేజస్వి యగువీ
రుఁడే దేవగఢయుద్ధమును జయించె నని వినుటతోడనే వారియాశ్చ
ర్యమునకు మేరలేకుండెను. అందఱిదృష్టియు నావీరునిదెసకే పఱగెను.
బహదూర్ ఖాన్ కోకా పాదుషా చెంతనే యొకయాసనముపై నాసీనుఁ
డయ్యెను. రాజా జయసింహునకును బాదుషాసమీపముననే యొక
యాసనము లభించెను. కాని యెల్లరదృష్టి యమానముగ నొకమూల
నిలిచియున్న తరుణవీరునియందే లగ్నమై యుండెను. ఆవీరునకుఁ
గూడఁ బాదుషాసమీపమునఁ గూరుచుండుట కాజ్ఞ లభించునేమో
యని యెల్లరుఁ దలచుచుండిరి. కాని దేవగఢవిజేత యగు నాయువ
కవీరవరుఁడు నిలిచియున్నదెసకు నౌరంగజేబు బుద్ధిపూర్వకముగఁ జూ
డకుండుటఁ గాంచ నెల్లరికి నత్యాశ్చర్యము గలిగెను. రాజా జయసిం
హునకు దీనివలన మిక్కిలి యాశ్చర్యము విచారముఁ గలిగెను. ఏల
యన, నతఁడు మొదటినుండియు ఛత్రసాలునివిక్రమముఁగూర్చి పాదు
షాకుఁ బూర్ణముగ నివేదించియుండెను. ఇట్టియెడఁ బాదుషా యానా
సీఁయము నాతఁడు సహింపఁజాలకపోయెను. ఛత్రసాలునివిషయమున

నాతఁ డేమియుఁ జెప్పఁజాలకపోవుటచేఁ బాదుషా దేవగఢయుద్ధము
మాటనెత్తక విడిచి, మీకుమిక్కిలి రాజా జయసింహుని ఛత్రసా
లుని నగౌరవించుటకై బహాదూర్ ఖాన్ కోకాను మిక్కుటముగఁ బొగ
డెను. ఇది యతనిమనసు నింకను విఱిచెను. ఏదియో పల్కుటకై
యాతఁడు లేచి నిలిచెను కాని కపటి యగు నౌరంగజీ బతని కేమి
యు మాటాడ ననకాశ మొసంగక తానే యతనితో నిట్లనియె.—

"రాజా! మీరు ఛత్రసాలునివిషయమున నేదేని చెప్పఁగోరు
చున్నారు కాఁబోలు. దేవగఢమును జయించుటలో ఛత్రసాలుఁ
డుగూడఁ గొంతశౌర్యముఁ జూపియుండవచ్చును. మీ కించుక తోడు
పడి యుండవచ్చును. ఐన నతనియాసేవ యంతగఁ బ్రశంసనీయము
కాదు. మహోబారాజవంశము మొదటినుండియు సామ్రాజ్యమునకు
నిస్లామునకుఁ గటువిరోధి చంపతరాయచ్ఛత్రసాలురు విప్లవకారు
లగుటయందు సంశయ మెంతమాత్రము నుండనవసరములేదు కావున
నతనియెడ నాదరముఁ జూపుటకాని, యతనికున్నతపదవి నొసంగుట
కాని యనుచితము. అనావశ్యకము. ఒకసారి చంపతరాయనికిఁ
బదవి యొసంగఁబడెను. దానిపరిణామము మీ కందఱకు విదితమే.
వెనుకటివిప్లవౌద్ధత్యముల కేమియు దండనము విధింపఁబడకుండుటయే
ఛత్రసాలునికి గొప్పయదృష్టము. సామ్రాజ్యమున కిట్టివిప్లవకారుల
సేవ యింతయు నావశ్యకముకాదు మీరు వ్యర్థముగ నతనిఁగూర్చి
యేమియు నివేదింపఁక్కఱలేదు. ఇంక మీరొనర్చిన సేవలు ప్రశంస
నీయములే."

జయసింహుఁడు కడు ఖిన్నుఁడు, లజ్జితుఁడు నయ్యెను. ఏమి
పల్కుటకు నాతని కేమియుఁ దోఁపలేదు. ఇంతలో నొకసారి పాదు
షాదృష్టి ఛత్రసాలునిపైఁ బడెను. అతఁ డాతనిఠీవియుఁ, దేజముఁ,

గాంచెను. అతఁడు మొదట నించుక సిగ్గువడెను. పిదప సుంత తత్తర
పడెను. తుదకుఁ గ్రోధశోణితుఁ డయ్యెను. కాని యతఁడు తనయీ
స్థితి నెఱిఁగి నెఱుకవడనీక వెంటనే వేఱొకప్రశ్నకు మరల్చి మెల్లమెల్లఁగ
నొకయమీరుతో మాటాడఁదొడఁగెను. రాజా జయసింహుఁడు
మాత్ర మిదియంతయుఁ గనిపట్టెను. మొదటినుండియు ఖిన్నుఁడై
యున్న యతఁడు పాదుషావిలక్షణౌదాసీన్యమును గ్రోధమునుజూచి
మఱింత యావేశభరితుఁడయ్యెను ఈపక్షపాత మాతఁడు చూడఁజాల
కపోయెను. ఆసమయమున నతఁడు చేయునది లేక యంతయు దిగ
మ్రింగి యూరక తత్స్థానమునఁ గూరుచుండెను. ఇంతలో ఛత్రసాలుఁ
డవనిచెంతకేగి యెదుట నిలువఁబడి యిట్లు పలుకనారంభించెను.—

“అయ్యా! విషము కింతకన్న నెక్కుడు పరీక్ష యనావశ్య
కము. బొగ్గును మాటిమాటికిఁ గడిగినలాభమేమి! ఇఁక నాకు దేశ
మునకుఁ బోవ ననుజ్ఞయొసఁగుఁడు. నామనసు స్వదేశీయులపైననే
యున్నది. కేవలము తమయాజ్ఞానుసారము తమ్ము సంతోషపెట్టు
టకే—నాకిష్టము లేకున్నను—నే నిచటికి వచ్చితిని. ఇఁక నే నేగ
దను.”

అని పలికి ఛత్రసాలుఁడు పోవుటకు సంసిద్ధుఁడయ్యెను. ఆసమ
యమున నెల్లరిదృష్టియుఁ, దుదకుఁ, బాదుషాదృష్టియుఁ దనపైననే
యుండుటఁ గాంచి యీయవకాశమును విడువనేల యని యాతఁడు
పాదుషాదిక్కు యిట్లనెను.—

“ఏపదవినిగాని, బిరుదమునుగాని, బహుమానమునుగాని
యాచించి నే నిటకు వచ్చియుండలేదు. రాజావారు నాకుఁ బితృవ్యస
మానులు. నాపై వారికిఁ జాలమక్కువ. వారియాజ్ఞవలననే నేనిచటి
కేతెంచితిని. సామ్రాజ్యమునకు దాసుఁడనై నేను, దేశధర్మమును

జయింపలేదు. బుందేలురను ముసల్మానులదాస్యమునుండి యుద్ధరింపఁ దనప్రాణములనైన నర్పింప సంసిద్ధుఁడగు పురుషుఁడు ముసల్మానులకు దాస్య మెట్లు సలుపఁగలుగును? నేను రాజావారితో దక్షిణమున కేగినయుద్దేశము నెఱవేఱినది. వీరకృపాణముతోడ నేను దేశగథమును జయించితినో యీకృపాణమే బుందేలురను దాస్యవిముక్తులఁ గావింప సౌదామినివలె మెఱయును. బుందేలఖండమందలి ప్రతిబుందేలుఁడును ఛత్రసాలుఁ డని జ్ఞప్తి యందుంచుకొనఁదగును. (రాజాజయసింహునివంకఁజూచి) మహారాజా! ఇఁక నే నేఁగుదును. రాఁబోవు వింధ్యవాసినీమహోత్సవమునకు దయసేయఁ దమరించుక శ్రమఁగైకొనినచో ననుగృహీతుఁడ నగుదును. తమరు నాకొఱ కేమియుఁ జింతసేయకుఁడు. వింధ్యవాసినీదేవియే నన్ను రక్షించును."

అని పలికి ఛత్రసాలుఁ డటనుండి శరవేగమున బయలుదేఱెను. మున్ను ఛత్రసాలునిపరాక్రమముఁ దెలిసి విస్మితులైన ఢిల్లీవాసులు అతనియావేశభరిత మగుభాషణము వినియు నాకస్మికముగ నదృశ్యుఁడగుటఁ గాంచియు స్తంభితులై పోయిరి. ఛత్రసాలునివిషయము దక్క మఱేప్రసంగమును వారికి రుచింపదయ్యెను.



ఇరువదియైదవప్రకరణము



విమలవిజయులు

“సౌమిత్రీ! ఈలంక స్వర్ణమయమైనను దీనిని నామన సిచ్చగింపదు. జననియు జన్మభూమియు స్వర్గముకన్న గరీయసులు.” అని భగవంతుఁ డగు శ్రీరామచంద్రుఁడు స్వదేశమునకై వెడలునప్పుడు చెప్పియుండెను. భగవంతుని యీపీయూషతుల్య మగు ప్రకటన మేదియో యొకరూపమునఁ బ్రత్యేకదేశభక్తుని హృదయమున నిమిడి యుండును. స్వదేశము నిర్ధన మని భావించి ధనసంపాదనమునకై విదేశముల కేగువాఁడు, స్వదేశము నిర్వీర్యమని యెంచి యాత్మబాహుబలప్రదర్శనమునకై పరదేశగతుఁ డగువీరుఁడు, స్వదేశమ్ము రసవిహీన మని యెంచి ప్రకృతిసౌందర్యదర్శనాభిలాషియై సమీపస్థములగు దేశముల సంచరించురసికుఁడుఁగూడ స్వదేశపరిత్యాగమనమునకై యెంతటియాతురుఁ డగుచున్నాఁడు? అట్టిచో రత్నఖనిమయమై, మహాశూరసమన్వితమై, సృష్టిసుందరీవిలాసభవనమై యుప్పారు బుందేలఖండమును దర్శింప ఛత్రసాలునిఁ బోలు నద్వితీయమాతృభక్తుఁ డెంతయాతురుఁడై యుండునో, దేశమాతసార్థకజన్ములగు పుత్రులు, భక్తులుమాత్రమే యెఱుఁగఁగలరు. బలీయములగు పితురాజ్ఞాబంధముల ననుభవించి, ముష్కరకర్తవ్యకుడ్యముల నుల్లంఘించి, శ్రీరామచంద్రుని మాతృదేశానురాగము స్వర్గసుఖమును దృణీకరించి, భారతవర్షదక్షిణాగ్రమునుండి యుత్తరాగ్రమువఱకు లంకనుండి యయోధ్యవఱకు క్షణకాలమునఁ జేరుచుండెను. అట్లే దేవగఢయుద్ధమునందలి

యద్వితీయప్రాకారప్రదర్శనసమయమున, శివాజీమహారాజుతోడి సంభాషణకాలమున, ఢిల్లీసార్వభౌమునియెదుటఁ బ్రసంగించుతరి, ఛత్రసాలునిశరీరము మాత్రమా యాస్థానముల నుండినను మనసుమాత్రము బుందేలఖండమునందే సంచార మొనరించుచుండెను. కాని శ్రీరామచంద్రునికి లంక యెట్లు మనసున కెక్కలేదో, విభీషణునియాదరసత్కారముల వీడి యయోధ్యఁ జేరుట యెట్లాతనికి సురలోకసుఖమునకన్న మిన్నయై తోఁచెనో, యటులే ఢిల్లీనగరశోభాసౌందర్యముల నిచ్ఛగింపక ఛత్రసాలుఁడు జయసింహునాజ్ఞఁ గైకొని సాధ్యమైనంత శీఘ్రముగ బుందేలఖండముఁ జేరెను. బుందేలఖండప్రాంతముఁ జేరి మునుముందుగఁ బోవుచున్నకొలఁది నతనికిఁ బ్రాణనాథస్వామియుపదేశములు బుందేలులదూరాశయములు నెంతటివిలక్షణమగు పరివర్తనముఁ గలిగించినదో స్పష్టముగఁ దెలియవచ్చుచుండెను.

దర్పణమగు ప్రతిబింబమును గొన బాలకు లెట్లు వివిధప్రయత్నము లొనర్చుచుందురో, యట్లే బేత్రవాతరంగిణ్యంతర్గతము లగు భూజప్రతిబింబములఁ బట్టుకొన నెంచి జలోపరిభాగమున దినకరుఁడు తనస్వర్ణకరములఁ జాచుచుండెను. బేత్రవానదీతీరమున నిలువఁబడి యిరువురుసుకుమారకుమారులు వానియావ్యర్థప్రయత్నముఁ గాంచుచుండిరి. వారివేషచర్యలఁ గాంచిఁ గేవలప్రకృతిసౌందర్యగ్రహణాభిలాషతోడనే వా రచటి కేతెంచిరని చెప్పఁజాలము. సృష్టిశోభావీక్షణాగతులగు వారి కిన్ని యస్త్రములయక్కఱయేముండును! వారిముఖము లింతగంభీరములై యేల యున్నవి! తన్ముఖముల నానందేతరమగు నన్యవికార మేల ప్రత్యక్షమగుచున్నది! ఒక్కొక్క యడుగిడ వా రింతసావధానులై యుండనేల?

కాని యింతలోఁ దనగాంభీర్యముఁ ద్యజించి యొకకుమారుఁడు

తనసహచరునితో నిట్లనియె.—"విమలదేవా! వీరోచితములగు వస్త్రా
భరణాదికముల ధరించినవారు తమవిచారాచరణములకుఁగూడ వీరో
చితమగు స్వరూపము నొసంగవలయును. లేకున్న నసామంజస్యదో
షము జనించి నటనయంతయు వెలువడును.

తనసహచరునిఁ గాంచుచు విమలదేవుఁ డిట్లనెను.—నీవు
నాకై సుంతయు విచారింప నక్కఱలేదు. నే నెల్లప్పుడు నీవేషముననే
యుండుటచే నేతన్నిర్వహణము నాకు బాగుగఁ దెలియును. కాని
విమలదేవా! నీచింతయే నాకన్నిటికన్న నెక్కుడుగ నున్నది. నేనెన్ని
నాళ్ళనుండియు నొకేరీతి నీకు నేర్పుచునే యున్నను నీవట్లు పొరబడు
చునే యుందువు.

విజ—మంచిది. నేనెప్పు డెట్లు పొరపడితినో యెఱింగింపుము.
ఎవరైన విజయదేవా! యని పిలిచిన నే నెప్పుడు వ్యాకులపడితిని?
సేవకులనుండి నమస్కారము లందుకొనుసమయమున నే నెప్పుడు
లజ్జించితిని? నా మొగమునఁ బౌరుష మెప్పుడు కొఱతపడెను? నీవు
నానడకను బలుమాఱు లాక్షేపించియుంటివి. కాని యిచటి కేతెం
చుతఱి నాగమన మెంతపౌరుషవంతమై యుండెను? విమలదేవా!
ఈవేషపరివర్తనమున నీవు తప్పక నాకు గురుఁడవే యగుదువు. కాని
యిప్పటినావర్తనముఁ గాంచిన నీవు తప్పక నాయెదుట నోటమి నొప్పు
కొనవలయును.

విమ—అవునవును. ఏలకాదు! నేటినీగమనము నేమనవల
యును? నిన్ను నడచుచుండఁ జూచిన జలనిధిలోఁ దరంగము లెగుచు
మిన్నట్లున్నది. నాఁటిపాఠముల బాగుగ నప్పగించి పూర్వపాఠముల
నన్నిటి మఱచినశిష్యునిఁ గాంచినగురువున కెంతటియానందము కలుగఁ
జాలునో, యట్టియానందమే నేఁడు నీనడకను నిన్నుఁ గాంచిన నాకుఁ

గలుగుచున్నది. విజయదేవా! ఛత్రసాలునిఁ గలిసికొనఁ బోవుమార్గముననే నీదృష్టి యింతటికోమలమైపోయినది. కపోలములు లజ్జారుణితములైనవి. వదనము మనోహరమగు ఘర్మబిందుకిరీటము ధరించియున్నది. ఇఁక ఛత్రిసాలుసంయోగమున నీదశ యెట్లుండునో!

జయ—(మందహాసముతో) నీదశ యెట్లుండునో నాకు తెలియునట్టులే. అత్యల్పములగు నన్యులదోషములఁ గాంచఁ గల్గుటయు, నాత్మదోష మెంతగొప్పదైనఁ గాంచఁజాలకుండుటయు, మానవమాత్రునికి సహజగుణము. నీయందలి దానిని మించిన విశేషగుణ మేమన నాత్మదోషములు నీకు నాయందుఁ గన్పట్టుటయే. సుందరములగు నీనేత్రము లమృతవర్షముఁ గురియుచున్నవి. చంచలమగు నీభ్రూలత తాండవమాడుచునే యున్నది. నీసుందరవదనమున భావ్యాశాసూచకమగు నానందము లుకుచున్నట్లున్నది. కాని యిట్టి యవస్థలో ఛత్రిసాలునియెదుటికిఁ బోవుచున్నట్లు నీవే యెఱుఁగవని తోచుచున్నది

విమ—విజయదేవా! జయసాగరపరోక్షమున మునుఁగుసమయమున నే నేవేషమున నుంటినో నీకుఁ దెలియును. ఆసమయమున స్త్రీవేషముఁ గాంచి రవ్వంతయు సందియమందఁజాలని ఛత్రిసాలుఁడు పురుషరూపమున నున్న నన్నెట్లు సంశయించును? పదునాలువత్సరములనుండియు నిరంతరపురుషవేషమున నుండి ప్రజలచే యువరాజనియు, రాజపదార్హుఁ డనియు భావింపఁబడి, నరరూపమున వివాహమొనరింపఁబడి, రాజుగఁ బట్టాభిషిక్తుఁడై యున్న నన్నితఁడు పురుషుఁడు కాఁడు, వనిత యని యెవ్వ రనఁగలరు! నా వాస్తవికస్వరూపవిషయమున ఛత్రిసాలుని కెట్టిసందియముఁ గలుగలే దని నేను దృఢముగ విశ్వసించుచున్నాను. అచిరముగనే నేను ఛత్రిసాలునిస్వాతం

త్రివసమరమునఁ బాల్గొనెదను. కాని నీవిషయమున నా కెక్కుడుసం
దియము జనియించుచున్నది. గులాబిపూలఁబోలు నీకపోలములు,
స్నిగ్ధసుందరములగు నీహస్తములు మధురమందహాసము, మృదుగా
త్రముఁ గాంచి నీ వంతఃపురమున నుండఁదగుదువు కాని యుద్ధరఙ్గ
మునఁ బోరాటమునకుఁ దగ వని ఛత్రసాలుఁ డెంచును. నీవు విజయ
దేవునుండి విజయమ్మై ఛత్రసాలునియంతఃపురము వెలుంగఁజేయ
నగును.

విజ—(నవ్వుచు) నావర్తమానహృదయేశ్వరుఁడు నన్నట్టు
లొనర్ప ననుమతించునా !

విమ—ఈవివాహము తుద కెట్లుగఁ బరిణమించునో, వివా
హంపుదినముననే నిశ్చయింపఁబడియె. ఎచ్చట విజయ—కాముకాదు.
విజయదేవుఁడు నివసించుచుండునో, యచ్చటనే విమలదేవుఁడు నుం
డును.

విజ—సిలౌకికసహధర్మచారిణిని సహవాసినింగఁ జేసికొ, గో
రుచున్నట్లున్నది. నాథా ! సమయము లభించినప్పుడు నీయాప్రియ
పత్నిపై నీయనుగ్రహముఁ జూప మఱువవుకదా !

విమ—విజయదేవా !

విజ—విజయదేవా ! విజయదేవా! యని పట్టుకొంటివేమి!
ఇట్టియేకాంతస్థానమున నిజనామమున నేల పిలువవు ! సాధ్యమైనంత
వఱకు మన మిరువురముమాత్రమే కలిసియున్నప్పుడు నన్ను విజయా
యనియే పిలుచుచుండుము. దాననే, నాకధికతమమగు నానందము
కలుగును.

విమ—కాని నీయాక్షణికానందమునకై నేను ఛత్రసాలుని
సహవాససుఖమును వీడఁజాలను. బుందేలఖండస్వాతంత్ర్యప్రాప్తి

యగువఱకు మనమిరువురము విజయదేవవిమలదేవులుగనే యుందము. వీలయిన, నీరూపముననే మనము ఛత్రసాలునియంతికమున నుండఁగలుగుదుము. బుందేలఖండము స్వతంత్రమైనప్పుడు విమలదేవుఁడు విమలగను విజయదేవుఁడు విజయగను బరివర్తనముఁ జెందుటలో విలంబముండదు.

విజ—విమలదేవా! నీమాట యెంతయు బాగుగ నున్నది. ఏయాశయము సిద్ధింప మనము రాజభవనమునుండి బయల్వెడలితిమో, అది సిద్ధించునందాక మనమీ మాయావేషములతోడనే యుండుట మంచిది. ఛత్రసాలునకు మననిజరూపము తెలిసినపిదప మనలను యుద్ధరంగమున కేల కొనిపోవును! మన మాతనికిఁ బాచక్య యెట్లొనర్పఁగలము!

విమ—విజయదేవా! భావిసౌఖ్యమును దలఁచికొని మనము మిగుల జాగరూకతతో మెలఁగవలయును. ఛత్రసాలుఁడుఁ, దదనుచరులు మననిజవేషముల గుర్తెఱుంగకుండ నుండుట మనము ముఖ్యముగ మనసునం దుంచుకొనఁదగువిషయము. లేకున్న నాట యంతయుఁ జెడిపోవును. కాని విజయదేవా! ఛత్రసాలునికడ కేగి యతనికి సేవఁజేయుచు మనము సంసిద్ధులమైయుండుటకాని, యతని కెట్టిసేవఁ జేయవలయునో మనము తెలుపలేము సవిస్తరకార్యము కోరఁదగునో చెప్ప యగునుకదా!

విజ—(ధైర్యముతో) నేను సమరకాలమున హస్తమునఁ గృపాణము ధరించి పోరాడుటకును, నెల్లరును శిబిరములలో నిద్రించునపుడు మాయామున ఛత్రసాలుని శిబిరములోని కేగి యతనికి సేవఁజేయుటకును నిశ్చయించుకొంటిని.

విమ—(సాలోచనముగ) ఏ మిషజాములు ఛత్రసాలునికి

సేవఁజేయుట నాకత్యంతానందకరముగ నుండును. కాని యుద్ధరంగ
మున నిలువఁబడి కత్తిదూయుటెట్లు! కేవలశోభామాత్రముగ నేఁటిద
నుకఁ గృపాణము వ్రేలాడవేసికొని తిరిగిననేను దాని నొరనుండి బయ
ల్వెడలించి శత్రువులపై నెట్లు ప్రయోగింపఁగలను? నావలెనే సప్రా
ణులగు మనుజుల ఖడ్గాహతుల నెట్లు కావింతును? రక్తవాహినులను
శవపర్వతములను గాంచిన మనోనేత్రము లెట్లు స్థైర్యము వహించి
యుండఁగలవు! విజయదేవా! మనము సమరరంగమునకుఁ గేవలాప
రిచితులము! కృపాణహస్తులమై మన మాతని కెట్లు సాయమొనర్పఁగ
లము!

వి —— లదేవా! నీ వీయన్నివిషయములఁ జింతింపకుము.
[illegible]సాపరాక్రమవంతులగు వీరులకుఁ గూడ సమరరంగప్రవేశమున కొంక
తూకి ప్రథమదిన ముండనే యుండును. శూరులు, సాహసులుఁ, గతి
సమాన్యులు నగుటకై వారును సమరదేవతకడ ననేకపాఠములఁ
జదువవలసియే యుందురు. ఛత్రసాలునికిఁ బరాక్రమశాలులగు తత్సై
నికులకుఁ దోడుపడుటకై భగవతియగు వింధ్యవాసినియే యాహవరం
గమున సంచరించుచుండును ఆమెయే మ లను ఖడ్గచాలనసమ
ర్థులఁ జేయును. ఆమెప్రభావమువలనే కార్యసిద్ధి యగును. ఛత్రసా
లునికి విమలజయప్రాప్తి కలుగును.

ఇట్లు నుడివి విజయదేవుఁడు మెల్లమెల్లగ ముందునకు సాగెను.
నాల్గునుగులడి [illegible] [illegible] [illegible] పు [illegible] కై [illegible]
చ్చుటనే సర్వేలముగ [illegible] [illegible]
నుండి వచ్చుచు [illegible] [illegible] [illegible] కొం
వచ్చెను. [illegible] [illegible] [illegible] అతఁ డేవయో

చెప్పుచుండ నింతలోఁ బరిచితముఁ బ్రేమమయము నగు మధురస్వరము వినఁబడెను.

“మిత్రులారా! నిలువుఁడు, నిలువుఁడు. నష్టమగు స్వాతంత్ర్యమును మరలఁ బొందుటకై మీయట్టివృద్ధులనుకుమారగాత్రు లగు యువకులు సమరభూమిఁ జొఱ సంసిద్ధులు గాఁగా ఛత్రసాలునికి విమలవిజయశ్రీకి విలంబముండదు. బుందేలఖండస్వాతంత్ర్యకేతనచ్ఛాయ నిఁక నత్యంతప్రేమమయస్వాగత మొసంగుచున్నాను.”

విమలవిజయదేవులు తేజస్వంతమగు ఛత్రసాలునిముఖమును దదేకదృష్టిఁ జూచుచు మాటాడక నిలువఁబడిరి.

ఛత్రసాలుఁడు తమ్ము సమీపించుకొలఁది వారియానందాశ్చర్యములు పెంపొందుచుండెను. విమలవిజయదేవులసౌందర్యము లోకదాని నొకటి మించియుండెను. వారి ముఖభావపవిత్రత వైమల్యముగూడ లక్షితము నొనరించుచున్నట్లుండెను. వారు కుసుమకోమలులై యుండిరి. వారినేత్రములు విద్యుత్ప్రకాశములై యమృతము వర్షించుచున్నట్లుండెను. శరీరము స్నిగ్ధమై సుందరమై యుండెను. తచ్ఛాయ పరమమనోహరమై యుండెను. వారిని గాంచఁగనే ఛత్రసాలుఁడు కొలఁదిసేపటిదనుక సంభ్రాంతుం డయ్యెను. జయసాగరసరోవరమందలి దేవీమానవీసౌందర్యములఁ గాంచిననాఁడు ఛత్రసాలుని మానసికావస్థ యెట్లుండెనో నేఁడు నట్లే యుండెను. అతఁడు వారి ననురాగపూర్వకముగఁ జూచుచుండెను.

తుదకు విమలదేవుఁ డెట్లో సాహసించి సవినయముగ నమస్కారమాచరించి యిట్లనియె:—మహారాజా! తమసేవకై విమలదేవుఁడు స్వశరీరము నర్పింప సంసిద్ధుఁడై యున్నాఁడు.

ఛత్రి—ఎవ్వరు? విమలదేవుఁడా?

విజ—మహారాజా! ఈవిజయుఁడుగూడఁ దమసేవకై స్వశరీర
ము నర్పించుచున్నాఁడు.

భర్తృ—మఱి నీవు విజయుఁడవా? ఈవిషులవిజయులిరువురు
నేఁటిరాత్రి నాకొఱకై నారు కదా! మంచిది. నాకు నేఁడు విషులవిజయు
లాభము గలిగినది. రక్తముఁ బ్రవహింపఁ జేసి మానవులనధిగమించి
కార్యములఁ జూపి లభించెడువిజయముకన్న నీవిషులవిజయు లెంతయుఁ
బవిత్రతరము. అధికతరశుభదాయకము. విషులా! నవరించుఁడవగు
నోవిజయా! మీరు నాతో ధీరరణరంగమైన దుమికెదరా!

విషు, విజ—(ఒక్కసారిగ) చిత్తము మహారాజా! శిబిరమున
విశ్రాంతిసమయమునఁ దమకు సేవఁజేయుట మా కెంతయుంచితమనిగఁ
దోఁచుచున్నదో సమరరంగమునఁ దమశత్రువులతోఁ బోరాడుటయు
మాకంతయుంచితమనిగనే తోఁచుచున్నది.

భర్తృ—(మిగులఁ గుతూహలమున వారిఁ జూచుచు) సుకు
మారకుమారులారా! పుష్పకోమలములగు మీశరీరములఁ గాంచిన
మీరు సేవఁజేయుటకుఁగాక సేవ నందుటకు జన్మించితి రని తెలియ
వచ్చును. భర్తృసాలుఁడు తనకు సేవచేయించుకొనఁ గోరఁడు. కాని
మీయట్టిసుకుమారులకు సేవనేయుటయందే నా కధికతరానందము
గలుగును. మీరు నాతో శిబిరమునకు రండు. ప్రాణనాథస్వామిదివ్యో
పదేశమున బుందేలఖండమంతయు నెంత సంభ్రమమున మేల్కొం
చినది! ఉద్యానవనములయందలికుసుమములయందును, గగనమునం
దలినక్షత్రములయందును, గృహములయందలిశిశువులలోను లభింపని
కోమలత కేవలస్వాతంత్ర్యమునకై యాహవక్షేత్రమున నుబాక సిద్ధ
ముగనున్నదని బుందేలవీరు లెఱుంగుదురుగాక. రణరంగగాములగు
నీసుకుమారయువకులఁ గాంచినఁ బ్రత్యేకవీరునియందు నాత్మాభిమా

వము జనియించును. రణోత్సాహతేజ ముద్భవించును. మాయట్టియా లోకసౌందర్యవంతులును, పవిత్రకోమలులు నగు దేవదూతలను బోలు దేశభక్తస్వాతంత్ర్యయోధులుగఁ జూచి వింధ్యవాసినీదేవి పరిపక్వచిత్తయై మాకు వరముల నొసంగి దేశము స్వతంత్ర మొనర్చును.

విమ—మహారాజా! మేము తమయొద్దకు రానిశ్చయించుకొని నే గృహమును విడిచితిమి.

విజ—తారకలకు శీతకరుఁ డెచట నున్నాఁడో చెప్పనక్కఱ లేదు. పరమేశ్వరుఁ డెచట తారకునో భక్తుల కెఱింగింప నక్కఱలేదు. భృంగమునకు మకరంద మేడ లభించునో తెలియఁజెప్పఁ బనిలేదు. మహారాజా! భవదీయసేవార్థులమై స్వస్థానమునుండి వెడలునప్పుడు భవదీయతేజము గుప్తరూపమున మాకు మార్గముఁ జూపుచుండెను. సద్గుణమాధుర్యము మా శ్రమను నెడఁబాపుచుండెను. ఇట్లగుటఁ దమ జాడల నరయుట మాకుఁ గష్టమేమియుఁ గలుగలేదు.

విమ—ఓర్ఛారాజమందిరము వీడిన క్షణకాలములోనే మిమ్ముఁ గలిసికొంటిమి. దీని మూలముననే మామార్గదర్శకుఁ డెంతచతురుఁడో మీ రెఱుఁగఁగలరు.

ఛత్రి—విమలదేవా! నీతల్లి యగు హీరాదేవి నీవు స్వాతంత్ర్యపతాకాచ్ఛాయ నిలిచి పోరాడవలయు నని యిచ్చగించుచున్నదా!

విమ—ఆమెకు నాయీకార్యము సమ్మతమేయైన నే నీవిధముగ రహస్యమున భవనమునుండి బయల్వెడలనేల! ఓర్ఛాసింహాసనమున స్వాతంత్ర్యపతాకస్థాపన మొనరించి, భేరీమ్రోగించి, [illegible] వింధ్యవాసినీజయజయధ్వాన మొనర్చి చతుర్భుజ[illegible]ముఁ గావించుచు, వేలకొలఁది వీరుల వెంట నిడికొని తమసహాయ

మునకై వచ్చియుండెడివాఁడను. కాని నేనెంతటిభాగ్యవంతుఁడనో!
మహారాజా! తమతండ్రిగారిప్రయత్నములకు నాతల్లి యెంతటివిఘ్న
ములఁ గల్పించెనో తమప్రయత్నములకుఁగూడ నట్టివిఘ్నములనే
కల్పింపనున్నది. తమరు బుందేలఖండమునకు మరలివచ్చితి రనియు,
సైన్యమును బ్రోత్సాహమునఁ బ్రోత్సహించుచున్నా రనియు బుందే
లులు గుంపులు గుంపులుగ వచ్చి మిమ్ముఁ జేరుచున్నా రనియు విని
నప్పటినుండి యామె మిగుల వ్యాకులయై యున్నది. ఎల్లుండి యామె
తనసభాభవనమున స్వపక్షనాయకులసభ నొకదానిని జరుప
నున్నది. అందుఁ దమప్రయత్నముల నెట్లు నిష్ఫలము లొనర్పవల
యునో తమసహాయకుల నెట్లు నాశనమొనరింపవలయునో [illegible]సం
శము చర్చింపఁబడును."

భత్రిసాలుఁడు తదేకధ్యానమున విమలదేవిమాటల నాలకిం
చుచుండెను. విమలదేవి యిట్లు చెప్పసాగెను — కాని యాసభలోఁ
గూడ నామేయాశయము నెఱవేఱదనియే నే నెంచుచున్నాను. ఏల
యనఁ బ్రాణనాథస్వామికొక్కయు, దలపతిరాయసికొక్కయు విగతి
పరిశ్రమమున బుందేలు లెల్లరుఁ దమయుత్తమకర్తవ్యము నెఱిఁగి
నారు. కాబట్టియే ప్రథమమున నాపక్షమున నుండిన యనేకులగు
రాజులును, నాయకులును, నిప్పు డాపక్షము వీడి తమ్ముఁ జేరుచున్నారు.

భత్రి—విమలదేవా! నీమాట యెంతయు బాగుగ నున్నది.
ప్రాణనాథస్వాములవారు తమదివ్యవాణిచే బుందేలఖండమున విల
క్షణమగు పరివర్తనముఁ గలిగించినారు. ఇప్పటివఱకు నాకిబిగస్థానము
నిర్ణయించుకొనలేదు. యుద్ధము నింకను బ్రకటింపలేదు నాయాశయ
ములఁ బ్రజల కింకను దెలుపలేదు. ఐనను సంఘటితులగు బుందేల
యువకులు నాకై వెదకుచున్నారు. విమలదేవా! నేనొక్కమాట నీతో

ల్లిని గెలిసికొనఁగోరుచున్నాను. ఆమెపక్షమువారి నొకమాఱు సమా
ధానపఱుపఁ గోరుచున్నాను. స్వాతంత్ర్యవిరుద్ధములగు ప్రయత్నముల
వా రేల యొనర్చుచున్నారో విని యటుపై వారిని న్యాయపథావలం
బనమునకై ప్రార్థింపఁగోరుచున్నాను. కావున నెల్లుండి జరిగెడిసభ
లోని కెట్లైనను బోవలయు నని యెంచుచున్నాను.

విజ—రాణీ యగు హీరాదేవియు నామెపక్షమువారు మీ
మాటల విందు రని మీ రాశించుచున్నారా!

ఛత్ర—విందురుగాక విననుందురుగాక. కాని నే నొక్కమాఱు
వారికిఁ దప్పక బోధించెదను అన్యోన్యమాత్సర్యదహ్యమానము లగు
నాత్మలు, ప్రార్థనలచేతను, మృదువచనములచేతను శాంతము లగు
నని నావిశ్వాసము. కావున నేను మానావమానములను [illegible]
ములను గణింపక నాబుందేలసోదరుల స్వాతంత్ర్య[illegible]
నర్చెద. విమలదేవా! చతుర్భుజాలయవిగ్రహధ్వంసనము[illegible]
యాఖానుఁ డీదినము నిర్ణయించినాఁడు.

విమ—మొదటిసారి తత్ప్రయత్నమున నతఁడు వైఫల్యము
నందుటఁ జేసి యతఁడు ఢిల్లీనుండి తద్ధ్వంసమునకై రాజాజ్ఞఁ దెప్పించు
కొనను రెండుదినములకుఁ దరువాత సభాభవనమున హీరాదేవిసభ
జరుగును. సభ జరుగుసమయముననే ఫిదాయిఖానుని సైనికు లేగి
దేవాలయము ధ్వంస మొనర్తురు.

ఛత్ర—చాల బాగున్నది, కాని గణములహాఖానుఁ డేల ధాం
ధేరమునకుఁ బోయెనో మీ రెఱుఁగుదురా!

మొదట విమలదేవుఁడు కొలఁదిసేపటివఱకు మాటాడకుండి వి
జయదేవునిచెవిఁ జూచు ను నిట్లనియె.—"కంచుకిరాయలు తనరా
జ్యము నాతని కిచ్చివేయ నిశ్చయించెను.ఇందులకే యాతఁడు నిన్నటి

సాయంకాలమున మహాడంబరముతో ఘాంఘేరమునకుఁ బోయినాఁడు.

ఛత్రి—(సాశ్చర్యముగ) ఏమంటివి! కంచుకిరాయలు తనరాజ్యము రణదుల్లహాఖానున కిచ్చివేయునా! దుర్బలులగు హైందవులశక్తి నీరీతి ధ్వంసమొనర్ప సమకట్టుట కతని కేమి పట్టినది! అతని కెవ్వరుఁ జెప్పువారు లేరా!

విమ—మహారాజా! మొదటినుండియు నతనియభిప్రాయములు స్వస్థములుగ నుండలేదు. అదియుఁగాక "నీరాజ్యము రణదుల్లహాఖానున కిచ్చివేయుము. లేకున్న ఛత్రసాలుఁ డేతెంచి నీరాజ్యమును నాక్రమించి లోఁబఱచుకొనును" అని నాతల్లి యనేకసారులు చెప్పెను. నీ యనివార్య మొకసాధారణమాండలికునివలెనుండు [illegible] నిమ్ము, వారలకు రాజ్యమున స్వభాగమును నొసంగ [illegible] నిశ్చయింపఁబడినది. ఘాంఘేరరాజ్యనివాసులును, మంత్రి యగుసజ్జనరాయలును దానికి నొప్పుకొనలేదు కాని కంచుకిరాయ లెవ్వరిమాటలను వినఁడయ్యె.

ఛత్రి—ఓయీశ్వరుఁడా! నీవే దయఁదలఁచి వీనికి సుబుద్ధి నిమ్ము. విమలదేవా! నీవీసమయమున నీభవనమునకు వచ్చుట సౌమ్యము. ఘాంఘేరరాజ్యప్రజలసహాయ మిప్పు డత్యంతావశ్యకమై యున్నది. హీరాదేవి సభజరుపువాఁడు నేను నిన్నుఁ గలియుదును నిరాజ్యమంతయు సైన్యమంతయు నాకు సాయము చేయ సంసిద్ధమై యున్నది నిసేనాని యగు చాముండరాయల నాయాజ్ఞకై నిరీక్షించుచున్నాము. నిప్పుడె యెదుటి నాతనికిమ్ము హీరాదేవిసభ యారంభము కాఁగనే చాముండరాయనిఁ గూడి నీసైన్యమునంతయుఁ గొని షిదాంఖానుని సైన్యము ముట్టడింపవలయును. నీసాయమునకై యెన్నికఁ గన్న బుందేలవీరులఁ గొందఱ వెంటఁబెట్టికొని సరియగు సమయమునకు దలపతిరాయలటఁ జేరుకొనును. చతుర్భుజభగవానుఁడు నిన్ను విజయి నొనర్చును."

విమలదేవుఁ డటనుండి మరలిపోవ సిద్ధముగ నుండెను. కాని విజయదేవుఁ డటనుండి కదలఁగోరుట లేదు. అది చూచి విమలదేవుఁడు “ఇప్పు డేమి యాలోచించుచున్నావు ! నడువుము. మరలి పోదము.” అని విజయదేవునితో ననెను.

విజయు—నే నిప్పు డట వచ్చి చేయున దేమి ! ఏ స్నేహితునితో కార్యము నిర్వహించుకొననిమ్ము. మహారాజా ! తమ యాజ్ఞయైన నేను తమతో నుండి తమ కేదైన సేవఁజేయుదును.

భర్తృ—విజయా ! నా కెట్టిసేవయు నక్కఱలేదు. ఐనను మీతో డనుండిన నాకు స్వర్గసుఖము లభించును. విమలా ! నీవు నిమిత్తముగ కొంతదినములదనుక వీడుము. అటుపై మరల నీతనిఁ గలిసికొందువు.

విమ—మహారాజా ! దాన నాకేమియు హానిలేదు. కాని యీసమయమునఁ దమరు విజయునిపైఁ జూపిన యనుగ్రహము నా పైఁగూడఁ జూప వాగ్దానమొసంగుఁడు.

భర్తృ—విమలా ! విజయుఁడు నాకెంతటి ప్రియుఁడో నీవు నంతటిప్రియుఁడవే. ఈవిమలవిజయులాభము నాకెంతయు సుఖదాయకము. మీయిరువురిపైనను నాకు నిర్వ్యాజమగు ననురాగము గలదు.”

విజయవిమలుల యానందమునకు మేరలేకుండెను. కొలఁదిసేపటికి విజయదేవుని కోమలహస్తస్పర్శసుఖ మనుభవించుచు భర్తృపాలుఁ డటనుండి వెడలిపోయెను.

విమలదేవుఁడు తన మందిరమునకు మరలివచ్చునప్పటికి నవవివాహితయగు తనకాంత హఠాత్తుగ జాడవీడి యేగె నని యతని కెఱుక వచ్చెను ! అతఁ డత్యంతికాత్సర్యమునఁ దదన్వేషణమగ్నుఁ డయ్యెను !

ఇరువదితొమ్మిదవప్రకరణము



ఛత్రసాలజయజయధ్వానము

చంపతరాయలు వీరస్వర్గము నందిననాటినుండియు హీరాదేవి తాను కృతకృత్యురాల నైతి నని తలంచుచుండెను. చంపతరాయలు వధియింపఁబడె ననియు, మహేంద్రా గ్రాక్రమింపఁబడె ననియు, సుభలాచ్ఛత్రసాలులు గతి లేని యనాథులపాలై రనియు నేఁడు కాకున్న రేపైన వా రంతమొందకతప్ప దనియు నామె యేనాఁడు వినెనో, నాఁడే చంపతరాయలు సమూలముగ విధ్వస్తుఁ డయ్యె ననియుఁ దనజీవితపు ప్రధానకర్తవ్యము ముగిసెననియు నామె తలఁచెను. ఇంక నేయేచోటులనుండి యేయేవిధములఁ దనపూర్వపాపములకుఁ బ్రాయశ్చిత్త మొనరించుచుఁ దన శేషజీవనముఁ గడుపుకొనవలయునో యనియు నామె నిశ్చయించుకొనెను. చిరకాలమునుండి తనగుప్తచారుల మూలమున ఛత్రసాలసుభలాదేవులవిషయమునఁ దన కేమియుఁ దెలియరాకుండుటచే వారి నిరువురిని గాటిమెకము లంతమొందించియుండు ననియు నిశ్చయించుకొని యామె మిగులఁ బ్రసన్నయై యుండెను. అనుసమయముననే శుభకరణమహారాజు సమరప్రత్యాగతుఁ డయ్యె. శుభకరణునితోడి క్షణికసమావేశము నామె చాలకాలమువఱకు మఱవలేదు కాని యానడుమనే విమలదేవునివివాహముఁ బట్టాభిషేకము జరుగుటచే నాయుత్సవమున నామె శుభకరణుని మఱచుచుండెను. ఇంతలో దేవగఢయుద్ధముఁ బానపాంతమున నుండి పోరాడి ఛత్రసాలుఁడు మహావిజయము నందె నని యామె వినెను. ఆమెకు ముకల నిప్పను భావ్యనష్ట జ్ఞప్తికి వచ్చెను. బుందేలులయాశయము

లిప్పుఁ డింక యధికముగఁ బరివర్తనముఁ గాంచు నని యామె స్వప్నము నందైనఁ దలఁచియుండలేదు. శుభకరుండు నావకమున నుండి పోరా డుచున్నను, శే నొంటరిగ నయినను చిక్కినప్పుడు ఛత్రసాలునిఁ బరాభూతు నొనరింపఁగల నని యామె దృఢముగ నమ్మియుండెను. కాని ప్రాణనాథస్వామి ప్రజాశయముల నెంతగ విపర్యస్తములఁ గా వించెనో, యాతఁడు ప్రజలభక్తిమాలస్యముల నెంతగఁ బొందెనో తెనో, దాస్యవిమోచనప్రయత్నము తమకర్తవ్య మని ప్రజ లెంతగ భావించుచుండిరో, తనప్రజలుఁ దనకుఁ దనసైన్యమే తనకుఁ బ్రీతి పత్త్మై యాయుధము నెత్త నెంతగ సంసిద్ధమయ్యెనో, యామె యూహింపనైన లేదు. స్వపక్షములోని రాజు లెల్లరు వెనుకటిరీతిఁ గనకు సాయ మొనర్తు రనియు తనప్రత్యేకవచనమునకు సమ్మతింతు రనియు, బుందేలవీరు లెల్ల రధికవేతనముల నంది తనయానతిఁ బాలిం తు రనియు నామె పూర్ణముగ విశ్వసించియుండెను. కావుననే యామె ఛత్రసాలుఁడు సైన్యసంగ్రహ మొనర్చుచున్నాఁడని వినఁగనే స్వపక్ష మునందలి రాజులకు నాయకులకు నెల్లరకు సభాసమంత్రణము లంపె ను. సభాదినము నియత మొనర్చి రాష్ట్రపాలకుఁడగు ఫిదాయీ ఖాను నధ్యక్షుఁడుగ నుండ నేర్పా టొనరించెను. ఏర్పాటుగ నామె నేత్రములు మరల సమావేశసభాభవనంపు దెస కాకృష్టము లగుచుం డెను.

నేఁడు హీరాదేవి వేషము పురుషవేషమా స్త్రీవేషమా యని నిశ్చయించుట మిగులఁ గష్టముగ నుండెను. ఆమె మస్తకముపై రాజాపర్వతసింహశిరస్త్రాణ ముండుటచే ముఖాకృతి పౌరుషవంతమై కన్పట్టుచుండెను. ఆమె యుత్తరీయాంచలము భుజములనుమాత్రమే యంటియుండెను. హస్తముల కనాచ్ఛాదనుగు కృపాణ మొగయు

చుండెను. ఆమె సభామందిరమున కెవ్వరు వెడలువా రని విమల దేవుఁడు నిరీక్షించుచుండెను. కొలఁదిసేపటి కామె భవనమునుండి వెలువడి యుపయుక్తమగు నలంకరణముతో సభామందిరమువైపున కేగెను. విమలదేవుఁడు నానందమున నశ్వారూఢుఁడై శీఘ్రముగ సేనాని యగు చాముండరాయనికడ కేగెను.

హీరాదేవి సభాభవనముఁ జేరునప్పటికి ఫిదాయీఖానుఁ డత్యున్నతపీఠముపై నాసీనుఁడై యుండెను. మండపమంతయు బుందేలఖండపురాజులతోడను, సరదారులతోడను నిండియుండెను. ఆమె పురుషగమనమున ఫిదాయీఖానునియొద్దఁ జేరి యచ్చటనే యొకయాసన [illegible]చుండెను. ఆమెవ్యవహారముఁ గాంచి యెల్లరుఁ జకితు [illegible] సభ లేచి యీరీతి గర్జించెను. «ఢిల్లీపాదుషా [illegible] లఖండమున విద్రోహమును విద్రోహులను సమూలముగ ధ్వంసమొనరించి మన కెంతటిమహోపకారముఁ గావించియున్నారో మీ రెఱుఁగుదురు. ఈదేశము మనము స్వాధీనమొనర్చుకొని సర దారు ఫిదాయీఖానుఁబోలు సరత్నము దీనిపై నధికారిగ నియమించి యీదేశమందలి సామ్రాజ్యహితులగు ప్రజలహితముఁ బెంపొందింపఁ బాదుషావా రెంతయు సాయపడినారు.”

నకుమనే యొకయువకుఁడగు నాయకుఁడు లేచి యిట్లనెను:—«రాణీ! ఈసమయమున నిచ్చట నుపస్థితులైనవా రెల్ల రంధు లనియు బధిరు లనియు మూర్ఖు లనియు నీ వెంచుచున్నావు కాఁబోలు! ఫిదాయీఖాను కాని పాదుషావారుగాని మన కేమి హిత మొనరించినారు? మహోబాధిపతి యగు చంపతరాయనిప్రాణముల హరించి మరల బుందేలఖండముపై నన్యాయపూర్వకమగు జిజియాపన్ను విధించినాఁడు. మనప్రాణాధికములగు దేవాలయము లతిశీఘ్రముగ విధ్వస్తము

లగుచున్నవి. మనలను మనధర్మమును సమముగ వీరు నశింపఁజేయు చున్నారు. ఇట్టియవస్థలో మాహితము పెంపొందుచున్నదను టేటి మాట!

హీరా—(సోద్రేకముగ) నీ విట్టిమాటలచే నన్నేఁ బాదుషా వారినిఁ గూడ నవమానించుచున్నా వని యెఱుంగకున్న ట్లున్నావు. దీనిపరిణామము నీవిషయమున నెంతభయంకరముగ నుండునో యది యు నెఱుఁగనట్లున్నావు. ఇంకను నీవు పిల్లవాఁడవు. సర్దారుఫిదాయీ ఖానునియొక్క కాని పాదుషావారియొక్క కాని యౌదార్యము నూహింపనైనఁ దగవు. నీవు సమర్థుఁడవై బుద్ధిమంతుఁడ వగుదనుక మేము చెప్పెడి మార్గము ననుసరించుటయే నీకుఁ గర్తవ్యము. శుభకరము.”

నడుమనే యొకముదుసలియేలిక యిటు లనుచు లేచె:—

“రాణీ! ప్రజల కుపదేశ మొసరించి పెడదారిఁబెట్టి యనుభవశాలి యట్లు నటించి నీవు నేఁటిదనుక బుందేలఖండమునకు మహోపకార మొనర్చితివి. బుందేలఖండమున నీరీతి నగ్గిరగిల్చి నీవు దూరమున నుండి చిత్రముఁ జూచుచుంటివి. బుందేలులయొకతరమును దేశద్రోహిగ నొనర్చివైచితివి. కాని యీయనర్థము లన్నియుఁ జాల వని యెంచి కాఁబోలు. నూతనానర్థములఁ గల్పింపఁజూచుచున్నావు. ఐన నింక నీవు దయయుంచి యీయువకులను మోసగించి నశింపఁజేయుప్రయత్నములను వీడుము.’

హీరాదేవి యావేళ మెక్కుడయ్యెను. ఆమె యిట్లనెను:—

“నీవెట్టు లనాలోచితముగ మాటాడుచున్నావు! నీకు మతిపోలేదుకద!”

సమీపముననే కూర్చుండియుండిన యొకముదుసలిసరదారుఁ డిట్లనియె:—“అతనికి మతియుఁ బోవలేదు. అతఁ డనాలోచితముగ

మాటొకటయు లేదు. ఇప్పటివఱకుఁ దానొనర్చిన పాతకములకై యాతనికి విచారము గలుగుచున్నది"

హీరా—(గట్టిగ నఱచుచు) చాలును. ఇంక మీరు నోరెత్తకుఁడు. మీయీమాటలు నాకుఁగాని రాష్ట్రపాలకమహాశయులకుఁగాని సమ్మతములు కావు. ఇఁక మీ రీపట్టుమాటల నాడిన భానువుమహాశయునకు వేఱుపాయము లేక మీ రాజ్యములను మండలములను స్వాధీనపఱుచుకొనవలసివచ్చును."

హీరాదేవియొక్క యీ బెదరింపు చాలమంది రాజులకు సర్దారులకు నవమానజనకమాయెను. ఒకఁ డిట్లు చెప్పసాగెను.—

"నీవు మాకాఁడుకూఁతురు. మా రాజ్యముల నేగతిఁ గాపాడుకొనవలయునో మాకు బాగుగఁ దెలియవచ్చినది. పతులచేఁ దన్నులందినుచుఁ జిత్తము చిత్తమనుచుండుటకంటె యాత్మబాహుబలవిశ్వాసమున మా రాజ్యములు బాగుగ సంరక్షింపఁబడు నని మే మిప్పుడెఱింగితిమి. మీరు మా రాజ్యముల సంరక్షణవిషయిక మగు చింతవిడుచుటయే మాకు శుభకరము."

హీరా—(అధికవిచారమున) నేఁడు మీబుద్ధులు సరిగ లేవని తోఁచుచున్నది.

కలిం—రాణీ! మాబుద్ధులు మొదటనే తిన్నఁగ లేకుండెను. నీమాయమాటలలోఁ బడియే యిప్పటివఱ కెన్నియో దురాచరణము లాచరించితిమి. ఇప్పటి బుందేలఖండమండలి నీతివినాశనమునకుఁ గారణము రాజుల మగు మేమే. మాబుద్ధులు తిన్నఁగనే యుండినఁ బతిహంతకురాలివచనములకు లోనై దుర్మార్గముల ననుసరింపకుండియే యుందుము. చంపతిరాయలమహాపావనకార్యము దోషయుక్తముగ మాకుఁ గల్పింపకయే యుండెడిది. ఆత్మవినాశనమునకై కత్తి నెత్తక

యే యుండెడివారము. మిగిలియుండిన మాయధికారముఁ గోలుపోవక
యే యుండెడివారము. ఇప్పుడు మాబుద్ధులు తిన్నవడినవి. కావుననే
నీవకు ఎంతటినాస్యాయరహితమో దుర్నీతియుక్తమో స్వార్థపూర్ణమో
మాకు బాగుగఁ దెలియవచ్చినది.

హీరా——(కన్నులు పెద్దవిగఁ జేసి యాముదుసలిరాజుఁ జూ
చుచు) ఓరాజా! నీ కేమిపట్టినది! మంచిది. నీవు నాయెడ నిట్టినైరు
ధ్యముఁ బూనఁదలఁచిన నాసభలోనికేల వచ్చితివి! నామాట నొప్పు
కొనకుండిన నోర్ఛాపాలితముల నడుగడనేల?

కలిం——నీ కట్టిమాటల లాడ నధికారమే లేదు. ఓర్ఛారాజ్యము
తో నీ కట్టిసంబంధము లేదు. ఈయున్నతాసనముపైఁ గూరుచుండ
నీకేమి యధికారమున్నదని ముందుగ నేనే నిన్నడుగుచున్నాను!
ఓర్ఛారాజ్యముపై నధికారము వహింప నీవెవ్వతెవు?

హీరా——(కుంగ్లఁబెనవులతోఁ గొలుకుచు) పరలోకవాసి యగు
రాజునకు భార్యను. యువరాజగు విమలదేవుని తల్లిని.

కలిం——ఇదంతయుఁ గట్టిపెట్టుము. మరణకాలమునఁ బర్వత
సింహుఁడు చెప్పినదానిని మేము మఱచియుండలేదు. "విమలదేవుఁడు
నాకుమారుఁడు గాఁడు. చంపతరాయులే నిజముగ నాయుత్తరాధికారి"
యని యతఁడు నుడివినమాటల నెల్ల రెఱుఁగుదురు. ఇచ్చట నిప్పు
డుపస్థితులగు నరపతులెల్లరు నాఁడు నుండిరి. మరణకాలమునఁ బర్వత
సింహుఁ డేమనెనో వారే చెప్పెదరుగాక. విమలదేవుఁడు నాపుత్రుఁడు
కాఁడని యతఁడు స్పష్టముగ వచించియుండలేదా! ఓర్ఛాసింహాసన
ముపై భత్రిసాలుఁడు కూర్చుండవలయు ననియేకదా యతనియంతి
మవాంఛ!

చాలమంది——అవునవును!

ఒకరాజు—రాజా పర్వతసింహుని యంతిమేచ్ఛ నెఱవేర్పవలయును. ఓర్ఛాసింహాసనముపై ఛత్రిసాలునిఁ గూర్చుండఁబెట్టవలయును. అజ్ఞానవశమున మనము చంపతరాయలయెడఁ బూనిన వైరద్వ్యమునకుఁ బ్రతిక్రియఁ జేసికొనవలయును. ఛత్రిసాలుఁడే యోర్ఛాసింహాసనాసీనుఁడు కానర్హుఁడు."

అంతఁ జాలమంది రాజులు «అవునవును» యనిరి. అంతఁ జాలమంది ఛత్రిసాలజయజయధ్వానములఁ గావించిరి.

ఆసమయముననే గంభీరభావముతో సభామంటపము దెస కేగుదెంచుచున్న యువకుఁ డొకఁడు వారి కెల్లరకుఁ గన్పట్టెను. మరల నెల్లరురాజులు సరదారులు లేచి «ఛత్రిసాలునికి జయము» అని యున్నతస్వరమునఁ బలికిరి.

హీరాదేవి క్రోధమున నత్యంతసంతప్తయై యాస్థానదగ్ధ కాఁ [illegible]. ఛత్రిసాలజయజయధ్వానము విని ఫిదాయీఖానుఁడును [illegible]. సభామంటపమందలి రాజులును సరదారులును [illegible] కన్పట్టుచుండిరి. ఆసమయమున నాపరమేశ్వరుఁ [illegible]

[illegible] ఆమెకన్నులెఱ్ఱఁజేసి ఛత్ర [illegible] —నీ విట కేల్ల వచ్చితివి? వెంటనే [illegible] దికియుండఁజాలవు ద్రోహుల [illegible]

[illegible]—[illegible] ఇచ్చటినుండి వెడలిపోవుటకై [illegible] చేతిముప్పూర్వకముగఁ బ్రవ [illegible] బాగొట్టుటకు వచ్చియు

నాథా! నీకు నాపై నింతటినిష్కారణకోప మేల? నేను నీయెడ నెట్టి యపరాధముఁ గావించితిని?

హీరా — నీయపరాధానుక్రమణిక వినిపింప నాకుఁ దీఱుపాటు లేదు. ఈసభ సామ్రాజ్యభక్తిప్రదర్శనమునకై చేయఁబడినది. సభ ముగిసినపై నీయపరాధములు తెలియఁజేయఁబడును. తదుచితమగు దండనము నీ కొసంగఁబడును.

హీరా — (సభయముగ) ఓను.

భతి — (హీరాయీబాయిఁ జూచుచు శాంతముగ) బుందేలఖండమున మహమ్మదీయులపరిపాలనావధి ముగిసినది. శీఘ్రకాలముననే బుందేలఖండము స్వాతంత్ర్యముఁ బొంది దాస్యముక్తమై యానందము ననుభవింపఁగలదు. నేఁడే చతుర్భుజాలయముకడ శుభకరమగు స్వాతంత్ర్యప్రయత్నసమారంభ మయినది. విమలదేవుఁడు తనసేనానియగు చాముండరాయని వెంటఁగొని చతుర్భుజాలయముకడ నున్నాఁడు. అధికసంఖ్యాకులగు ప్రజలుకూడఁ దన్నుసహాయమునకై సంసిద్ధులై యున్నారు. కొలఁదిసేపటిలో విమలదేవదళపతిచాముండరాయలు విజయులై యిట వచ్చెదరు. ఖాఁ! చతుర్భుజాలయధ్వంసమునకై నీయంపినసైనికులు శీఘ్రముగనే యమపురముఁ జేరుదురు. నిన్ను బంధించుభారమును స్వయముగ నేను వహించితిని. నీవు మాటాడకుండ లేచి నా వెంట వచ్చెదవేని నీప్రాణములు దక్కును. ఏమాత్రమైన నడ్డగింపఁజూచెదవేని యీఖడ్గము నీకంఠము ఖండించి వైచును. నడువుము. సింహాసనమునుండి క్రిందికి దిగుము. నీ వీసమయమున నా ఖైదీవి."

హీరాయీబాయి కొలఁదిసేపటివఱకు మాటాడక యాలోచించుచుండెను. అంతట మొదట నలువైపుల దృష్టి నిగుడించి

తునకు హీరాదేవి దెసకుఁ జూచెను. తన్నింక నిస్సహాయునిగ నెఱిఁగి సింహాసనమునుండి దిగనున్నతఱి, హీరాదేవి కర్కశస్వనమున నిట్లనియె.—

“ మహాశయా! మీ రీకృత్యానికి సుమంతయు భీతిల్లకుఁడు. నేఁ డిప్పటివఱకుఁ జెప్పిన గాథయు నసత్యము. మీపై నిను లీవాటికిఁ జనుద్భానాలయముఁ బడఁగొట్టియుందురు. నాయుండరాయలుగారి విమలదేవుఁడుగాని నారిలో నెన్నఁడుఁ బోరాడరు. ఓర్చాపరిజ లత్యంతవిశ్వసనీయులు. రాజభక్తులు వారెన్నఁడు నిట్టియనుచిత కార్యము నొనరింపరు. మీరు నిశ్చింతులై కూరుచుండుఁడు. (నా జులఁ జూచి) మీ రందఱు విద్రోహియగు ఛత్రసాలునిమాటలకు లోనై చక్రవర్తితోడను సామ్రాజ్యముతోడను వైరముఁ బూనుట శుభకర మని యెంచుచున్నారా! చక్రవర్తియొక్క యింతటిమహా సామ్రాజ్యము నెదురుకొట్టుకొనుట మహామౌర్ఖ్యము. మీరు ఛత్ర సాలునియాప్రియాన్నముఁ బహిష్కరింపకున్న ఆ మహాశయుఁడును, పాదుషావారును మీరు నాసింతే నేకీభవించుచున్నా రని యెంచెదరు. ఛత్రసాలునిప్రియాన్నములయొక్క ననంతుష్టిని సామ్రాజ్యమునెడ నోహా నుభూతిని బ్రకటించుటకే నేఁ డీసభ జరుపఁబడినది. పాదుషావారు మీపై నాగ్రహింపకుండునట్లు, బుందేలఖండపుశాంతికి భంగము వాటిల్లకుండునట్లు, మీసామ్రాజ్యభక్తికిఁ గలంకము కలుగకుండు నట్లు కేవలవాగ్వివాదమునఁగాక క్రియారూపముగఁగూడ మీరు ఛత్ర సాలునికార్యములకు వైరుధ్యముఁ బూనవలయును. సుబేదార్ మహా శయా! మీ రవ్వంతయైన భీతిల్లఁదగదు. ఎవ్వఁడు మిమ్ము ముట్ట నైన సాహసింపఁడు.”

ఛత్రసాలుఁడు వెనుకటియట్లే శాంతగభీరుఁడై యిట్లనియె —

“ ఫిదాయీఖాఁ! నిరర్థకముగ విషపరీక్షఁ గావింపకుము. బుందే లులసాహసపరాక్రమములు నీవు బాగుగ నెఱుఁగుదువు. కావున మాటాడక నాకు స్వాధీనుఁడవు కమ్ము. ఇంక నీతో నే నేమియుఁ జెప్పను. ఇటుపై నా కార్యము ఖడ్గము నిర్వహించును.”

అధికార తేజోభరితములగు ఛత్రిసాలునిమాట లసహ్యములై తోఁప హీరాదేవిమాటల నుంకైఁ దలఁచుకొనక ఫిదాయీఖానుఁడు తనయాసనమునుండి గబగబ దిగి, ఛత్రిసాలునికడ కేతెంచి యవనత శిరస్కుఁడై సవినయముగ నిట్లనె — “ నేను శమయాజ్ఞకు బద్ధుఁ డను. అనుగ్రహించి నాప్రాణరక్షణ మొనరించి నన్ను నా పెండ్లాము బిడ్డలతోఁ గలిసికొన ననుమతింపుఁడు.”

ఛత్రి — ఖాన్! వ్యాకులపడకుము. నీప్రాణములు హరింపఁ బడవు. (సభవైపుఁ జూచి) సోదరులారా! వింధ్యవాసినీదేవి యాశీ ర్వచనమునను, మీసా[illegible]మునను, నేను నీ [illegible] ప్రయత్నమునఁ దగిలియున్నాను. [illegible] జెందుదనక [illegible] నా ఫల్యము [illegible] తంత్రి [illegible] గుడను. [illegible] ము సమర్థ [illegible] బడియున్నవో, [illegible] ము [illegible] నింక స్వ[illegible] [illegible] ములు [illegible] ములుగఁ [illegible] చెప్పను పడకయుక్తి [illegible] ము [illegible] ! [illegible] మనయందఱకు వా [illegible] గలిగి [illegible] కాదు. ఫిదాయీఖానుఁ [illegible] నియమింపఁబడినాఁడు. [illegible] [illegible] లాడింప నరని కథకార మొనఁగఁబడి

పడి. దీనికి మీయంతఃకలహములే కారణము. బుందేలఖండమునకీరు
పీఠమొకప్పుడు విధేశీయునిదనుక నెల్లతిపై నవాబులగు జహఁగీ
వన్ను విధింపఁబడినది. దీనికి మీయంతఃకలహములే కారణము. బుందే
లఖండమందలి దేవాలయము లన్నియు విధ్వస్తములు కాఁజొచ్చెను.
పరమపూజ్యములగు దేవతావిగ్రహములు పాదదళితము లయ్యెను.
అడుగడుగునకు ధర్మమున కవమానము గలుగుచున్నది. దీని కంత
టికిని గారణము మీయంతఃకలహమే. మీరు తండ్రిగారితో విరో
ధముఁ బూని వారిస్వాతంత్ర్యవిషయికప్రయత్నముల నాతంకముఁ
గల్గించి వారిప్రయత్నముల సర్వవిధముల నిరర్థకముల నొనర్చితి
రి. దీన మీ కేమి లాభము చేకూరునో మీరే యూహింపుఁడు.
దీనిచే బుందేలుల కీ దుర్దశ సమకూర్చితిరి! కొంచెము
కన్నులఁ దెఱచి దేశస్థితిఁ జూచిన మీయంతఃకలహములమూలమున
బుందేలఖండమున కెంతటియపరిమితనష్టము కలిగినదో తెలియఁ
గలదు. మహాభారతగ్రంథమున మీరు కౌరవపాండవుల భయంకర
యుద్ధవిషయముఁ జదివి యుండవచ్చును. పరస్పరవినాశనమునకై వా
రెల్ల ప్రయత్నించుచుండిరి! కాని యన్యులతోఁ బోరాడవలసివచ్చి
నప్పుడు వా రైకమత్యము నందుచుండిరో మీ రాలోచించుటలేదు.
అంతఃకలహములఁ బాండవు లైదుగురు కౌరవులతోఁ బోరుచుం
డిరి. కాని యన్యులతోఁ బోరాడునట్టి సమయమున వారెంతటియభి
మానమునఁ గౌరవపాండవులముగ మేము నూటైదుగుర మని నుడువు
చుండిరి! నేఁడు మనము కౌరవపాండవులయీయుపదేశము ననుసరిం
పవలయును. మీతోడను దక్షిణవర్తిసైన్యములతోడను బోరాడుటచే
తండ్రిగారు ప్రాణముల విడిచిరి. కాని వా రిప్పుడు జీవితులై యుండ
లేదు. ఇప్పుడింక వారిపై మీ కీర్ష్యాద్వేషము లేదుగదా! తండ్రిగారు

పొరపాటువశమున, లేక తెలివిలేమిచే, కాక యహంకారవశుఁడై మిమ్మవ
మానించి యుండవచ్చును. మీతోడ విరోధముఁ బూనియుండవచ్చు
ను. మీకు శారీరకమానసికకష్టములఁ గలిగించి యుండవచ్చును.
కాని నా యీకార్యము లన్నియు నుదాత్తమగు స్వాతంత్ర్యేచ్ఛయను
కొఱకే కొనసరించిరి. అయ్యును నాకార్యము సిద్ధింపలేదు. తుదకు
బంధుద్రోహపరస్పరవైరములమూలమున నేతుదకు సాఫల్యము లభింపలే
దని వా రెఱింగిరి. తమయాధిపత్యమునకై వా రత్యంత
ప్రయత్నపరులైరి. కాని తమపోరాటము నేను గుడువప్పటి కధికవిలంబ
మయ్యెను. కావున వారు దానిని సహించుకొనఁ జాలకపోయిరి.
ఇప్పుడు నీ వాకార్యము స్వయముగ వహించితివి. తండ్రిగారు మీ
యెడ నొనరించిన యపరాధములకై నేను మీకడనుండి మన్నిం
పు వేఁడుచున్నాను. తండ్రిగారి యపరాధ మత్యుగ్ర మని మీకుఁ దోచిన,
దానికై యుచిత మని తలంచి మీరు విధించెడు దండనము ననుభ
వింప నేను సంసిద్ధుఁడనై యున్నాను. ఈఛత్రపాలుఁడు విశ్వస్తుఁడై
తనతండ్రిపక్షమున క్షమాప్రార్థన మొనరించి మీయెదుట నిలువఁబడి
యున్నాఁడు. మీ కుచితమని తోఁచిన వెనుకటిసంఘటనముల మఱచి
స్వాతంత్ర్యప్రయత్నముల నాకు సాయ మొసంగుఁడు. లేక నాకు
మరణదండనము విధించుట యుచిత మని తోఁచిన నంగీకరించి మీరు
స్వయముగ స్వాతంత్ర్యసంపాదనప్రయత్నముఁ గావించుఁడు. మీ
శస్త్రాఘాతములను గాని క్షమావచనములను గాని సమానప్రేమ
మున స్వీకరింప నేను సంసిద్ధుఁడనై యున్నాను.”

గద్గదస్వరమున నొకభూపతి యిట్లు పలికెను.—“ఛత్రపాలా!
నీతండ్రి మాయెడ నెట్టియపరాధముఁ గావించియుండలేదు. మేము
దుష్ట యగు సింహాసనసేవలలోఁ జిక్కియే యుండెడు క్షణములఁ

దెచ్చితిమి. చంపతరాయలప్రాణములఁ గొంటిమి. పరస్పరవైరమున నెంతటియనర్థము వాటిల్లినదో, వాటిల్లుచున్నదో యిప్పుడు మే మెఱుంగఁగల్గితిమి. ప్రాణనాథస్వామి మావాస్తవావస్థను మా కెఱింగించెను. మాకన్నులయెదుటి భ్రమయవనిక పూర్ణముగఁ దొలఁగిపోయినది. మేము హీరాదేవిపక్షము వీడి నీకు సాయపడుటకు, స్వాతంత్ర్యకేతనచ్ఛాయ నిలుచుటకును సంసిద్ధులమై యున్నాము. మే మింతదనుకఁ జేసిన నింద్యకార్యములకై యుదారుఁడవై నీవు మమ్ము క్షమింతు వని మే మాశించుచున్నాము. హీరాదేవీ! అన్యాయమయము పాపకలితము నగు నీపక్షమును నేటినుండి మేము పరిత్యజించితిమి. ఇంక మేము ఛత్రసాలు ననుసరించెదము.”

హీరాదేవిక్రోధము మేరమీఱిపోయెను. ఆమె కిప్పుడు కర్తవ్యాకర్తవ్యములు తెలియుట లేదు. ఆమె దురాశాశిఖరమునుండి యవమానకూపమునఁ బడిన ట్లయ్యెను. లక్షలకొలందిగ వృశ్చికములొక్కమాఱుగ నామెను గుట్టినట్లుగ నామె బాధపడుచుండెను. దృష్టి చంచలమయ్యెను. ఆమె తననేత్రములనుండి ఛత్రసాలునిపై నగ్నికణములఁ గురియుచున్న దని యెల్లరకుఁ దోఁచుచుండెను ఆమె యధికవిలక్షణమగు దృష్టిచేఁ, దనచేతిఖడ్గమును, సమీపమున నిలిచి యున్న ఛత్రసాలునిఁ జూచెను. కాళ్లు కంపించుచుండ నామె ఖడ్గమున ఛత్రసాలు నేయుటకై వికల యగుచుండెను. ఇంతలో ఛత్రసాలుని మధురగంభీరస్వర మామె చెవులఁ బడెను. ఛత్రసాలుఁడు మాటాడుచుండుటఁ గాంచి యామె యధికమగు నధికారగర్వమున దనయాసనముపైఁ గూలఁబడెను.

ఛత్రసాలుఁడు మిగులఁ బ్రసన్నుఁడై యిట్లనెను.—“రాజులారా! నాయకులారా! మీరు నేఁడు నన్ను ధన్యునిఁ గావించితిరి.

ప్రాణనాథస్వామిపవిత్రహస్తముల ధన్యములఁ గావించితిరి. బుందేలప
రాక్రమమును ధన్యముఁ గావించితిరి. వెనుకటిపరస్పరాపరాధముల
సైరించి బుందేలఖండకల్యాణరథమును దాస్యాంధకారకూపమునుండి
బయల్వెడలించి, స్వాతంత్ర్యభవ్యభవనదిశకుఁ గొనిపోందు. రండు.
మన మందఱ మానందపూర్వకాలింగన మొనర్చుకొని భావికర్తవ్యము
నిశ్చయించుకొందము.” ఛత్రసాలుఁ డీమాటఁ జెప్పుచుండగనే
రాజులు నాయకులుఁ, బ్రేమపూర్వకాలింగనాభిలాషులై ముందు
నకు వచ్చుచునే యుండిరి. ఇంతలో హీరాదేవి యాడుపులివలె గర్జిం
చుచు ఛత్రసాలునిపై కెగసెను. ఆమె తనఖడ్గమును ఛత్రసాలునిపైఁ
బ్రయోగింపనై యుండెను. కాని యింతలో నెవ్వరో పైనుండియే
యామెహస్తముఁ బట్టుకొనిరి. ఆమె క్రోధభరితమగు దృష్టితోఁ దన
హస్తముఁబట్టుకొనిన వారివైపు చూచెను. చూడఁగనే యామెక్రోధ
మంతయు నశించిపోవ భీతురాలై చూడఁదొడంగెను.

మేఘగర్జనముఁ బోలు భీషణగర్జన మయ్యెను:—పాపిసీ! అప
విత్రమగు నీహస్తమును స్పృశించుట నాదురదృష్ట మని నే నెంచుచు
న్నాను. కాని యమూల్యమగు నీబుందేలఖండరత్నముఁ గాపాడ
నిరుపాయుఁడనై యట్లొనరింపనయ్యెను. నీహస్తముఁ గ్రిందికి దింపు
ము. నీనేత్రముల కెక్కినరక్తము దిగమ్రింగుము. నిన్నుఁబోలుగా
తుసి యీభువనమున నెందు వెదకినను గాన్పింపదు. కాని నేఁడు నేను
నీయపరాధముల కన్నిటికి దండన నొసంగెదను. అనాఁడు నీవు నన్ను
మోసగించి పాఱిపోతివి. కాని నేఁడు నన్నుఁ దప్పించుకొనఁజాలవు.
నే నడిగిన దానికంతకు సరియగు ప్రత్యుత్తరము నాకందవలయును.
దాని నిసుమంతయైన మోసముఁ గావించినను, నీనోటనుండి యస
త్యవాక్య మేదియైన వెలువడినను, నీయీఖడ్గమే నీరక్తముతో సంది
కన్పింపఁగలదు.”

హీరాదేవిమొగము మిగుల నల్లవడిపోయెను. ఆమెయం దొక్కమాటయైన నాడుటకు శక్తి లేకుండెను. కొంతసేపటి కామె యింక శుభకరుఁడు తన్ను విడువఁ డని యెఱిఁగెను. ఐనను నామె యతని ప్రశ్న కేమియుఁ బ్రత్యుత్తర మొసంగలేదు. ఆమెనేత్రములనుండి యశ్రుధార ప్రవహించుచుండెను.

శుభకరుఁ డామె మాటాడకుండుటఁ గాంచి, మరలఁ గను రుచు నిట్లనెను:—“హీరాదేవీ! నాప్రశ్న కుత్తరము వెంటనే రావలయును. లేకున్న నింకొక్కక్షణములో నీశిరము భూమిపై దొర్లుట కానవచ్చును.”

నిర్భాగ్యురాలగు హీరాదేవి వెక్కివెక్కి యేడ్చుచు నిట్లనియె:—“లలిత కౌమార్యమునకు భంగము వాటిల్లలేదు. ఆమె యాత్మహత్యయుఁ గావించుకొనలేదు. కొండగుట్టమీఁదినుండి పడి యామె మరణించెను”

హీరాదేవిమాటల నాలకించి కొంతసేపటివఱకు శుభకరుఁడు నిశ్శబ్దముగ నుండెను. అటుపై నీవిషయమున హీరాదేవి యసత్య మేల చెప్పెనో యెఱుఁగగోరెను. కాని యామె యూరక యేడ్చుచుండెఁగాని యొక్కమాటయైన నాడలేదు. చాలసేపటి కామె యింత మాత్రమే నుడివెను.—“నేను ప్రజలమనములఁ జంపతరాయలపై ననహ్యతఁ గల్గించుటకే యీయసత్యమాడితిని.” అటుపై నామె మరల వెనుకటిచందమున నేడ్చుచుండెను.

శుభ—(సోద్రేకముగ) రాజులారా! నాయకులారా! నేఁటకిఁ బదునారేండ్లకుఁ బూర్వము చంపతరాయునిప్రాణము హరించెద నని యు, నతనిస్వాతంత్ర్యప్రయత్నముల భంగముఁ గలిగింతు ననియు, మీయెదుట నేను ప్రతిజ్ఞఁ గైకొని యుంటిని. కాని నేఁడు మీయంద

తిమొకట నేను తత్ప్రతిజ్ఞావిముక్తిఁ గావించుకొనుచున్నాను. నన్ను మోసగించి యాప్రతిన చేయింపఁబడినది. కావున నాప్రతినుండి విముక్తుఁడ నగుటకు నాకు సంపూర్ణమగు నధికారము కలదు హీరా దేవి యెట్లు నాచేఁ బ్రతిన చేయించెనో మీ రందఱు నెఱుఁగుదురు. ఇప్పుడు నేను దానినుండి విముక్తుఁడ గావలయునో యక్కఱలేదో మీరే చెప్పుడు."

రాజులు సరదారులు—నేఁటినుండి మేముఁగూడ హీరాదేవి పక్షముఁ ద్యజించి ఛత్రసాలునిపక్షము గ్రహించినాము. మీ కీనిచ ప్రతిజ్ఞనుండి విముక్తినంద సంపూర్ణమగు నధికారము కలదు. మిమ్ముఁ బోలు యోధులసహాయమున బుందేలఖండము శీఘ్రముగనే స్వాతంత్ర్యముఁ బొందును.

శుభ—"ఇంక బుందేలఖండము స్వతంత్రమయ్యె ననియే తలఁపుడు. నేను మీయందఱి యెదుటఁ బూర్వప్రతిజ్ఞఁ ద్యజించి బుందేలఖండస్వాతంత్ర్యమునకై నాప్రాణములనైన నర్పింప నూతనదీక్ష గైకొనుచున్నాను. స్వాతంత్ర్యభానుఁడగు మీయువకనాయకునకు జయజయధ్వానములఁ గావింపుఁడు."

అందఱు—(గంభీరోన్నతముగ) "ఛత్రసాలునికి జయము."

శుభ—ఛత్రసాలా! నాప్రియపుత్త్రుఁడు దలపతి యేడ నున్నాఁడు! వానిఁజూడ నామన మాతుర మగుచున్నది.

ఛత్ర—మహారాజా! అతఁడు తనసైన్యముఁ గొని విమలదేవునికి సహాయముగఁ జతుర్భుజాలయముకడ కేగినాఁడు.

శుభ—విమలదేవుఁడు హస్తమున ఖడ్గముఁ గొని పోరాడుచున్నాఁడా!

ఛత్ర—చిత్తము.

శుభ — ఎవ్వరితో?

ఛత్రి — చతుర్భుజాలయవిధ్వంసమునకై యేగిన యవనసైన్యముతో.

శుభ — రాజులారా! నాయకులారా! విమలదేవునిబోలు యువకుఁడు చేతఁగత్తిఁగొని పోరాడుచుండ మనయట్టివారి కిటఁ గూరుచుండి వాగ్యుద్ధ మొనరించుట తగదు. నడువుఁడు. అందఱముఁ జతుర్భుజాలయముకడ కేగుదము."

శస్త్రముల భయంకరఝణఝణాకార మయ్యెను. వెంటనే యెల్లరు ఛత్రిసాలజయజయధ్వానముఁ గావించుచుఁ జతుర్భుజాలయమునదెసకుఁ బరువిడిరి.

ఇరువదియేడవప్రకరణము.

బుందేలఖండస్వాతంత్ర్యదినము

ఓర్ఛాయుద్ధమున విజయలక్ష్మి ఛత్రిసాలుని గళమున మాలిక నిడెను. ఓర్ఛా ప్రాసాద శిఖరమున [illegible] స్వాతంత్ర్యచిహ్నములు దిగ్దిగంతముల విరాజిల్లసాగెను. స్వాతంత్ర్య[illegible]సూర్యకిరణజనితామోద మోర్ఛాప్రజలకు లభించెను. వారిచతుర్భుజాలయరక్షణము మిగులనైపుణితో జరుగుచుండెను. కావుననే యోర్ఛాజనులు ఛత్రి

సాలునిఁ బరమేశ్వరావతారునిఁగ భావింపఁదొడఁగిరి. స్వాతంత్ర్యమునకై వారు త్రికరణశుద్ధిగఁ బోరాడ నిశ్చయించుకొనిరి.

ఛత్రసాలునివిజయవార్త కడువేగమున సమస్తబుందేలఖండమును వ్యాపించెను. అనతికాలమున నెల్లరును ఛత్రసాలుఁడు ఫిదాయీఖాను నోడించి బంధించె ననుమాటయే యుచ్చరించుచుండిరి. బుందేలఖండమున నటనటఁ జెదరియున్న ముసల్మానులెల్లరు ఫిదాయీఖాను బందీకృతుఁ డయ్యెనను వార్త విని పాఱిపోయిరి. ఛత్రసాలుఁ డోర్ఛాలో స్వాతంత్ర్యయుద్ధసన్నాహములఁ గావించుచుండె నను వార్త వినినతోడనే బుందేలయువకులు గుంపులుగుంపులుగ నాతని కడ కేతేరఁ గడఁగిరి. ఛత్రసాలునితేజోబలములు నానాటికి శుద్ధపక్షచంద్రునివలె వర్ధిల్లుచుండెను.

సభామండపమునఁ గూడినరాజులును సరదారులును దనపక్షమునఁ జేరుటఁజూడ ఛత్రసాలుని కమితానంద మొదవియుండెను. శుభకరణునంతటి వీరశిరోమణికూడఁ దనపక్షమునుండి యాజిస ల్పుటఁ గాంచినతోడనే యతనియానందమున కవధిలేకుండెను. ఇఁక నీకార్యము తప్పక నెఱవేఱు నని యతఁడెంచెను.

దలపతిరాయశుభకరణులు పరస్పరాలింగనముఁ జేసికొనలేదు. కాని యుద్ధమున వారిరువురుఁ జూపిన యమేయపరాక్రమమునకు దేవగణ మాకసమునుండి వారిపై సుమవృష్టిఁ గురిపింపవసెను. వారిరువురు నన్యోన్యము, దృష్టులచేతను, ముఖవికాసముచేతను నమరోత్సాహగర్జనములచేతను నాలింగనము సేసికొనిరి. కాని వారియానందమునఁబోలు నానందము నేఁటివఱకు జగమున నేజనకతనయులకుఁ గలిగియుండదు.

పూర్వవలె లలితము, వెన్నవలె మృదులము, రిక్కవలెఁ గాంతిమంతమునగు విమలదేవునియద్భుతవిక్రమము ఛత్రిసాలునికన్నుల యెదుటినుండి తరలఁజాలకుండెను. విమలుఁడు యుద్ధము ముగియువఱకుఁ గత్తి ద్రిప్పుచునే యుండెను. ముఖమునందలిస్వేదమును శుభకరణుఁ డభిమానపూర్వకముగ స్వహస్తములచేఁ దుడుచుచుండ శ్రాంతిచే నరుణిమ గడలుకొన్న సముదితభాస్కరునిపగిది వెలుంగుచున్ సుందరసుకుమారకుమారుఁ డొక్కమ్మడి నదృశ్యుఁడగుటచే ఛత్రిసాలునికుండియుండి కనుంగడు నాశ్చర్యమగుచుండెను. ఆకోమలకుసుమము రణక్షేత్రమున రాలిపోయిన దేమో యని ఛత్రసాలుని కనుమానమొదవఁదొడఁగెను. అతఁడు విమలుని వెదకఁ బోఁబోవ శుభకరణుఁడు నవ్వుచు నిట్లనియె.—

"ఛత్రిసాలా! నీవు విమలునిఁ గూర్చి చింతసేయకుము. అతఁడు కుశలముగ నున్నాఁడు. కాని యతఁ డింక నీయెదుటికి రా నిచ్చగించుట లేదు."

శుభకరణునిమాట విని ఛత్రిసాలుఁ డింకను వెఱఁగందెను. ఛాయవలె ననుక్షణము దనతో నుండుమిత్రవరుఁడగు విజయదేవు నాతఁడు విమలదేవునిజాడఁ దెలిసికొన నెంచెను. కాని యాతనినుండియు శుభకరణునియుత్తరమే లభించుటచే నతఁడు నివ్వెఱఁగందెను. "విమలదేవుఁడు నన్నుఁ గలిసికొనఁగోరుటలేదా" యని ఛత్రిసాలుఁడు విజయు నడిగెను. "తగువేళ వచ్చునరికి స్వయముగనే కలిసికొనును" అని విజయుఁ డుత్తర మొసంగెను. ఛత్రిసాలుఁడు కష్టముపైఁ దన్నుఁ దాసమాధాన పఱిచికొనెను. పిదప నతఁడు రణదులవాఖానువిషయమై ఘాంధేరమునకుఁ బోవ సిద్ధపడుచుండెను.

ఛత్రిసాలప్రాణనాథునకుఁ గల్పనాతీతమగు కీర్తి లభించెను.

బుందేలుర స్వాభావికౌదార్యము సంపూర్ణముగ నుత్తేజితమయ్యెను. క్రమక్రమముగ ఛత్రసాలునిబలము వర్ధిల్లెను. ఓర్ఛానుండుటా ధరికి దుష్కటమయ్యెను. ఓర్ఛాదుర్గము చిన్నదై యుద్ధకార్యముల కనుపయుక్తముగ నుండెను. ప్రాణనాథస్వామియొక్కయు శుభకరణుని యొక్కయు సమ్మతిపై "గఢాకోట" దుర్గమున సామగ్రియంతయు నిలువఁబడి యదియే సేనాకేంద్రముగఁ జేయఁబడియెను. చాముండి రాయుఁ డోర్ఛాను గాపాడుచు నటనుండెను.

హీరాదేవి సభామంటపమునుండి వెలువడుటతోడనే మాయ మైపోయెను. ఆమె యెప్పు డెచ్చోటికి బోయెనో యెవ్వరికి సుంతయుఁ దెలియలేదు. ఛత్రసాలునిసేనకుఁ డొకఁ డొకయర్ధపురుషవేషమున నున్న యున్మాదిని ఢిల్లీదెసకుఁ బోవుచుండుటఁ జూచెను. ఆమె హీరాదేవియా మఱొకతెయోయనుమాత్రము నిశ్చితము కాలేదు.

ఛత్రసాలుఁడు కొలఁదిసేనతో ధాంధేరునకుఁ బయనమయ్యెను. శుభకరణబలపతిరాయులు ధాంధేరుమీఁదుగ స్వకీయమగు సాగరరాజధాని కేగనుద్దేశముఁ బ్రకటించిరి. ప్రాణనాథస్వామి మహలాదేవినిఁ గలిసికొనఁగోరెను. కాన ఛత్రసాలుఁడు వీరితోడను గొలఁది సైన్యముతోడను ధాంధేరునకుఁ బయలుదేరెను.

ధాంధేర మునతిదూరమున నుండఁగనే యాకస్మికముగ విజయదేవుఁడు మాయమయ్యెను. తొలుత విమలదేవుఁడు వీడుటకే ఛత్రసాలుఁడు ఖిన్నుఁడయ్యెను. ఇప్పుడు విజయదేవునిఁగూడ వీడుట కతఁడు మఱింత ఖిన్నుఁడయ్యెను. కాని లోకమున నేది వచ్చినను మేలుకొఱకే యను ప్రాణనాథస్వామియొక్క శుభోపదేశము వినియే యతఁడు సమాధానపడవలసివచ్చెను.

రణదూలహాభానునకుఁ దనరాజ్యము ధారవోయ సంకల్పించిన

కంచుకిరాయలయవస్థ చాల శోచనీయమైపోయెను. విజయ యొకసా
మాన్యుఁడగు సరదారుసుమారునకుఁగాక చౌ[illegible]ద్భవ[illegible]రా
జగువిమలదేవునికి వివాహిత మయ్యె నని రణదులహాఖా[illegible] తెలి
సెను. కంచుకిరాయలు తన్నేదియో [illegible]ని
యు రాజ్యవిషయమునఁగూడ నేదియో మాయచేయు[illegible]
పెంచెను. విజయను విమలదేవునకుఁ బెండ్లిసేయుట య[illegible]
నవమానకరముగఁ గన్పట్టెను. కావున నతఁడు మిగులఁ [illegible]
" నీవు శీఘ్రముగ రాజ్య మంతయు నాయధీనముగావించి [illegible]
కమ్ము. లేనిచో యుద్ధమునకు వచ్చుటకు సంసిద్ధుఁడవు కమ్ము" అని
కంచుకిరాయలకు వార్త నంపెను. కంచుకిరాయలు [illegible]
మొసఁగఁగోరినను, దనజీవితమునఁగాదు. కాని రణదులహా[illegible]
బందె నుంపఁగోరుట విని యతఁడు మిగుల భయపడెను [illegible]
మాట విని మఱియు భయంపడెను. ఏమిచేయుటకు నా[illegible]
ట లేదు. అతఁడు తనరాజపదవిని బ్రాణముకంటె [illegible]
రాజపదవికంటెను మిన్నగఁ జూచుకొనుచుండెను. ఆ[illegible]
గూడ వినువఁజాలఁడయ్యె.

సాయంకాలమున రణదులహాఖానుఁడు కోపముచేఁ గెంపువా
ఱిన నేత్రములతోఁ గంచుకిరాయలదర్బారులోనికి వచ్చెను. కంచుకి
రాయల కతఁడు సరిగ యమదూతవలెఁ దోఁచెను. ఆతనినోటినుండి
యప్రయత్నముగనే " ఈయమదూతబారినుండి నన్నెవరురక్షింతు
రు!" అనువాక్యము వెలువడెను.

" ఛత్రిసాలుఁడు." అని యింతలో నెవ్వరో పలికిన ట్లాయె
ను. భయవిస్ఫారితనయనుఁడై కంచుకిరాయ లెదుటికిఁ జూచెను.
యథార్థముగనే కొందఱిజనులతో ఛత్రిసాలుఁడు వచ్చుచుండుటగాన

వచ్చెను. ఈసమయమున ఛత్రిసాలుఁడు తక్క వేఱెవ్వరుఁ దన్నుఁ గాపాడఁజాలరని యూహించి నిశ్చయించుకొనెను. అతఁడు పరుగిడి ఛత్రిసాలునిచరణములఁ బడఁబోవుచుండ నింతలోఁ బ్రాణనాథస్వామి యిట్లనియెను.

“ మీయల్లునికాళ్లపైఁ బడుట యుచితము కాదు. ఆపదనుండి మిమ్ముఁ గాపాడుట ఛత్రిసాలునకుఁ గర్తవ్యము. ”

కంచుకిరాయలు కొలఁదిమాటలలోఁ గడుప్రేమతో ఛత్రిసాలునకు స్వాగతమిడి తనకుమిగుల సమీపమున నొకయాసనముపైఁ గూరుచుండఁబెట్టెను. ఎల్లరును వెంటనే యాసనములపైఁ గూరుచుండిరి. ఆసమయముననే పరిధాని సజ్జనరాయలుగూడ సభలోని కేతెంచెను. సభా కార్యక్రమమంతయు నాతనియాజ్ఞానుసారముగ జరిగెను. శుభకరణునివెంట పల్లకీలలో నుండిన ముగ్గురు వనితలును జవనికచాటున సుఫలాదేవిచెంతఁ గూరుచుండిరి. శుభకరణునివెంట నామువ్వురు కాంతలు నెటనుండి వచ్చిరని ఛత్రిసాలునకు నక్కజమొదవెను. అతని నాశ్చర్యావిష్టునిగఁ జూచి దలపతిరాయలు మందహాసముసేయుచుండెను.

రణదులహాఖానుని ఛత్రిసాలునిపై నిరువురు బంధించిరి—
పిదప సజ్జనరాయలు ప్రాణనాథస్వామితో నిట్లనెను:—

“ స్వామీ! గతవింధ్యవాసినీవార్షికోత్సవసమయమున విజయామిమలదేవులు కూర్చినమాలికను దేవి ఛత్రిసాలునికంఠమున వేయించి ప్రకటించిన యిచ్ఛను సంపూర్ణముగ నెఱవేర్చుట యసంభవమగుటచే సగమైన నెఱవేర్ప సుఫలాదేవిరాణిగారు కోరుచున్నారు. రాజకుమారి యగు విజయ ఛత్రిసాలునకుఁ గడు ననురూపిణి యగు వధువు. ఈవిధమున వధూవరులమాతలగు సుఫలాసరళాదేవులకుఁ

దొలుతనే మాటలు జరిగినవి. కాన విజయ వెనుకటినుండియు ఛత్రసాలునకు నిశ్చితయగు వధువు. తమ రనుమతి నొసంగినచో శీఘ్రముగఁ బరిణయసన్నాహము కావింపఁబడును. ”

ప్రాణనాథస్వామి కంచుకిరాయల నిట్లడిగెను — “ మహారాణిసుఫలాదేవియుద్దేశము సమ్మతమేకదా ! ఛత్రసాలునికి మీకొమరితె నిచ్చి వివాహముసేయు నిచ్చగింతురుకదా ! ”

కంచు — స్వామీ ! ఇంతకన్న నేమికావలయును ? కాని చిక్కేమనిన విజయ యింతకుముందుగనే విమలదేవునకు వివాహితయయ్యెను.

ప్రాణ — మీ రీవిషయమునఁ జింతింప నక్కఱలేదు. విజయను, మీ రాజ్యమును గాపాడుటకే యీయుపాయ మొనరింపఁబడెను. విమలదేవుఁడుగూడ వాస్తవమున విజయవలెనే కుమారి. కావున విజయయు కన్యకగనే పాటింపనగును.

కంచు — (సంతసమున) నేనెన్నఁడును దమయాజ్ఞకు బద్ధుఁడనే. తమరు నుడివినదంతయు నాకు సమ్మతమే. నేను కేవలము నారాజ్యము రణమలహాఖానునిచేతఁ బడరాదని మాత్రమే వాంఛించుచున్నాను.

ప్రాణ — ఈవిషయమున నేమియుఁ జింతింపకుఁడు.

పిదపఁ బ్రాణనాథస్వామి విజయను బిలిపించెను.

కొంచెముసేపటికి విజయ తెరచాటునుండి వెలుపలికి వచ్చెను. కాని యామె యొంటరిగ లేదు. ఆమెతోఁగూడ నింకొక సుందరియగు యువతి ప్రాణనాథునివైపునకు వచ్చుచుండెను.

విజయ నందఱు గుఱుతించిరి. కాని యారెండవబాలికను శుభకరణదలపతిఛత్రసాలులుతక్క మఱెవ్వరు గుఱుతింపలేదు.

ఛత్రసాలునకు జయసాగరసరోవరసంబంధమగు దైవికమానవికసౌందర్యములు జ్ఞప్తికి వచ్చెను. అతఁడు పలుసారులు విమలదేవుఁడు వేషధారియగు వనిత యని వినియుండెను. వింధ్యవాసినివరము పూర్ణముగ నెఱవేఱునేమో యని యతఁ డనుమానించెను.

ప్రాణనాథప్రభుఁడు విజయ నిట్లడిగెను.—"విజయా! నేను నిన్నొకతెనే పిలిచితిని. ఈమెనుగూడ నేల వెంటఁ గొనివచ్చితివి?"

విజ—వింధ్యవాసినీదేవి మాయిరువురిపై ననుగ్రహముఁ జూపెను. దానిఫలముఁగూడ మాయిరువురకు సమానముగనే లభింపవలయునని మేము కోరుచున్నాము.

ప్రాణ—విమలదేవకుమారునివేషమున నున్నదియీ బాలికయే!

విజ—చిత్తము.

ప్రా—కాని పర్వతసింహునికన్యకు ఛత్రసాలునితో నెట్లు వివాహసంబంధము కాఁగలదు!

శుభకరణుఁడు తనయాసనమునుండి లేచి నిలిచి గంభీరముగ నిట్లనెః—"ఈవిమల పర్వతసింహునిపుత్త్రిక కాదు. నాపుత్రిక."

శుభకరణునివచనములు విని యెల్లరు విస్మితులైరి.

శుభకరణుఁ డది చూచి మరల నిట్లనియె.—

"విమలదేవుఁడు—అనఁగా—విమల నాపుత్రిక యనుమాట వినుటకు మీ కెల్లరకు నాశ్చర్యము కలుగుచున్నది. హీరాదేవి చంపతరాయలయెడఁ బన్నినకుట్రకు విమలదేవుఁ డొకముఖ్యాంగము. హీరాదేవికి సుతుఁడు లేకుండెను. కాన నోర్ఛారాజ్యము చంపతరాయనివంశమునకుఁ జెందునను భయమున నామె నలువురిగర్భవతులగు [illegible] త్రీపురి నుంచుకొని తాను గర్భవతి యని, ప్రకటించెను. ఆనలువురిలో నొక్కతె కేనియుఁ బుత్త్రుఁడు పుట్టినచో, నోర్ఛారా

జ్యము సంపతరాయలకుఁగాని యాతనిసంతతికిఁగాని చేఁబడుట తప్ప దని యామె యూసించెను. ఆవలుపురిలో నా భార్యయొకతె. మొదట మిగిలిన ముగ్గురుస్త్రీలును బ్రసవించిరి. మూగురకును బాలికలే పుట్టిరి పిదప నా భార్యకూడ నీవిమలను బ్రసవించెను. హీరాదేవి ... ఆమె సాధారణవనిత కాదు.

...చెను. అది మొదలు నా

... విమలదేవరూపమున నుండెను."

విమలదేవిచరిత్రము విని యందఱు విస్మితులైరి. ఛత్రిసాలునియా నందమున నాశ్చర్యముఁగూడఁ జాలగ మిళితమయ్యెను.

వింధ్యవాసినియిచ్ఛ విభక్తముగఁగాక సంపూర్ణముగ నెఱవేఱు నని శజ్జనరాయ లమితానందముఁ బ్రకటించెను.

ఛత్రసాలునివికసితవదనముఁ దిలకించుచుఁ బ్రాణనాథస్వామి విమలావిజయులహస్తముల ఛత్రిసాలునిచేతి కందిచ్చెను.

అందఱు వింధ్యవాసినీజయజయకారముఁ గావించి వధూవరు లకు మంగళాశీర్వచనముఁ గావించిరి.

ఆసమయమున బదరున్నీసాదలపతిరాయలసంబంధవిషయము నఁగూడఁ బ్రాణనాథస్వామి చాలఁగఁ జింతించుచుండెను. అప్పటి వఱకతఁ డేమిచేయుటకు నిశ్చయించఁజాలకుండెను. ఇంకను నిశ్చ యింపకుండు టనుచితమని యతనికిఁ దోఁచెను. కనుక నతఁడు మొ దట బదరున్నీసాను బిలుపటికిఁ బిలిచి పిదప నెల్లకికిని విశేషించి శుభ కరణునకును, బదరున్నీసాదలపతిరాయల యన్యోన్యప్రేమవృత్తాంత మును దెలియఁజేసి, పిమ్మట బదరున్నీసా యువనకన్యక యగుటచే నొకయార్యరాజకుమారునికి వివాహిత యగుట లౌకికదృష్టిచే ననుచి తముగఁ దోఁచుననియు, నదిగాక వివాహమువలన సాగరరాజవంశము

కళంకితమగుట సంభవమనియుఁ, గాన బదరున్నీసా కన్యగనే యుండి కులపతిరాయులకు సేవఁ జేయఁదగు ననియు నిశ్చయించెను. దాననే బదరున్నీసా సంతుష్ట యయ్యెను. ఉపస్థితులగు నందఱికి నదియే యుక్త మని తోఁచెను.

ఏనాఁడు బుందేలు లందఱు నైక్యము నందిరో, ఏనాఁడు శుభకరుఁడు, రాజు లందఱు ఛత్రసాలునిపక్షమునఁ గలిసిరో, యానాఁడే బుందేలఖండము స్వతంత్రమయ్యెను. రణదులహాఖానునకుఁ గూడ ఫిదాయీఖానునకుఁబలెనే ప్రాణదాన మొసఁగఁబడెను. కాని యతఁడు కృతఘ్నతఁ జూపెను. హీరాదేవి పామసాతోఁ గలిసి బుందేలఖండముపై మరల దాడిసల్పుటకై పంపినసేన కాతఁడే నాయకత్వము వహించెను. “గిరహా” యను గ్రామముకడ విజయవిమలలతో ఛత్రసాలుని కత్తివైభవముగ వివాహము జరుగుచుండినసమయమున, నదియే తగినవేళ యని రణదులహాఖానుఁడు దండెత్తెను. ఛత్రసాలున కది తెలియుటతోడనే వివాహోచితవేషముతోడనే యతఁడు ఖాను నెదుర్కొనఁబోయెను.

ఆయుద్ధమున రణదులహాఖాను రూపుమాసెను. అందే హీరాదేవియు మడిసెను.

బుందేలఖండస్వాతంత్ర్యసంపాదకుఁడగు ఛత్రసాలునకు విమలవిజయప్రాప్తితోఁబాటు విమలావిజయాప్రాప్తియు లభించెను. శీఘ్రముగనే యాతఁడు మహావైభవమునఁ దనరాజధానినిఁ బ్రవేశించెను.



ఆంధ్ర ప్రచారిణి గ్రంథనిలయము,

(1911 వ సంవత్సరములో స్థాపింపఁబడినది.)

పిఠాపురము.

నవలలు—నవరసభరితములగు నవలలు—పుణ్యచరిత్రములు. 200-250 పుటలకు మించకుండ—రెండుమాసముల కొక్కటిగా వెలువడును.

చందాదారులసౌకర్యమునకై నవలలవెలలు చౌకచేసి పోస్టేజి మేమే భరించి పూర్వపునిబంధనలీక్రిందివిధముగా మార్చినాము.

—♦ నిబంధనలు ♦—

1. ఇందుఁ జందాదారుగఁ జేరువారు ప్రవేశరుసుముక్రింద ముందుగా 0—4—0 చెల్లింపవలయును.

2. ఇందు రెండేసిమాసములకొక్కటిగ వెలువడుచుండు మంచి రేపరుబైండుగల ప్రతిగ్రంథమును పోస్టేజి మనీఆర్డరు కమీషనులు మేమేభరించి రు 1-0-0 కిమాత్రమే చందాదారులకుఁ బంపుచుందుము.

3. చందాదారు లగువారు వెనుకటిగ్రంథములన్నియుఁ గొనవలయునను నియమములేదు. కాని వారు కోరినచో వెనుకటిపుస్తకములుకూడఁ జందాదారుల వెలలకే పంపుచుందుము. క్రొత్తగ వెలువడుచుండు గ్రంథములు మాత్రము చందాదారులు తప్పక పుచ్చుకొనుచుండవలెను.

4. ఇందుఁ బ్రకటింపఁబడు అనుబంధములు చందాదారులు తప్పక పుచ్చుకొనవలయునను నియమములేదు. కోరినవారికే పంపుచుందుము.

5. సంవత్సరముచందా అనఁగా ముందుప్రకటింపఁబడు ఆరు పుస్తకములకు రు 5—4—0 లు ముందుగఁ బంపువారికి ఆరుపుస్తకములవరకు ప్రతిపుస్తకమును అన్‌రిజస్టర్డుపార్సిలుగా పంపుదుము.

Awarded abundant Certificates

FUTURE READING.

Free! ABSOLUTELY *Free!*

జీవితరహస్య ము చితము ! మీ భవిష్యజ్జీవితరహస్య ముచితము

అం జ నా ల య ము

లో[illegible] తెలిసికొని ఆనందించుడు మీ జీవితరహస్యమంతయు అంజనమూలము నఁ గన్నులకుఁ గట్టినట్లువ్రాసి పంపఁబడును. జాతకములున్న వ్రాసి పంపవలెను. జాతకములు లేనివారు తొమ్మిది అక్షరముల సుమారువయస్సుతో వ్రాసిపంపినఁ జాలును

4 వారములకు	...	రు 0—2—0
క్లుప్తముగా గతము	..	0—3—0
దశలపయిని జీవితము	.	1—0—0

ఫలితములు వ్రాయుటకు ఛార్జీలు.

Reading Charges.

	మాసములవారీ Monthly	వారములవారీ Weekly
సంవత్సరఫలితములు (1 Year)	రు 1—6—0	రు 2—4—0
దశకు ఫలితములు (10 Years)	రు 6—4—0	రు 8—8—0
పూరాజాతకముకు (Full Life)	రు 15—8—0	రు 25—8—0

అయిదురూపాయల పైఆర్డరుకు సగముపైకము అడ్వాన్సు పంపవలెను

వి. సోమనాథశర్మ, కాకినాడ.

(తూర్పుగోదావరిజిల్లా)

ఆంధ్ర ప్రబంధ గ్రంథమాల.

ఇందుఁ బ్రాచీనకవులచే రచియింపఁబడి యింతవఱకును ముద్రితములు కానట్టియు, ముద్రితములైనను నిప్పుడు ప్రచారములో లేనట్టియు నత్యుత్తమప్రబంధములును పురాణములును ప్రకటింపఁ బడుచుండును.

2. ఇందు చందాదారులుగా చేరువారు చందాధనము నీయ నక్కఱలేదు. ప్రకటింపఁబడిన గ్రంథములను గొనుచుండుటయే.

—• రాధామాధవము. •—

కృష్ణదేవరాయల కాలములోనివాఁడై రాయలచే రాధామాధవ బిరుదము నందిన చింతలపూడి యెల్లయకవికృతమైన రాధామాధవమను శృంగారప్రబంధమును మొదటిగ్రంథముగాఁ బ్రకటించుచున్నారము. అల్లసానిపెద్దనకవీంద్రుఁడు రాయలయాస్థానమున 'వగరు' 'తగరు' 'తొగరు' 'వగరు' అనుపదములను ప్రాసస్థానములయందుంచి రామాయణభారతభాగవతపరములుగా పద్యములను చెప్పుమని సమస్య లీయఁగా మనోహరములుగా పద్యములనువిరచించిన మహాకవియితఁడే.

విభవసంవత్సర మకరసంక్రాంతిదినమున వెలువడును. క్రౌను సైజున నించుమించు 300 పేజీలు. చక్కనిపేపరుమీఁద నందముగా ముద్రింపఁబడును.

క్యాలికోబయిండు	రు 1—8—0
పేపరుబయిండు	1—4—0

వి. పి. ఖర్చులు కొనువారివి.

వలయువారు:—

మేనేజరు.—ఆంధ్రప్రబంధగ్రంథమాల,
కపిలేశ్వరపురము.
(తూర్పుగోదావరిజిల్లా.)

పురాణగ్రంథమాలిక, [illegible]

(తూర్పుగోదావరిజిల్లా)

సంపాదకుడు — నడకుదుటి వీరరాజు [illegible]

ఇందు తెలుగుభాషయందు కొరకు సంపుటము [illegible] సంపుటము 1 కి 200—250 పుటలవంతున [illegible] పురాణములను, ఉపపురాణములను [illegible] ప్రకటించి [illegible] ముగా [illegible] ముగ సాంద్రీకరి [illegible] సంవత్సరమున కాలానుగుణముగా ప్రకటించుచు నాంధ్ర [illegible] సేవ [illegible] చున్నాము.

(1) [illegible] చందాదారులగువారు రు 0-4-0 ప్రవేశరుసుము [illegible] ను. (2) చందాదారులకు పోస్టేజీ మేమే భరించి ఒక్కొక సంపుటము [illegible] పంపుచుందుము. మనిఆర్డరు [illegible] తో రు 1-0-0 [illegible] చుందును. (చందాదారులు కానివారికి పోస్టేజిగాక రు 1-8-0 లు)

ఇందు ప్రకటింపబడి [illegible] సిద్ధముగ నున్న గ్రంథములు.

		చందాదారులకు పోస్టేజితో రూ.	ఇతరులకు పోస్టేజి కాక రూ.
1	శివపురాణము ౧ సం	1-0-0	1-8-0
2	శివపురాణము ౨ సం.	1-0-0	1-8-0
3.	శివపురాణము 3 సం.	1-0-0	1-8-0
4	శివపురాణము ౪ సం.	1-0-0	1-8-0
5.	శివపురాణము ౫ సం.	1-0-0	1-8-0
6.	బ్రహ్మపురాణము ౧ సం.	1-0-0	1-8-0
7.	బ్రహ్మపురాణము ౨ సం.	1-0-0	1-8-0
8	వామనపురాణము ౧ సం	1-0-0	1-8-0
9.	వామనపురాణము ౨ సం.	1-0-0	1-8-0
10	వామనపురాణము 3 సం.	1-0-0	1-8-0
11.	శివపురాణము ౬ సం.	1-0-0 } బైండుతో	1-8-0
12.	శివపురాణము ౭ సం.	1-0-0 } [illegible]	1-8-0

[illegible] వామనపురాణము సంపూర్ణగ్రంథము — చందాదారులకు పోస్టేజితో రు 2-8-0 ఇతరులకు పోస్టేజిగాక రు 4-0-0 లు.

సంపాదకుడు, పురాణగ్రంథమాలికా కార్యస్థానము, పిఠాపురము.